ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
శ్రీకాకుళం fb.com/vaartha
PUBLISHED FROM VISAKHAPATNAM, VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM, SRIKAKULAM
25-4-2023 మంగళవారం సంపుటి : 29 సంచిక : 84, పేజీలు : 10+6 వెల : 6.50

మణిపూర్‌లో ముదురుతున్న సంక్షోభం
రాయల తెలంగాణ మళ్లీ తెరపైకి

## 'యంత్రసేవ' పరిధిలో
# కిసాన్ డ్రోన్లు



### మే 20లోగా రైతులకు వ్యవసాయ పరికరాలు
### తిరుపతి, మార్టేరు, కడప, విజయనగరంలో డ్రోన్ల శిక్షణ కేంద్రాలు
### సహకార, మార్కెటింగ్, పౌరసరఫరాలపై సీఎం జగన్

**విజయవాడ,ఏప్రిల్24,ప్రభాతవార్తప్రతినిధి:**రాష్ట్రంలో రైతులకు వ్య వసాయ అవసరాల కోసం యంత్రసేవా పథకం పరిధిలో కిసాన్‌డ్రోన్లు అందిస్తున్నామని సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి తెలి పారు. ఇందులో భాగంగా ఈ యేడాది జూలైనాటికి 500ల డ్రోనులు, డిసెంబరు నాటికి 1500ల డ్రోనులు అందిస్తామన్నారు. వ్యవసాయ, సహకార,మార్కెటింగ్.పౌరసరఫరాలశాఖలపై క్యాంపు కార్యాలయంలో సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి సమీక్షించారు.3952 రైతు భరోసా కేంద్రాల పరిధిలో కమ్యూనిటిహైరింగ్ సెం టర్లు(సీహెచ్‌సీ)కు,194 క్లస్టర్ స్థాయి సీహెచ్‌సీలకు మే 20లోగా వైఎస్సా ఆర్ యంత్రాసేవ పథకం పరిధిలోనే వ్యవసాయ ఉపక రణాలు అందిస్తున్నట్లు తెలిపారు.ఇప్పటికే 6500ల ఆర్బీకెల పరిధిలోని సీహెచ్‌సీలకు వ్యవసాయ ఉపకరణాలు అందిం చామ న్నారు.రైతులకు కిసాన్ డ్రోనుల వినియోగంపై తిరుపతి, కడప, మార్టేరు, విజయనగరంలో శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. రబీలో ఇ-క్రాప్ బుకింగ్ 48.02 లక్షల ఎకరాల్లో బుకింగ్ అయి నట్లు అధికారుల నివేదిక వెల్లడిస్తుందన్నారు.97.5శాతం ఇ-క్రాపింగ్ చేసుకున్న రైతులకు డిజిటల్,మాన్యులు రశీదులు అందా య న్నారు.ఖరీఫ్ సీజను ప్రారంభానికి ముందే మే నెల్లో రైతు భరోసా ఇన్‌స్టాల్‌మెంట్ ఇచ్చేందుకు సిద్ధం కావాలన్నారు.ఇందుకు సం బంధించి అర్హులైన రైతుల జాబితాను మే 10 నాటికి గ్రామ సచివా లయాల్లో ప్రదర్శించాలన్నారు.రైతు భరోసా కేంద్రాల్లో ఖాళీగా ఉన్న 467 వీఏఏ,1644 వీహెచ్ఏ 23 వీఎస్ఏ, 64వీఎఫ్ఏ పోస్టుల భర్తీకి చర్యలు తీసుకుంటున్నామని అధికారులు ఈ సమావేశంలో సీఎం జగన్ తెలిపారు.వెంటనే ఖాళీలు భర్తీ చేయాలని సీఎం జగన్ ఆదేశించారు.ఖరీఫ్ సీజనులో రైతుల దగ్గర నుంచి సేకరించిన ధాన్యానికి చెల్లించాల్సిన రూ.7233 కోట్లుగాను 7200కోట్లు చెల్లిం చినట్లు సీఎం జగన్ వెల్లడిం చారు.రైతులు పండించే పంటలకు గిట్టుబాటు రావడంతో పాటు,వాటి మార్కెటింగ్‌లో ప్రభుత్వం మా నవతా దృక్పథంతో వ్యవహరిస్తోందని ముఖ్యమంత్రి వైఎస్ జగ న్మోహనరెడ్డి స్పష్టం చేసారు. అవసరమైతే ధరల స్థిరీకరణ నిధి ఉపయోగిస్తోందన్నారు.రైతుల కష్టాలను తీర్చడానికి వ్యవస్థీకృ తంగా సిద్ధంకావాలన్నారు. గోదాములకు,శీతల గిడ్డంగులకు, శీతల గదుల నిర్మాణం,ఇతర సదుపాయాలకు మనం రూ.నాలుగువేలు కోట్లు కేటాయిస్తున్నందున ఆమేరకు వెంటనే సమగ్ర ప్రాజెక్టు నివేదిక(డీపీఆర్)ను సిద్ధంచేయాలన్నారు.చరిత్రలో ఒక విప్లవాత్మ కమైన మార్పుకు ఇది నాంది రైతు భరోసా కేంద్రాల అన్నారు.రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు ఈక్రాపింగ్‌తో పాటు, ≫2

## హైకోర్టు మధ్యంతర
# ఉత్తర్వులు రద్దు





### సుప్రీం కోర్టులో అవినాష్‌కు షాక్
### అరెస్టును నిలువరించాలని సిబిఐని ఆదేశించలేమన్న సుప్రీం
### వివేకా హత్యకేసు విచారణ గడువు జూన్ 30 దాకా పొడిగింపు
### ముందస్తు బెయిలు వెనక్కి తీసుకోవాలని ఆదేశం
### బెయిలుపై తెలంగాణ హైకోర్టులోనే తేల్చుకోవాలని వెల్లడి

**హైదరాబాద్, ఏప్రిల్ 24, ప్రభాతవార్త:** మాజీ మంత్రి వై.ఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో కడప ఎంపి అవినాష్ రెడ్డికి సుప్రీం కోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. ఈ కేసులో తనను సిబిఐ అరెస్టు చేయకుండా సుప్రీం కోర్టు నుంచి ఊరట పొందేందుకు ఆయన చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. వివేకానంద రెడ్డి హత్య కేసులో సిబిఐ అరెస్టు చేయకుండా తెలంగాణ హైకోర్టు ఇటీవల ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను సుప్రీం కోర్టు కొట్టివేయడంతో పాటు బెయిలు విషయంలో కూడా అక్కడే తేల్చుకోవాలని స్పష్టం చేసింది. దీంతో పాటు తెలంగాణ హైకోర్టులో దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌ను వెనక్కు తీసుకోవాలని సుప్రీం కోర్టు ఆదేశించింది. ఇదే సమయంలో వివేకానంద రెడ్డి హత్య కేసు విచారణ గడువును ఈ నెల 30వ తేదీ నుంచి వచ్చే జూన్ నెల 30వ తేదీ వరకు సుప్రీం ధర్మాసనం పొడిగించింది.
మరోవైపు ఈ కేసులో వివేకానంద రెడ్డి హత్య జరిగిన సమయంలో కడప ఎస్‌పిగా వున్న రాహుల్ దేవ్ శర్మను హైదరాబాద్‌లో సిబిఐ అధికారులు రెండుగంటలపాటు ప్రశ్నించి నాటిఘటనకు సంబంధించిన వివరాలను తెలుసుకున్నారు. మరో వైపు అవినాష్ రెడ్డి బెయిల్ పిటిషన్‌పై మంగళవారం నాడు తెలంగాణ హైకోర్టులో విచారణ జరగనుంది. సంచలనం రేపిన మాజీ మంత్రి వివేకానంద రెడ్డి హత్య కేసుకు సంబంధించి సోమవారం నాడు సుప్రీం కోర్టు విచారణలో కీలక పరిణామాలు చోటుచేసుకున్నాయి. ఈ కేసులో ≫2

## సుశీల్ మోడీ కేసులో రాహుల్‌కు ఊరట



స్టే ఇచ్చిన పట్నా హైకోర్టు 2లో

## 'టిటిడి దేవస్థానమ్స్' యాప్‌తో భక్తుల చేతిలో సమస్త సమాచారం





జేసీ ప్రభాకర్‌రెడ్డి ఎత్తుకెళుతున్న పోలీసులు

## జెసి ప్రభాకర్‌రెడ్డి గృహా నిర్భంధం

**తాడిపత్రి, ఏప్రిల్ 24,ప్రభాతవార్త:** ఒకప్పుడు జేసీ ప్రభాకర్‌రెడ్డి అడ్డాగా ఉన్న తాడిపత్రిలో..అదీ ఆయన స్వగృహం వద్దే సోమవారం తీవ్ర పరాభవం ఎదురైంది. తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే జేసీ ప్రభాకర్‌రెడ్డి ఇటీవల అక్రమ ఇసుక, మట్టి తరలింపు వాహనాల విషయంలో చేసిన హెచ్చరికల నేపథ్యంలో పోలీసులు తీసుకున్న చర్యలు నియోజకవర్గ వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారాయి. పెద్దపప్పూరు సమీపంలోని పెన్నానదిలో అక్రమ ఇసుక తరలింపును అడ్డుకోవాలని హైకోర్టు ఉత్తర్వులున్నా అధికారులు పట్టించుకోవడంలేదని, దీంతో తామే ప్రత్యక్ష చర్యలకు దిగుతామని జేసీ చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారంలేపాయి. సోమవారం ఆయన పెద్దపప్పూరు ఎస్సైకి ఫోన్‌చేసి అక్కడికి వస్తున్నట్లు చెప్పడంతో తాము అప్రమత్తమవ్వాల్సి వచ్చిందని డీఎస్పీ మీడియాతో చెప్పారు. జేసీ తన ఇంటి సమీపంలో మీడియాతో మాట్లాడుతుండగా డీఎస్పీ చైతన్య సిబ్బందితో వచ్చి జేసీని ≫13

## స్వల్పంగా తగ్గిన వైరస్ కేసులు

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 24:** భారత్‌లోకరోనా కొత్త కేసులు గడచిన రెండురోజులతోపోలిస్తే కొంతమేర తగ్గాయి. గత 24 గంటల్లో 7178మందికి వైరస్ నిర్ధారణ అయినట్లు తెలుస్తోంది. 69రోజుల తర్వాత తొలిసారిగా గణనీయమైన సంఖ్యలో కరోనా కేసులు తగ్గాయి. మరణాలు కూడా 16 సంభవించాయని కేంద్ర ఆరోగ్యశాఖ బులిటెన్ వెలువరించింది. క్రియాశీలకేసులు 65,683కు చేరుకున్నాయి. దేశంలో ఇపుడు మొత్తం కేసులు 4.48 కోట్లకుపైబడితే మరణాలు కూడా 5,3,345కి చేరాయి. కరోనా రికవరీలు 4,43,01,865కి పెరిగాయి. జాతీయ స్థాయిలో కరోనా రికవరీరేటు 98.67శాతంగా ఉంటే మరణాలు 1.18 శాతంగా ఉన్నాయి. రోజువారి పాజిటి విటీ రేటు 9.16 శాతంగా ఉంటే వారం ప్రాతిపదికన చూస్తే 5.41శాతంగా ≫2

# రగులుతున్న రాయలసీమ!

### సీమ అభివృద్ధిపై నాయకుల భిన్నస్వరాలు
### అభివృద్ధికై త్వరలో చలో ఢిల్లీ: బైరెడ్డి
### రాయల తెలంగాణకు మద్దతుగా కార్యాచరణ: జెసి
### గ్రేటర్ రాయలసీమ రాష్ట్రం: గంగుల
### భూమి నిష్పత్తి ప్రకారం నీళ్లు: శైలజానాథ్
### రాయలసీమ స్టీరింగ్ కమిటీ కర్తవ్య దీక్ష సక్సెస్



కర్నూలులో సోమవారం రాయలసీమ కర్తవ్య దీక్షలో పాల్గొనే నేతలు

**కర్నూలు, ఏప్రిల్ 24, ప్రభాతవార్త :**రాయలసీమ అభివృద్ధి కోసం చావో..రేవో తేల్చుకునే సమయం ఆసన్నమైందని రాయలసీమ ప్రాంతనాయకులు ప్రకటించారు. రాయలసీమ అభివృద్ధి కోసం డూ ఆర్ డై అనే విధంగా ముందుకు కదలాలని రాయలసీమ స్టీరింగ్ కమిటీ చైర్మన్ బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి పిలుపునిచ్చారు. అయితే సీమ అభివృద్ధి విషయంలో నాయకులు భిన్న స్వరాలు విన్పించడం గమనార్హం. రాయలసీమకు జరుగుతున్న అన్యాయంపై రాయలసీమ స్టీరింగ్‌కమిటీ ఆధ్వర్యంలో కర్నూలు నగరంలోని ఎస్టీ బీసీ కళాశాల మైదానంలో భారీ స్థాయిలో కర్తవ్యం దీక్షను నిర్వహించారు. ఉదయం 10 గంటలకు ప్రారంభమైన సభ సాయంత్రం 6 గంటల వరకు సాగింది. రాయలసీమ ప్రాంతానికి చెందిన పలువురు నాయకులతో పాటు తెలంగాణకు చెందిన గద్దర్, మందకృష్ణ మాదిగ తదితరులు కర్తవదీక్ష కార్యక్రమంలో పాల్గొని సీమ అభివృద్ధికి చేయి కలుపుతామని హామీ ఇచ్చారు. రాయలసీమ నలుమూలల నుంచి హాజరైన భారీ జనసందోహంతో సభా ప్రాంగణం కిటకిటలాడింది. నాయకులు జెసి దివాకర్ రెడ్డి, శైలజనాథ్, గంగుల ప్రతాపరెడ్డి, గద్దర్, మందకృష్ణ మాదిగ తదితరులు ప్రసంగించారు, ఇందులో స్టీరింగ్ కమిటీ చైర్మన్ బైరెడ్డి సీమ అభివృద్ధి కోసం త్వరలో చలో ఢిల్లీ కార్యక్రమం చేపడతామన్నారు. అయితే మాజీ మంత్రి జెసి దివాకర్ రెడ్డి రాయల తెలంగాణకు మద్దతుగా కార్యాచరణ రూపొందిస్తామన్నారు. మరోనేత గంగుల ప్రతాపరెడ్డి గ్రేటర్ రాయలసీమ రాష్ట్రం కావాలంటూ నినదించారు. కాంగ్రెస్ పార్టీ నేత శైలజానాథ్ భూమి నిష్పత్తి ప్రకారం నీళ్లు ఇచ్చి సీమను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. నాయకులు వారి వారి కోణంలో రాయలసీమ అభివృద్ధికి కావలసిన కార్యాచరణను వివరించారు.
స్టీరింగ్ కమిటీ చైర్మన్ బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ రాయలసీమ చాలా కాలంగా వెనుకబాటు తనంతో అల్లాడిపోతుందన్నారు ఎంతమంది నాయకులు వచ్చిన సీమకు న్యాయం జరగలేదన్నారు. సీమ అభివృద్ధిపై ప్రధాని మోడీకి ఎన్నో లేఖలు రాశాను అన్నారు. ఎలాంటి స్పందనలేదని పేర్కొన్నారు. కర్ణాటక తరహాలో రాయలసీమను అభివృద్ధిచేయాలని ఆయన డిమాండ్ చేశారు. కర్ణాటకలో నిర్మించనున్న అప్పర్‌భద్ర ప్రాజెక్టుతో రాయలసీమకు చాలా అన్యాయం జరుగుతుందని ఆయనఅన్నారు. అదేక్రమంలో ≫2

## ఏపి, ఒడిశా ఆర్టీసీ మధ్య సహకార ఒప్పందం

**విజయవాడ,ఏప్రిల్24,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్ర ప్రదేశ్, ఒడిశా రాష్ట్రాల ఆర్టీసీల మధ్య మొదటి అనుబంధ పరస్పర అంగీకార ఒప్పందం కుదిరింది.గతంలో ఆ రెండు రాష్ట్రాల రవాణా సంస్థల నడుమ ఉన్న అవగాహనకు అనుగుణంగా ఈ పరస్పర రవాణా అంగీకారానికి వచ్చాయి.ఈ మేరకు ఏపీలో 24,383కిలోమీటర్లు మేర స్టేజ్ క్యారియర్లుగా తిప్పేందుకు ఒడిశాకు, ఆ రాష్ట్రంలో 25,644 మేర స్టేజ్ క్యారియర్లుగా తిపే ్పందుకు ఆంధ్రప్రదేశ్‌కు వీలు కలుగుతుంది. పరస్పర ఖరారైన రూట్లలోనే ఇరు రాష్ట్రాల వాహనాలుతిరుగునున్నాయి.బస్సులు వారీగా రూట్ పర్మిట్లు జారీ చేసుకోవాలని ఇరు పక్షాల అధికారులు నిర్ణయించారు. రెండురాష్ట్రాల్లో తిరిగే బస్సులకు తెలుగు- ఒడియా-ఆంగ్లంలో బోర్డులు ఏర్పాటు చేయనున్నారు.ప్రభుత్వం ఆధ్వర్యంలోని బస్సులకు తాత్కాలిక స్టేజ్ క్యారియర్ అనుమతి కల్పించారు.ఒప్పందం ప్రకారం ఒడిశాలో 20 రూట్లులో ఏపీఎస్ఆర్టీసీ బస్సులు నడపుతుంది. ఏపీలోని 24 రూట్లలో ఒడిశా ఆర్టీసీ బస్సులు ఇకపై తిరుగనున్నాయి.

# వడివడిగా 'సాగు' ప్రాజెక్టులు

### రాష్ట్ర నీటిపారుదల శాఖామంత్రి అంబటి రాంబాబు, జిల్లాలోని పెండింగ్ ప్రాజెక్టులపై సమీక్ష



సోమవారం విజయనగరం జిల్లా కలెక్టరేట్‌లో సాగునీటి ప్రాజెక్టులపై అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న మంత్రి అంబటి

**విజయనగరం, ఏప్రిల్24 ప్రభాత వార్త:**జలయజ్ఞంలో భాగంగా జిల్లాలో చేపట్టిన తోటపల్లి, తారకరామతీర్థ సాగర్ ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు కృతనిశ్చయంతో ఉన్నామని, రాష్ట్ర నీటి పారుదలశాఖామంత్రి అంబటి రాంబాబు స్పష్టం చేశారు.జిల్లాలో పెండింగ్‌లో ఉన్న వివిధ సాగునీటి ప్రాజెక్టులపై సోమవారం కలెక్టరేట్‌లో మంత్రి బొత్స సత్యనారాయణతో కలిసి మంత్రి రాంబాబు సమీక్షించారు. జిల్లాలోని సాగునీటి ప్రాజెక్టుల ప్రస్తుత స్థితిగతులను జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి, జలవనరులశాఖ ఎస్ఈ ఎస్.సుగుణాకరరావు ముందుగా పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వివరించారు. మంత్రి బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ తారకరామ తీర్థసాగర్, తోటపల్లి ప్రాజెక్టులు జిల్లా పురోభివృద్ధికి ఎంతో కీలకమని చెప్పారు. తారకరామ ప్రాజెక్టు ద్వారా సుమారు 24,700 ఎకరాలకు సాగునీరుతో పాటు, విజయనగరం పట్టణానికి 0.48 టిఎంసిల త్రాగునీరు కూడా అందుతుందన్నారు. అలాగే ఈ ప్రాజెక్టు నుంచి భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయానికి రోజుకు 500 ఎంఎల్‌డిల నీటిని సరఫరా చేయనున్నామని చెప్పారు. ఈ ప్రాజెక్టు పూర్తి కావడానికి సుమారు రూ.330 కోట్లు అవసరమని చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో ఈ ప్రాజెక్టు పనులు పూర్తిగా పడకేశాయన్నారు. అప్పట్లో కొంతమంది టిడిపి పెద్దలు ఈప్రాజెక్టును అడ్డుకోడానికి కూడా ప్రయత్నించారని ఆరోపించారు. అలాగే తోటపల్లి ప్రాజెక్టు పూర్తి అయితే విజయనగరం, పార్వతీపురం మన్యం, శ్రీకాకుళం జిల్లాలో వేలాది ఎకరాలు సస్యశ్యామలం అవుతాయని చెప్పారు. లక్షా, 31వేల ఎకరాలకు సాగునీరు అందించేందుకు ఉద్దేశించిన ఈ ప్రాజెక్టు వల్ల మూడు జిల్లాల్లో ప్రస్తుతం 83,000 ఎకరాలకు మాత్రమే నీరు అందుతోందని చెప్పారు. సుమారు రూ.267 కోట్లతో పెండింగ్ పనులను పూర్తి చేస్తే, మిగిలిన 48 వేలఎకరాలకు, ముఖ్యంగా శివారు భూ ములకు కూడా సాగునీరు అందుతుందని వివరించారు. జెడ్‌పి ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు మాట్లాడుతూఈ ప్రాజెక్టులు పూర్తి అయితే కలిగే ప్రయోజనాలను వివరించారు. తోటపల్లి ప్రాజెక్టు రాష్ట్రంలోనే అతితక్కువఖర్చుతో, అత్యంత గరిష్ట ప్రయోజనాన్ని చేకూర్చే ప్రాజెక్టుగా పేర్కొన్నారు. గ్రామీణ ఉపాధిహామీ పనుల ద్వారా, సాగునీటి కాలువ పనులను పెద్ద ఎత్తున ≫2

## భాస్కర్ రెడ్డి, ఉదయ్‌ల విచారణపూర్తి
### చంచల్‌గూడ జైలుకు తరలింపు

**హైదరాబాద్, ఏప్రిల్ 24, ప్రభాతవార్త:** మాజీ మంత్రి వివేకానంద రెడ్డి హత్య కేసులో సిబిఐ అధికారులు అరెస్టు చేసిన కడప ఎంపి అవినాష్ రెడ్డి తండ్రి భాస్కర్ రెడ్డి, ఆయన ముఖ్య అనుచరుడు ఉదయ్ కుమార్ రెడ్డిల ఆరురోజుల కస్టడీ సోమవారంతో ముగిసింది. వీరిద్దరిని తెలంగాణ హైకోర్టు అనుమతితో సిబిఐ అధికారులు గడచిన ఆరు రోజులుగా నిత్యం చంచల్‌గూడ జైలు నుంచి కోఠిలోని సిబిఐ కార్యాలయానికి తరలించి ఆరు గంటల పాటు విచారిస్తూ వచ్చారు. చివరి రోజైన సోమవారంనాడు ఉదయం పది గంటల సమయంలో చంచల్‌గూడ జైలుకు వెళ్లిన సిబిఐ అధికారులు వారికి వైద్య పరీక్షలు నిర్వహించి అనంతరం సిబిఐ కార్యాలయానికి తరలించారు. మధ్యాహ్నం మూడు గంటల వరకు విచారించి ఆ తరువాత ఇద్దరిని నాంపల్లిలోని సిబి ఐ కోర్టులో హాజరు పరిచారు. అనంతరం ఈ కేసును విచారించిన కోర్టు ఇద్దరికి రిమాండు విధించడంతో సిబిఐ అధికారులు వైద్య పరీక్షలు నిర్వహించిన తరువాత తిరిగి చంచల్‌గూడ జైలుకు తరలించారు. ఇందులో భాస్కర్ రెడ్డికి ఈ నెల 29వ తేదీ వరకు ఉదయ్‌కుమార్ రెడ్డిని ఈ నెల 26వ తేదీ వరకు కోర్టు రిమాండు విధించింది. కాగా ఆరు రోజుల విచారణలో వీరి నుంచి సిబిఐ అధికారులు కీలక సమాచారం సేకరించారని తెలిసింది. ఇందులో ముఖ్యంగా వివేకానం ద రెడ్డి హత్య సమయంలో వున్న వారు ఎవరు?హత్యకు వాడిన ఆయుధం ఎక్కడ వుంది?హత్యకు 40కోట్ల సుపారి ఇచ్చింది ఎవరు? ఈ డబ్బులు ఎవరు సమకూర్చారు? హత్యకు ముందు, ఆ తరువాత నిందితులంతా బస చేసింది ఎక్కడ?అనే వివరాలను సిబిఐ అధికారులు సేకరించారు. కాగా బాస్కర్ రెడ్డి, ఉదయ్ కుమార్ రెడ్డిల కస్టడీ విచారణ సమయంలోనే కడప ఎంపి అవినాష్ రెడ్డిని కూడా సిబిఐ అధికారులు మూడు రోజుల పాటు విచారించి కీలక వివరాలు సేకరించారు.



తిరువనంతపురంలో వందే భారత్‌ను ప్రారంభించిన అనంతరం విద్యార్థులతో ప్రధాని మోడీ

# టాప్-3 భారత్

ఇలాంటి యువత సంఖ్య 2007లో చైనాలో ఉన్న స్థాయిలో ఇండియాలో ఉందన్నారు. భారత సమగ్ర జీడీపీ, తలసరి స్థూల దేశీయ ఉత్పత్తి ఇదే విధంగా చైనాను పోలి ఉన్నాయని చెప్పారు. ప్రపంచంలో పనిచేసే జనాభా సంఖ్యలో పెరుగుదల ఒక్క ఇండియాలోనే 22శాతంగా ఉంటుందని కూడా ఈ జర్మన్ సంస్థ అంచనా వేసింది సంతృప్తికర కొనుగోలుశక్తి ఉండే భారత మధ్య తరగతి ప్రపంచంలోనే అతిపెద్ద దని తెలిపారు. ప్రస్తుతం 37కోట్ల 10లక్షల మంది మధ్య తరగతి (మిడిల్ క్లాస్) దేశంలో వస్తు వినిమయం పెరగడానికి దోహదం చేస్తోందన్నారు. వచ్చే దశాబ్దాల్లో కూడా వినియోగం పెరగడానికి భారత మధ్య తరగతి ప్రజానీకం కారణమౌతారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన అనేక సంస్కరణల ఫలితంగా గ్రామీణ ప్రాంతాల మహిళలు కేవలం ఇంటి పనులకు పరిమితం కాకుండా ఆర్థిక కార్యకలాపాల్లో పాల్గొంటున్నారని చెప్పారు. జేఏఎం (జన్ ధన్ అకౌంట్, ఆధార్‌నంబర్, మొబైల్ ఫోన్) అనే మూడు ఆయుధాలు ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీ పక్కదారులు పట్టకుండా కాపాడుతున్నాయని భారత అభివృద్ధికి ఇది మరో కీలక అంశమని అన్నారు. జేఏఎం ద్వారా నగదు బదిలీ వేగంగా సునాయాసంగా జరుగుతున్న కారణంగా కోట్లాది మంది సామాన్య ప్రజానీకానికి మేలు చేకూరుతోందని వెల్లడించారు. మౌలిక సదుపాయాల్లో అత్యంత ప్రధానమైన రహదారుల అభివృద్ధి విస్తరణ మున్నెన్నడూ లేనివిధంగా ముందుకు సాగుతున్నాయి. రహదారుల వ్యవస్థకు ప్రభుత్వాలు ఇస్తున్న ప్రాధాన్యం వల్ల ప్రభుత్వాలు ఇస్తున్న ప్రాధాన్యం వల్ల ఇప్పుడు దేశంలో రోజుకు సగటున 36 కిలోమీటర్ల పొడవైన రోడ్డు మార్గాలు నిర్మిస్తున్నారని చెప్పారు. గడిచిన పది సంవత్సరాల్లో ఇండియాలో మొత్తం 73,000 కిలోమీటర్లు పొడవు గల రహదారులు నిర్మించారు. ఇటీవల కాలంలో దేశంలో విద్యుచ్ఛక్తి సరఫరా శుభ్రమైన పంట పద్ధతులు అమలు చేయడంలో సాధించిన ప్రగతి కూడా దేశ ఆర్థిక వ్యవస్థ పరుగులు పెట్టడానికి పురికొల్పుతోందని ఆయన అన్నారు.

# స్వచ్ఛ తిరుమలలో సులభ్ కార్మికుల సమ్మె

కంపార్ట్‌మెంట్లు, ఆర్టీసి బస్టాండ్లు, పిఎసిలు ,పద్మావతినగర్ ప్రాంతాలలో చెత్తలేకుండా శుభ్రం చేయిస్తున్నారు. ఏళ్ళతరబడి తిరుమలలో కాంట్రాక్టు విధానంలో సులభ్ కార్మికులు హెల్త్‌విభాగం క్రింద పనిచేస్తున్నారు. వీరిలో 3వేలమందికిపైగా కార్మికులు మూడురోజుల నుంచి మెరుపుసమ్మెకు దిగారు.

**చట్టవ్యతిరేకమంటున్న టిటిడి:** కాంట్రాక్టు విధానంలో సేవలందిస్తున్న 3వేలమందివరకు కార్మికులు ఎలాంటి ముందస్తు నోటీసులు లేకుండా సమ్మెలోకి సులభ కాంట్రాక్టు కార్మికులు వెళ్ళడం మంచిదికాదని టిటిడి వ్యాఖ్యానించింది. కార్మికులు ఉన్నఫళంగా సమ్మెచేయడం ఎస్మాచట్ట వ్యతిరేకమని పేర్కొంది. తిరుపతి నుంచి 500మంది కార్మికులను అత్యవసరంగా తిరుమలకు తరలించారు. కార్మికులు సమ్మె కొనసాగిస్తే ఎస్మా చట్టంమేరకు చర్యలు తీసుకునే దిశగా టిటిడి ఆలోచన చేస్తోంది.

**ప్రత్యామ్నాయ ఏర్పాట్లులో టిటిడి:** సులభ్ కార్మికులు మెరుపుసమ్మెకు దిగడంతో తిరుమలలో పారిశుధ్యం నిర్వహణకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లలో టిటిడి అధికారులు నిమగ్నమయ్యారు. పారిశుధ్య కార్మికుల సేవలు అత్యవసర సేవలు క్రిందకు వస్తాయని, మంగళవారం రాత్రికల్లా తమ విధుల్లో కార్మికులు చేరకపోతే యాజమాన్యం ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. అయితే కార్మికులు మాత్రం తమకు న్యాయం చేస్తే తప్ప విధుల్లోకి రామని డిమాండ్‌తో సమ్మెలో ఉన్నారు.

# గ్రామీణ రోడ్లకు మహర్దశ

ణాన్ని, మరమ్మత్తులను విస్మరించిందన్నారు. రాష్ట్ర అభ్యుదయానికి అడుగడుగున అడ్డంకులు సృష్టిస్తున్న విపక్షం అసమర్ధతే రాష్ట్రానికి శాపంగా మారిందన్నారు. వాటినన్నింటి అధిగమించి రహదారుల నిర్మాణాన్ని నిర్దిష్ట కాల వ్యవధిలో పూర్తి చేస్తామని స్పష్టం చేసారు. రోడ్లు, భవనాల శాఖ, రోడ్డు భద్రత, 108 సర్వీసులపై ప్రత్యేకంగా ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి అధికారులకు కీలకాదేశాలు జారీ చేసారు. తమ ప్రభుత్వం గ్రామీణ రహదారులకు, ఆర్‌అండ్‌బి దారులకు మహర్ధశను తీసుకుని రానున్నదన్నారు. నూతన రోడ్ల నిర్మాణం, పాడైన వాటికి మరమ్మత్తులు, నిర్వహణాంశాల్లో అత్యంత బాధ్యతగా ప్రభుత్వం వ్యవహరించాలన్నారు. రోడ్ల నిర్మాణ పురోగతిపై అధికారులను ఆరా తీసారు, రాష్ట్ర చరిత్రలో రోడ్ల నిర్మాణ, నిర్వాహణ, మరమ్మత్తులకు రూ.2205కోట్లు ఇచ్చిన పరిస్ధితి లేదన్నారు. అధికారులు వెల్లడించినట్లు ఈ ఏడాది మే చివరినాటికి రోడ్ల నిర్మాణ పనులు పూర్తి చేయాలన్నారు. గత ప్రభుత్వ హయంలో 33 ఆర్వోబీలు చాలా కాలం పాటు పెండింగ్‌లో ఉంచిందన్నారు. వాటిని తమ ప్రభుత్వ హయంలో పూర్తి కాలేదనే అపవాదు వేయాలని ప్రయత్నించి భంగపడిందన్నారు. వీటిని పూర్తి చేయడానికి తమ ప్రభుత్వం రూ.571.3కోట్లు ఖర్చు చేస్తున్నామన్నారు. విశాఖ పట్టణం పోర్టు నుంచి భీమిలి-భోగాపురం తిరిగి ఎన్‌హెచ్-16 అనుసంధానం అయ్యే బీచ్ కారిడార్ నిర్మాణం కోసం తీసుకుంటున్న చర్యలను సీఎం జగన్‌కు సమావేశంలో అధికారులు వివరించారు, రోడ్డు నిర్మాణ రీతులు(డిజైన్)పై ప్రత్యేక శ్రద్ధను పెట్టాలన్నారు. ఈ బీచ్ కారిడర్ ప్రపంచంలోనే అత్యుత్తమైనదిగా నిలవాలన్నారు. విశాఖ నగరం నుంచి బోగాపురం ఎయిర్‌పోర్టుకు వీలైనంత త్వరగా చేరుకో వాలన్నారు. అదే విధంగా ఎయిర్‌పోర్టు నుంచి కుడా నగరానికి వీలైనంత త్వరగా రావాలన్నారు. దీంతో పాటుగా రహదారిని అనుకుని పర్యాటక ప్రాజెక్టులు అందుబాటులోకి వస్తాయన్నారు. దీని వలన రోడ్డుకు అత్యంత ప్రాధాన్యత పెరుగుతుందన్నారు. ఇప్పుడున్న విమానాశ్రయంలో పౌర విమానాల రాకపోకలపై నిరంతరం ఆంక్షలు ఉంటున్నాయన్నారు. రాత్రి పూట ల్యాండింగ్ కుడా నేవి ఆంక్షలు కారణంగా కష్టం అవుతొందన్నారు. ఇటువంటి నేపథ్యంలో బీచ్ కారిడార్‌కు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. 108 సర్వీసులు మరింత సమర్ధవంతంగా పని చేయాలన్నారు. ప్రమాదాలకు గురైన వారి ప్రాణాలు కాపాడటం, నిర్ణీత సమయంలో ఆస్పత్రులకు చేర్చడంలో 108 కీలక పాత్రను పోషిస్తోందని అధికారులు సమావేశంలో అధికారులు సీఎం జగన్మోహనరెడ్డికి తెలిపారు. గోల్డెన్ అవర్‌లోగా వారిని ఆస్పత్రులకు చేర్చడంతో చాలా మంది ప్రాణాలు నిలబడుతున్నా యన్నారు. అధికారులు రాష్ట్ర వ్యాప్తంగా 1190 బ్లాక్‌స్పాట్స్‌ను గుర్తించామన్నారు. ఇందులో 520 స్పాట్స్‌రు రెక్టిపై చేసామన్నారు. ఆర్‌అండ్‌బీ నిర్వహిస్తున్న నేషనల్ హైవేల్లోను 78 బ్లాక్‌స్పాట్స్‌ను రెక్టిపై చేసినట్లు అధికారులు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లు అభివృద్ధి చెందితే రవాణా వ్యవస్థకు మెరుగుపడుతుందన్నారు. రోడ్డుప్రమాదబాధితులకు చికిత్స కోసం క్యాష్‌లెస్ ట్రీట్‌మెంట్ అందే విధంగా ఆరోగ్యశ్రీనెట్‌వర్క్ ఆస్పత్రుల జాబితాలోకి ప్రోత్సహం ఇవ్వాలన్నారు. ఐరాడ్ యాప్ వినియోగించుకుని ప్రమాదాలపై ఎప్పటికప్పుడు సమాచారం తీసుకోవాలన్నారు. ఈ అప్డేట్స్ ద్వారా బాధితులకు సహాయం అందాలన్నారు. రోడ్డు ప్రమాద బాధితులకు బీమా పరిహారం దక్కేవిధంగా ప్రత్యేకచర్యలు తీసుకోవాలన్నారు.

పీపీపీ పద్ధతిలో రవాణాశాఖ ద్వారా ఆటోమెటెడ్ ఎఫ్‌సీ టెస్టింగ్ ఏర్పాటు చేయాలన్నారు. విశాఖనగరానికి ప్రపంచంలోనే అత్యంత బీచ్ కారిడర్ నిర్మాణంతో గుర్తింపును తీసుకుని వస్తున్నామన్నారు. రాష్ట్రంలో ఒక నిర్దిష్ట వ్యవధిలో రహదారులన్నింటిని పూర్తి స్థాయిలో రవాణాకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను సీఎం జగన్ ఆదేశించారు.

# హెలికాప్టర్ చక్కర్లు

యం మీదుగా ప్రయాణించడం సంచలనంగా మారింది. ఈ హెలికాప్టర్లలో ఎవరు వెళు తున్నారు, ఎవరు ఉన్నారనే అనుమానాలు వ్యక్తమయ్యాయి. కొంతసేపటికి టిటిడి భద్రత అధికారులు రేణిగుంట విమానాశ్రయం అధికారులను సంప్రదించడంతో కడప నుంచి చెన్నైకు వెళ్ళాల్సిన ఈ హెలి కాప్టర్లను పైలెట్లు ఇలా తీసుకువచ్చారని, ఆలయం మీదుగా వెళ్ళడం నిషేధమని తెలిసేలా చూస్తా మన్నారు. అయినా ఎయిర్ కంట్రోల్‌తో హెలికాప్టర్లు ఎగిరే దిశను నిర్ధేశిస్తేఇలాంటి పొరబాట్లు జరగవనేది టిటిడి వర్గాల సమాచారం.



## చంద్రబాబు రోడ్ షోకు వస్తూ ప్రమాదానికి గురై వ్యక్తి మృతి

**అమరావతి, ఏప్రిల్ 25 ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని అగస్టీన్ పాఠశాల సమీపంలో ద్విచక్ర వాహనంలోమంటలు ఎగసిపడి గ్రంథసిరి గ్రామానికి చెందిన టిడిపి నాయకులు బాల వెంకటస్వామి మంటల్లో కాలిపోయిన సంఘటన మంగళవారం చోటు చేసుకుంది. చంద్రబాబు రోడ్ షో కు వస్తూ మంటలు చెలరేగి 45 శాతం మేర ఒళ్లుకాలిపోయి ప్రాణపాయ స్థితిలో ఉన్నారు. సంఘటనా స్థలానికి సి.ఐ. వీరాస్వామి చేరుకొని క్షతగాత్రుడిని 108సహాయంతో గుంటూరు జిజిహెచ్‌కు తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతిచెందారు.

# పాలన పూర్తి పారదర్శకం

**మంత్రి కితాబు : సమస్యల పరిష్కారానికి హామీ :** కార్యక్రమంలో భాగంగా మహిళా పోలీసు స్థానిక పరిస్థితుల గురించి మంత్రికి వివరించారు. వివాదాలు, గొడవలు పెద్దగా జరగవని చెప్పగా మంత్రి కలగజేసుకొని కర్లాం వాళ్లు క్రమశిక్షణ కలిగి ఉంటారని మాట వింటారని పేర్కొన్నారు. దీంతో ఒక్కసారిగా ప్రజలంతా చప్పట్లు కొట్టి తమ కృతజ్ఞతను తెలుపుకున్నారు. మంత్రి మాట్లాడుతూ స్థానికంగా ఉన్న సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. స్మశాన వాటికి ఏర్పాటుకు అదనపు స్థలం కావాలని, మెట్టుపల్లి నుంచి కర్లాంకు అనుసంధానం చేస్తూ మరొక రహదారి కావాలని స్థానికులు విజ్ఞప్తి చేయగా స్పందించిన మంత్రి వారంలోగా మీరు కోరిన వాటికి పరిష్కారం లభిస్తుందని తెలిపారు. స్థానిక తహశీల్దార్, ఇతర అధికారులను పిలిచిసంబంధిత చర్యలు తీసుకోవాలని సూచించారు.

**హామీలు 100 శాతం నెరవేర్చాం : ఎంపీ:** ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను 100 శాతం నెరవేర్చామని విజయనగరం ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ గుర్తు చేశారు. ఎన్నో వినూత్న కార్యక్రమాలు చేపట్టి ప్రజా సమస్యలను తెలుసుకున్నామని దానికి అనుగుణంగా చర్యలు తీసుకున్నామని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధతతో పేదలకు, మహిళలకు ఆర్థిక ప్రయోజనాలు చేకూరుస్తుందన్నారు. డ్వాక్రా మహిళలకు రుణమాఫీ చేశామని, ఫ్యామిలీ డాక్టర్ విధానంతో గ్రామాల్లో వైద్యసేవలను విస్తృతం చేయగలిగామన్నారు. కర్లాం గ్రామానికి వివిధ పథకాల రూపంలో సంవత్సరానికి రూ.4 కోట్ల మేర ప్రయోజనం కలుగుతుందని ఎంపీ పేర్కొన్నారు.

**సేవల విస్తృతమే ప్రభుత్వ ధ్యేయం : కలెక్టర్:** సేవలను విస్తృతం చేయటమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి.ఎస్ పేర్కొన్నారు. మౌలిక వసతులను కల్పించేందుకు వివిధ చర్యలు తీసుకుంటున్నామని, నాడు-నేడు ద్వారా విద్య, వైద్య రంగంలో సదుపాయాలు కల్పించామని గుర్తు చేశారు. సచివాలయాల ద్వారా క్షేత్ర స్థాయిలోనే అన్ని రకాల సేవలు అందిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో భాగంగా సచివాలయం, రైతు భరోసా కేంద్రం, గోదాం నిర్మించేందుకు గాను ఎకరా స్థలాన్ని ప్రభుత్వానికి అందించిన దాతలు చిట్టి పెద్దప్పలస్వామి, బంగారు నర్సింహులు, బడ్నాన జగ్గునాయుడు, చిమిటి పెంటయ్య కుటుంబ సభ్యులను మంత్రి, ఎంపీ, జిల్లా కలెక్టర్ తదితరులు దుశ్శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ ఛైర్మన్ చినరామునాయుడు, స్థానిక సర్పంచి భాగ్యలక్ష్మి, ఎంపీపీ అనంతరావు, ఇతర ప్రజా ప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అవినాష్ ప్రజాదర్బార్!

సీబీఐ అధికారులు చేసిన విచారణలో గుర్తించినట్లు వారి కదలికలపైన నిఘా పెట్టి ఆరా తీస్తున్నట్లు తెలు స్తోంది. ఈ కేసులో అనుమానితులుగా వివేకా ఇచ్చిన పేర్ల ప్రకారం కూడా సీబీఐ అధికారులు దర్యాప్తు చేస్తున్నట్లు తెలియవచ్చింది. ఎంపీ అవినాష్ మినహా మిగిలిన అనుమానితుల జాబితాలో ఉన్న వారిని అరెస్టు చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ముందు అనుమానితులందరినీ అరెస్టు చేసి ఆ తరువాతనే చివరగా ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డిని అరెస్టు చేసే దిశగా సీబీఐ అధికారులు యోచిస్తున్నట్లు సమాచారం. సీబీఐ అధికారులు కడప రోడ్డులోని చందమామ దాబా సమీపంలో చాలా సమయం వరకు నిఘా పెట్టారు. ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి హైదరాబాదు నుండి పులివెందులకు చేరుకున్నారన్న విషయం తెలుసుకున్న వైకాపా కార్యకర్తలు పెద్దఎత్తున ఎంపీ స్వగృహం వద్దకు వచ్చి ఎదురుచూశారు. మధ్యాహ్నం పైగా ఇంటికి చేరుకున్న ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి అందరినీ క్యాంప్ కార్యాలయం వద్దకు వెళ్లంటి అక్కడ ప్రజాదర్బార్ నిర్వహిన్నట్లు తెలుపడంతో ప్రజలంతా అక్కడికి చేరుకున్నారు. అలాగే ప్రజాదర్బార్ నిర్వహిస్తున్నారన్న విషయం తెలుసుకున్న చుట్టుపక్కల మండల నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున క్యాంపు కార్యాలయం చేరుకున్నారు. మధ్యాహ్నం 3.00గంటల నుండి ప్రారంభమైన ప్రజాదర్బార్ రాత్రి 9.00గంటలకు పైగా నిర్వహించారు. ఇలా ఎంపీ అవినాష్‌రెడ్డి కార్యకర్తలు, ప్రజలతో బిజీబిజీగా గడిపారు. దీంతో ఊరిలో ఎంపీ.. ఊరి బయట సీబీఐ అధికారులు ఉన్నట్లు అయింది. దీంతో పులివెందులలో ఏ నిమిషయానికి ఏం జరుగుతుందోనని ప్రజల్లో టెన్షన్ వాతావరణం నెలకొంది.

**దస్తగిరి భద్రతపై ఆరా తీసిన సీబీఐ:** వివేకా హత్యకేసులో అప్రూవర్‌గా మారిన ప్రధాన నిందితుడు దస్తగిరి ఇంటికి సీబీఐ అధికారులు మంగళవారం చేరుకుని భద్రతపై ఆరా తీశారు. ఈ మధ్యకాలంలో ఈ కేసుకు సంబంధించిన కీలకమైన ఇంటర్వ్యూలు, పత్రికల్లో దస్తగిరి ఇవ్వడం జరిగింది. ఈ నేపథ్యంలో ఎవరినుంచైనా బెదిరింపులువచ్చాయా అని దస్తగిరిని, ఆయన కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. ఎవరినుంచైనా బెదిరింపులు వచ్చినా భద్రత విషయంలో అనుమానం కలిగినా వెంటనే తమ దృష్టికి తేవాలని, తగిన భద్రతను కల్పించేలా చేస్తామని సీబీఐ అధికారులు భరోసా ఇచ్చినట్లు తెలిసింది.

# అంతా దోపిడి రాజ్యమే

రన్నారు. ఒక వ్యక్తికి క్యాన్సర్ వస్తే ఆ కుటుంబం మొత్తం సర్వనాశనం అవుతుందని ఈ సైకో వల్ల రాష్ట్రం మొత్తం నాశనమవుతుందన్నారు. రాష్ట్ర ప్రజలకు బంగారు భవిష్యత్తు టిడిపితోనే సాధ్యమని, 2024లో టిడిపి అధికారంలోకి రావడం తథ్యమన్నారు. ప్రపంచంలో ఎక్కడ ఉన్నా వెతికి మరి శిక్షిస్తామని తెలిపారు.

# దేశాన్ని కాపాడుకుందాం

తెల్చుకోవాలన్నారు. బీజేపికి వ్యతిరేకంగా కలిసి వచ్చే శక్తులతో దేశ ఐక్యత కోసం భారత రాజ్యాంగం రక్షణ కోసం గిరిజన హక్కులు చట్టాలు రక్షణ కోసం భవిష్యత్తులో పోరాటానికి పార్టీ ముందుంటుందని తెలిపారు. కాగా కార్యక్రమంలో పాల్గొన్న మరో ముఖ్యఅతిధి సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జెవి సత్యనారాయణ మాట్లాడుతూ గిరిజన అభివృద్ధి కోసం బీజేపీ రాష్ట్రంలో ఉన్న వైసీపీ ప్రభుత్వం చేసిన అభివృద్ధి ఏంటని ప్రశ్నించారు. గిరిజన ప్రాంతంలో విద్యా, వైద్యం, మౌళిక సమస్యలు పరిష్కారం చేయకుండా హైవే రోడ్డు నిర్మాణం వలన గిరిజనులు అభివృద్ధి సాధ్యం కాదన్నారు. మారుమూల ప్రాంతంలో వైద్యం పొందాలంటే డోలిమోత తప్పడం లేదన్నారు. గిరిజన యూనివర్సిటీ నిర్మాణం వలన గిరిజనులకు ఉచిత చదువులు అందించడానికి ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారని ప్రశ్నించారు. ఏజెన్సీ ప్రాంతంలో ప్రభుత్వం పర్యాటకం పేరుతో విస్తరణ చేస్తుందని దీనివలన గిరిజన నిరుద్యోగ యువతకు ఎటువంటి ఉపయోగం లేదని చెప్పారు. గిరిజన హక్కులు చట్టాలు కోసం అనేక పోరాటాలు జరిగిన సంఘటన ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. సీపీఎం పార్టీ అల్లూరి జిల్లా కార్యదర్శి పి.అప్పలనర్స మాట్లాడుతూ బోయ వాల్మీకులకు ఎస్టీ జాబితాలో కలిపి గిరిజనులకు ఉన్న శతశాతం రిజర్వేషన్ తొలగించే కుట్ర జరుగుతుందని హైడ్రో పవర్ ప్రాజెక్ట నిర్మాణం చేసి ఆ ప్రాంతంలో ఉన్న గిరిజనులకు నిలువ నీడ లేకుండా చేయడానికి కుట్ర చేస్తున్నట్లు చెప్పారు. పోలవరం ప్రాజెక్టు జాతీయ ప్రాజెక్టుగా గుర్తించిన ప్రాంతంలోనే ఉన్నటువంటి ఆదివాసులకు ఎటువంటి పరిహారం ఇవ్వకుండా నిర్వాసితులుగా మార్చారని తెలిపారు. ఈ ముంగింపు బహిరంగ సభకు సీపీఎం పార్టీ జిల్లా నాయకులు వి. ఉమామహేశ్వరరావు, బి.సన్నిబాబు, వివి జయ కిండంగి రామారావు, బోనంగి చిన్నయ్య పడాల్, కే.త్రినాథ్ పొద్దు బాలదేవ్, సుంకర మెట్ట సర్పంచ్ గెమ్మెలి, చిన్నబాబు, భీమరాజు, ఎస్.హైమావతి, టోకరు సర్పంచ్ కె.మోస్య, పి.రామన్న, ముంచంగిపుట్టు వైస్ ఎంపీపీ సత్యనారాయణ, జె.భగత్ రామ్, సూరిబాబు, టి.జోషి, అనంతగిరి సర్పంచ్ రూతు, నాగులు, బుజ్జిబాబు, సిపిఐ జిల్లా కార్యదర్శి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# మన్‌కీబాత్‌కు 100 కోట్ల వీక్షకులు

తెలిపారు. 2014 అక్టోబరు మూడవ తేదీనుంచి ప్రారంభించిన ఆకా శవాణి మన్‌కీబాత్‌కార్యక్రమం నిర్విరామంగా ప్రతి నెల చివరి ఆదివారం కొనసాగిన సం గతి తెలిసిందే. ఈ నెల 30వ తేదీ శతాధిక మన్‌కీబాత్‌కార్యక్రమం ప్రసారం కానుంది. ఇందుకు సంబంధించి ఉత్తర, దక్షిణ, తూరు, పశ్చిమ ప్రాంతాలనుంచి డేటా సేకరించినట్లు ఐఐఎం వెల్లడించింది. ఒక్కొక్క జోన్‌కు కనీసం 2500 మందినుంచి స్పందనలను సేకరించారు. 23కోట్లమంది ఈ మన్‌కీబాత్‌ను రెగ్యులర్‌గా వీక్షించారని, 41కోట్లమంది సందర్భానుసారం వీక్షించినట్లు తేలింది. 65శాతం మంది హిందీ వెర్షన్ చూసారు. 18 శాతం మంది ఇంగ్లీషుప్రసారంచూసారు. 86 వృత్తుల్లోని వారు 64శాతం మంది వీక్షించినట్లు తేలింది. అసంఘటిత రంగం, స్వయం ఉపాధి రంగం మాత్రమేకాకుండా విద్యార్థుల్లోకూడా 23శాతం మంది మన్‌కీబాత్‌ను వీక్షించారు. విద్యావేత్తల్లో అంటే ఉపాధ్యాయులతోసహా తొమ్మిదిశాతం, గృహిణులు నాలుగుశాతం వీక్షించినట్లుతేలింది. పదోతరగతి చదువుతున్న విద్యార్థులు 18.87శాతం, అండర్‌గ్రాడ్యుయేట్లు 31.42శాతంమంది వీక్షించినట్లు సర్వేలో తేలింది. పట్టభద్రులు 13.20శాతం, 16.21శాతం మంది పోస్టుగ్రాడ్యుయేట్లు మన్‌కీబాత్‌ను వీక్షించినట్లు తేలింది. తాము టివిలో చూసామని 44.7శాతం మందిచెప్పారు. 37.6శాతంమంది మొబైల్‌లోచూసామన్నారు. 17.6శాతం మంది రేడియోలోచూసామని చెప్పారు. 19నుంచి 34 ఏళ్లలోపువారు 62శాతంమంది ఉంటే 3.2శాతంమంది 60 ఏళ్లకుపైబడినవారున్నారు.

# పోలవరం కుడి కాల్వలో తవ్వకాలు!

భారీగా తవ్వినమట్టిని అక్రమంగా తరలిస్తున్నారనే అభియోగించారు. దీనిపై ఎన్ని ఫిర్యాదులు చేసిన జలవనరులశాఖ స్పందించడంలేదని ఆరోపించారు. కుడి కాల్వలో అక్రమ తవ్వకాలను నియంత్రించాలని పిటిషనర్ కోరారు. ఈ పిటిషన్‌పై గతంలో విచారించిన హైకోర్టు ధర్మాసనం కుడికాల్వలో తవ్వకాలను నిలిపివేయాలని ఆదేశించింది. ఇందుకు సంబంధించిన సమాచారాన్ని జలవనరులశాఖను కోరింది. ఈ నేపథ్యంలో కోర్టు కుడికాల్వలో తవ్వకాలు ఆపాలని ఆదేశించినప్పటికి కాల్వలో తవ్వకాలు జరుగుతున్నాయంటూ పిటిషనర్ తరపు న్యాయవాది ధర్మాసనం దృష్టికి మంగళవారం కేసు విచారణ సందర్భంలో తీసుకుని వెళ్ళారు. అందుకు సంబంధించిన దృశ్యాలను ఆధారాలుగా కోర్టుకు పిటిషనర్ చూపించారు. వాటిని పరిశీలించిన అనంతరం కుడికాల్వలో కోర్టు ఆదేశాలున్నప్పటికి, తవ్వకాల కొనసాగింపు జరుపడం సరికాదని ఈ హైకోర్టు జలవనరుల శాఖపై మండిపడింది. వ్యవహారంలో జలవనరుల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ, చీఫ్ ఇంజనీర్ వ్యక్తిగతంగా కోర్టు హాజరు కావాలని ఆదేశాలు జారీ చేసింది.

## వారం - వర్జ్యం

26-4-2023 బుధవారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం,
వైశాఖ మాసం, శుక్ల పక్షం, కార్తి అశ్వని
షష్ఠి ఉ.10-58; పునర్వసు పూర్తి
వర్జ్యం సా.05-16 ల 07-01
రా.కా. మ.12-00 ల 1-30
యమగండం ఉ.7-30 ల 9-00 వ
దుర్ముహూర్తం ఉ.11-36 ల 12-24 వ

## వార్తాఫలం

**మేషం:** ప్రత్యర్థుల వ్యూహాలను చాకచక్యంతో ఎదుర్కొంటారు. ప్రయాణ సూచన.

**వృషభం:** చిన్ననాటి మిత్రులను కలుసుకుంటారు. ఆరోగ్యం బాగుంటుంది.

**మిథునం:** ఆదాయానికి తగిన ఖర్చులుంటాయి. క్రయ-విక్రయాలు సామాన్యం.

**కర్కాటకం:** వ్యాపారులకు లాభదాయకం. వృత్తి రంగాల్లో వున్నవారికి పోటీ అధికం.

**సింహం:** శుభ కార్యాలకు అనుకూలం. దీర్ఘకాలిక సమస్యలు పరిష్కారమవుతాయి.

**కన్య:** సంతానాభివృద్ధి సంతృప్తికరం. వ్యాపారులకు పోటీ ఏర్పడుతుంది.

**తుల:** చర్చలు ఫలిస్తాయి. కుటుంబ సమస్యలు పరిష్కరించుకుంటారు.

**వృశ్చికం:** పేరు ప్రతిష్ఠలు లభిస్తాయి. క్రయ-విక్రయాలు లాభదాయకం.

**ధనస్సు:** తీర్థ యాత్రలు చేస్తారు. ప్రయత్నాలు ఫలిస్తాయి.

**మకరం:** తీర్థ యాత్రలు చేస్తారు. కుటుంబ గౌరవం పెంపొందుతుంది.

**కుంభం:** కీర్తి ప్రతిష్ఠలు లభిస్తాయి. మొండి బకాయిలు వసూలవుతాయి.

**మీనం:** రుణాలు తీరుస్తారు. కుటుంబ గౌరవం ఇనుమడిస్తుంది.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

## SINGAM KUIL GREEN TUESDAY
DrawDate on:25/04/23

DAY - SINGAM SERIES Dr No:184
1st Prize Rs.100000/- 473846
2nd Prize Rs.7000/- 04592
3rd Prize Rs.3500/-
11862 19718 20554 21312 23507
23975 43645 64166 86181 99109
4th Prize Rs.200/-
0483 2295 3770 4365 4446 7426 7569
8441 9368 9970
5th Prize Rs.100/-
0401 2138 3247 4619 4721 5320 7914
7946 8392 8605
6th Prize Rs.50/-
0027 1546 3058 4408 6365 7823 9090
0108 1734 3093 4521 6573 7970 9141
0140 1963 3130 4615 6752 8039 9274
0219 2004 3195 4791 6827 8246 9276
0393 2232 3262 4937 7005 8273 9555
0405 2303 3266 4997 7062 8284 9616
0437 2318 3396 5015 7190 8324 9668
0457 2587 3495 5071 7359 8341 9949
0514 2592 3680 5430 7381 8401 9974
0754 2663 3744 5442 7444 8610 9994
1264 2665 3809 5777 7492 8626
1275 2688 3948 5848 7671 8635
1440 2689 4022 5870 7693 8699
1443 2871 4297 6073 7777 8709
1507 3057 4405 6231 7786 8767

DAY - KUIL SERIES Dr No:184
1st Prize Rs.100000/- 988138
2nd Prize Rs.7000/- 88661
3rd Prize Rs.3500/-
13295 52438 55891 56240 63076
75148 75487 87907 89908 97924
4th Prize Rs.200/-
0294 0755 0908 1287 1800 7637 8012
8084 9465 9934
5th Prize Rs.100/-
0169 1353 1794 2636 3863 5070 6031
8826 9370 9977
6th Prize Rs.50/-
0091 1697 3072 4439 6048 7389 9075
0176 2180 3282 4460 6281 7447 9083
0447 2262 3339 4664 6303 7536 9362
0513 2323 3431 4912 6408 7686 9579
0536 2339 3444 4937 6440 7948 9594
0547 2340 3575 5018 6520 8072 9643
0782 2356 3604 5075 6573 8145 9778
0827 2399 3661 5539 6676 8254 9955
0937 2496 3782 5542 6937 8519 9988
1078 2590 3935 5622 6944 8630 9992
1346 2608 4041 5665 6997 8745
1370 2637 4084 5731 7290 8792
1551 3022 4100 5792 7309 8913
1573 3023 4176 6023 7320 9008
1621 3037 4256 6033 7322 9044

## ROSA DEAR SUPER TUESDAY
DrawDate on:25/04/23

DAY - ROSA SERIES Dr No:184
1st Prize Rs.100000/- 261587
2nd Prize Rs.7000/- 82859
3rd Prize Rs.3500/-
13711 14051 22236 50463 53218
56392 61862 82816 85650 93233
4th Prize Rs.200/-
0253 0900 4199 4780 5947 6381 6432
6529 6844 6913
5th Prize Rs.100/-
0319 0882 0948 1263 2360 2545 2712
4894 9058 9777
6th Prize Rs.50/-
0112 1288 2377 4279 5916 7570 8985
0160 1295 2494 4317 6175 7576 9282
0293 1349 2641 4361 6357 7646 9470
0294 1388 2831 4479 6658 7682 9578
0353 1421 2855 4524 6730 7764 9586
0427 1486 3019 4778 6830 7869 9760
0720 1540 3211 4951 6866 7914 9774
0732 1574 3317 4965 6919 7940 9841
0779 1646 3773 5141 6957 7997 9869
0821 1866 3797 5172 7167 8032 9928
0976 2017 3862 5361 7249 8311
0984 2142 3948 5708 7311 8451
1032 2219 4224 5731 7342 8635
1148 2245 4238 5801 7415 8731
1227 2306 4261 5850 7509 8859

DAY - DEAR SERIES Dr No:184
1st Prize Rs.100000/- 719181
2nd Prize Rs.7000/- 94612
3rd Prize Rs.3500/-
05929 26882 28397 60921 63800
77632 84089 87663 93139 98497
4th Prize Rs.200/-
0588 0898 1808 2202 3259 3262 3375
3489 3685 9524
5th Prize Rs.100/-
0179 0345 3846 5528 5850 6356 7373
7610 8349 8983
6th Prize Rs.50/-
0119 1696 3419 4150 5408 7345 8801
0168 1703 3426 4203 5423 7357 8943
0195 1866 3442 4241 5553 7364 8974
0317 2003 3453 4245 5764 7411 9120
0446 2252 3478 4246 5802 7591 9331
0562 2320 3534 4256 5987 7673 9414
1004 2463 3550 4311 6045 7755 9556
1055 2562 3768 4349 6522 7819 9576
1070 2697 3775 4402 6583 7915 9682
1192 2710 3783 4429 6695 7957 9818
1279 2773 3875 4761 6707 8058
1284 2776 3918 4817 6848 8204
1498 2778 4104 4926 7125 8271
1534 3155 4121 5181 7265 8314
1597 3326 4136 5344 7325 8627

## THANGAM VAIRAM CHANCE TUESDAY
DrawDate on:25/04/23

DAY - THANGAM SERIES Dr No:184
1st Prize Rs.100000/- 373695
2nd Prize Rs.7000/- 01050
3rd Prize Rs.3500/-
17960 19016 24398 32755 38764
42517 54613 69627 86762 99016
4th Prize Rs.200/-
1217 1414 2245 2346 2393 4941 5316
5682 6505 8682
5th Prize Rs.100/-
0231 2675 2871 3171 3281 5505 6262
8552 8562 8746
6th Prize Rs.50/-
0003 1286 3412 4635 6390 7614 9297
0138 1310 3460 4642 6427 7789 9405
0173 1572 3595 4801 6523 8064 9424
0185 1985 3628 4949 6625 8103 9473
0215 2071 3638 5228 6715 8175 9474
0228 2295 3665 5312 6853 8236 9519
0538 2409 3697 5645 6935 8252 9567
0540 2454 3775 5759 6942 8303 9798
0621 2467 4138 5778 6992 8532 9953
1004 2525 4282 5855 7142 8857 9957
1006 2528 4284 5953 7155 8867
1011 2617 4395 6029 7298 8913
1012 3101 4408 6206 7307 8935
1121 3122 4451 6251 7392 9138
1272 3205 4579 6347 7553 9208

DAY - VAIRAM SERIES Dr No:43
1st Prize Rs.50000/- 928352
2nd Prize Rs.7000/- 44277
3rd Prize Rs.3500/-
01578 16326 22900 35087 36735
46134 50756 52159 80826 96585
4th Prize Rs.200/-
0115 0784 1027 2853 3262 5277 6215
6346 9363 9447
5th Prize Rs.100/-
0018 0584 2571 2716 3990 4069 5499
5525 6188 6398
6th Prize Rs.50/-
0011 1581 3083 4621 6122 8133 9010
0383 1772 3279 4706 6353 8185 9173
0406 1965 3285 4825 6418 8234 9218
0437 2087 3360 4933 6561 8306 9248
0563 2156 3389 5036 6664 8309 9603
0879 2219 3574 5066 6684 8434 9613
0929 2280 3587 5084 7023 8485 9628
1002 2306 3588 5220 7103 8521 9644
1082 2509 3739 5235 7121 8587 9834
1091 2562 3761 5368 7416 8650 9939
1220 2591 3958 5373 7542 8651
1264 2613 4025 5634 7559 8663
1504 2617 4201 5984 7825 8681
1536 2798 4228 6016 8089 8766
1558 2940 4388 6089 8120 8812

## NALLANERAM MANI CHANCE TUESDAY
DrawDate on:25/04/23

DAY - NALLANERAM SERIES Dr No:184
1st Prize Rs.50000/- 239460
2nd Prize Rs.7000/- 26505
3rd Prize Rs.3500/-
28012 32937 33655 38630 38757
59678 74541 81302 86480 97488
4th Prize Rs.200/-
2502 2570 3810 5562 5613 6503 7133
7227 8191 9867
5th Prize Rs.100/-
2153 2348 2891 5477 5590 6908 7155
7621 9223 9360
6th Prize Rs.50/-
0296 1916 3426 4721 6066 7295 8760
0498 1974 3449 4769 6116 7352 8909
0584 2008 3566 4989 6149 7495 9024
0668 2043 3624 5021 6238 7686 9100
0929 2101 3768 5335 6267 7831 9216
0971 2309 3798 5357 6320 8026 9253
0978 2475 3887 5515 6322 8051 9472
1267 2538 3948 5598 6347 8153 9498
1403 2614 4118 5701 6387 8244 9616
1492 2745 4288 5758 6426 8331 9686
1598 2786 4339 5760 6535 8509
1638 2844 4347 5825 6903 8522
1692 3027 4354 5892 6977 8586
1710 3204 4624 5937 7194 8631
1773 3271 4682 6061 7279 8692

DAY - MANI SERIES Dr No:43
1st Prize Rs.50000/- 543782
2nd Prize Rs.7000/- 73207
3rd Prize Rs.3500/-
06096 13872 32535 33728 44844
45245 45614 80252 87989 92199
4th Prize Rs.200/-
0742 1673 2204 2636 3769 4979 5377
6102 6387 9111
5th Prize Rs.100/-
4304 4813 6750 7714 8128 8138 8596
9162 9418 9985
6th Prize Rs.50/-
0398 2253 3646 4799 6494 7458 9120
0427 2320 3670 4841 6505 7580 9283
0433 2403 3830 5127 6528 7799 9297
0478 2474 3915 5156 6641 7817 9410
0529 2503 4014 5320 6689 7911 9423
0651 2538 4114 5416 6728 8032 9560
0681 2555 4330 5574 6845 8069 9764
0690 2666 4456 5684 6847 8080 9778
0728 2698 4488 5734 7079 8180 9920
1130 3105 4495 5742 7190 8201 9933
1510 3166 4556 6031 7243 8216
1843 3232 4575 6084 7374 8380
1897 3445 4641 6098 7387 8515
2061 3479 4665 6311 7417 8614
2089 3618 4731 6425 7427 8752

## KUMARAN VISHNU MOON TUESDAY
DrawDate on:25/04/23

DAY - KUMARAN SERIES Dr No:184
1st Prize Rs.50000/- 738603
2nd Prize Rs.7000/- 35229
3rd Prize Rs.3500/-
10085 10403 10581 14115 22059
60559 73939 88220 89377 91479
4th Prize Rs.200/-
0777 1569 1611 1787 2466 4477 5868
5873 7923 9064
5th Prize Rs.100/-
2094 3499 3630 4718 5501 6485 6857
6967 7159 9979
6th Prize Rs.50/-
0077 1605 3008 4671 5669 7221 8628
0098 1618 3216 4678 5901 7223 8762
0332 1851 3272 4696 5950 7258 8803
0383 1967 3379 4842 5951 7311 8916
0544 2006 3579 4923 6288 7683 9051
0669 2199 3770 4935 6377 7756 9149
0755 2490 3798 5017 6605 8004 9247
0759 2519 3835 5064 6659 8097 9481
0895 2684 3926 5114 6661 8121 9698
1001 2701 4014 5239 6838 8182 9945
1031 2769 4029 5240 6895 8333
1073 2801 4451 5367 6998 8417
1387 2845 4478 5408 7047 8460
1396 2859 4573 5468 7122 8486
1575 2958 4580 5496 7135 8500

DAY - VISHNU SERIES Dr No:184
1st Prize Rs.50000/- 334456
2nd Prize Rs.7000/- 57305
3rd Prize Rs.3500/-
05470 16885 47289 56525 65286
70187 70762 73408 75773 97898
4th Prize Rs.200/-
0661 0975 2167 2785 2795 2990 5249
6342 7659 9507
5th Prize Rs.100/-
0292 0829 1572 1760 1915 2883 5221
7968 8997 9337
6th Prize Rs.50/-
0065 1390 3834 4865 6362 8117 9350
0068 1566 3839 5097 6557 8329 9475
0098 2099 3885 5110 6776 8408 9494
0130 2115 3984 5134 6911 8437 9521
0237 2245 4046 5324 6949 8445 9764
0361 2315 4197 5360 7005 8528 9777
0451 2798 4390 5571 7087 8543 9793
0522 2881 4440 5639 7093 8653 9873
0633 2910 4454 5643 7099 8731 9898
0636 2971 4550 5970 7221 8777 9941
0702 3041 4577 5988 7373 8931
0809 3086 4765 6118 7703 8964
0823 3465 4849 6235 7892 9119
1013 3766 4859 6236 7930 9141
1050 3825 4862 6317 8066 9200

## SWARNALAXMI LION CORAL TUESDAY
DrawDate on:25/04/23

SWARNALAXMI SERIES Dr No:184
1st Prize Rs.50000/- 831399
2nd Prize Rs.7000/- 75642
3rd Prize Rs.3500/-
18355 18712 29248 31126 42406
53606 64732 75240 86945 97604
4th Prize Rs.200/-
0303 1292 2356 3342 4563 4895 7083
7820 7967 8098
5th Prize Rs.100/-
0797 0870 0899 1000 2496 5148 5994
7103 9059 9501
6th Prize Rs.50/-
0099 1201 2626 3821 5765 7497 8649
0170 1457 2750 3898 6030 7566 8660
0202 1495 2803 4254 6062 7599 8770
0405 1711 2962 4318 6276 7610 8887
0444 1734 3114 4389 6373 7645 8953
0569 1746 3170 4610 6447 7663 9517
0589 1806 3190 4628 6794 7666 9736
0624 1837 3269 4642 6871 7681 9794
0703 1906 3292 4894 7028 7986 9796
0812 2041 3432 4902 7111 8217 9903
0902 2081 3470 4978 7178 8270
0925 2236 3643 5404 7227 8326
1037 2268 3719 5494 7340 8488
1062 2330 3767 5506 7398 8592
1131 2363 3792 5713 7406 8618

DAY - LION SERIES Dr No:43
1st Prize Rs.50000/- 139818
2nd Prize Rs.7000/- 41608
3rd Prize Rs.3500/-
17275 28148 28621 39594 41311
52962 63593 74685 85906 96244
4th Prize Rs.200/-
0381 1806 2019 2404 2930 4026 4879
5037 6183 6810
5th Prize Rs.100/-
0513 1106 1773 4436 5381 5856 6799
7426 8575 9734
6th Prize Rs.50/-
0150 1571 2971 4701 6521 7481 9339
0271 1671 3106 4766 6559 7569 9412
0287 1814 3404 4894 6657 7588 9517
0293 1866 3415 4954 6852 7767 9552
0295 1964 3567 5286 6907 7865 9588
0407 2279 3585 5408 6942 7930 9628
0433 2298 3600 5486 7119 7961 9843
0512 2414 3834 5500 7168 7982 9863
0529 2417 3977 5701 7169 8161 9900
0644 2544 4169 5897 7174 8187 9983
0840 2646 4172 5946 7233 8712
1030 2713 4204 6023 7237 9025
1424 2716 4449 6175 7240 9148
1488 2801 4509 6420 7304 9180
1550 2891 4530 6509 7435 9324

## జనసేన స్ఫూర్తిని దెబ్బతీసే యత్నం
### పార్టీ అధినేత పవన్



**అమరావతి, ఏప్రిల్ 24, ప్రభాతవార్త:** కొన్ని శక్తులు జనసేన స్ఫూర్తిని దెబ్బ తీసే కుట్రలు పన్నుతున్నారని పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. ఏపీ అభివృద్ధి, ప్రజాశ్రేయస్సు కోసం జనసేన పార్టీ శ్రమిస్తున్న తరుణంలో, జనసేన సైనికుల దృష్టిని మరల్చడానికి, భావ జాలాన్ని కలుషితం చేయడానికి నిరంతరం కొందరు ప్రయత్నిస్తున్నారని ఆయన అన్నారు. పార్టీ శ్రేణులను అప్రమత్తం చేస్తూ పవన్‌కళ్యాణ్ బహిరంగ లేఖరాశారు. జనసేన పార్టీ ప్రధానంగా నాలుగు అంశాలను దృష్టిలో ఉంచుకుని వ్యవహరించాలని ఆయన సూచించారు. మొదటిగా సరైన ఆధారాలు, అందుకు తగిన ధృవ పత్రాలు లేకుండా ఎవరిపైనా ఆర్థిక నేరారోపణలు చేయవద్దని చెప్పారు. మీడియాలో వచ్చిందనో, మరెవరో మాట్లాడారనో నిర్ధారణ కాని అంశాల గురించి మాట్లాడవద్దని ఆయన అన్నారు. సామాజిక మాధ్యమాల్లో వచ్చే సమాచారం ఆధారంగా పొత్తుల గురించి మాట్లాడవద్దని, పొత్తుల విషయంలో మేలు చేసే విధంగా తానే స్వయంగా నిర్ణయాలు తీసుకుంటానని అన్నారు. మనతో మంచిగా ఉండే పార్టీలలోని చిన్న చితకా నేతలు ఎవరైనా జనసేన గురించి విమర్శలు చేస్తే అవివారి వ్యక్తిగత విమర్శగానే భావించాలని, ఆ వ్యాఖ్యలను ఆయా పార్టీలకు ఆపాదించవద్దని అన్నారు. జనసేన తో కొన్ని పార్టీలు సానుకూలంగా ఉన్నాయని, జనసేన పట్ల ఆయా పార్టీలకు ఉన్న సానుకూల దృక్పదాన్ని దెబ్బతీసే కల్పిత సమాచారాన్ని జనసేన శ్రేణు లకు చేర్చే కుట్రలకు పాల్పడుతున్నారని పవన్ అన్నారు. ఇలాంటి కుట్రలను ఎదు ర్కొనేందుకుపార్టీలోని ప్రతిఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. మాట్లాడేముందు వాస్తవాలునిర్ధారించుకోవాలని పవన్ సూచించారు.

## దళితుల ఆత్మగౌరవం నిలిపే దిశలో జగన్ పాలన
### మంత్రులు నారాయణస్వామి, నాగార్జున, ఆదిమూలపు



ఎస్సీమంత్రుల సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి నాగార్జున,వేదికపై ఆదిమూలపు,నారాయణస్వామి,విశ్వరూప్

**విజయవాడ,ఏప్రిల్24,ప్రభాతవార్తప్రతినిధి:** దళితుల ఆత్మగౌరవాన్ని నిలిపే దిశలో సీఎం జగన్ సంక్షేమ పాలన కొనసాగుతుందని పలువురు ఏపీ మంత్రులు వ్యాఖ్యానించారు. వైఎస్సార్ పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి. మంత్రులు మేరుగు నాగార్జున, విశ్వరూప్, ఆదిమూలపు సురేష్ రాష్ట్రంలో ఎస్సీ సంక్షేమం గురించి చర్చించారు. వారితో పాటుగా ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి, ప్రభుత్వ చీఫ్‌విప్ చెవిరెడ్డి భాస్కరరెడ్డి, గురుమూర్తులు పాల్గొన్నారు. ఈ సమావేశం అనంతరం మంత్రులు మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో ఎస్సీలకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు దేశంలో మరే రాష్ట్రంలో లేవన్నారు. టీడీపీ ప్రభుత్వ హయాంలో దళితులు తీవ్ర నిర్లక్ష్యానికి గురయ్యారన్నారు. సంక్షేమంటే టీడీపీ మసిపూసి మారేడు కాయచేసిందన్నారు. ఎస్సీలకు కొన్ని పథకాలు పెట్టి అవి కేవలం టీడీపీ కార్యకర్తలకు అందేలా చేసి అవినీతికి పాల్పడిన పరిస్థితి ఉందన్నారు. వాటిన్నింటిని సీఎం జగన్ ప్రభుత్వం సరిదిద్దిందన్నారు. దళితుల ఆత్మగౌరవాన్ని నిలిపేదిశలో ఉపముఖ్య మంత్రి పదవితో పాటు ప్రభుత్వంలో కీలకబాధ్యతలు అప్పగించిందన్నారు. ఈ రోజు ఎస్సీ కుటుంబాలకు గతంలో ఎన్నడులేని విధంగా మేలు సీఎం జగన్ కలిగిస్తున్నారన్నారు. సంస్కరణ మార్పులు, సంస్కరణలు చేస్తూ ప్రధానంగా విద్య, వైద్యం వంటి అంశాల్లో గత నాలుగు సంవత్సరాలుగా సీఎం జగన్ అందించిన పరిపాలనపై తాము చర్చించినట్లు తెలిపారు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో సంక్షేమ పథకాల మీద ప్రతిపక్షాలు వక్రభాష్యంతో బురద జల్లే ప్రయత్నం చేస్తున్నాయన్నారు. వాటిని తిప్పికొట్టి ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాల గురించి వివరించాలని తీర్మానం చేసామన్నారు. తమ ప్రభుత్వం ప్రధానంగా జవాబుదారీతనం, పారదర్శకత, అవినీతి రహిత పాలనను మూల సూత్రాలుగా అడుగులు ముందుకు వేస్తోందన్నారు. దళితులు అత్యంత విశ్వాసంతో దైర్యంగా అన్నిరంగాల్లో రాణించేందుకు సీఎం జగన్ అవకాశం కల్పించారన్నారు. దళిత వర్గాల పిల్లలు పూర్వ ప్రాథమిక విద్య నుంచి ఉన్నత విద్యాస్థాయి వరకు విద్యను అభ్యసించే అవకాశం ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. విదేశీవిద్యావకాశాలను కల్పించిందన్నారు. విద్యా, వైద్య, ఉపాధి అవకాశాలను పేద వర్గాలకు అందుబాటులోకి తీసుకువచ్చిందన్నారు. ప్రతిపక్షనేత చంద్రబాబు దళితులపై కపట ప్రేమను చూపించే దిశలో పలు నాటకాలు ఆడుతున్నాడన్నారు. ఆయన ప్రయత్నాలను తిప్పికొట్టడంతో పాటుగా, నిజస్వరూపాన్ని ప్రజల ముందుకు ఉంచుతామన్నారు. దళిత వర్గాలపైకి చంద్రబాబు దాడులు చేయించే నీచస్థితికి దిగజారాడన్నారు. దళిత సోదరులకు సీఎం జగన్ నిరంతరం అండగా నిలిచి ఉంటారన్నారు.



సోమవారం గడపగడపకు మనప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి

## ప్రజల గుండెల్లో నిలిచిన సీఎం జగన్
### గడప గడపకు మన ప్రభుత్వంలో ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి

**సంబేపల్లి, ఏప్రిల్ 24, ప్రభాతవార్త:** సంబేపల్లె మండలం శెట్టిపల్లె గ్రామంలో 2వ రోజు సోమవారం నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వంలో ఎమ్మెల్యే, వైఎస్ఆర్‌సీపీ రాయచోటి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు గడికోట శ్రీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం జగన్ ప్రజల గుండెల్లో నిలిచిపోయారని తెలిపారు. డీసీఎంఎస్ మాజీ చైర్మన్ ఆవుల విష్ణువర్ధన్‌రెడ్డి, ఎంపీపీ ఆవుల నాగశ్రీలక్ష్మి, మాజీ జడ్పీటీసీ గొర్ల ఉపేంద్రరెడ్డి, జడ్పీటీసీ గొర్ల కవిత, గొర్ల రమేష్‌రెడ్డి, మండల కన్వీనర్ ఉదయ్‌కుమార్‌రెడ్డి, సర్పంచ్ వెంకట రమణ నాయక్, ఎంపీటీసీ రామరాజు, లయన్ ఎర్రపురెడ్డి బ్రహ్మానందరెడ్డి, ఒక్కీటర్‌రెడ్డి, అనిరుధ్‌రెడ్డి, వాయల్పాటి ఆనందకుమార్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి మల్లికార్జునరెడ్డి, శివారెడ్డిలతో కలిసి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. పాలెంగడ్డ పాపన్నగారిపల్లె, హరిజనవాడ, శ్రీహరికాలని, అదిరెమ్మపల్లెలో శ్రీకాంత్‌రెడ్డి ప్రజా సమస్యలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ జగన్ పాలనలో అర్హతే ఆధారంగా సంక్షేమ పథకాలు లబ్ధిఅందుతోందన్నారు. తహసీల్దారు మహేశ్వరిబాయి, ఎంపీడీవో నరసింహులు, వైస్ ఎంపీపీ పోతూరి రవీంద్ర నాయుడు, సర్పంచ్ పాల వెంకటరమణ నాయుడు, రాష్ట్ర కార్యదర్శి జేసీఎస్ కన్వీనర్ పల్లీ వెంకట రమణారెడ్డి, మాజీ ఎంపీపీ నాగిరెడ్డి, మండల వ్యవసాయ సహకార సంఘ అధ్యక్షుడు వాసుదేవరెడ్డి, కిశోర్‌రెడ్డి, మాధవయ్య, డీసీఎంఎస్ మాజీ డైరెక్టర్ బుల్లి వెంకటరమణ, మాజీ ఎంపీటీసీ శివయ్య, రమణారెడ్డి, లాయర్ శ్రీనివాసులురెడ్డి, శంకరయ్య నాయుడు, డీలర్ వెంకటేశ్వర నాయుడు, జనార్ధన్‌నాయుడు, నరేంద్రనాయుడు, ఉమా మహేశ్వర నాయుడు, మహేశ్వర, నాగరాజు, రాళ్లపల్లె ఆంజనేయులునాయుడు పాల్గొన్నారు.

## మీడియా అకాడెమీగా ప్రెస్ అకాడెమీ పేరు మార్పు



**విజయవాడ,ఏప్రిల్24,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ ప్రెస్ అకాడమీ పేరులో రాష్ట్ర ప్రభుత్వం స్వల్ప మార్పుచేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఇప్పటి వరకు ప్రెస్ అకాడమీ 'సి.రాఘవాచారి ప్రెస్ అకాడమీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్' పేరుతో వ్యవహారంలో ఉంది. ఇక ఈపేరులో స్వల్పమార్పులు అమలులోకి వస్తాయి. 'సి.రాఘవాచారి మీడియాఅకాడమీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్' గా వ్యవహారంలోకి వస్తుంది. ఆ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసినట్లు రాష్ట్ర సమాచార, పౌరసంబంధాల శాఖ కమిషనర్ తుమ్మా విజయకుమార్‌రెడ్డి సోమవారంమీడియాకు తెలిపారు. గతంలో మీడియా అంటే ప్రచురణ మాధ్యమాలు మాత్రమే పరిగణించడం జరిగేదన్నారు. మారిన పరిస్థితుల్లో ప్రింట్, ఎలక్ట్రా నిక్ మీడియాల నడుమ సమానత్వం ప్రతిబించేలా ప్రెస్ అకాడమీ పేరును మార్పు చేసినట్లు తెలిపారు. 2019లో ప్రముఖపాత్రికేయుడు సి.రాఘవాచారి మరణానంతరం ఆయన పేరును గౌరవార్ధంగా ప్రెస్ అకాడ మికి పెట్టిన విషయాన్ని గుర్తు చేసారు. ఆయన పేరుతోనే మీడియా అకాడమీ కొనసాగుతుందన్నారు. మీడియా అకాడమీ ద్వారా పాత్రికేయులకు పలుఅంశాల్లో ప్రభుత్వం సహకరిస్తోందని తెలిపారు. వారికి పునఃశ్చరణ తరగతులు, సర్టిఫికేట్ కోర్సుతో వృతిని పుణతలో శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు.

## వైద్యరంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చిన సిఎం
### లక్కిరెడ్డిపల్లెలో రూ.7కోట్ల నిధులతో 30 పడకల ఆసుపత్రి భవనాలు ప్రారంభం



ఆసుపత్రి భవనాలను ప్రారంభిస్తున్న దృశ్యం. చిత్రంలో ఎంపి మిధున్‌రెడ్డి, ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి తదితరులు

**లక్కిరెడ్డిపల్లె, ఏప్రిల్ 24, ప్రభాతవార్త:** వైద్య రంగంలో విప్లవాత్మక మార్పులను సీఎం జగన్ తీసుకొచ్చారని ఎంపీ మిథున్‌రెడ్డి, వైఎస్ఆర్‌సీపీ రాయ చోటి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డిలు అన్నారు. లక్కిరెడ్డిపల్లెలో రూ.7కోట్ల నిధులతో నిర్మాణాలు పూర్తయిన 30 పడకల ఆసుపత్రి భవనాలను సోమవారం ఎంపీ మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ మిథున్‌రెడ్డి మాట్లా డుతూ విద్య, వైద్య రంగాలకు జగన్ ప్రభుత్వం పెద్దపీట వేసిందన్నారు. పేద వారికి ఉచిత కార్పొరేట్ వైద్యం అందించేందుకు ఆరోగ్యశ్రీ మరింత పటిష్టం చేయడం జరుగుతుందన్నారు. ఆరోగ్య రంగంలో రాష్ట్రం ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్‌గా నిలుస్తుందన్నారు. కళ్ల ముందు అభివృద్ధి పను లు సాకారం అవుతుండడం సంతోషంగా ఉందన్నారు. ఎమ్మెల్యే శ్రీకాం త్‌రెడ్డి మాట్లాడుతూ వైద్య రంగంలో రాష్ట్ర ప్రభుత్వం విప్లవాత్మక మా ర్పులు తీసుకువస్తోందన్నారు. కార్పొరేట్‌కు ధీటుగా ప్రభుత్వ ఆసుపత్రుల భవనాలను నిర్మించడం జరుగుతోందన్నారు. రాయలసీమలోనే తొలిగ 30 పడకల ఆసుపత్రి నిర్మాణాలను పూర్తి చేసుకొని ప్రారంభించుకోవడం హర్షణీయమన్నారు. నాడు-నేడుతో ప్రభుత్వాసుపత్రుల రూపురేఖలు మారు తున్నాయన్నారు. త్వరలో రాయచోటి పట్టణంలో వందపడకల ఆసుపత్రి కూడా అందుబాటులోకి తీసుకువ స్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మద్దిరేవుల సుదర్శన్‌రెడ్డి, జడ్పీటీసీ రమాదేవి, మాజీ ఎంపీపీ రెడ్డయ్య, మార్కెట్ కమిటీ ఛైర్మన్ విశ్వనాథరెడ్డి, వైస్‌ఛైర్మన్ షాజహాన్, గం గమ్మ ఆలయ ఛైర్మన్ నరసిం హారెడ్డి, మండల ఉపాధ్య క్షుడు సమరసింహారెడ్డి, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ డైరెక్టర్లు విజయభాస్కర్, ఆసుపత్రి సూప రింటెండెంట్ నీలోఫర్ బేగం, కోఆప్షన్ సభ్యులు సయ్యద్ అమీర్, ఉపసర్పంచ్ రాజారెడ్డి, మండలంలోని సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, మాజీ సర్పంచ్‌లు, మాజీ ఎంపీటీసీ సభ్యులు, వార్డు మెంబర్లు, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జగన్ ప్రభుత్వం వంద రోజుల్లో పడిపోవడం ఖాయం
### కాంగ్రెస్ నాయకుడు,మాజీ ఎంపీ చింతామోహన్



**విజయవాడ,ఏప్రిల్24,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో సీఎం జగన్ ప్రభుత్వం ఇంకా వంద రోజుల్లో పడిపోవడం ఖాయమని కాంగ్రెస్‌నేత, ఎంపీ చింతా మోహన్ జోస్యం చెప్పారు. విజయవాడ ప్రెస్‌క్లబ్బులో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన అధికార వైకాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ విధానాలపై విరుచుకుని పడ్డారు. ఇందుకు సీఎం జగన్ అసమర్ధ పాలనా విధానాలు కారణమన్నారు. మన మిత్రుడి కొడుకు సీఎం అయ్యాడనుకున్నానన్నారు. ఒక్క ఛాన్స్ అని రాష్ట్రాన్ని అన్ని విధాలుగా నాశనం చేసారని విమర్శించారు. జగన్మోహనరెడ్డి రోజుకు ఐదారు గంటలు కూడా నిద్రపోవడం లేదన్నారు. కాంగ్రెస్ నుంచి వైకాంగ్రెస్ పార్టీకి వెళ్ళిన నాయకులంతా కాంగ్రెస్‌లోకి రావాలని పిలుపునిచ్చారు. వచ్చే ఎన్నికలలో కాంగ్రెస్ విజయం ఖాయమని ధీమా వ్యక్తం చేసారు. కేంద్ర బడ్జెట్ అంటేనే పెద్ద అంకెల గారడీ అన్నారు. దేశ సంపదను సంపన్నుల చేతిలో పెట్టేస్తున్నారన్నారు. ఇది అడిగిన రాహుల్‌గాంధీని ఇబ్బందులు పెట్టారని ఆగ్రహం వ్యక్తం చేసారు. ఇందిరాగాంధీ మనవడు, రాజీవ్‌గాంధీ కుమారుడిపై కక్ష సాధింపా అని ప్రశ్నించారు. ఆస్తులు త్యాగం చేసిన కుటుంబాలను మోడీ, అమిత్‌షాలు అవమానించారని మండిపడ్డారు. న్యాయస్ధానాల పనితీరు కూడా చాలా బాధాకరంగా ఉందన్నారు. రాజకీయ నాయకుల తరహాలో కొంతమంది న్యాయస్థానాల్లో పని చేస్తున్నారని తెలిపారు. ఢిల్లీలో ఏమైతే రాసిచ్చారో. సూరత్ కోర్టులో చదివారన్నారు. రాహుల్‌గాంధీ చేసిన తప్పేంటి, నీరవ్‌మోడీ, లలిత్‌మోడీ మోసం చేయలేదా అని నిలదీసారు. రాహుల్‌గాంధీ ఆ ఇంట్లో ఉంటే మీకేంటీ ఇబ్బందన్నారు. వెంకయ్యనాయుడికి రూ.వేలకోట్లు ఆస్తులు లేవా అని అడిగారు. కర్నాటకలో కాంగ్రెస్ పార్టీ విజయం ఖాయమని చింతా మోహన్ ధీమా వ్యక్తం చేసారు. రాష్ట్రంలో జర్నలిస్టుల పరిస్థితి అధ్వాన్నంగా ఉందన్నారు. మూడు పూటల్లో రెండు పూటలు కూడా గడవని పరిస్దితి నెలకొందని తెలిపారు. పేదల పరిస్దితి మరింత ఘోరంగా ఉందన్నారు. వేలమందిని కలిశాకే ఈ మాట చెబుతున్నానన్నారు. పేదల చేతిలో కనీసం రూ.10లు కూడా లేవన్నారు. విశాఖలో ఒక స్లమ్‌లో పేదలను కలిసానన్నారు. ఎంఎ సోషలాజీ చేసిన లక్ష్మి అనే మహిళ కుటుంబభారాన్ని మోస్తుందన్నారు. చదువుకున్న నిరుపేద మహిళ పరిస్దితి ఇది అని చెప్పుకొచ్చారన్నారు. వారికి కనీసం మరుగుదొడ్లు కూడా లేని దుస్దితి ఉందన్నారు. సబ్బం హరి మున్సిపల్ ఛైర్మన్‌గా ప్రారంభించిన పబ్లిక్ టాయిలెట్లును వాడుతున్నారన్నారు. ఏపీలో పేదల పరిస్దితి దీనాతిదీనంగా ఉందని చెప్పారు. పెన్షన్లు, స్కాలర్‌షిప్‌లు ఆపేశారన్నారు. కేంద్రంలో ఎన్‌డిఏ ప్రభుత్వం వచ్చే ఎన్నికల్లో పతనం అవుతుందన్నారు.

## గడపగడపలో ఎమ్మెల్యే బాలినేనికి నీరాజనం
### స్థానిక మస్యల పరిష్కారాలకు ఆదేశాలు జారీ

**ఒంగోలు కార్పొరేషన్, ఏప్రిల్ 24, ప్రభాతవార్త:** ఒంగోలు నగర కార్పొరేషన్ పరిధిలోని 5వ డివిజన్ గోపాలనగరం పరిసర ప్రాంతాలలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో శాసనసభ్యులు బాలినేని శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు. గడపగడపకు వెళ్ళి ప్రజలను పలకరించి వారి బాగోగులు అడిగి తెలుసుకున్నారు. ప్రతి గడపలో స్థానిక మహిళలు మంగళహారతులు పట్టి బాలినేనికి స్వాగతం పలికారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల విధానంపై ముఖ్యమంత్రి జగన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల అమలు అలాగే వారి సమస్యలను అడిగి తెలుసుకొన్న బాలినేని, గ్రామస్తులు తన ముందు ఉంచిన సమస్యల పరిష్కారానికి అధికారులకు ఆదేశించడంజరిగింది. ఈ కార్యక్రమంలో నగర మేయర్ గంగాడ సుజాత పాల్గొన్నారు. 5వ డివిజన్ కార్పొరేటర్ ఎందేటి పద్మావతి రంగారావు ఆధ్వర్యంలో జరిగిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు సీహెచ్ సత్యనారాయణరెడ్డి, కొల్లూరు శ్రీనివాసరావు, బొట్ల సుబ్బారావు, ఎందేటి వెంకటరావు, జమ్ము శ్రీకాంత్, కటారి సురేష్, తంబి సాయి, పటాపంజులా శ్రీనివాసులు, మోహన్‌రావు, నాగరాజు, వెంకట్, సతీష్, పట్టణ ప్రధాన కార్యదర్శి ఆవుల సురేంద్ర యాదవ్, గొల్లపోలు కృష్ణయాదవ్, వైశ్య కార్పొరేషన్ అధ్యక్షులు కుప్పం ప్రసాద్, గోలి తిరుపతి రావు, క్రాంతి కుమార్, గంట రామానాయుడు, పుచ్చకాయల గోవర్ధన్‌రెడ్డి, ట్రేడ్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి జాజుల కృష్ణ, ఈదుపల్లి గురునాథం, కుర్రా ప్రసాదబాబు, బొమ్మినేని మురళి, వల్లెపు మురళి, దాసరి కరుణాకర్, జడ వెంకటేష్, విక్టర్ పాల్, ఎం.మాల్యాద్రి, తోటపల్లి సోమశేఖర్, అద్దేపల్లి సురేష్, తూము వెంకటరావు, జై.పున్నయ్య, మరియమ్మ, తూము పద్మ, మాతా శిశు వైద్యశాల డైరక్టర్ సాదం విజయలక్ష్మీలీల, చిట్టి



బోయిన రమణ, జ్యోతి కోటేశ్వరమ్మ, బైరెడ్డి అరుణ, దాసరి శ్రీదేవి, కోటేశ్వరమ్మ, చింటూ మురళి, నిరూపంకుమార్, రామాంజి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీనాయకులు, అభిమానులు, మున్సిపల్ కమిషనర్ ఎం.వెంకటేశ్వరరావు, ఏసీపీ వెంకటరావు, మున్సిపల్ శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ బాబ్జి, హౌసింగ్ ఏఈ మస్తాన్, మెప్మా సిబ్బంది, అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

**33/11 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్ ప్రారంభం:** ఆంధ్రప్రదేశ్ మధ్య ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ 33/11 కేవీ సెమి ఇండోర్ విద్యుత్ ఉపకేంద్రం గుంటూరు రోడ్డు ఒంగోలు ప్రారంభోత్సవ కార్యక్రమానికి మాజీ మంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి, నగర మేయర్ గంగాడ సుజాత, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, విద్యుత్ డిపార్టుమెంట్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



మడ్డువలస కాలువ నిర్మాణపనులకు శంకుస్థాపనలో పాల్గొన్న మంత్రులు, తదితరులు

## మడ్డువలస రిజర్వాయర్ ఫేజ్2 కాలువ నిర్మాణానికి శంకుస్థాపన

**శ్రీకాకుళం, ఏప్రిల్ 24 ప్రభాతవార్త:** శ్రీకాకుళం జిల్లా పొందూరు మండలంలో మడ్డువలస రిజర్వాయర్ ఫేజ్ 2 కాలువ నిర్మాణం పనుల కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి 26 కోట్ల రూపాయలు మంజూరు చేసిన సందర్భంగా రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి అంబటి రాంబాబు, ఇన్‌చార్జ్ మంత్రి బొత్స సత్యన్నారాయణ, రాష్ట్ర శాసనసభాపతి తమ్మినేని సీతారాంలు శంకుస్థాపన చేశారు. రాష్ట్రంలో అభివృద్ధిని ప్రజలు గుర్తించాలని విద్యా శాఖామంత్రి బొత్స సత్యన్నారాయణ అన్నారు. ప్రతినీటి బొట్టు రైతుకు చెందాలని అందుకే రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టులకు నిధులను వైసీపీ ప్రభుత్వం కేటాయించింది. రాష్ట్రంలో ప్రతి గ్రామంలో నిర్మిస్తున్న సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, వెల్‌నెస్ సెంటర్లు అభివృద్ధి కాదా అని స్పీకర్ తమ్మినేని సీతారాం ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మాజీ మంత్రి కిల్లి కృపారాణి, జెడ్పీ చైర్మన్ విజయమ్మ, ఎమ్మెల్యేలు కిరణ్‌కుమార్, రెడ్డి శాంతి, ఎంఎల్‌సి దువ్వాడ శ్రీనివాస్, ఎమ్మెల్సీ నర్తు రామారావు, జెడ్పీటిసి, ఎంపిపి, ఎంపీటీసీ సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

## ప్రేమికురాలిపై నూనెపోసిన ఘనుడు అరెస్ట్



ఏలూరులోని దిశ పిఎస్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న డిఎస్పీ సత్యనారాయణ తదితరులు

**ప్రభాతవార్త-ఏలూరు:** ప్రేమించి పెళ్ళి చేసుకుంటానని నమ్మించి ఒక యువతిని గదిలో నిర్బంధించి లైంగిక వేధింపులకు పాల్పడి పైశాచిత్వానికి పాల్పడిన యువకుడిని 24 గంటలు గడవక ముందే ఏలూరు పోలీసులు అరెస్ట్ చేశారు. బాధితురాలు ఇచ్చిన వాంగ్మూలం మేరకు ఆ యువకుడిపై పలు సెక్షన్ల క్రింద కేసులు నమోదు చేశారు. ఇందుకు సంబంధించి సోమవారం ఏలూరులోని దిశ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఏలూరు త్రీ టౌన్ సిఐ వరప్రసాద్‌తో కలిసి దిశ డిఎస్పీ కెవి. సత్యనారాయణ వివరాలను వెల్లడించారు. ఏలూరు జిల్లా దెందులూరు నియోజకవర్గం పెదవేగి మండలం దుగ్గిరాల గ్రామంలోని జోసెఫ్‌నగర్‌కు చెందిన కంచర్ల ప్రియాంక అదే గ్రామానికి చెందిన సదర్ల అనుదీప్‌లు గత నాలుగు సంవత్సరాలుగా ప్రేమించుకుంటున్నారు. ఈ తరుణంలో ప్రియాంక కోనసీమ అంబేద్కర్ జిల్లాలోని కాకినాడ నగరంలో గల జెఎన్‌టియు కళాశాలలో బిటెక్ తృతీయ సంవత్సరం విద్యనభ్యసిస్తుంది. ఈ నేపథ్యంలో కాకినాడలో విద్యనభ్యసిస్తున్న ప్రియాంక వద్దకు అనుదీప్ ఈ నెల 5వ తేదీన వెళ్ళాడు. అక్కడ నుండి ప్రియాంకను తీసుకుని పాండిచ్చేరి రాష్ట్రంలో వున్న వేళంగిణి మాత దేవాలయానికి వెళ్ళి 9వ తేదీన ఈస్టర్ పండుగ పర్వదినాన్ని పురస్కరించుకుని అనుదీప్ యేసుక్రీస్తు మాల తీసివేశాడు. అనంతరం 10వ తేదీ తిరిగి తన స్వగ్రామమైన దుగ్గిరాల చేరుకుని ప్రియాంకతో శారీరకంగా కలవాలని లైంగికంగా వేధించాడు. దీంతో ప్రియాంక అందుకు అంగీకరించకపోవడంతో 11వ తేదీన ప్రియాంకపై మరిగించిన వేడినూనె కాళ్ళు చేతులపై పోసి తీవ్రంగా గాయపరిచి అప్పటి నుండి పలుమార్లు ప్రియాంకను శారీరకంగా అనుభవించాడు. ఆ విధంగా 12 రోజుల పాటు ప్రియాంకను నిందితుడు అనుదీప్ ఇంట్లో బంధించి శారీరకంగా, లైంగికంగా తీవ్ర వేధింపులకు గురిచేయడంతో ఈ నెల 22వ తేదీ రాత్రి ప్రియాంక అక్కడనుండి తప్పించుకుని వచ్చి తల్లిదండ్రులకు ఫోన్‌చేయడంతో వెంటనే వారు హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకుని ప్రియాంకను చికిత్సనిమిత్తం ఏలూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు జిల్లా ఎస్పీ మేరి ప్రశాంతి ఆదేశాలపై త్రీ టౌన్ సిఐ వరప్రసాద్ కేసునమోదు చేయగా నిందితుడిని ఏలూరు కొత్త బస్టాండ్ సమీపంలో సోమవారంఅరెస్ట్ చేసినట్లుచెప్పారు. ఈ కేసులో దర్యాప్తు వేగవంతంగా పూర్తి చేసి నిర్ణీత సమయంలో ఛార్జిషీటు దాఖలు చేయడంతో పాటు నిందితుడికి కఠినంగా శిక్ష పడి బాధితురాలికి న్యాయం చేసేందుకు అవసరమైన అన్నిచర్యలు తీసుకుంటామని డిఎస్పీ సత్యనారాయణ వెల్లడించారు. మహిళలపైఎవరైనా అఘాయిత్యాలకు పాల్ప డినా, వేధింపులకుగురిచేసినా కఠినచర్యలు తీసుకుంటామని డిఎస్పీ హెచ్చరించారు.

## పులివెందులలో టెన్షన్..టెన్షన్..

**పులివెందుల, ఏప్రిల్ 24, ప్రభాతవార్త :** మాజీమంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్యకేసుకు సంబంధించి కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డికి హైకోర్టుకు ఇచ్చిన మధ్యంతర బెయిల్, అవినాష్‌రెడ్డి ముందస్తు బెయిల్ పిటిషన్‌ను సుప్రీంకోర్టు కొట్టివేయడంతో పులివెందులలో టెన్షన్ వాతావరణం మొదలైంది. సోమవారం సీబీఐ అధికారులు పులివెందులలోని పలు ప్రాంతాలను పరిశీలించారు ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డిని అరెస్టు చేస్తే పరిస్థితి ఏ విధంగా ఉంటుందో దానిపై సీబీఐ దృష్టిసారించినట్లు తెలుస్తోంది. మరోమారు పులివెందులలో సీబీఐ అధికారులు ఎవరిని విచారించకపోవడంతో నిఘా పెట్టిందని తెలుస్తోంది. సుప్రీంకోర్టు తీర్పుతో సీబీఐకి అవినాష్‌ను అరెస్టు చేయడానికి ఉన్న అడ్డంకులు తొలగిపోవడం వల్ల ఏ సమయంలోనైనా అవినాష్‌రెడ్డితో పాటు మరికొంత మందిని సీబీఐ అరెస్టు చేస్తుందన్న టెన్షన్ పులివెందులలో కనిపిస్తోంది. వైఎస్ అవినాష్‌రెడ్డిని అరెస్టు చేస్తే ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్తగా పోలీసులు పట్టణంలోఅదనపుబలగాలు ఏర్పాటుచేసే ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తోంది.



పులివెందులలో సీబీఐ అధికారుల వాహనం

## రెండు ప్రాణాలను కాపాడిన కానిస్టేబుల్ సాహసం
### ప్రేమ జంటకు కౌన్సెలింగ్

**శ్రీకాళహస్తి,ఏప్రిల్ 24 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తిలోని స్వర్ణముఖి నదిలో దూకి ఆత్మహత్యకుపాల్పడిన ఓ ప్రేమ జంటను తన సాహసంతో, మానవతా ధృక్పథంతో కాపాడిన సంఘటన సోమవారం చోటు చేసుకుంది. కానిస్టేబుల్ కన్నయ్యను పలువురు అభినందించారు. కానిస్టేబుల్ నది మురుగునీటిలో పడి మునిగిపోతున్న జంటను కన్నయ్య అర్థరాత్రి అయినా ఖాతరు చేయక ఇద్దరి ప్రాణాలే ముఖ్యమని భావించి తన ప్రాణాల్ని సైతం లెక్కచేయక నదిలో దూకి కాపాడారు. రాత్రి బీట్‌లో ఉన్న కన్నయ్యకు నది పరిసరాల్లోని కొందరు ఫోన్ చేసారు. అలాగే 100 ఫోన్‌కు కాల్ చేసి చెప్పారు. ఇద్దరు మునిగి పోతున్నారని గుర్తించిన కానిస్టేబుల్ కన్నయ్య చిమ్మచీకటిలో కూడా నదిలోకి దూకేసారు.

**వేర్వేరుగా జీవించలేక:** శ్రీకాళహస్తి ముత్యాలమ్మగుడి వీధికి చెందిన టి.బిందుశ్రీ (22), శ్రీకాళహస్తి మండలం చుక్కలనిడిగల్లు గ్రామానికిచెందిన టి.వేణు(26) ప్రేమించుకున్నారు. అయితే విధివశాత్తు ఇద్దరువేరు వివాహాలు చేసుకున్నారు. ఈనేపథ్యంలో బిందుశ్రీకి వివాహమై భర్త వదలి పెట్టగా మరొకరిని పెళ్ళిచేసుకుంది. వేణుకు ఇటీవలే (నెల క్రితం) సూళూరుపేటకు చెందిన యువతితో వివాహమైనట్లు తెలిసింది. వేణు పట్టణంలోని ఓ బుక్‌స్టాల్‌లో గుమాస్తాగా పనిచేస్తున్నారు. వేణు కుటుంబం నిరుపేదలు కావటంతో ఆవులు మేపుకుంటూ ఇంటి వద్దనే ఉదయం పూట అల్పాహార దుకాణాన్ని ఏర్పాటు చేసుకొని జీవనం గడుపుతున్నారని తెలిసింది. అయితే ఇద్దరు ప్రేమించుకోగా వివాహం చేసుకోలేక పోయారు. దీంతో ఇద్దరు చావులోనైనా ఒకటి కావాలని భావించారు. ఆదివారం అర్థరాత్రి దాటిన తరువాత ఇద్దరు శ్రీకాళహస్తి పట్టణంలోని సన్నిధివీధిలోని జలవినాయక వంతెనపై నుంచి నదిలో దూకి ఆత్మహత్యకు పాల్పడ్డారు. అయితే ఈ సంఘటనను చూసిన జనం పోలీసులకు సమాచారం అందించారు. బీట్‌లో ఉన్న కానిస్టేబుల్, యువకుడు కన్నయ్య వారి మిత్రబృందం హెడ్ కానిస్టేబుల్ రవిచంద్ర, కానిస్టేబుళ్ళు గిరిబాబు, మునీంద్రలు సమాచారం అందుకోగానే సంఘటనా స్థలానికి చేరుకున్నారు. అయితే చిమ్మచీకటి నది లోతు తెలియదు. దాంతో కన్నయ్య సాహసించి నదిలో దూకాడు. ఇద్దరిని పట్టుకున్నాడు తాడు సహాయంతో ఇద్దరిని బయటకు లాగాడు. వన్‌స్టేషన్‌కు తరలిం చారు. వారిబంధువులను పోలీస్‌స్టేషన్‌కు పిలిపించి కౌన్సెలింగ్ ఇచ్చి అప్పగించారు. కానిస్టేబుల్ కన్నయ్య సాహసాన్ని పలువురు అభినందించారు. ఆయన చొరవతో రెండు ప్రాణాలను కాపాడగలిగారని సిఐ అంజూయాదవ్ అభినందించారు. ఈ సంఘటన కానిస్టేబుల్ కన్నయ్య చొరవను వివరిస్తూ జిల్లాఎస్‌పికి నివేదిక పంపారు.



నదిలో దూకి ఆత్మహత్యకు పాల్పడిన జంటకు కౌన్సెలింగ్ ఇస్తున్న పోలీసుఅధికారి



సోమవారం మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ఎంఎల్ఏ బియ్యపుమధుసూధనరెడ్డి, పార్టీ కార్యకర్తలు

## నాలుగు గోడలు కట్టేస్తే అవి టిడ్కో ఇళ్లా?
### వాటికి చెల్లింపులు జగనన్న చేసారు
### లోకేష్‌కు పాదయాత్రతో ఉన్న మతి పోయింది
### శ్రీకాళహస్తి శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి

**శ్రీకాళహస్తి,ఏప్రిల్ 24 ప్రభాతవార్త:** నాలుగువైపులా గోడలు కట్టేసి అవి టిడ్కో ఇళ్ళంటే ఎలా? తరువాతే కదా పనులున్నది? ఆ నాలుగుగోడలకు కూడా చెల్లింపులు ఎవరు చేసారు? ప్రస్తుత ముఖ్యమంత్రి జగనన్న అని శ్రీకాళహస్తి శాసన సభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి అన్నారు. సోమవారం పార్టీ కార్యాలయంలో వైయస్ఆర్‌సిపి అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మెగా పీపుల్స్ సర్వేలో కోటి కుటుంబాలు తమ అభిప్రాయాన్ని నమోదుచేసుకున్న సందర్భంగా జగనన్న మా భవిష్యత్తు కార్యక్రమం విజయవంతంపై మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బియ్యపు మధుసూధనరెడ్డి ఉద్వేగపూర్వకంగా మాట్లాడారు. అంధ్ర రాష్ట్ర ప్రజలకు జగనన్న చేసిన మంచిని ధైర్యంగా ప్రతి గడపకు వెళ్ళి వివరిస్తున్నామని అదే చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నపుడు ప్రజలకు చేసిన సంక్షేమాన్ని బుక్‌లెట్ రూపంలో గడప గడపకు పంపే ధైర్యం ఉందా? అని ప్రశ్నించారు. నేడు రాష్ట్రంలో పాదయాత్ర చేస్తున్న నారాలోకేష్‌కు ఉన్న మతిపోయినట్లు సవాళ్ళు విసురుతున్నారని నాలుగేళ్లలో జగనన్న చేసిన ప్రగతిని బుక్‌లెట్ రూపంలో ప్రజల వద్దకు తీసుకెళుతున్నాము. మీరుచేసిన అభివృద్ధి ఏమిటో ధైర్యం ఉంటే ప్రజలకు చెప్పండని సవాలు విసిరారు. పీపుల్స్ సర్వేలో కోటి కుటుంబాలు తమ అభిప్రాయాల్ని నమోదు చేసుకొని జగనన్నకు అండగా ఉంటామనే భరోసా ఇచ్చారన్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
మున్సిపల్ పరిపాలన & పట్టణాభివృద్ధి (A1) శాఖ

No.01/2023-24/AEE, ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు నోటీసు తేది: 18.04.2023

పనిపేరు : శ్రీకాకుళం జిల్లా కలెక్టర్ బంగ్లా యొక్క గ్రౌండ్ ఫ్లోర్‌లో జిల్లా కలెక్టర్ ఛాంబర్ నవీకరణ. అంచనా విలువ : రూ. 5,00,000/-. డౌన్‌లోడ్ ప్రారంభ తేది: 20.04.2023 ఉ.11.00గం. నుండి. స్వీకరణ చివరి తేది మరియు సమయం: 28.04.2023 సా.4.30గం. వరకు. సంబంధిత ఎస్ఇ పేరు మరియు చిరునామా : ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ప్రజారోగ్య డివిజన్ సర్వేను రిజర్వాయర్ కాంపౌండ్ ఎస్ఎస్ కాలనీ శ్రీకాకుళం. తదుపరి వివరాలను ఇ-ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేస్ www.apeprocurement.gov.in వద్ద చూడవచ్చును.

DIPR.No.9263/CL/Advt/1/1/2022-23 తేది: 24.04.2023 సం/-.ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (PH) శ్రీకాకుళం.

25-4Pg4 :Layout 1 4/25/23 1:04 AM Page 1



వార్త

మానవులంతా సమానులే, పుట్టుకతోగాక ప్రవర్తన వల్లే తేడా ఏర్పడుతుంది.

-వాల్తేర్

# వదలని వడగండ్ల వానలు!

మానవుడు ఎంతో సాంకేతిక పరిజ్ఞానం సంపాదించినా, మరెన్నో రంగాల్లో మరెంతో అభివృద్ధి సాధించినా ప్రకృతి ముందు తలవంచని పరిస్థితుల నుంచి బయటపడ లేకపోతున్నాడు. లేకుంటే ఏమిటి తీవ్రమైన ఎండలతో అల్లాడుతూ గుక్కెడు నీటి కోసంఎదురు చూస్తున్న ప్రజలపై ప్రకృతి గత రెండు,మూడు రోజులుగా చేస్తున్న బీభత్సంతో అనేకప్రాంతాలు అతలాకుతలం అవుతున్నాయి. ఉరుములు, పిడుగులతో వరుణదేవుడు సృష్టించిన కలవరం అపార కష్టనష్టాల పాలు చేస్తున్నది. ముఖ్యంగా ఈ వడగండ్ల వానలు అన్నదాతలను కోలుకోకుండా చేస్తున్నాయి.అకాలంలో కురుస్తున్న ఈవర్షాలు,ఈదురగాలుల హోరుకు, పిడుగుల శబ్దాలకు అందరూ గడగడలాడిపోతున్నారు.తెలంగాణపై ప్రకృతి కన్నెర్రచేసిందనేచెప్పొచ్చు. గంట,రెండుగంటలపాటు పడుతున్న ఈ వడగండ్ల వర్షాలు బీభత్సం సృష్టిస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో నిన్న ఆదివారం ఒక్కరోజే పిడుగులు పడి ఏడుగురు మరణించినట్లు అధికారవర్గాలే వెల్లడించాయి. ఇందులో ఇద్దరు పిడుగుల శబ్దానికి ప్రాణాలు వదిలారు. మరో ముగ్గురు తీవ్రగాయపడ్డారు. వ్యవసాయ రంగానికి జరిగిన, జరుగుతున్న నష్టాన్ని అంచనా వేయలేకపోతున్నారు. ఎందుకో ఏమోకానీ రైతుపచ్చగా ఉంటే చూసి ఓర్వలేక పగబట్టి, పిచ్చిబట్టి, పంతంబూని ప్రకృతి దెబ్బ మీద దెబ్బ కొడుతున్నట్లుగా ఉంది. ఏప్రిల్ రెండో వారం నుంచే వర్షాలు ఏమిటి?ఇప్పుడేకాదు ఈ యేడాదిజనవరి, ఫిబ్రవరి నుండే వర్షాలు ఆరంభమయ్యాయి. ముఖ్యంగా పండ్లతోటలకు అపార నష్టం కలిగించాయి. పూత దశలో ఉన్నప్పుడు పడిన ఈ వర్షాలతో జరిగిన నష్టం అంతా ఇంతా కాదు. ఇప్పుడు, అప్పుడు అనికాదు. ఎప్పుడు పడితే అప్పుడు అకాల వర్షాలు, వడగండ్లు రైతులపై ప్రభావం చూపుతున్నాయి.కలియుగం అంటే ఇదేకాబోలు.మనుషులతోపాటు కాలం కూడా మారిపోతున్నదేమోననిపిస్తున్నది. రుతువులు, వాటిని బట్టి కాలాలు, అందుకు అనుగుణంగా సాగు చేయాల్సిన పంటలను దృష్టిలో ఉంచుకొని విధి విధానాలను రూపొందించుకుంటారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రూపొందిస్తున్న ప్రణాళికలు, పథకాలు వీటికి తగినట్లుగా రూపకల్పన చేసేవే. రైతులు తమ అనుభవాలను బట్టి ఏపంట ఎప్పుడు వేయాలో ముందే ప్రణాళికలు వేసుకుంటారు. ఈ ప్రణాళికలన్నీ ఆయా రుతుపవనాలను బట్టే రూపొందించుకుంటారు. ఒక రకంగా చెప్పాలంటే రైతుజీవన విధానం రుతుపవనాలపైనే ఆధారపడి ఉంటుంది.ఇక సుడిగుండాలు, వాయుగుండాలు ఏర్పడడం కొత్తకాదు. వాటి వల్ల భారీ వర్షాలు కురవడం, అవి జనజీవనాన్ని అతలా కుతలం చేయడం కూడా రైతులకు అనుభవమే. ఇదంతా ఖరీఫ్ సీజన్‌లో జరుగుతుండడం సర్వసాధారణం.అలాగే రబీకి సంబంధించి వేసవి చివరిలో మే నెలలో రోహిణి కార్తె ముందో వెనుకో వడగండ్ల వానలు,గాలిదుమారాలు వచ్చిపంటలకు నష్టం జరగడం విన్నాం, కన్నాం. అందుకే రైతులు తమ పంటలను మే మొదటి రెండు వారాల్లోనే ఇంటికి చేర్చుకునే విధంగా ప్రణాళిక రూపొందించుకుంటారు. అటు వ్యవసాయశాఖకానీ,ఇటు నీటిపారుదలశాఖ కానీ అందుకు అనుగుణంగా కార్యాచరణ రూపొందిస్తాయి. కానీఇప్పుడు ఫిబ్రవరి నుండే అకాల వర్షాలు దాడిచేస్తున్నాయి. గత నెలలో కురిసిన అకాలవర్షాలతో తెలంగాణలోని 26జిల్లాల్లో లక్షయాభైవేల ఎకరాలకుపైగా నష్టం జరిగిందని అధికార వర్గాలే నిర్ధారించాయి.ఆయా రైతులను ఆదుకునేందుకు ఎకరాకు పదివేలరూపాయల చొప్పున ఆర్థికసహాయం చేసేందుకు రాష్ట్రప్రభుత్వం ముందుకు వచ్చింది. కానీ ఆ నష్టపరిహారం రైతులకు అందకముందే శని, ఆదివారాల్లో మళ్లీ వరుణదేవుడు విరుచుకుపడ్డాడు. వడగండ్ల వానలు బీభత్సం సృష్టించాయి. ఈసారి మామిడితోటల పరిస్థితి దారుణంగా తయారైంది.ఇక మొక్కజొన్న,మిర్చి, పత్తి లాంటివాణిజ్య పంటల రైతుల పరిస్థితి వర్ణనాతీతంగా ఉంది. సమృద్ధిగా నీరు ఉండడం, కరెంటు కొరత లేకపోవడంతో భారీగా పెట్టుబడులు పెట్టి సాగుచేశారు. ఇప్పుడు చేతికి అందుతుందనుకుంటున్న దశలో పంటలు నీటిపాలు కావడంతో వారికి దిక్కుతోచడంలేదు.కోతదశకు చేరుకున్నవరిపంటవడగండ్ల ధాటికి పొలాల్లోనే రాలిపోయింది. మామిడి కాయలు రాలిచెట్లు ఖాళీఅయ్యాయి. మిరప పంటరైతుల పరిస్థితి మరింత దారుణంగా ఉంది. ఇంకొన్ని ప్రాంతాల్లో కొనుగోలు కేంద్రాల్లో ధాన్యంకుప్పలు తడిసి ముద్దయిపోయాయి.ఒకటి,రెండు రోజుల్లో ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తరలించి విక్రయించాలనే ప్రయత్నంలో ఉన్న రైతులకు అకాల వర్షాలు కోలుకోలేని దెబ్బతీశాయి. ఈ వర్షాలు ఇప్పట్లో వదిలిపెట్టే పరిస్థితులు లేవనే వార్తలు ఆందోళన కలిగిస్తున్నాయి.దక్షిణ ఛత్తీస్‌గఢ్ నుంచి విదర్భ,తెలంగాణ, కర్ణాటక మీదుగా తమిళనాడు వరకు సగటు సముద్ర మట్టానికి 0.9కిలోమీటర్లఎత్తులో ఆవరించిన ఉన్న ఉపరితల ద్రోణిప్రభావంతో రాష్ట్రంలో మూడురోజులు వర్షాలు కురుస్తాయని తాజాగా హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది.గంటకు ముప్పై నుంచి నలభై కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు. అకాల వర్షాలు, వడగండ్ల కారణంగా రాష్ట్రంలో దెబ్బతిన్న పంటలను క్షేత్రస్థాయిలో పరిస్థితులను పరిశీలించి రైతులకు భరోసా కల్పించాలని ముఖ్యమంత్రి మంత్రులకు ఆదివారం ఆదేశించారు.ఆయన ఆదివారం అత్యవసరంగా ఉన్నతస్థాయి సమావేశం చేపట్టి పరిస్థితిని సమీక్షించారు. ప్రకృతిలో వస్తున్న మార్పుల కనుగుణంగా వ్యవసాయ క్యాలెండర్‌ను కూడా మార్చాల్సిన అవసరం ఉందేమోనని రైతులు అభిప్రాయపడుతున్నారు. మారిన, మారుతున్న కాలానుగుణంగా వ్యవసాయ సాగులో చేర్పులు, మార్పులు చేయాల్సిన అవసరంపై శాస్త్రజ్ఞులు ఆలోచించాలి.

నీవు దృఢంగా నిలబడే విషయాలపై నీ ప్రవర్తన, జారిపోయే అంశాలపై నీ ఖ్యాతి నిలబడతాయి.



రాబర్ట్ క్విలన్

ఎదురుగా నీకు భయపడినవాడు చాటుగా నిన్ను అసహ్యించుకుంటాడు.



థామస్ ఫుల్లర్

## ప్రజావాక్కు



### ఇడుపులపాయలో పేదలు లేరా?

రాష్ట్ర రాజధాని అమరావతిని ఏడారి, స్మశానం అని కీర్తించిన పాలకులు ఇప్పుడక్కడ భూములు రాష్ట్రంలో పేద వారికం దరికీ పంచుతారట! మరి ఇడుపులపాయలో పేదవారికి తమ తాతగారు ఆక్రమించిన భూములు తరతరాలుగా అనుభవిస్తున్నారు? ఆ భూములు ముందు అక్కడి పేదవారికి పంచవచ్చు కదా?ఇడుపుల పాయలో పేదలుఎవరు? పెత్తందార్లు ఎవరు? అలాగేమూడు రాజధానులు అంటున్నవారు,విశాఖలో ఆక్రమించుకుంటూ,అమరావతిలో పంచుతారా? మరికర్నూలు పేదలు అమరావతి వచ్చిఉంటారా? ఇదెక్కడిచోద్యం? నవ్విపోదురుగాక నాకేటి సిగ్గు అన్నట్లు ఉంది పాలకుల ధోరణి!

-ఉప్పలపాటి రాజా, గంగన్నగూడెం, ఏలూరుజిల్లా

### ఆదాయం పన్ను శాఖ దృష్టి సారించాలి!

మాజీ మంత్రి వివేకానందరెడ్డి హత్యలో రూ.40కోట్లు సుపారి ఇచ్చినట్లు సిబిఐ దర్యాప్తులో వెల్లడైనట్లు పత్రికల్లో కథనాలు వస్తున్నాయి. నిందితులు ఖరీదైన లాయర్లను నియమించుకుని దర్యాప్తు ముందుకు సాగకుండా అనేక అడ్డంకులు సృష్టించడం పిటిషన్ల మీద పిటిషన్లువేయడం, తమకు అనుకూలమైన మీడియాలో కొత్త కొత్త కథనాలను వినిపించడం చూస్తున్నాం. మరి నిందితులకు అంతడబ్బు ఎలాసమకూరింది. వారి ఆస్తులెంత? వారు కడుతున్న ఆదాయం పన్ను ఎంత? ఆదాయం పన్ను శాఖ ఇటువంటి కేసుల విషయంలో క్రియాశీలకంగా ఉండాలి. మరోవైపు నిందితులుతమకున్న రాజకీయ పలుకుబడితో లాబీయింగ్‌కు తెరతీసినట్లు కథనాలు వస్తున్నాయి. ఇంత జరుగుతున్నా అవినీతిని అరికడతామని చెబుతున్న కేంద్ర పాలకులు చోద్యం చూడటం విడ్డూరంగా ఉంది.

-జి.ఆర్.కృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

### మీ కాపురాల గొడవ ప్రజలకెందుకు?

ముఖ్యమంత్రి సెప్టెంబర్‌మాసం నుంచి తన కాపురం విశాఖలో అని ప్రకటించారు. వారి కాపురం ఎక్కడ అన్నది ప్రజల సమస్య కాదు. ఆ మేరకు తన పాదయాత్రలో కానీ ఎన్నికల వాగ్దాన పత్రంలో కాని చెప్పలేదు. మీరు పాదయాత్రలో ఏమి చెప్పారు? ఎన్నికల వాగ్దానపత్రంలో చేసిన వాగ్దానాల అమలే ప్రజలు కోరుతున్నారు. ఇదే సందర్భంలో ఉత్తరాంధ్రకే చెందిన బొత్స రాజధానికి కాపురానికి సంబంధం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. వారు ఎవరిని ప్రశ్నిస్తున్నారో ఎవరికీ అర్థంకాదు. మరో మంత్రి దాడిశెట్టి రాజా అందుకు భిన్నంగా ముఖ్యమంత్రి విశాఖలో కాపురంపెడితే ఉత్తరాంధ్రలో టిడిపి గల్లంతు అంటూ ఓ వెకిలి వ్యాఖ్య చేశారు.

-జి.భారతి, ఏలూరు, ఏలూరుజిల్లా

### ఖజానాకు ఇబ్బంది లేదా?

ఈనెల 17వతేదీన అనంతపురంజిల్లా నార్పలలో ముఖ్యమంత్రి జగనన్న వసతి దీవెన కార్యక్రమ కోసం కోట్లాది రూపాయలు వెచ్చించి సభా వేదికఏర్పాటు చేశారు. అయితే ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి వివరణ మేరకు ఖజానాలో నిధులు లేకపోవడంతో కార్యక్రమాన్ని చివరినిమిషంలో 26వతేదీకి వాయిదా వేయడం జరిగింది. సభావేదిక, కార్యక్రమం కొరకు అద్దెకు తీసుకువచ్చిన సామాగ్రి అంతా అలాగే ఉంచారు. సామాగ్రి సరఫరాదారులకు కోట్ల రూపాయలు బిల్లులు చెల్లించాల్సి వస్తుందని పత్రికల్లో వార్తలువస్తున్నాయి. మరి26వ తేదీకి నిధులు సమకూరుతాయా?లేక మరల వాయిదావేస్తారో ముఖ్యకార్యదర్శి పరిశీలించాలి? అసలు నిధులు అందుబాటు చూడకుండా కార్యక్రమాలు ఎలా నిర్ణయిస్తారో చాలా ఆశ్చర్యంగా ఉంది? బటన్ నొక్కుడికి నిధుల లభ్యతకు లింక్ ఉందా? బటన్ నొక్కినా నిధులు సమకూరిన తర్వాత లబ్ధిదారుల ఖాతాలకు జమ అవుతున్నాయి కదా? అధికారులు ఇస్తున్న సమాచారం, వివరణలు గందరగోళంగా ఉంటున్నాయి.

-జి.రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### ఫ్లై ఓవర్ నిర్మాణం చేయాలి

దక్షిణ మధ్య రైల్వే కాజీపేట బల్లార్షా సెక్షన్‌లోని కొలనూర్‌లోని రైల్వే గేటు వద్ద రైల్వే ఓవర్ బ్రిడ్జి లేనందువలన రోడ్డు ప్రయాణికులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ రైల్వే గేట్‌పైప్రతిరోజు అనేకరైళ్లు నిర్విరామంగా రాకపోకలు సాగిస్తుంటాయి. ఫలితంగా గేట్ వద్ద ప్రజలు 30నిమిషాల కంటే ఎక్కువ సేపు వేచి ఉండవలసి వస్తున్నది. రోగులను అంబులెన్స్‌ల ద్వారా కరీంనగర్‌లోని ఆస్పత్రులకు, కార్పొరైట్ వైద్య సదుపాయలు అందుబాటులో ఉన్నఇతర ప్రాంతాలకు తరలించేందుకు చుట్టుపక్కల గ్రామాల వాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. విద్యార్థులు కూడా ఎక్కువ ఇబ్బందులు పడుతున్నారు.

-దండంరాజు రాంచందర్‌రావు, హైదరాబాద్

### జోరుగా క్రికెట్ బెట్టింగ్

క్రికెట్‌ఆటకు మనదేశంలో ఉన్న మోజు, ఆదరణ అంతా ఇంతా కాదు.ప్రస్తుతం సీజన్ జరుగుతుంది.ఆటలో గెలుపు ఓటములు సర్వసాధారణం. అలాంటి ఆటను కొందరు జూదంలా మార్చేశారు. గతంలో రెండు జట్లలోని ఏ జట్టు గెలుస్తుందో, ఏ ఆటగాడుఎక్కువ పరుగులు సాధిస్తాడోపందెం కాస్తున్నారు. ఒకప్పుడు నగరాలు, పట్టణాలకే పరిమితమైన బెట్టింగ్ నేడు గ్రామీణ ప్రాంతాలకూ పాకింది.ప్రతిరోజు సాయంత్రం క్రికెట్ క్రీడాభిమానులు కళ్లన్నీ ఐపిఎల్ మీదే.

-చల్లాచంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# దేశంలో మరింతగా 'ఆపిల్' పెట్టుబడులు

**టెక్నాలజీపై ప్రధాని మోడీకున్న దార్శనికత, సానుకూల దృక్పథం భారత భవిష్యత్‌కు ఎంతో మేలు చేస్తుందని కూడా తన ట్వీట్‌లో ఆయన తెలిపారు. డిజిటల్ మార్గంలో భారత్ ఎలా రూపాంతరం చెందిందో క్లుప్తంగా కుక్‌కు ప్రధాని మోడీ వివరించినట్టు తెలిసింది. ఈ పర్యటనలో కుక్ వాణిజ్య రాజధాని ముంబయిలో, రాజకీయ రాజధాని ఢిల్లీలో అట్టహాసంగా రెండు అధీకృత ఆపిల్ స్టోర్లను ఆరంభించారు. అవి ఇంతకాలం విదేశాల్లోనే కనిపించేవి. ఇప్పుడు వాటిని దేశంలోనే సందర్శించి కొనుగోలు చేయవచ్చు. ఆపిల్ స్టోర్ అంటే చాలా మందికి అభిమానం, అనిర్వచనీయ తృప్తిని కలిగించే స్థలమని చాలా కాలంగా చెప్పుకుంటుంటే మురిసిపోయే వారిప్పుడు ఏకంగా ఆ ప్రత్యక్ష అనుభూతిని పొందడానికి అవకాశమేర్పడింది. వాస్తవానికి ఈ స్టోర్లు చాలా రోజుల క్రితమే తెరచుకోవలసింది కానీ కొవిడ్ మహమ్మారి కారణంగా వాయిదా పడుతూ వచ్చాయి.**



పుప్పల నరసింహం
సీనియర్ జర్నలిస్టు

అరచేతిలో స్మార్ట్‌ఫోన్ ఉంటే ప్రపంచాన్ని చదివేయొచ్చు. సమస్తం కరతలామలకం అవుతుంది. ఇక ఆపిల్ ఐఫోన్ ఉంటే వేరే చెప్పాలా? అదో ఇప్పుడు ఆ ఆపిల్ ఫోన్ భారతీయులకు మరింత దగ్గరవుతోంది. తాజాగా ఆపిల్ సిఇఒ టిమ్‌కుక్ ప్రధాని నరేంద్రమోడీతో భేటీ అయ్యారు. ప్రభుత్వ సహకారముంటే మరిన్ని పెట్టుబడులు భారత్‌లో పెట్టేందుకు సిద్ధంగా ఉన్నట్టు చెప్పారు. ఇప్పటికే పెద్దఎత్తున ఆపిల్ ఫోన్ తయారీకి గాను పెట్టుబడులు పెట్టి తమ యూనిట్లను విస్తరిస్తున్నారు. భారత పెట్టుబడిదారుల (టాటా)తో కలిసి సంయుక్తంగా భారత సెల్‌ఫోన్ పరిశ్రమ చిత్రపటాన్ని మార్చుతున్నారు. త్వరలో భారత్‌లోని తమ సంస్థల్లో పనిచేసే ఉద్యోగుల సంఖ్య రెండు లక్షలకు చేరుకుంటుందన్నారు. అలాగే ఎగుమతులు సైతం భారీగా పెరగనున్నాయన్నారు. తదనుగుణంగా తయారీ సామర్థ్యాన్ని పెంచనున్నట్లు తెలిపారు.ఐటి మంత్రి అశ్విని వైష్ణవ్, సహాయ మంత్రి రాజీవ్ చంద్రశేఖర్‌లను కూడా ఆయన కలిసి మరిన్ని విషయాలను చర్చించారు. వాటి సారాంశాన్ని ట్వీట్ ద్వారా పంచుకున్నారు. భారత్‌లో విస్తరించడానికి మరిన్ని పెట్టుబడులు పెట్టేందుకు తాము కట్టుబడి ఉన్నట్టు అందులో పేర్కొన్నారు. టెక్నాలజీపై ప్రధాని మోడీకున్న దార్శనికత, సానుకూల దృక్పథం భారత భవిష్యత్‌కు ఎంతో మేలు చేస్తుందని కూడా తన ట్వీట్‌లో ఆయన తెలిపారు. డిజిటల్ మార్గంలో భారత్ ఎలా రూపాంతరం చెందిందో క్లుప్తంగా కుక్‌కు ప్రధాని మోడీ వివరించినట్టు తెలిసింది. ఈ పర్యటనలో కుక్ వాణిజ్య రాజధాని ముంబయిలో, రాజకీయ రాజధాని ఢిల్లీలో అట్టహాసంగా రెండు అధీకృత ఆపిల్ స్టోర్లను ఆరంభించారు. అవి ఇంతకాలం విదేశాల్లోనే కనిపించేవి. ఇప్పుడు వాటిని దేశంలోనే సందర్శించి కొనుగోలు చేయవచ్చు. ఆపిల్ స్టోర్ అంటే చాలా మందికి అభిమానం, అనిర్వచనీయ తృప్తిని కలిగించే స్థలమని చాలా కాలంగా చెప్పుకుంటుంటే మురిసిపోయే వారిప్పుడు ఏకంగా ఆ ప్రత్యక్ష అనుభూతిని పొందడానికి అవకాశమేర్పడింది. వాస్తవానికి ఈ స్టోర్లు చాలా రోజుల క్రితమే తెరచుకోవలసింది కానీ కొవిడ్ మహమ్మారి కారణంగా వాయిదా పడుతూ వచ్చాయి. చివరికి కుక్ చేతుల మీదుగా అంగరంగ వైభవంగా ఇటీవల ప్రారంభోత్సవాలు జరుపుకున్నాయి. ఐఫోన్ ప్రియులకిది మధురానుభూతిని కలిగించింది. ఎక్కడ లేని ఉత్తేజాన్ని కలిగించింది. ఈ ఫోన్లలో కంప్యూటర్, ఐపాడ్, డిజిటల్ కెమెరా, సెల్‌ఫోన్ ఉండటం వల్ల ప్రత్యేకతను సంతరించుకొని వినియోగదారుల ఆదరణ అందుకుంటోంది. టచ్ స్క్రీన్ -ఇంటర్ ఫేస్ కలిగి ఉండటం అదనపు ఆకర్షణ. అద్భుత సౌలభ్యం. వ్యాపార, వాణిజ్యవేత్తలేగాక సాధారణ వినియోగదారులకు సైతం అనుకూలంగా, ఫ్రెండ్లీగా ఉండటంతో ప్రపంచమంతా ఈ



బ్రాండ్‌పై బహువిధాలుగా మనసు పారేసుకుంటున్నారు. 2007 సంవత్సరంలో తొలి ఐఫోన్ ఆవిష్కరణ ఓ విప్లవం. ఈ దశాబ్దంన్నర కాలంలో అనేక విధాలుగా ఆధునికీకరణ, రూపాంతీకరణలో ఇది చరిత్ర సృష్టించిందంటే అతిశయోక్తి అవదు. వర్తమానంలో ఐఫోన్ అల్ట్రా అందరినీ ఆకర్షిస్తోంది. ఈ సందర్భంలో ఆపిల్ సంస్థ సహవ్యవస్థాపకుడు స్టీవ్‌జాబ్స్ గూర్చి కొంత చెప్పుకోవాలి. ఆయన 1955లో అమెరికాలోని శాన్‌ఫ్రాన్సిస్కోలో జన్మించారు. 1970-80 నాటికి పయనీర్ ఆఫ్ పర్సనల్ కంప్యూటర్ అన్న గౌరవాన్ని దక్కించుకోవడమేగాక ప్రపంచ వ్యాప్త కంప్యూటర్ విప్లవానికి నాంది పలికారు. గొప్ప ఐటి ఆవిష్కర్తగా అందరి చేత మన్ననలందుకున్నారు. ఉత్తర భారతంలోని మార్మికవాది, నీమ్ కరోలీ బాబాపై ఆయనకు గురి ఏర్పడింది. అక్కడ మానసిక ప్రశాంతత పొంది గొప్ప సాంత్వనతో పునరుజ్జీవనం చెంది తిరిగి అమెరికా వెళ్లాడు. ఆ తరువాతనే ఆపిల్ ఆవిష్కరణ జరిగింది. ఆ విధంగా ఆపిల్ సంస్థ బీజంలో ఎదుగుదలలో భారత్ అందించిన స్ఫూర్తి, సత్తువ దాగి ఉందని ఇప్పటికీ చాలా మంది చెప్పుకుంటారు. ఇది నిర్వంద్వంగా భారత్ గర్వించదగ్గ అంశం. ఐటి రంగంలో ఆయన సాఫ్ట్‌వేర్, హార్డ్‌వేర్ డిజైన్, అభివృద్ధి చేయడంలో భారతీయత తొంగి చూసింది. అంతర్గతంగా, ఆక్సిజన్‌లా పనిచేసింది. ఇది దాచేస్తే దాగని సత్యం. ఆ రకంగా అసంఖ్యాక భారతీయ టెకీలకు ఆయనంటే ఇష్టం. నేడు సాంకేతిక పరిజ్ఞానం ముఖ్యంగా ఐటి రంగం వేయి రేఖలుగా వికసించి దూసుకుపోతున్న సంగతి తెలిసిందే. విచిత్రమేమిటంటే స్టీవ్‌జాబ్స్ డిజిటల్ విప్లవంతో ప్రపంచాన్ని కుదిపేస్తున్న సమయం, సందర్భాల్లో ఇక్కడ భారతదేశంలో వేయి ఆలోచనలు సంఘర్షించనీ అన్న చైనా నాయకుడు మావో మాటలకు ముగ్ధులైన నక్సలైట్లు మావోయిస్టులు సాయుధ విప్లవం పేర విధ్వంసాలకు తెరలేపడం ఇది ఎంత విడ్డూరం. ఈ రెండు విప్లవాల తీరుతెన్నులను తులనాత్మకంగా అధ్యయనం చేస్తే మానవాళిని ఏ విప్లవం గొప్పతీరాలకు, సముజ్వల భవిష్యత్ నిర్మాణంవైపు మళ్లిస్తుందో అర్థమవుతుంది. తాజాగా భారత్‌లో ఆపిల్ స్టోర్ ప్రారంభోత్సవ సమయంలో మావోయిస్టులు ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ ఎమ్మెల్యే విక్రమ్ మాండివి వాహన శ్రేణిపై కాల్పులు జరిపారు. ఆయన తృటిలో తప్పించుకున్నారు.ఈ రకమైన హింస-విధ్వంసం దశాబ్దాలుగా కొనసాగిస్తున్నా వారు లక్ష్యం చేరుకునే అవకాశం కనిపిస్తోందా? లేదు. లేదుగాక లేదు. స్టీవ్‌జాబ్స్ లక్ష్యం నెరవేరింది. ఆయన అభిమానులు ఆ లక్ష్యాన్ని మరింత ముందుకు తీసుకెళ్లుతున్నారు. ఆయన స్వప్నం నెరవేరింది. అనేక ఆవిష్కరణలు చోటు చేసుకున్నాయి. చోటు చేసుకుంటున్నాయి. మావోలది రాజకీయరంగమైనా తదనుగుణమైన లక్ష్యం గమనం, గమ్యం చేరుకోవాలి తప్ప విధ్వంసం, విచ్ఛిన్నం, నరమేధం ఎవరికి శోభనివ్వదుకదా? సమాజంలో ఏ రంగంలో ఉన్నవారైనా మొత్తం మానవాళి మరింత సాధికారతతో సౌకర్యవంతంగా జీవించేందుకు తోడ్పడాలి. గొప్పగా వెలుగొందేందుకు పాటుపడాలి. అప్పుడే సార్థకత. తాజాగా దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ సాంకేతిక విభాగం సభ్యుడు, ప్రముఖ మావోయిస్టు నాయకుడు దేవేందర్ రెడ్డితో పాటు మరొకరిని వరంగల్‌లో పోలీసులు అరెస్టు చేశారు. దండకారణ్యంలో వందల మంది జవాన్ల హత్యలవెనుక ఆయన హస్తముందని భావిస్తున్నారు. అతనిపై రివార్డు ఉంది.అతని భార్య జ్యోతి 1994 సంవత్సరంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో మరణించింది. ఇదో ఇలాంటి సంఘటనలు, అరెస్టులు, లొంగుబాట్లు, వృద్ధాప్యంతో నిష్క్రియాపరత్వం చెందడం వల్ల ఆ పార్టీ, ఆ ఉద్యమ లక్ష్యం నెరవేరే అవకాశాలు లేశమాత్రమైనా కానరావడం లేదు. ఇటు ఐటి రంగం, సాంకేతిక విప్లవం, కృత్రిమ మేధ ఆధారంగా ఎవరు ఊహించని సరికొత్త మార్పు (విప్లవం)ను ప్రజల్లో తీసుకొస్తోంది. అందుకే 'ఆపిల్' అందరికి అందుబాటులోకి వస్తోందనడం కాదంటారా?.●

# నూతన విద్యావిధానంలో మార్పులు అవసరం!

కె.విజయగౌరి

ఏ రాష్ట్రంలోనైనా జాతి నిర్మాణానికి విలువలు కలిగిన విద్యార్థులను తయారు చేయడమే విద్యావ్యవస్థ లక్ష్యం. కాని దానికి భిన్నంగా కేంద్ర ప్రభుత్వం అమలుకు తీసుకొచ్చిన జాతీయనూతన విద్యావిధానం జాతి లక్ష్యాలకు, రాజ్యాంగ సూత్రాలకు భిన్నంగా నిర్ణయాలు ఈ కాలంలో చేస్తున్నది. ఎలా అంటే ఇప్పటికే క్లస్టరైజేషన్, డిజిటలైజేషన్, విలీన ప్రక్రియలు, వృత్తి విద్యాకోర్సులలో అమలు వలన ఎటువంటి దుష్పరిణామాలను చవి చూస్తున్నామో అనుభవాలు రుజువు చేస్తున్నాయి. ఇది ఒకభాగం అయితే రెండవది సిలబస్లో, పాఠ్యాంశాలలో కూడా మితిమీరిన జోక్యం పెరుగుతుంది. తాజాగా 2023-24 విద్యాసంవత్సరానికి సంబంధించి 12వ తరగతి పాఠ్యపుస్తకాలలో చరిత్రకు సంబంధించిన చాప్టర్లను తొలగించారు. జాతీయ నూతన విద్యావిధానం అమలు సరిగ్గా కొవిడ్ విపత్తు సమయాన్ని చూసి, వ్యవస్థలన్ని పని చేయలేని విపత్కాల పరిస్థితులలో కేంద్ర ప్రభుత్వం అమలుకు పూనుకుంది. విద్యాసంస్థలు కోల్పోయిన పనిదినాలను దృష్టిలో పెట్టుకుని విద్యార్థులపై భారం తగ్గించాలని 30శాతం సిలబస్‌ను తగ్గించాలని ఎన్‌సిఇఆర్‌టి కూడా సూచించింది. వేటిని తొలగించాలి? ఎవరి అభిప్రాయాలు తీసుకోవాలనే ప్రక్రియగాని, పారదర్శకతగాని లేదు. 2021లోని సిలబస్‌ను తగ్గించేటప్పుడు విద్యార్థులపై భారాన్ని తగ్గించే విధంగాలేదు. పాలకుల భావజాలవ్యాప్తికి అడ్డంకిగా ఉన్న పాఠ్యాంశాలను తొలగించారు. కొవిడ్ విపత్తును అవకాశంగా మలుచుకొని, వారి ఎజెండా అమలుకు పూనుకున్నది. ఎన్ఇపి ముసాయిదాలను విడుదల చేసినప్పుడు అమలు అయితే ఎటువంటి ప్రమాదాలు వస్తాయని ఊహించామో అవే అంశాలు నేడు విద్యారంగంలో అమలు జరిగిపోతున్నాయి. లౌకికవాదం, ప్రజాస్వామ్యం, హక్కులు, పౌరసత్వం, ఉద్యమాలు, జాతీయవాదం, ప్రాంతీయ అవసరాలు, స్థానిక సంస్థలు,ప్రభుత్వాలు, ఆహారభద్రత,పర్యావరణం, పంచవర్షప్రణాళికలు, ఇతర దేశాలతో సంబంధాలు, అలీన విధానం, పర్యావరణం, సహజవనరులు, భిన్నత్వంలో ఏకత్వం లాంటి అంశాలకు సంబంధించిన పాఠ్యాంశాలను తొలగించారు. ఇవన్నీ మనదేశ చరిత్ర, వారసత్వ సంపదకు సంబంధించిన అంశాలు. సామ్రాజ్యవాదం నుండి విముక్తి పొందిన భారతదేశం స్వావలంబన కోసం చేసిన అనేక ప్రయత్నాలు. పంచవర్షప్రణాళికల




రూపకల్పన, ప్రభుత్వరంగ సంస్థల ఏర్పాటు వంటి లక్ష్యాలు ఈ పాఠ్యాంశాలలో ఉన్నాయి. ఒక్కమాటలో చెప్పాలంటే ప్రజాస్వామ్య వ్యవస్థకు పునాదులు. రాజ్యాంగ లక్ష్యాల సాధన, దేశ చరిత్రను పూర్తిగా కనుమరుగు చేస్తున్నారు. అంతేకాకుండా ఈ సమయంలో పాలకుల వైఫల్యాలకు సంబంధించిన ప్రపంచీకరణ విధానాలు, లింగవివక్ష, పెద్దనోట్ల రద్దు, జిఎస్టీ వంటివి అంశాలను తొలగించారు. మహాత్మాగాంధీకి సంబంధించిన పలు పాఠ్యాంశాలను ఎన్ఇపి అమలు నేపథ్యంలో ఎన్‌సిఇఆర్‌టి రూపొందించిన కొత్త పుస్తకాలలో తొలగించారు.హిందు, ముస్లిం ఐక్యత కోసం మహాత్మాగాంధీ చేసిన ప్రయత్నాలు వంటి పాఠ్యాంశాలు తొలగించారు. జాతీయోద్యమ కాలంలో లౌకిక విద్యకు, ప్రజాస్వామ్యంకోసం సార్వత్రిక విద్యకోసం డిమాండ్ పెరిగింది. కులమతాలకు అతీతంగా జాతిని ఐక్యంచేసే విద్యను కోరుకున్నారు. సామాజిక దురాచారాలకు వ్యతిరేకంగా సంఘ సంస్కరణల ఉద్యమాలు ప్రారంభంఅయ్యాయి. ఈ ఉద్యమాలు సామాజిక మార్పులకు దారితీసాయి. ఈ క్రమంలో ప్రగతిశీల శక్తులు,సంఘాలు,వ్యక్తులు, సంస్కర్తలు, ఏకమై బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా ఐక్యంగా పోరాడిన మనదేశ చరిత్ర మన బాలలకు,పౌరులకు అవసరం లేదా?పాలకుల విధానాలకు అనుగుణంగా వారు ఎక్కువ కాలం అధికారంలో ఉండటానికి ప్రజలందరికీ ఒకే భావజాలం కల్పించే ప్రయత్నంలో భాగంగా ఎన్ఇపిలో వాటిని చొప్పించారు. విద్యచోదకశక్తి కనుక తొలుత విద్యారంగాన్ని ప్రభావితం చేసే అనేకచర్యలు చేపట్టారు. విభిన్న జాతులు, మతాలు, కులాలు,సంస్కృతులు గల ప్రజల ప్రయోజనాలను కాపాడే మన రాజ్యాంగానికి భిన్నంగా చర్యలుమొదలు పెట్టారు. ప్రధానంగా యూనివర్సిటీలలో మత సంస్థల జోక్యం పెరిగింది. ఎన్‌సిఇఆర్‌టి, ఎస్‌సిఇఆర్‌టి డైరెక్టర్లను తొలగించారు. వారి స్థానంలో పెరిగింది.ఈ విధంగా చూస్తే ఏకపరీక్షా విధానం, ఏక సిలబస్ సిబిఎస్ఎఫ్ సిలబస్‌లో చరిత్ర వక్రీరణలు, సెమిస్టర్ విధానం,నేషనల్ కరికులమ్ ఫ్రేమ్‌వర్కులో మార్పులు వంటివి భారత విద్యారంగానికి ప్రమాదకరంగా, పెనుసవాళ్లుగా ప్రస్తుత పరిస్థితి ఉంది. మేధోపరమైన స్వేచ్ఛశాస్త్రీయ దృక్పథం, పెంపొందించడం ద్వారా ఈ సమాజంలో ఉన్న సామాజిక అసమానతలను తొలగించేటందుకు విద్యావ్యవస్థ దోహదపడాలి. తద్వారా రాజ్యాంగ విలువలైన ప్రజాస్వామ్యం, లౌకికవాదం, సాంస్కృతిక భాషా వైవిధ్యం సమానత్వాలను వ్యాపింపచేసే విధంగా మన విద్యావ్యవస్థ ఉండాలి.ఇటువంటి లక్ష్యాలు చేరుకోవడానికి దోహదపడే అంశాలు ఎన్ఇపిలో ఎక్కడా లేవు. కనుక ఎన్ఇపి వ్యతిరేక పోరాటంలో శక్తుల జోక్యం పెరగాలి. ●

# చికిత్స కంటే వ్యాధి నివారణ ముఖ్యం

రామకిష్టయ్య సంగనభట్ల

ప్రతి సంవత్సరం ఏప్రిల్ 15న ప్రపంచ మలేరియా దినోత్సవాన్ని జరుపుకుంటారు. ప్రాణాంతక వ్యాధి మలేరియా పట్ల ప్రజలలో అవగాహన పెంచడం, చికిత్స చేయడం, నివారించడం గురించి ప్రజలకు అవగాహన కలిగించడం ప్రపంచ మలేరియా దినోత్సవం ఉద్దేశ్యం. ఐదువేల సంవత్సరాల క్రితం నుండి మలేరియా మానవజాతిని పట్టి పీడిస్తున్నదని తేలింది. క్రీస్తు పూర్వం 2700 మొదలుకొని చైనాలో చాలాసార్లు మలేరియా లాంటి జ్వరాలు వచ్చినట్లు ఆధారాలు ఉన్నాయి. మలేరియా అనే పేరు 'మల అరియ' అనే ఇటాలియన్ పదాల నుండి పుట్టింది. మల అరియా అంటే చెడిపోయిన గాలి అని అర్థం. చిత్తడినేల ఉన్న చోట్ల మలేరియా అధికంగా ఉండటం వలన ఈ జ్వరాన్ని చిత్తడి జ్వరం అని కూడా పిలిచేవారు. 1880లో ఫ్రెంచి సైన్యంలో వైద్యుడైన చార్లెస్ లూయీ ఆల్ఫోన్సె లావెరెన్ అల్జీరియాలో పనిచేస్తున్నప్పుడు ఎర్రరక్తకణాలలో ఈ పరాన్న జీవులను కనుగొన్నాడు. ఈ పరాన్న జీవులే మలేరియా కారకాలని మొట్టమొదటిసారిగా ప్రపంచానికి చాటిచెప్పాడు. దీని వలన తరువాత కనుగొన్న ఇంకొన్ని విశేషాల వలన ఆయనకు 1907లో నోబెల్ బహుమతి లభించింది. మలేరియా పరాన్నజీవి జీవిత చక్రాన్ని సర్ రోనాల్డ్ రాస్ అనే శాస్త్రవేత్త సికింద్రాబాదు నగరంలో పరిశోధన చేస్తున్నప్పుడు 1897 ఆగస్టు 20న కనుగొన్నారు. తద్వారా ఆయనకు 1902లో నోబెల్ బహుమతి లభించింది. రోనాల్డ్‌రాస్ మలేరియా పరాన్న జీవికి ప్లాస్మోడియం అని పేరు పెట్టారు. మలేరియా ప్లాస్మోడియం అనే పరాన్నజీవి వలన కలుగుతుంది. మనుషుల్లో ఆడ అనోఫీలస్ దోమ ద్వారా ఈ వ్యాధి వ్యాప్తి చెందుతుంది. పరాన్న జీవిని కలిగివున్న దోమ మనుషులను కరిచినప్పుడు అవి మనుషులలో చేరి వారి కాలేయంలో విభజన చెంది తదనంతరం ఎర్రరక్తకణాలను నాశనం చేస్తాయి. ప్రపంచంలో యేటా 500 మిలియన్ల జనాభా మలేరియా జ్వరాల బారినపడి వారిలో 2.7మిలియన్ల మంది మరణిస్తున్నట్లు సర్వేలు వెల్లడిస్తున్నాయి. ప్లాస్మోడియం అనే ప్రొటోజోవా పరాన్నజీవి మలేరియా వ్యాధికారకం. ప్రోటోజోవాలు ఏకకణ జీవులు. వీటి నిర్మాణం బ్యాక్టీరియా కంటే క్లిష్టమైనది. బ్యాక్టీరియా చాలా సులువైన నిర్మాణ కలిగి ఉంటాయి. వివిధ ప్లాస్మోడియం స్పీసీస్లు మనుషులలో వివిధ రకాల మలేరియాలను కలుగచేసాయి.అందులో ప్లాస్మోడియం ఫాల్సిపారం, ప్లాస్మోడియం వైవాక్స్, ప్లాస్మోడియం మలేరియై, ప్లాస్మోడియం ఒవేల్, ప్లాస్మోడియం సెమీ ఒవేల్, ప్లాస్మోడియం నోవెస్లి ముఖ్యమైనవి. దోమ మను



షులను కరిచినప్పుడు అవి మనుషులతో చేరి వారి కాలేయంలో విభజన చెంది తదనంతరం ఎర్రరక్తకణాలను నాశనం చేస్తాయి. ఎర్రరక్త కణాలలో చేరిన 48 నుండి 72 గంటలలో ఈ పరాన్న జీవులు విభజన చెంది చిట్లిపోతాయి. దీనివలన ఫ్లూ, వణుకుతో కూడిన జ్వరం,అసాధారణ రక్తస్రావం, దీర్ఘశ్వాస,రక్తలేమి చిహ్నాలు, స్పృహ కోల్పోవడం జరుగుతుంది. చలిజ్వరం, తలనొప్పి, కండరాల నొప్పి, ఛాతిలో నొప్పిగా ఉండటం, దగ్గు, చెమటలు పట్టడం, వాంతులు, విరేచనాలు, నీరసంగా ఉండటం,ఆయాసం, మొదలైనవి మలేరియా లక్షణాలు. ప్రారంభ దశలోనే ఈ వ్యాధిని గుర్తించడం వలన మెరుగైన చికిత్స అందించవచ్చు. దోమకాటుకు గురైన ఏడు నుంచి 18 రోజుల మధ్య ఈ లక్షణాలు కనిపిస్తాయి. రక్త నమూనాలను సేకరించి మైక్రోస్కోపిక్ ల్యాబోరేటరీ టెస్టులు లేదా ఆర్డీటి టెస్టుల ద్వారా మలేరియా వ్యాధిని నిర్ధారిస్తారు. 1946 నుండి మలేరియా అదుపు చేయడానికి డి.డి.టి వినియోగం మొదలయింది. 1953లో ఏడు కోట్లపైగా ప్రజలు మలేరియా బారినపడ్డారు. 8లక్షల వరకు మరణాలు సంభవించాయి.అప్పుడు 1958లో జాతీయ మలేరియా నిర్మూలన కార్యక్రమం ప్రారంభించారు. డాక్టర్లు రక్తపరీక్ష చేసి మలేరియా అని నిర్ధారించారు. వ్యాధిగ్రస్తుని నుండి సేకరించిన రక్తం బొట్టును ఒక సన్నటి గాజు పలకపై ఉంచి, దానిపై గింసా ద్రావకం వేస్తారు.దీనివలన డాక్టర్లు సూక్ష్మదర్శిని కింద మలేరియా జీవులను చూడగలుగుతారు. మలేరియా బారినపడిన తర్వాత చికిత్స తీసుకోవడం కంటే వ్యాధిసోకకుండా జాగ్రత్త వహించడం మేలు.దోమలు ఉండకుండా చూసుకోవాలి.ఇందుకోసం పరిసరాలను పరిశుభ్రంగా,పొడిగా ఉంచుకోవాలి. మస్కిటో రిపెల్లెంట్స్ క్రీములు, స్ప్రేలు వాడటం ఉపకరిస్తుంది. ఘాటైన వాసనలను వెదజల్లే మొక్కలు, పుష్పాలను దోమలు ఇష్టపడవు. కాబట్టి బంతిరోస్‌మేరీ, పుదీనా మొక్కలను ఇంటి పరిసరాల్లో పెంచడంవల్ల దోమలు రాకుండాఉంటాయి. ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవడం,ఎక్కువగా ద్రవాహారం తీసుకోవడం ముఖ్యం.తద్వారా రోగ నిరోధకవ్యవస్థ బలోపేతమై, రోగాలబారిన పడకుండా ఉంటాం.వీధుల్లో అమ్మే అపరిశుభ్ర ఆహారం తీసుకోవడం మానేయాలి. అధిక ప్రోటీన్లు ఉన్న పాలు,పెరుగు, మజ్జిగలను మలేరియా వ్యాధి ఉన్నవారు తీసుకోవాలి. కణజాలాన్ని అధికంగా కోల్పోవడంవలన ఆహార ప్రణాళికలో ప్రోటీన్లను చేర్చుకోవాలి. అధిక ప్రోటీన్,అధిక చెక్కెరలు ఉన్న ఆహార పదార్థాలు కణజాల నిర్మాణానికి దోహదపడతాయి. అధిక ప్రోటీన్లు ఉన్న పాలు, పెరుగు, మజ్జిగ, చేపలు, లస్సీ, చికెన్ సూప్, గుడ్లు మొదలైనవి తీసుకోవాలి. ఎలాక్ట్రోలైట్, నీటిని కోల్పోవడం మలేరియా వ్యాధి ఉన్నవారిలో సర్వసామాన్యం. కనుక పండ్ల రసాలు, సూపులు, గంజి, కొబ్బరినీళ్లు, పప్పు నీరు మొదలైనవి తీసుకోవడం శ్రేయస్కరం. బీట్‌రూట్, క్యారెట్, బొప్పాయి, నిమ్మజాతి పండ్ల విటమిన్ ఎ, విటమిన్‌సి, సమృద్ధిగా కలిగిన పదార్థాలతోపాటు బి-కాంప్లెక్స్ విటమిన్లు తీసుకుంటే వ్యాధి నిరోధకశక్తి పెరుగుతుంది. ●

## శ్రీకనకమహాలక్ష్మీ అమ్మవారి ఆలయ ఈఓగా శిరీష నియామకం



విశాఖపట్నం, ఏప్రిల్ 25, ప్రభాతవార్త


బురుజుపేటలోని శ్రీకనకమహాలక్ష్మీ అమ్మవారి దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్గా విశాఖపట్నం జిల్లా దేవదాయ ధర్మాదాయ శాఖ సహాయ కమిషనర్ కె.శిరీష నియమితుల య్యారు ఇంతవరకు ఈవోగా పనిచేస్తున్న కె.రమేష్ నాయుడు కృష్ణా జిల్లా తిరుపతమ్మ దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్గా బదిలీ అయ్యారు. సహాయ కమిషనర్ బాధ్యతలను శిరీష నిర్వహిస్తారు గత ఏడాది జూలై 1 నుంచి ఈ ఏడాది మార్చి 29 వరకు ఆమె కనకమహాలక్ష్మీ ఆలయ ఈఓగా అదనపు బాధ్యతలు నిర్వహించారు. ఆలయ ఆదాయం పెంపు, భక్తులకు మెరుగైన సౌకర్యాలతో పాటు శ్రీ అమ్మవారి మిగతా 7లో

### పెదగదిలిలో నూతన బస్‌షెల్టర్‌కు
## స్థల పరిశీలన చేసిన నగర మేయర్ గొలగాని


7లో

### 2030 నాటికి ప్రపంచ మూడో
## అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్

### ఎంపీ విజయసాయిరెడ్డి



విశాఖపట్నం, ఏప్రిల్ 25, ప్రభాతవార్త

ఈ దశాబ్దం చివరికల్లా (2029-30) ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఇండియా అవతరిస్తుందని రాజ్యసభ సభ్యులు వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి అన్నారు. సోషల్ మీడియా వేదికగా సోమవారం ఈ విషయానికి సంబంధించి అనేక అంశాలు వివరించారు. దేశంలోని కార్మికులు, కర్షకులు ఇందులో కీలకపాత్ర పోషిస్తున్నారని ఉపరాష్ట్రపతి జగదీష్ ధంఖడ్ ఓ సమావేశంలో అన్న మాటలు నిజమవుతాయని అంతర్జాతీయ ఆర్థిక విశ్లేషణ సంస్థలు సైతం ధ్రువీకరిస్తున్నాయన్నారు. సాంకేతికపరిజ్ఞానం ద్వారా ప్రజలకు ప్రభుత్వం నుంచి ప్రయోజనాలను వారి ముంగిట్లోనే మిగతా 7లో

## సంక్షేమానికి స్ఫూర్తిదాయకం జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం

### రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్




7లో

## దేశాన్ని కాపాడుకుందా... గిరిజన చట్టాలు, హక్కులను రక్షించుకుందాం..

### బహిరంగ సభలో సీపీఎం పొలిట్ బ్యూరో సభ్యులు బి.వి.రాఘవులు





అరకులోయ, ఏప్రిల్ 25, ప్రభాతవార్త

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దింపి దేశాన్ని కాపాడుకుందాం అని, అలాగే గిరిజన హక్కులను చట్టాలను రక్షించుకుందామని సీపీఎం పొలిట్ బ్యూరో సభ్యులు బివి రాఘవులు పిలుపునిచ్చారు. మంగళవారం అరకులోయలో సీపీఎం, సీపీఐ ఆధ్వర్యంలో జరిగిన బహిరంగ సభలో బివి రాఘవులు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం, రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం ఆదివాసులకు రాజ్యాంగంలో కల్పించిన అనేక చట్టాలను హక్కులకు భంగం మిగతా 7లో

### మీ హయాంలో ప్రజలకు చేసిన సంక్షేమాన్ని బుక్లెట్ రూపంలో
## గడప గడపకు పంపగలరా : ఆడారి ఆనంద్‌కుమార్


6లో

## రైతన్నకు సంపూర్ణ మద్దతు : ఎంపీ విజయసాయిరెడ్డి 7లో

### 33 లక్షలతో పలు అభివృద్ధి పనులకు
## శంకుస్థాపన చేసిన నగర మేయర్ గొలగాని


7లో

## మానవతా విలువలకు పట్టం కట్టే పరిపాలన అందిస్తున్న జగన్

### డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు




7లో

## జాతీయ స్థాయిలో రినైల్‌కు మరో కీర్తి పురస్కారం

### -రినైల్‌కు ఇస్పాత రాజ్‌భాషా సమ్మాన్-1వ బహుమతి ప్రదానం




విశాఖపట్నం, ఏప్రిల్ 25, ప్రభాతవార్త

రినైల్ ఉక్కు మంత్రిత్వ శాఖ భారత ప్రభుత్వం నుంచి 2021-22 సంవత్సరానికి గాను ఇస్పాత్ రాజ్‌భాషా సమ్మాన్ మొదటి బహుమతిని పొందింది. అతుల్ భట్ సిఎండి రినైల్ నిన్న శ్రీనగర్‌లో జరిగిన హిందీ సలాహ్కార్ సమితి సమావేశంలో ఉక్కు మరియు గ్రామీణాభివృద్ధి శాఖ సహాయ మంత్రి ఫగ్గన్ సింగ్ కులసేత నుంచి ఈ ప్రతిష్టాత్మక అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా ఉక్కు, గ్రామీణాభివృద్ధి శాఖ సహాయ మంరతి ఫగ్గన్ సింగ్ కులస్తే రినైల్ హిందీ ఇన్-హౌస్ మ్యాగజైన్ రాష్ట్రీయ ఇస్పాత్ సుగంధ్ మొక్క మార్చి సంచికను కూడా విడుదల చేశారు. ఆర్ఐఎన్ఎల్ విశాఖ స్టీల్‌ప్లాంట్‌లోని జిఎం (రాజభాష) అడ్మిన్ ఇంచార్జి లలన్ కుమార్ రినైల్ సంస్థలో హిందీని సమర్థవంతంగా అమలుచేయడంలో చేసిన విశేష కృషిని ప్రథమ బహుమతిని అందుకున్నారు. ఇ-టూల్స్ ఇ-ఆఫీస్ శిక్షణ, ప్రచురణలు మొదలైన వాటి ఉపయోగిం కోసం రినైల్ చేపడుతున్న వివిధ కార్యకలాపాలను హిందీ సలాహ్కార్ సమితి సభ్యులు అభినందించారు. జాతీయస్థాయిలో మిగతా 7లో

### పేదలకు అందుబాటులో
## విద్య, వైద్యం ముఖ్యమంత్రి జగనన్న లక్ష్యం : మంత్రి విడదల రజని

### కోటి 22 లక్షలతో నిర్మించిన యూపిహెచ్‌సీని ప్రారంభించిన మంత్రి
### -రాష్ట్రంలోరూ. 399 కోట్లతో 525 యూపీహెచ్‌సీల నిర్మాణం


6లో

## జీవీఎంసీ కమిషనర్ సిఎం సాయికాంత్ వర్మను కలిసిన కె కె రాజు





విశాఖపట్నం, ఏప్రిల్ 25, ప్రభాతవార్త

ఇటీవల జీవీఎంసీ కమిషనర్గా బాధ్యతలు చేపట్టిన సిఎం సాయికాంత్ వర్మను విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కెకె రాజు విశాఖ ఉత్తర నియోజకవర్గం కార్పొరేటర్లతో కలిసి వెళ్ళి కమిషనర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో గల పలు అభివృద్ధి కార్యక్రమాలుపై చర్చించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్, ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాసరావు, డిప్యూటీ ఫ్లోర్ లీడర్లు కంపా హనుక్, అల్లు శంకరరావు స్టాండింగ్ కమిటీ మెంబర్లు సారిపిల్లి గోవింద్, బర్కత్ అలి, కార్పొరేటర్లు సాడి పద్మరెడ్డి, ఆళ్ళ లీలావతిశ్రీనివాస్, పి ఉషశ్రీ, కంటిపాముకామేశ్వరి, వావిలపల్లి ప్రసాద్, రెయ్యి వెంకటరమణ, చల్లా రజని కె వియన్ శశికళ కోఆప్షన్ సభ్యులు సేనాపతి అప్పారావు, వార్డు ఇంచార్జి నీలి రవి, పీలా వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ స్వరాజ్యం జగనన్నతోనే సాధ్యం అంటున్న అవంతి




7లో

## పేట మండల గ్రామాల్లో వామపక్షాలు ప్రచారభేరి



పాయకరావుపేట రూరల్, ఏప్రిల్ 24 (ప్రభాతవార్త

పాయకరావుపేట మండలంలో సత్యవరం, మంగవరం, అరట్లకోట గ్రామాల్లో సోమవారంసిపిఐ ప్రచారభేరి కార్యక్రమం చేపట్టారు. సిపిఐ అనకాపల్లి జిల్లాకార్యవర్గసభ్యులు బందల సుబ్బలక్ష్మి, పేటమండల కార్యదర్శి వెలుగుల అప్పలరావు గ్రామాల్లో పర్యటించి ప్రజలను చైతన్యవంతుల్ని చేస్తున్నట్లు తెలిపారు. భాగంగా కేంద్రరాష్ట్రప్రభుత్వాలు ప్రజావ్యతిరేక విధానాలు అవలంభిస్తున్నారంటూ కరపత్రాలనుపంపిణీచేసారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ సిపిఐ, సిపిఎం జాతీయపిలుపుమేరకు గ్రామాల్లో పర్యటించి ప్రజలను చైతన్యవంతుల్ని చేస్తున్నట్లు తెలిపారు. కేంద్రరాష్ట్రప్రభుత్వాలు ప్రజల జీవితాలతో చెలగాటమాడుతున్నట్లు తెలిపారు. నిత్యావసరసరుకులధరలు ఎంతుకుంటూ పోతూ సామాన్య మధ్యతరగతి ప్రజల జీవనవిధానాల్ని కోలుకోకుండాచేస్తున్నట్లు తెలిపారు. వేలాదికోట్ల ప్రజాధనాన్ని కార్పోరేట్ కంపెనీలకు అప్పనంగాదోచి ఎడుతున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో సత్యవరంశాఖ కార్యదర్శిగొళ్ళుఈశ్వరరావుతమ్మయ్యరాజు, బందల నాగేశ్వరరావు, సూర్యప్రకాష్, పాల సత్తిబాబు, రెడ్డి పాల్గొన్నారు.

## నేరేళ్ళకాలువ ఆక్రమణ... అప్పట్లో పట్టించుకోని ఇరిగేషన్

### ఉన్నంతలో సంపూర్ణంగా పూడికతీత పనులు చేపట్టాలంటున్న ప్రజలు

పాయకరావుపేట, ఏప్రిల్ 24 (ప్రభాతవార్త



ఒకప్పుడు పదిమందికీ ఉపయోగపడే పంటకాలువ నేడు వందలాదిమందికి ఉపయోగపడాలిసిన నేరేళ్ళకాలువ. ప్రభుత్వలెక్కల ప్రకారం ఈ కలువ 12 అడుగుల వెడల్పుఉంటుందని అంచనా 6 అడుగులు ప్రవహించే ఈ కాలువ ఇపు నాలుగు అడుగులు నాలుగు అడుగులు కాలువకు గట్లుఉన్నట్లు ఇరిగేషన్ లెక్కల ప్రకారం అంచనా వేస్తున్నారు. పంటకాలువకు సుమారు 3 కిలోమీటర్లు నేరేళ్ళకాలువ ఉండేది. కాలక్రమేణా కాలువ ప్రక్రమాలల లేఅవుట్ భూములుగా మారడంతో అక్కడ వారాముంది ఇళ్ళు నిర్మించుకుంటూకిరిరు అంతా నేరేళ్ళ కాలువలోనికి వదిలేస్తున్నారు. ఇదిలా ఉండగా కొంతమందితఅప్పుడేడారు ఆక్రమంగా నేరేళ్ళకాలువ గట్టుకలుపుకుని స్థలాలుగా అమ్మివేయగామరికొంతమంది కాలువగట్టు ఆక్రమించుకుని ఇళ్ళు నిర్మించుకున్నారు. దీంతో నేరేళ్ళకాలువగట్టుతో కలిపి 12 అడుగులు ఉండవలసి కాలువ ఇపుడు సుమారు నాలుగు నుంచి 7 అడుగుమాత్రమే ఉంది. ఉన్నకాలువ కూడా పూర్తిగా పూడికతో పూడుకుపోగా ఇటీవల పంచాయివిజ్ఞప్తిమేరకు ఆర్&బి అధికారులు ఆశాఖ నిధులతో ఈ కాలువకు శాశ్వత తవ్వకపనులమొదలుపెట్టారు. వారాముంది ఇళ్ళునిర్మించడం వల్ల ప్రస్తుత పరిస్థితులఆక్రమణలు తొలగించడం కష్టం. అందువల్ల ఇరిగేషన్, ఆర్&బి అధికారులుకలిసికట్టుగా ఈ నేరేళ్ళకాలువను పూర్తిగా పరిశీలించి అవకాశం ఉన్నంతవరకూ కాలువ వెడల్పు ఎంచి పూడికతీతపనులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. పాయకరావుపేటలో సగముకిలోనీరు ఈ కాలువలోకే వస్తుంది. అందువల్ల అధికారులు భవిష్యత్తును దృష్టిలఉంచుకుని ఈ కాలువ మరింత ఆక్రమణలకు గురికాకుండా చర్యలు తీసుకుని ప్రస్తుతమున్నంతలో కాలువను వెడల్పుచేసి సంపూర్ణంగా మురుకునీటి ప్రవాహం జరిగేవిధంగాచర్యలు తీసుకోవాలని పట్టణ ప్రాంతప్రజలు అభిప్రాయపడుతున్నారు. భవిష్యత్తులోపాయకరావుపేట మరింత అభివృద్ధిచెందే అవకాశం ఉన్నందున అవకాశం ఉన్నంతమేరకుఈ కాలువను అభివృద్ధి చేసేందుకు ఇరిగేషన్, ఆర్&బిఆధికారులు ముందుకు రావాలని మనవి.

## ఆధార్ నెంబర్‌తో కూడిన ఆన్‌లైన్ టిక్కెట్ విక్రయిస్తే మంచిదేమో...

సింహాచలం, (ప్రభాతవార్త



ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీవరాహలక్ష్మి నృసింహస్వామివారి నిజరూపదర్శనం (చందనోత్సవం )ఫెయిల్‌తో భక్తులు, స్థానికులు, సీనియర్ సిటిజన్స్, సిబ్బంది ఎవరి అభిప్రాయాలు వారు రకాలు వెల్లడించారు. వివిఐపి, విఐపి టిక్కెట్ల విక్రయాలు, స్లాట్ కేటాయింపులో మాత్రం గందరగోళం పరిస్థితి నెలకొందని ఆరోపిస్తున్నారు. ప్రోటోకాల్ పాస్‌లు తీసుకున్న వారికి వారి ప్రోటోకాల్ విషయంలో అధికారులు ఫెయిల్ అయ్యారని, ఎమ్మెల్యేలు, ఎంపీలు, మేయర్, న్యాయమూర్తులు అధికారుల క్యూలైన్లలో గంటల తరబడి వేచిఉన్నారు. పలువురు ప్రముఖులను సెక్యూరిటీ సిబ్బంది పక్కకు నెట్టేసిన సంగతి పాఠకులకు విదితమే. మేయర్, సీనియర్ జడ్జిలు క్యూ లైన్లలోనే సంగతి తెలిసిందే. ప్రోటోకాల్ దర్శనాల నిర్వహణలో దేవస్థానం అధికారులు విఫలమయ్యారని విమర్శలు వస్తున్నాయి. ఈ ఏడాది చందనోత్సవానికి తొలిసారిగా ఆన్‌లైన్ టిక్కెట్లు విక్రయించారు. ఆన్‌లైన్ టిక్కెట్లు విక్రయాలు గందరగోళం గా మారింది. సాంకేతిక సమస్యలతో టిక్కెట్ల విక్రయాలు ఆలస్యం అయ్యాయి. రూ.300, రూ.1000 టిక్కెట్లు అందుబాటులో లేవని భక్తుల ఆగ్రహం వ్యక్తం చేశారు. కాని కొంతమంది భక్తులు అంతరాలయం దర్శనం కావాలనుకునే వారు ఎవరు కాని ఒక్కొక్కరికి ఒక్క టిక్కెట్ ధర కనీసం రూ. 5000 కొండపైకి వాహన అనుమతితో సహా లేదా రూ.10,000 (కొండపైకి వాహన అనుమతితో సహా) తిరిగే మాదిరిగా ఆధార్ నెంబర్‌తో కూడిన ఆన్ లైన్ టిక్కెట్ విక్రయిస్తూ ప్రత్యేక క్యూలైన్ ద్వారా ఆ టిక్కెట్ విక్రయిస్తూ భక్తులకి ఓ ప్రత్యేక యంత్రం, సిబ్బంది ఏర్పాటు చేస్తే అటు ఆదాయంతో పాటు ఇటు భక్తులకు ఇక్కట్లు, ట్రాఫిక్ సమస్యలు తలెత్తవని భక్తులు స్థానికులు, సీనియర్ సిటిజన్ సిబ్బంది సలహాలు చేశారు. మొన్న జరిగిన చందనోత్సవం టిక్కెట్ల విక్రయాల ద్వారా రూ.4 కోట్లు రూపాయలు ఆదాయం వచ్చినట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. కాని దేవస్థానం అధికారులు అధికారంగా ఇంకా టిక్కెట్ల విక్రయాలు ఆదాయం వివరాలు వెల్లడించలేదు.

## వ్యాపారధోరణి వలన చందనోత్సవం విఫలం - పంచకర్ల సందీప్

(పెందుర్తి, ప్రభాతవార్త)



శ్రీవరాహలక్ష్మి నృసింహస్వామివారి చందనోత్సవం విఫలం కావడంతో జనసేన, విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో తొలిపావంచా స్వామివారికి పసుపు, కుంకుమతో శుద్ధి చేసి, స్వామివారికి పూజలు నిర్వహించారు. అనంతరం జనసేన భీమిలి ఇన్‌ఛార్జ్ పంచకర్ల సందీప్ మాట్లాడుతూ చందనోత్సవం కేవలం వ్యాపార ధోరణితో ప్రభుత్వం చేసింది. దేవదాయశాఖ మంత్రి కలెక్టరు ఉన్న అంతరాలయం దర్శనాలలో ఇబ్బంది కలిగిందని వారిని నియంత్రించడంతో పూర్తిగా విఫలం అయ్యారు. ప్రోటోకాల్ టిక్కెట్ 6000 అని చెప్పిన అధికారులు రాత్రి, రాత్రికి 20వేల టిక్కెట్ ఎలా వచ్చాయి అని అన్నారు. టిక్కెట్ల విక్రయాలలో చాలా లోటుపాట్లు ఉన్నాయి అని అన్నారు. కనీస సౌకర్యాలు నీరు, చల్లని పానీయాలు సక్రమంగా అందించడంలో పూర్తిగా విఫలం అయ్యారు. అధికారుల ప్రతి భక్తుడు బాధతో చందనోత్సవం దర్శనం చేసుకున్నారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు మజ్జి సూరిబాబు, దాసరి. మురళీ ముద్దాడ అనిల్, విశ్వహిందూ పరిషత్ నాయకులు పూడిపెద్ద శర్మ, ఫణీంద్ర పాల్గొన్నారు.

## ఆ దంపతుల సేవలు వెలకట్టలేనివి

### వినూత్నరీతిలో క్యారియర్‌లతో ఆహారం అందజేత -శివరామకృష్ణ సత్యవేణి సేవలు శభాష్ అంటున్న వైనం

పాయకరావుపేట, ఏప్రిల్ 24 (ప్రభాతవార్త



శ్రీరసనత్రీ విద్యాసేవాసమితి వ్యవస్థాపకులు నిత్యాన్నదాత గొర్లె శివరామకృష్ణ నిరుపేదనిర్భాగ్యులకు నిరంతరం అందిస్తున్న సేవలు వెలకట్ట లేనివంటూ అంతా అభినందిస్తున్నారు అన్నమో రామచంద్రా అంటూ ఆకలికేకలతో అలమటిస్తున్న అభాగ్యులకు నిత్యాన్నదాత లోక్యా రియల్ ద్వారా వారికి ఆహారం అందజేసేందుకు శివరామకృష్ణ శ్రీకారం చుట్టారు. వివరాలలోనికి వెళితే గతంలో రోడ్డుపైన ఇళ్ళముంగిట బిచ్చమెత్తుతున్న బిచ్చగాళ్ళు (ప్రస్తుతకరుణమరుగైపోవడానికి గల ప్రత్యేక కారణం నిత్యాన్నదాత శివరామకృష్ణ అందిస్తున్న సేవలందుకు నిదర్శనంగా చెప్పాలి. రోడ్డుపక్కన తలదాచుకునే బిచ్చగాళ్ళుసైతం ఇంటింటికెళ్ళకు రాలేని నిశ్సాయులు నిర్భాగ్యుల ఇళ్ళవద్దకు స్వయంగా భోజన సమయానికి వెళ్ళి ఆహారపొట్లాలుఅందచేసి వారి ఆకలికేకలు చల్లారుస్తున్నారు. శివరామకృష్ణ ఆహారం అందచేస్తున్నారంటేఇందులో ఆయన సతీమణి సత్యవేణి పాత్ర ఎంతో కీలకంగా చెప్పాలి. భర్తచేస్తున్న మంచిపనులోఅలాగే భర్త అడుగుజాడల్లో నడుస్తూ గత 15ఏళ్ళుగా ప్రతిరోజూ ఆహారం వండటంతో పాటవండిన పదార్థాలను పొట్లాల రూపంలో రూపొందించడం అంటే మాటలతో పనికాదు చేతలమనసుపెడితేనే ఇది సాధ్యం. దీంతో పాటు ప్రతినెలా 9వ తేదీన గర్భిణీ మహిళలకు పాయకరావుపేటతుని పట్టణ ప్రాంతాలలో ఉన్న ప్రభుత్వప్రాథమిక వైద్యఆరోగ్యకేంద్రాల వద్దకు వెళ్ళి పౌష్టికాహారఅందచేయడం కొన్నేళ్ళపాటు నుండి ఈ ప్రక్రియ జరుగుతున్న సంగతి తెలిసిందే. ఇదిలా ఉండగనవలతోనే తన్మయత్వం చెందుతున్న శివరామకృష్ణ దంపతులు ఒక సరికొత్తపంపిణీకిశీకారం చుట్టారు. భర్తలేని మహిళ అలాగే భార్యలేని పురుషుడు ఇటువంటి అర్హులకవినూత్నరీతిలో ఆహారం అందించే కార్యక్రమం చేపట్టారు. ప్రతిరోజూ క్యారియర్ భోజనవారికి అందచేస్తున్నారు. ఒకరోజు భోజనం క్యారియర్ వారికి అందచేసి మరుసటిరోఇంకొక క్యారియర్ ఇచ్చి గతరోజు ఇచ్చిన ఖాళీ క్యారియర్ పట్టుకుని వెళ్ళేవిధంగా మంఆలోచనలు చేసి ఆచరణలో పెట్టారు. శివరామకృష్ణ చేపట్టిన ఈ తరహా ప్రక్రియ అందరిసంభ్రమాచ్చర్యాలతో ఉండేలా చేసింది. గతంలో కనీవినీ ఎరుగని రీతిలో నిశ్సాహాయులకఆహారం అందించే ఈ విధానం ప్రస్తుతం అందరినీ ఆలోచింపచేస్తుంది. దాత శివరామకృష్ణ నిస్వార్థసేవలోమనం ఎందుకు పాలుపంచుకోకూడదన్న ఆలోచనలు అందరిలో ఏర్పడుతున్నాయి. నిరుపేదనిశ్సా హాయులైన అర్హులు ఎవరైనా ఉంటే తనకు సమాచారం అందించాలని అటువంఅభాగ్యుల ఆకలికేకలు చల్లార్చేందుకు తాను ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటానని నిత్యాన్నదాత శివరామకృషతెలియజేస్తున్నారు.

## పంచగ్రామాలు భూసమస్య సృష్టించింది మీరు కాదా

### 98వ వార్డు వైఎస్సార్ పార్టీ ఇన్‌చార్జ్ ఎర్ర వరహానరసింహం

(పెందుర్తి, ప్రభాతవార్త)



98వ వార్డు వైఎస్సార్ పార్టీ ఇన్‌చార్జ్ ఎర్ర వరహానరసింహం స్థానిక కల్యాణమండపం జరిగిన సమావేశంలో మాట ్లడుతూ పంచగ్రామాలు భూసమస్య సృష్టించింది. మీ టిడిపి ప్రభుత్వమే అని మీరు అప్పుడు ఏమి చేశారని ప్రశ్నించారు. టిడిపి జిల్లా పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పాశర్ల ప్రసాద్ మీరు బిఆర్‌టిఎస్ పంచగ్రామలు సమస్యపై మాట్ల్డడి కాలం వెళ్ల బుచ్చికోంటున్నారు. గోశాల నుంచి అడవివరం బిఆర్‌టిఎస్ రోడ్డును రెండు భాగాలు చేసింది మీ స్వలాభం కోసం కాదా మీరు స్థానికంగా మాట్లాడి తరువాత సిటీలో మాట్లాడకండి అని అన్నారు. చందనోత్సవం చిన్న లోటుపాట్లును పెద్ద అద్దం లా మీరు చూపిస్తున్నారు అని, గత విశాఖ జనాభా ఎంత, ఇప్పుడు జనాభా ఎంత అని అన్నారు. స్థానికేతరాలని మీ ఎమ్.ఎల్.ఎ పదే పదే అంటున్నారు. మీ మాజీ మంత్రి స్థానికేతరుడు కాదా అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో లంక సత్తిబాబు, సిరిపురపు కృష్ణ, ఎన్.అప్పారావు, మధురెడ్డి, సింహాద్రి తదితరలు పాల్గొన్నారు.

## టిడిపి చేసిన అభివృద్ధిపై సెల్ఫీ, చాలెంజ్‌కి వైసిపికి సవాల్

మాకవరపాలెం ఏప్రిల్ 24 ప్రభాతవార్త



మాకవరపాలెం మండలంలో గత టిడిపి హయాంలో చేసిన అభివృద్ధికి వైసిపి నాలుగేళ్ళల్లో చేసిన అభివృద్ధిపై సెల్ఫీచాలెంజ్‌కు సిద్ధమని మండల టిడిపి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఈమేరకు సోమవారం తామరం ప్రభాకర్‌రాజు నివాసంలో మండల టిడిపి అధ్యక్షులు ఆర్.వై.పాత్రుడు టిడిపి సీనియర్ నాయకులు శెట్టిపాలెం సర్పంచ్ అల్లు రామునాయుడు వైసిపి నాయకులను తీవ్ర పదజాలంతో దుయ్యపట్టారు. రాష్ట్ర టిడిపి ఆదేశాలమేరకు మత నాయకుడు మండలంలో ఇదేం ఖర్మ మనరాష్ట్రానికి అనే కార్యక్రమంలో గతంలో టిడిపి హయాంలో చేసిన అభివృద్ధిని ప్రజలకు గుర్తుచేస్తూ నాలుగు సంవత్సరాల్లో వైసిపి వైఫల్యాలను గుర్తుచేస్తుంటే పాలకుల్లో గుబులు రేగుతుందన్నారు. టిడిపి సమావేశాలు పెట్టిన చోట అదే వేదికపై వైసిపి మీటింగ్‌లు పెట్టి మమ్మల్ని విమర్శించడం సిగ్గుచేటన్నారు. ఎంపిపి సత్తిబాబు మండలంలో మీ పనితీరుపై నమ్మకం ఉంటే మండల టిడిపి చాలెంజ్ స్వీకరించాలన్నారు. మండలంలో నీతో సహా ఎంటిసిలు సర్పంచ్‌లు రాజీనామా చేస్తారా టిడిపి గెలిచిన చోట మానాయకులు రాజీనామా చేసిన ప్రజల వద్దకు వెళదామని పిలుపునిచ్చారు. సత్తిబాబుకు దమ్ముంటే భీమబోయినపాలెం ఎంపిటిసి రాజీనామా చేస్తారా గతంలో పోటీచేసిన మా కుర్రవాడిని బరిలో నిలుపుతాని సవాల్ విసిరారు. శెట్టిపాలెం సర్పంచ్‌గా రాజీనామా చేస్తాను ఎమ్మెల్యే గణేష్ ఇక్కడ పోటీచేస్తారా అంటూ ఎమ్మెల్యే గణేష్‌కు సవాల్ విసిరారు. ప్రజల్లో పూర్తి విశ్వాషం కోల్పోయిన మీకు ఓటమి భయం పట్టుకుందని మరో ఏడాదిలో వైసిపి పార్టీ ఇంటికి వెళ్లడం ఖాయన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు యర్రంశెట్టి వెంకటరమణ దుంగల రమణ లక్ష్మినాయుడు చుక్కా పోతురాజు దేముడు అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా.. చూపరులకు కనువిందుగా..

### ఎర్రగొండమ్మ తీర్థాలకు జనతాకిడి-ఘటాలెత్తిన ఎంపి మాధవి

కొయ్యూరు, ఏప్రిల్ 24, ప్రభాతవార్త



అంగరంగ వైభవంగా ప్రారంభమై చూపరులకు కనువిందుచేస్తున్న మండలంలోని నడింపాలెం శ్రీశ్రీశ్రీ ఎర్రగొండమ్మ తీర్థమహోత్సవాలకు మండల నలుమూలల నుండి జనతాకిడి ఎక్కువైంది. భక్తులు పెద్దసంఖ్యలో అమ్మవారిజాతరలో పాల్గొని ప్రత్యేక పూజలు చేస్తున్నారు. ప్రతిఏడాది సాంప్రదాయంగా నిర్వహిస్తున్న ఈ ఎర్రగొండమ్మ తీర్థమహోత్సవాలు ఈ ఏడాది భిన్నంగా సాగాయి. అరకు ఎంపి గొడ్డేటి మాధవి, నేనుసైతం శివప్రసాద్‌ల ప్రత్యేక చొరవతో ఉత్సవకమిటి సహాయసహకారాలతో తీర్థాలు ప్రత్యేకలైటింగ్ సెట్టింగ్‌లు, భారీ ప్రోగ్రాంలతో ఆకర్షణీయంగా మారాయి. ఆదివారంరాత్రి జబర్దస్త్ సెలబ్రిటీస్ అప్పారావు, రైజింగ్‌రాజు, వినోదిని, తాగుబోతు రాజమౌళి తదితరటీం స్కిట్లులతో, విశాఖపట్నం కవిత డ్యాన్స్‌ట్రూప్ నృత్యాలతో, అలాగే రేలారేరేలా కార్యక్రమాలతో తీర్థాలు తొలిరోజు చూపరులను విశేషంగా ఆకట్టుకున్నాయి. కార్యక్రమానికి ముందు ఎంపిమాధవి పుట్టినరోజు వేడుకలను అత్యాధునికంగా నిర్వహించి చూపరులను ఆశ్చర్యానికి గురిచేసాయి. గతమెన్నడూ లేనివిధంగా జెఎన్‌టివీల్, జారుడుబల్ల, రంగులరాట్నం వంటివి చూపరులను ఆనందానికి గురిచేసాయి. నడింపాలెం నుండి అమ్మవారి ఆలయం వరకు ప్రత్యేకంగా ఏర్పాటచేసిన లైటింగ్‌సెట్టింగులు కూడా ఆకట్టుకున్నాయి. ఇదిలా ఉండగా సోమవారం సాయంత్రం సాంప్రదాయంగా అమ్మవారి ఘటాలను ఎత్తేకార్యక్రమం నిర్వహించారు. ఇందులో అరకుఎంపి గొడ్డేటిమాధవి, నేనుసైతం శివప్రసాద్, వైసిపినేత గొడ్డేటిమహేష్, స్థానిక ప్రజాప్రతినిధులు, నేతలు, ఉత్సవకమిటిసభ్యులు, పెద్దఎత్తున భక్తులు, ముఖ్యంగా మహిళలు పాల్గొనడంతో ఆలయప్రాంగణం జనసంద్రాన్ని తలపించింది. మొత్తంమీద ఎర్రగొండమ్మ తీర్థాలను ఇంతపెద్దఎత్తులో నిర్వహించడంపై ఈ ప్రాంతవాసులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు

## ఎర్రగొండమ్మ తల్లికి 'వెండిహారం','కాసులపేర'

### భారీ ఊరేగింపుగా వచ్చి అలంకరించిన వాల్మీకిపెద్దలు

కొయ్యూరు, ఏప్రిల్ 24, ప్రభాతవార్త



మండలంలోని నడింపాలెం శ్రీశ్రీశ్రీ ఎర్రగొండమ్మతల్లిని సోమవారం శరభన్నపాలెం వాల్మీకివీధి పెద్దలు, ఉద్యోగులు, ఎవైసియూత్ సభ్యులు వెండిహారం, కాసులపేరతో అలంకరించి తమ భక్తిని చాటుకున్నారు. శరభన్నపాలెం నుంచి రెండు కిలోమీటర్ల మేర బ్యాండ్‌మేళంతో, అమ్మవారి భక్తిగీతాలతో, సాంప్రదాయ నృత్యాలతో భారీఊరేగింపుగా వచ్చిన వాల్మీకివీధి పెద్దలు, ఉద్యోగులు అమ్మవారికి అలంకరించి ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈ ప్రాంతం పాడిపంటలతో అష్టైశ్వర్యాలతో తులతూగాలని అమ్మవారిని వేడుకున్నారు. కార్యక్రమంలో వాల్మీకివీధి పెద్దలతో పాటు పలువురు భక్తులు పాల్గొన్నారు.

## గుర్తింపు యూనియన్ చేతకానితనంతో కార్మికులకు ఇబ్బందులు

గాజువాక, ఏప్రిల్ 24, ప్రభాతవార్త



విశాఖ స్టీల్‌ప్లాంట్‌లో గుర్తింపు యూనియన్ చేతకానితనానికి, నిర్లక్ష్యానికి కార్మికవర్గం పలు ఇబ్బందులు పడుతుందని ఇంటక్ ప్రధాన కార్యదర్శి మంత్రి రాజశేఖర్ అన్నారు. యూనియన్ కార్యాలయంలో సోమవారం జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గుర్తింపు సంఘంగా బాధ్యతలు చేపట్టి ఏడాది అయినప్పటికీ ఏ ఒక్క హామీ నెరవేర్చలేదన్నారు. గత గుర్తింపు సంఘం చేసిన తప్పులును మరల ప్రస్తుత గుర్తింపు సంఘం చేస్తుందని ఆరోపించారు. వేతన సవరణ విషయంలో యూనియన్ నిర్లక్ష్యమని, చేతకాకపోతే కార్మిక వర్గానికి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. అధ్యక్షుడు నీరుకొండ రామచంద్రరావు మాట్లాడుతూ గతంలో ఇంటక్ ఆధ్వర్యంలో కార్మిక వర్గానికి మేలు చేసే విధంగా చేసిన ఒప్పందాలను తిరిగి పునరుద్దించాలన్నారు. వైఎస్ఆర్‌టీయూసీ ప్రధాన కార్యదర్శి వై.మసానప్ప మాట్లాడుతూ ప్లాంట్ క్లిష్ట పరిస్థితుల్లో ఉందని, దీనిని కాపాడుకునేందుకు ప్రతీ ఒక్కరి సహకారం కావాలన్నారు. టీఎన్‌టీయూసీ ప్రధాన కార్యదర్శి బొడ్డు పైడిరాజు మాట్లాడుతూకార్మికుల ఇబ్బందులను యాజమాన్యం, గుర్తింపు సంఘం పట్టించుకోలేదన్నారు. కార్యక్రమంలో నాయకులు కారు రమణ, ఎ.శ్రీనివాసరావు, కరణం సత్యారావు, సుబ్బయ్య, సుదర్శన్‌రావు, ఏస్‌ఏ నాయుడు, ఎండీ రఫీ, కొవిరి అవతారం, మార్టుపూడి పరదేశి, పిట్టారెడ్డి, మొల్లి ఈశ్వరరావు, గొందేశి ప్రభాకర్‌రెడ్డి, గంగవరం గోపి, రాథోడ్, వెంకటరాజు, గోపిశెట్టి వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

## సంఘం బలోపేతానికి మరింత కృషి

గాజువాక, ఏప్రిల్ 24, ప్రభాతవార్త



శిష్టకర్ణాల అసోసియేషన్ మరింత బలోపేతం చేసేందుకు ప్రతీ ఒక్కరి సహకారంతో ముందుకు సాగుతున్నామని జిల్లా శిష్టకరణాల అసోసియేషన్ కార్యదర్శి మంత్రి నరసింహమూర్తి అన్నారు. సంతమామిడి తోట కూర్మన్నపాలెం సమావేశంలో ఆయన మాట్లాడుతూ సంఘంలో సభ్యులకు సేవలందించేందుకు సంఘం అన్ని వేళల ముందుంటుందన్నారు. ఎంతో మంది వివిద రంగాల్లో నిష్ణాతులు ఉన్నారని వీరి సేవలను మన సంఘం సభ్యులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఓబీసీ సాధించేందుకు చేస్తున్న కృషికి సహకారం అందిస్తున్నామన్నారు. కూర్మన్నపాలెం శాఖ సేవలు ఇతర సంఘాలకు ఆదర్శనీయమన్నారు. ఈ సందర్బంగా గాజువాక బార్ అసోసియేషన్ కార్యదర్శిగా ఎన్నికైన బీవీఎం కృష్ణను సత్కరించి జ్ఞాపికను అందజేశారు. కార్యక్రమంలో కార్యదర్శి డి.సత్యారావు, అధ్యక్షుడు పీఎస్‌వీఎన్ గోపాల్, ప్రతినిధులు డబ్బీరు గురునాధరావు, గర్భం నాగేశ్వరరావు, మంత్రి నగేష్, బాబు పట్నాయక్, శివాజీ, టీఎస్సార్ పట్నాయక్, ఎంపీ జనార్దన్, మౌళి, పీవీ నగేష్, కిషోర్, ప్రసద్, రమేష్ పాల్గొన్నారు.

## శ్రీసత్యసాయి ఆరాధన కార్యక్రమంలో బొండా జగన్

గాజువాక, ఏప్రిల్ 24, ప్రభాతవార్త



జీవీఎంసీ 87వ వార్డు లక్ష్మీపురం కాలనీలో శ్రీసత్యసాయిబాబా మందిరంలో ఆరాధన కార్యక్రమం సోమవారం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా టీడీపీ రాష్ట్ర కార్యదర్శి, వార్డు కార్పొరేటర్ బొండా జగన్ పాల్గొన్నారు. సంఘం సభ్యులు ఆధ్వర్యంలో భజనలు నిర్వహించారు. అనంతరం భక్తులకు ఏర్పాటు చేసిన అన్నసమారాధనను జగన్ చేతుల మీదుగా ప్రారంభించారు. కార్యక్రమంలో రాంబాబు, నాగేశ్వరరావు, మింది పేరయ్య, శ్రీరాములు, రమణమ్మ, సత్యసాయి సేవా సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## రెండవ విడత మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమం ప్రారంభించిన ఎమ్మెల్యే నాగిరెడ్డి

గాజువాక, ఏప్రిల్ 24, ప్రభాతవార్త



జగనన్నే మా భవిష్యత్తు, మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమం రెండవ విడతను సోమవారం గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి కాకతీయ ఆర్చ్ వద్ద ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడా జరగనంతగా సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు ఆంధ్రప్రదేశ్‌లోనే జరుగుతున్నాయని చెప్పారు. ప్రతీ గడపలోనూ ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోందని తెలిపారు. వైసీపీకి వస్తున్న ప్రజా స్పందనను చూసి చంద్రబాబు ఓర్వలేకపోతున్నారని ఆరోపించారు. నియోజకవర్గ పరిధిలోని అన్ని వార్డులో ఈ కార్యక్రమం చురుగ్గా జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తిప్పల గురుమూర్తిరెడ్డి గాజువాక వైసీపీ ఇంచార్జి తిప్పల దేవన్‌రెడ్డి, నాయకులు కేబుల్ మూర్తి, మంగరాజు, మంగునాయుడు, దేముడు, సూర్యప్రకాశ్, సతీష్, రాజు, మంజుల తదితరులు పాల్గొన్నారు.

## పెరిగిన ధరలతో ప్రజలు అవస్థలు పడుతున్నారు

గాజువాక, ఏప్రిల్24, ప్రభాతవార్త



పెరిగిన ధరలతో ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారని టీడీపీ విశాఖ పార్లమెంట్ ఉపాధ్యక్షురాలు తోట రత్నం అన్నారు. జీవీఎంసీ 63వ వార్డు క్రాంతినగర్‌లో బాదుడే బాదుడు కార్యక్రమం సోమవారం జరిగింది. ఈ సందర్భంగా తోట రత్నం మాట్లాడుతూ వైసీపీ పాలనలో ప్రజలు అష్టకష్టాలు పడుతున్నారని బ్రతకడమే కష్టంగా మారిందని అన్నారు. కార్యక్రమంలో వీరుబాబు, రాజు, మణి, వరలక్ష్మి, పూర్ణ, లలిత, కుమారి, ఆదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## బాదుడే బాదుడు కార్యక్రమంలో తోటరత్నం

గాజువాక, ఏప్రిల్24, ప్రభాతవార్త

పశ్చిమనియోజకవర్గం 63వ వార్డు క్రాంతినగర్‌లో బాదుడే బాదుడు కార్యక్రమాన్ని టీడీపీ విశాఖ పార్లమెంట్ ఉపాధ్యక్షురాలు తోట రత్నం పాల్గొని ప్రజలకు అవగాహన కల్పించారు.

## ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందరికి అందాలి

### రాష్ట్ర పరిశ్రమలు, ఐటి శాఖా మంత్రి అమర్‌నాథ్

పరవాడ, ఏప్రిల్ 24, ప్రభాతవార్త



ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులు అందరికి అందాలని రాష్ట్ర పరిశ్రమలు, ఐటి శా ఖా మంత్రి అమర్‌నాథ్ అన్నారు. సోమవారం మండలంలోగల కన్నూరు గ్రామంలో గడప గడ పకు మన ప్రభుత్వం కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే అదీప్‌రాజ్ తో కలసి గ్రామంలో పర్యటించారు.ఈసందర్భంగా 76 లక్షల రూపాయలతో మంత్రిపాలెం కుంచమాంబ గుడి దగ్గర సీరంశెట్టి వానిపాలెం నాలుగురోడ్ల జంక్షన్ వరకు నిర్మిస్తున్న బి.టి రోడ్డుకు శంఖుస్థాపన చేసారు.8.65 లక్షలతో అభివృద్ధి చేసిన అంగనవాడి భవనం ను ప్రారంభించారు.అనంతరం గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహనరెడ్డి ప్రవేశపెట్టిన పంక్షేమ పథకాలు అందాయాలేదా అడిగి తెల్సుకున్నారు.సంక్షేమ పథకాలు ఇంకా అందకుండా ఎవరైనా ఉంటే ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈకార్యక్రమంలో పరవాడ, అనకాపల్లి ఎంపిపిలు పైల వెంకటపద్మలక్ష్మి శ్రీనివాస్, గొర్లి సూరిబాబు,జెడ్పిటిసి పైల సన్యాసిరాజు,వైసిపి సిఇసి సభ్యులు పైల శ్రీనువాసరావు,కన్నూరు సర్పంచ్ గొల్లవిల్లి కృష్ణవేణి,ఎంపిటిసి శ్రీనివాస్ ,వైసిపి ముఖ్య నాయ కులు,కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది, సచివాలయ కన్వీనర్‌లు,గృహ సారధులు పాల్గొన్నారు.

## ఘనంగా పంచాయితీరాజ్ దినోత్సవ వేడుకలు



పరవాడ, ఏప్రిల్ 24, ప్రభాతవార్త

ఘనంగా మండల వ్యాప్తంగా పంచాయితీరాజ్ దినోత్సవ వేడుకలును ఘనంగా నిర్వహించారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో పంచాయితీరాజ్ దినోత్సవ వేడుకల్లో భాగంగా 2021-22 సంవత్సరంలో 9 రంగాల్లో (ఎస్‌డిజి థీమ్ ) ప్రతిభ కనపరి ్చన గ్రామ పంచాయితీలను మండల స్థాయిలో అవార్డులు ప్రధానం చేసారు. మండల స్థాయిలో ఉత్తమ పంచాయితీలుగా కన్నూరు,పాయకరావు భోనంగి,వాడచీపురుపల్లి,రావాడ,గొర్లివానిపాలెం,ఇభోనంగి,తాణాం గ్రామాలు ఎంపిక కాగా వారికి ఏండిఓ హేమసుందరరావు,ఇఓఆర్‌డి పద్మజలు ప్రశంసాపత్రాలు అందజేసారు.మండలంలో అన్ని గ్రామ పంచాయితీల్లో ప్రత్యేక గ్రామ సభలు నిర్వహించారు.

## పాడేరు నియోజకవర్గంలో జగనన్నే మా భవిష్యత్ విజయవంతం

### నియోజకవర్గంలో లక్షన్నరకు పైగా ప్రతీ ఇంటికీ వెళ్లి ప్రజలను కలిసాం

### మళ్లీ జగన్మోహాన్‌రెడ్డినే సిఎం చేయడానికి ప్రజలు సిద్ధం

### చరిత్రలో కోటి కుటుంబాలను కలవడం -ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చిన ఘనత వైసిపిదే : పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి





పాడేరు, ఏప్రిల్ 24,ప్రభాతవార్త

పాడేరు నియోజకవర్గంలో జగనన్నే మా భవిష్యత్ ఎంతో విజయవంతంగా జరిందని పాడేరు ఎమ్మెల్యే,అల్లూరి సీతారామరాజు జిల్లా వైసిపి అధ్యక్షురాలు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి వెల్లడించారు.పాడేరు తలాసింగి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన స్థానిక విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి మాట్లాడారు.రాష్ట్రంలో ఉన్న అన్నినియోజకవర్గాలత్లో జగనన్నే మా భవిష్యత్ విజయవంతంగా జరిగిందన్నారు.అలాగే పాడేరు నియోజకవర్గంలో ఉన్న ఐదు మండలాల పరిధిలో 97 సచివాలయాల పరిధిలో సుమారు లక్షన్నరకు పైగా నియోజక వర్గంలో ఉన్న ప్రజలను తనతో పాటే ప్రతీ ఇంటికీ వైసిపి శ్రేణులు,నాయకులు,కార్యకర్తలు,గృహసారధులు,కన్వీనర్లు,గ్రామ సర్పంచ్,వార్డు మెంబర్లు,ఎంపిటిసిలు వెళ్లి ఈ కార్యక్రమాన్ని గ్రామ స్థాయిలో విజయవంతంగా నిర్వహించడం జరిగిందని ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి వెల్లడించారు.పాడేరు నియోజకవర్గంలో ఎంతో సెక్సెస్ పూర్తిగా అందరి భాగస్వామ్యంతో నిర్వహించడం జరిగిందన్నారు.ఏ పార్టీ చేయలేనటువంటి సాహసోపేతమైన నిర్ణయంతో వైసిపి ఈ నిర్ణయం తీసుకొని జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమంలో ప్రతీఇంటికీ వెళ్లడం జరిగిందన్నారు.ప్రజల మద్దతుతో గెలిచిన తర్వాత 175కి 151 సీట్లను అత్యధిక మెజార్టీతో వైసిపి ప్రజలు ఇచ్చారని ప్రజల్లో ఉన్న నమ్మకాన్ని నిలబెట్టవలసిన బాధ్యత మనపై ఉందని రాష్ట్రముఖ్యమంత్రి,పార్టీ అధినేత వైఎస్ జగన్మోహాన్‌రెడ్డి చెబుతూవస్తూ ఉంటారని ఎమ్మెల్యే తెలిపారు.ఎన్నికల్లో ఏ హామీలతో ప్రజల్లోకి వెళ్లామో గెలిచిన తర్వాత మెనిఫెస్టోలో ఉన్నఅన్ని హామీలు నెరవేర్చి మెనిఫెస్టోలో ఇచ్చిన హామీలను నెరవేర్చిన ఏకైక పార్టీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అని ఎమ్మెల్యే అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన మాటలను నిలబెట్టుకున్న పార్టీ వైసిపి అన్నారు.అంతేకాకుండా దిగ్విజయంగా ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలు సచివాలయాలు ద్వారా జరుగుతున్న అభివృద్ధిని ప్రజలకు తెలియజేయడం ద్వారా ప్రజల మద్దతు వైసిపి కి ఏవిధంగా ఉందో అడిగితెలుసుకోవడానికే జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమంలో ప్రజా మద్దతు పుస్తకంతో ప్రతీ ఒక్కరి వద్దకు వెళ్లి వారి మద్దతు ఏవిధంగా ఉందో తెలుసుకోవడం జరిగిందన్నారు.మన భవిష్యత్,మన పిల్లల భవిష్యత్ బాగుండాలని ఖచ్చితంగా మళ్లీ జగన్ రావాలని ప్రజలు ఏ విధంగా ఆకాంక్షిస్తున్నారో వారి మద్దతు ద్వారా ఈ పుస్తకం రూపంలో అడిగితెలుసు కొనే ప్రయత్నం చేసామన్నారు.గ్రామ స్థాయిలో వైసిపి శ్రేణులు,కార్యకర్తలు,గృహసారధులు,కన్వీనర్లు,సర్పంచులు,వార్డు మెంబర్లు,ఎంపిటిసిలు ఈ కార్యక్రమంలో భాగస్వాములయి విజయవంతం చేసామన్నారు.ఏ పంచాయితీకి వెళ్లినా జగనన్నే మా భవిష్యత్‌కు ప్రజలనుంచి ఎంతో ఆధరణ వచ్చిందన్నారు.ప్రజలు ఇచ్చే మద్దతు చూస్తూ ఉంటే వైసిపి కేడర్‌లో నూతనోత్సాహం రెట్టింపుతో ప్రజల్లోకి వెళుతునా ్నమని ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి అన్నారు.జగనన్నే మా భవిష్యత్ ఎంతో విజయవంతంగా జరిగిందన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా గృహసారధులు,కన్వీనర్లు,పార్టీ శ్రేణులు కోటి కుటుంబాలను కలవడం ఇదొక చరిత్ర అని ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి అన్నారు.ఇంత మంది ప్రజల మద్దతు వైసిపికి సిఎం జగన్ ఉందని అలాగే 2024 ఎన్నికల్లో కూడా సర్వే లు ప్రకారం వైసిపి కే ప్రజలు మద్దతు ఉందని సిఎం వైఎస్ జగన్మోహాన్ రెడ్డిని మళ్లీ సిఎం చేయడానికి రాష్ట్ర ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి స్పష్టం చేసారు.ప్రజలకు వైసిపి ప్రజా ప్రతినిధులు జవాదుదారీగా ఉన్నారన్నారు.సిఎం జగన్ గిరిజనుల పక్షపాతిగా పాడేరులో మెడికల్‌కాలేజీ,బాక్సైట్ జిఒ రద్దు,విద్యావ్యవస్థను బలోపేతం చేయడం,రైతులకు ఇచ్చే ప్రధాన్యత,మహిళా సాధికారత ఇలా అన్నివర్గాలను అభివృద్ధి చేయడానికి సిఎం చేస్తున్నకృషి ఎంతో అభినందనీయమని ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి అన్నారు.ప్రతీ ఇంటి వద్ద జగన్ స్టిక్కర్ ఉందంటే అక్కడ పార్టీ శ్రేణులు,గృహసారధులు,కన్వీనర్లు వెళ్లారనే స్పష్టంఅవుతుందన్నారు.అల్లూరి జిల్లా పరిధిలో ఉన్న పాడేరు,అరకులోయ,రంపచోడవరం నియోజకవర్గాల్లో సుమారుగా తనతో పాటు ఇద్దరు ఎమ్మెలు పార్టీ శ్రేణులంతా సుమారు 7 లక్షలకు పైగా జగనన్నే మాభవిష్యత్ కార్యక్రమంలో ప్రజలను కలవడం జరిగిందని ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి వెల్లడించారు.ఈ సమావేశంలో ట్రైకార్ చైర్మన్ సతక బుల్లిబాబు,మండల పార్టీ అధ్యక్షులు సీదరి రాంబాబు,వ్యవసాయ మార్కెట్‌కమిటీ చైర్మన్ కూతంగి సూరిబాబు,అగ్రికల్చర్ అడ్వాయిజరీ చైర్మన్ సరస్వతీ,కెసిఎస్ ఇన్‌చార్జి కోటేశ్వరరావు,వెంకటేశ్వర్లు,ఎంపిటిసిలు చిట్టమ్మ,లకే రామకృష్ణ పాత్రుడు,సర్పంచ్ లకు పార్వతమ్మ,రాజేశ్వరి,సచివాలయం కన్వీనర్లు కొట్టగుల్లి నాగేంద్ర,కొట్టగుల్లి కొండాజీ,పిట్టా నవీన్,బోనంగి వెంకటరమణ,బాబురావు,మాజీ ఎంపిపి సీదరి మంగ్లన్నదొర తదితరులు పాల్గొన్నారు.

# ఆటోలో విశాఖ మేయరమ్మ

5వ పేజీ తరువాయి

కార్యక్రమాలూ ముగించుకుని విద్యుత్ వాహనంలో మళ్లీ తన క్యాంపు కార్యాలయానికి వెళ్ళిపోయారు. వారానికి ఒక్కరోజైనా అందరూ తమ వాహనాల్ని పక్కన పెట్టి ప్రజా రవాణా వ్యవస్థను ఉపయోగించుకోవాలని ఈ సందర్భంగా ఆమె విజ్ఞప్తి చేశారు.

### జీవీఎంసీ ఉద్యోగులు, అధికారులు తీరుపై ఆగ్రహం



ఇదిలా ఉంటే మేయర్ ఆటోలో జీవీఎంసీ కార్యాలయానికి చేరుకున్నప్పుడు చుట్టుపక్కల భారీ స్థాయిలో ఉద్యోగులు, అధికారులు సిబ్బంది వాహనాలు పెట్టేయడంపై ఆమె మండిపడ్డారు. ఉద్యోగులు, అధికారులు తమ సొంత వాహనాల్ని వదిలి ప్రజా రవాణాను ఉపయోగించుకోవాలని జీవీఎంసీ తీసుకున్న నిర్ణయాన్ని తుంగలో తొక్కుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జీవీఎంసీ చుట్టూ ప్రభుత్వ, వివిధ శాఖల ఉద్యోగుల సొంత వాహనాలే ఉంటున్నాయని, జీవీఎంసీ యంత్రాంగం తీసుకున్న నిర్ణయంపై అందరికీ బాధ్యత ఉండాల్సిందేనని గుర్తు చేశారు. జీవీఎంసీ చుట్టూ ఎటువంటి వాహనాలు కనిపించకూడదని సంబంధిత అధికారుల్ని మేయర్ ఆదేశించారు. వారంలో ఒకరోజు బస్సు, ఆటో, సైకిల్‌పైనే జీవీఎంసీ ప్రధాన కార్యాలయానికి ఉద్యోగులు చేరుకోవాలని అలా కాని పక్షంలో చర్యలు తప్పవని హెచ్చరించారు.

# ఏయూలో చైర్ ప్రొఫెసర్‌కు నిధులు అందించిన ఎంఆర్‌సి గ్రూప్

విశాఖపట్నం, ఏప్రిల్ 24, ప్రభాతవార్త

ఆంధ్ర విశ్వవిద్యాలయంలో చైర్ ప్రొఫెసర్ ఏర్పాటుకు ఎంఆర్‌సి గ్రూప్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ కొమ్మారెడ్డి రాంబాబు నిధులను అందించారు. తమ సంస్థ పేరుతో ఏయూలో చైర్ ప్రొఫెసర్ ఏర్పాటు చేయాలని కోరుతూ లేఖను, చైర్ ప్రొఫెసర్ ఏర్పాటుకు అవసరమైన నిధులను సైతం చెక్ రూపంలో ఏయూ వీసీ ఆచార్య పివిజిడి ప్రసాదరెడ్డికి అందజేశారు. సోమవారం ఉదయం వీసీ ప్రసాదరెడ్డితో కార్యాలయంలో భేటీ అయ్యారు. విద్యను అందించి తమ అభివృద్ధికి దోహదపడిన ఆంధ్ర విశ్వవిద్యాలయం సాధిస్తున్న ప్రగతి తనకు ఎంతో ఆనందాన్ని సంతృప్తిని అందిస్తోందని కొమ్మారెడ్డి రాంబాబు అన్నారు. వర్సిటీ అభివృద్ధిలో తామంగా భాగస్వాములం అవుతామన్నారు. కేంద్రీయ విశ్వవిద్యాలయాలకు ధీటుగా ఏయూలో చైర్ ప్రొఫెసర్ ఏర్పాటు చేయడాన్ని తాము స్వాగతిస్తున్నామన్నారు. ఏయూలో చైర్ ప్రొఫెసర్ ఏర్పాటుకు ముందుకు వచ్చిన ఎంఆర్‌సి సంస్థల మేనేజింగ్ డైరెక్టర్ ది కనకమహాలక్ష్మీ కో ఆఫ్ బ్యాంక్ లిమిటెడ్ చైర్మన్ కొమ్మారెడ్డి రాంబాబును వర్సిటీ తరపున వీసీ అభినందించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ చైర్ ప్రొఫెసర్ డాక్టర్ ఎం జేమ్స్ స్టీఫెన్, పాలకమండలి సభ్యులు ఆంజేయవర్మ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా చినగదిలిలో సచిన్ జన్మదిన వేడుక

ఆరిలోవ, ఏప్రిల్ 24, ప్రభాతవార్త



స్థానిక 12వ వార్డు పరిధిలోగల చినగదిలిలో సోమవారం గొంప ఎర్రాజీ ఆధ్వర్యంలో అజ్జు ఎలెవెన్స్ టీమ్ మరియు ఎస్ఎంకెసిసి టీమ్ సభ్యులు కలిసి సచిన్ టెండూల్కర్ 50వ జన్మదిన వేడుకను ఘనంగా నిర్వహించారు. క్రికెట్ అభిమానులు, క్రీడాకారులందరూ కలిసి బర్త్‌డే కేక్‌ను కట్ చేసి అందరికి పంచిపెట్టారు. క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ క్రికెట్‌కు దూరమైన పదేళ్లకుపైగా సమయం గడిచిన క్రికెట్ దేవుడిగా అభిమానులు గుండెల్లో చిరస్థాయిగా ఉంటున్నారని టీమ్ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అజ్జు మురళీ రఘు, ఒమ్మి వెంకీ, పీతల శ్రీను, షాను జాన్సన్, ఒమ్మి రాంబాబు, చిన్న తదితరులు పాల్గొన్నారు.

# రంగసాయి నాటక గ్రంథాలయ వార్షికోత్సవ గోడపత్రిక ఆవిష్కరణ



జగదాంబ, ఏప్రిల్ 24,ప్రభాతవార్త

రంగసాయి నాటక గ్రంధాలయం వార్షికోత్సవ గోడపత్రికనుఆంధ్ర విశ్వకళాపరిషత్ ఉపకులపతి ఆచార్య పివిజిడి ప్రసాద్‌రెడ్డి ఆయన కార్యాలయంలో సోమవారం సాయంత్రం ఆవిష్కరించారు. రంగసాయి నాటకగ్రంధాలయం వ్యవస్థాపకులు బాదంగీర్‌సాయి, సీనియర్ జర్నలిస్ట్ ఎస్.నాగేశ్వరరావు, గ్రంధపాలకులు జమ్మ చిన్నారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ దేశంలోనే తొలి నాటకగ్రంథాలయం విశాఖ నగరంలో ఉండడం మనకు గర్వకారణం అన్నారు. ఈ గ్రంథాలయాన్ని నాటిక అభిమాని నాటకప్రేమికులు, నటుడు బాదంగీర్‌సాయి ఎంతో శ్రమకోర్చి నిర్వహించడం సంతోషకరమైన విషయమన్నారు. 11 ఏళ్లలో 10 వేలకు పైగా నాటకపుస్తకాలు సేకరించడం సాధారణ విషయం కాదని కొనియాడారు. టీఎస్సార్ కాంప్లెక్స్‌లో గల రంగసాయి నాటకగ్రంథాలయంలో ఈనెల 26వ తేదీ ఉదయం 10 గంటలకు వార్షికోత్సవ వేడుకలను నిర్వహిస్తున్నట్టు బాదంగీర్ సాయి తెలిపారు. ఈ సందర్భంగా పురస్కారంఅందుకున్న ప్రముఖ నాటక రచయితలు కొలిబాల ప్రభాకరరావు, పిటి మాధవ్, దండునాగేశ్వరరావు, విస్సాప్రగడ గణపతిరావు, రావి నాగేశ్వరరావులను సత్కరిస్తున్నట్టు వివరించారు. వేడుకల్లో భాగంగా గురజాడ కన్యాశుల్కం లఘునాటకం, ఆలోచించు మారాలి లేదు కొడుకు పేరు సోమలింగం హాస్య ప్రహసనం ఉంటాయని బాదంగీర్‌సాయి వివరించారు.

# సంగీత ప్రియులను ఓలలాడించిన ఎంటీఆర్ సినీ సంగీత విభావరి

జగదాంబ, ఏప్రిల్ 24,ప్రభాతవార్త



ఐదు వందలకు పైగా పలు భాషల్లో వేల చిత్రగీతాలు ఆలపించి ప్రపంచరికార్డు సాధించిన ఎం.త్రినాధరావు నెలకొల్పిన ఎంటీఆర్ సినీ సాంగ్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో డాబాగార్డెన్స్ అల్లూరి సీతారామరాజు విజ్ఞానకేంద్రం ఫంక్షన్ హాల్లో నిర్వహించిన సినీ సంగీత విభావరి ఆద్యంతం అలరించింది. ఈ సందర్భంగా గాయకులు ఎం.త్రినాధరావు జ్యోతి, ఎమ్మెస్ మాధవ్, అంబిక, ఎస్ఎస్ఎన్ రాజు, నాగలక్ష్మి,డా.శిలీల్యూ, ఎ.నిహారిక, ఎన్‌రాజేశ్వరి పలు చిత్రగీతాలు శ్రావ్యంగా గానం చేసి ప్రేక్షకుల మన్ననలు పొందారు. ఈ కార్యక్రమంలో విశాఖ సంగీత కళాకారుల సంక్షేమ సంఘం అధ్యక్షులు మహమ్మద్‌ఖాన్ జాయింట్‌ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ సుందర్‌వడ్డీ, సోషల్ మీడియారాష్ట్ర అధ్యక్షుడు సనీమూర్తి, ఘంటసాల స్పోర్ట్స్ అండ్ కల్చరల్ అసోసియేషన్ వ్యవస్థాపకులు చెన్నా తిరుమలరావు, న్యాయవాది బర్నబాసారావు తదితరులు పాల్గొన్నారు.

# చందనోత్సవంలో భక్తులకు ఏర్పాట్లు చేయడంలో ప్రభుత్వ వైఫల్యం

## మాజీ ఎమ్మెల్సీ బుద్ద నాగజగదీష్



అనకాపల్లి, ఏప్రిల్ 24,ప్రభాతవార్త

సింహాచలం దేవస్థానంలో జరిగిన చందనోత్సవంలో భక్తులకు ఏర్పాట్లు చేయడంలో వైసీపీ ప్రభుత్వం దేవాదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ జిల్లా మంత్రి గుడివాడ అమర్నాథ్ విద్యాశాఖమంత్రి బొత్స సత్యనారాయణ దేవాలయంలో ఉండికూడా భక్తులకు ఏర్పాట్లుచేయడంలో పూర్తిగా విఫలం చెందారని అనకాపల్లి టిడిపి అధ్యక్షుడు బుద్ద నాగజగదీశ్వరావు విమర్శించారు. గతంలో అప్పన్నస్వామి చందనోత్సవం వారికి వివిఐపిలకు రూ.3వేలు నుండి 5 వేల రూపాయల వరకు టిక్కెట్లు కేటాయించే వారని, దానికి భిన్నంగా రెండు రోజులు ముందు నుండి 1500, 1000 రూపాయల టిక్కెట్లు బ్యాంకుల ద్వారా విక్రయించిగా అమ్మి ఆదాయాన్ని సమకూర్చుకున్నారన్నారు. 7 నుండి 8 కోట్ల ఆదాయం పైనే మంత్రులు దృష్టిపెట్టినన్నారని, భక్తులకు సౌకర్యాలు ఏర్పాటుచేయడంలో విఫలమయ్యారని ఆగ్రహంవ్యక్తంపై మంత్రులు బొత్స, కొట్టు, భక్తులపై ఎదురుదాడిచేసారని నాగజగదీష్ ఆవేదన వ్యక్తం చేశారు. ఇక స్వరూపానంద సరస్వతి వైసీపీ ప్రభుత్వానికి అత్యంత కీలకమైవ్యక్తిగా అందరికి తెలిసిన విషయమై అయినప్పటికి ఆటువంటి వ్యక్తి సింహాచలం దేవస్థానంలో చందనోత్సవానికి ఏర్పాట్లు చేయడంలో గతంలో నెరెప్పుడూ మాడలేదని, ఇంత దౌర్భాగ్యమైన స్థితిరావడం బాధాకరమని ఆయనే స్వయంగా పత్రికలకు మీడియాకు సమాచారాన్ని ఇచ్చారన్నారు. భక్తులకు దర్శనం ఏర్పాటు చేయడంకంటే దేవ స్థానం ఆదాయంపైనే మంత్రులకు దృష్టి ఉందని వారికి కావాల్సింది ఆదేనని స్పష్టమైందని నాగజగదీష్ అన్నారు. మంత్రులు దేవస్థానాన్ని పూర్తిగా తమ ఆధీనంలో ఉంచుకునేందుకు నచ్చినట్లుగా, కావాలనుకునేవారికి దర్శనాలు ఏర్పాటుచేయడంలోనే మునిగిపోయారని, సామాన్య భక్తులకు చుక్కలు చూపించారని, కనీసం మంచినీరు, పాలు లేక పసిబిడ్డల తల్లులు ఎండలో పలు ఇబ్బందులు పడ్డారని ఆవేదనను వ్యక్తం చేశారు. దేవదాయశాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ, జిల్లా మంత్రి గుడివాడ అమర్నాథ్, విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ ఉండికూడా నిర్లక్ష్య ధోరణితో వ్యవహరించారని, భక్తులకు సౌకర్యాలు ఏర్పాటు చేయడంలో ఇది ముమ్మాటికి ప్రభుత్వ యంత్రాంగం వైఫల్యమేనని నాగజగదీష్ పేర్కొన్నారు. వైసీపీ పెద్దలు, ముఖ్యమంత్రి హిందూ వ్యతిరేక విధానాలతో ప్రజల్లోవ్యతిరేకత పెరుగుతుందని గమనించి ఇలా చేసేరా లేదా నిజాయితీ లేదని నాగజగదీష్ ఘాటుగా విమర్శించారు. ఈ సమావేశంలో పార్లమెంట్ కార్యదర్శి మల్లగణేష్, బీసి సెల్‌నాయకులు దూలం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# సాగరం సచివాలయానికి రూ.16 కోట్ల సంక్షేమం లబ్ధి

## గడపగడపలో డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు

మాడుగుల, ఏప్రిల్24, ప్రభాతవార్త

సమస్యలు తెలుసుకుని వాటిని పరిష్కరించేందుకు మన ప్రభుత్వం కార్యక్రమం ఎంతో ఉపకరిస్తుందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు సోమవారం మాడుగుల మండలం సాగరం సచివాలయం పరిధిలోని సాగరం, దోర్ల సురవరం, వాడ పాడు గ్రామాల్లో నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొని గడపగడపకు తిరిగి ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించారు. అవి ప్రజలకు ఏ విధంగా దోహదపడ్డాయి, రానున్న రోజుల్లో ఈ పథకాలు కొనసాగించాలా అన్న అంశాలపై ప్రజల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం ద్వారా గత నాలుగు ఏళ్లలో వివిధ సంక్షేమ పథకాల ద్వారా సాగరం సచివాలయం పరిధిలోని గ్రామాలలో గల 5128 మంది లబ్ధిదారులకు రూ. 16,46,49,973 కోట్ల లబ్ధి చేకూరిందని వివరించారు. రోడ్లు, కాలువల గురించి గ్రామస్తులు మంత్రి దృష్టికి తీసుకు వచ్చినప్పుడు స్పందించిన మాట్లాడుతూ గ్రామంలో అత్యవసర పనుల నిమిత్తం రూ.20 లక్షలు మంజూరు చేస్తున్నట్టు ప్రకటించారు. వృద్ధులు, వికలాంగులను, దీర్ఘకాలిక వ్యాధి గ్రాస్తులను అప్యాయంగా పలకరించి ఆర్థిక సహకారం అందించిన డిప్యూటీ సీఎం, వాడవాడల ఉన్న సమస్యలు గుర్తించి సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. 71 మంది లబ్ధదారులకు జగనన్న ఇళ్ళ మంజూరు చేసి ఉచితంగా విద్యుత్తు మీటర్లు పంపిణీ చేశారు. గ్రామంలో ప్రతి ఇంటికి కుళాయి ఏర్పాటు కోసం రూ.78 లక్షలు మంజూరు చేసినట్టు, అదనపు నీటి అవసరాల నిమిత్తం 20వేల లీటర్ల సామర్థ్యం కలిగిన వాటర్ ట్యాంక్ కూడా నిర్మించనున్నట్టు చెప్పారు. ఈ సందర్భంగా గ్రామంలో గల అంగన్వాడీ కేంద్రన్ని పరిశీలించి చిన్నారుల సంరక్షణపై ఆయాలకు దిశా నిర్దేశం చేశారు. అంగన్వాడీ కేంద్రానికి ఫ్యాన్ ఏర్పాటు చేయాలని ఆదేశించి చిన్నారులతో కొద్దిసేపు ముచ్చటించారు. శిథిలావస్థలో ఉన్న అంగన్వాడి కేంద్రాన్ని పరిశీలించిన ఉపముఖ్యమంత్రి నూతన భవన నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. పాత సాగరం గ్రామానికి రోడ్డు నిర్మాణనానికి ప్రతిపాదనలు చేసినట్టు చెప్పారు. అలాగే డ్రైనేజ్, సీసి రోడ్డు నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నట్టు ఆయన అన్నారు. గ్రామంలో ఉన్న విద్యుత్ స్తంభాలు, తీగల సమస్యలకు పూర్తి స్థాయిలో పరిష్కారం కొరకు సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో రూ.25 లక్షలతో మన బడి నాడు -నేడు పనులకు మంత్రి శిలాఫలకం ఆవిష్కరించారు. ఈ నేపథ్యంలో గతంలో ఏ ప్రభుత్వం చేయని అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతూ ఆదర్శ ముఖ్యమంత్రిగా గుర్తింపు పొందిన ముఖ్యమంత్రిని ప్రజలందరూ ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మండల జడ్పిటిసి కే.రమణమ్మ, ఎంపిపి వి.రామధర్మజ, ఎంపీటీసీ, ఎండిఓ మీనా కుమారి, తహశీల్దార్ పీవీరత్నం, పలువురు మండల, గ్రామస్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రణాళిక బద్ధమైన పల్లెల నిర్మాణం

## ప్రజలు భాగస్వామ్యం కావాలి -ఉత్తమ పంచాయితీలకు అవార్డులు : మంత్రి ముత్యాల నాయుడు

మాడుగుల, ఏప్రిల్24, ప్రభాతవార్త

జాతి పిత మహాత్మ గాంధీజీ కలలు కన్న స్వరాజ్యం, అంబేత్కర్ ఆశలు నెరవేర్చడానికి వైసీపీ ప్రభుత్వం కృషి చేస్తుందని, ఈ దశలో భాగంగానే గ్రామస్థాయిలో సమస్యలు పరిష్కారం, సేవల కొరకు సచివాలయాలు, రైతుల కోసం రైతు భరోసా కేంద్రాలు, యువత కోసం డిజిటల్ లైబ్రరీలు, ప్రజల ఆరోగ్యం కోసం విలేజ్ క్లినిక్‌లు, మరీ ముఖ్యంగా స్వచ్ఛందంగా సేవల అందించేందుకు వాలంటీర్లు ఏర్పాటు చేసి మహనీయుల ఆశయాలకు అనుగుణంగా రాష్ట్రంలో పంచాయతీ స్థాయిలో సుపరిపాలన సాగుతుందని రాష్ట్ర పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి బూడి ముత్యాలనాయుడు అన్నారు. గ్రామీణ అభివృద్ధిలో ముందుకు వెళ్తున్న వివిధ పంచాయితీలు పలు క్యాటగిరిలో ఉత్తమ ప్రతిభ సాధించిన వాటికి అవార్డులు అందించడం అంటే ఆ పంచాయితీలకు మరింత బాధ్యత పెరిగిందని భావించాలన్నారు. మాడుగుల మండలంలో వివిధ కేటగిరిలో వాళ్ళు పంచాయితీలకు ప్రభుత్వ ప్రకటించిన అవార్డులను సోమవారం మంత్రి ముత్యాల నాయుడు అందజేసి మండల స్థాయిలో కాకుండా రాష్ట్ర స్థాయిలో ఉత్తమ పురస్కారం పొందే విధంగా ఎదగాలన్నారు. సందర్భంగా సర్పంచులకు దిశా నిర్దేశం చేస్తూ తన తండ్రి గ్రామ సర్పంచ్‌గా ఉన్నప్పటి నుండి మారుమూల గ్రామమైన తారువను అభివృద్ధి చేసిన క్రమంగా ఆదర్శనీయమని, 1988 తను రాజకీయంగా వార్డు స్థాయి నుండి ఉపసర్పంచ్, సర్పంచ్, ఎంపీటీసీ, ఎంపిపి, జెడ్పీటీసీ, శాసనసభ సభ్యుడిగా, ప్రస్తుత పంచాయితీరాజ్‌శాఖ మంత్రిగా గ్రామ స్థాయి, మండల స్థాయి, జిల్లా స్థాయిలో గ్రామాల తాలూకు ప్రతి సమస్యను క్షుణ్ణంగా తెలుసుకుని గ్రామాల అభివృధి పూర్తిస్థాయిలో కృషి చేస్తున్నానని అన్నారు. అనంతరం మండల స్థాయి ఉత్తమ పంచాయితీ పురస్కారం -2023 ప్రధానం చేశారు. కేటగిరీల వారిగా ఎంపికైన పంచాయితీలకు ఆ శాఖ మంత్రి ముత్యాల నాయుడు చేతుల మీదుగా పురస్కారాలు అందజేశారు. స్వయం సమృద్ధి కలిగిన గ్రామపంచాయితీగా మాడుగుల ఎంపికవుగా అవార్డును గ్రామ సర్పంచ్ కార్యదర్శికి అలాగే పిల్లల స్నేహపూర్వకకలిగిన పంచాయితీగా కే.వల్లపురం, పరిశుభ్రమైన హరిత పంచాయితీగా ఎం.కోటపాడు పురస్కారాలు దక్కించుకున్నాయి. నువ్వే ఇవేకాకుండా మహిళా స్నేహ పూర్వకం కలిగిన పంచాయితీగా అవరువాడ, నీటి సమృద్ధి కలిగిన పంచాయితీగా ఎం.కోడూరు, పేదరికం లేని పంచాయితీగా జంపిన, సుపరిపాలన కలిగిన పంచాయితీగా కేజీపురం, ఆరోగ్యకరమైన పంచాయితీగా అవరువాడ ఎంపిక అయ్యా అయ్యాయి. ఇవే క్యాటగిరిలో ద్వితీయ తృతీయ అవార్డులను కూడా పంచాయితీలు దక్కించుకున్నాయి. ఆయా పంచాయితీలకు మంత్రి ముత్యాల నాయుడు అవార్డు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు స్థానిక ప్రతినిధులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కార వేదిక గడప కార్యక్రమం

## ప్రజల నుంచి అపూర్వ స్పందన



చోడవరం, ఏప్రిల్ 24, ప్రభాతవార్త

సమస్యల పరిష్కార వేదికే గడపగడపకు మన ప్రభు త్వం కార్యక్రమమని స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యలు తెలుసుకుని వాటిని పరిష్కరించడమే లక్ష్యంగా ముందుకు సాగుతుందని చెప్పారు. సోమవారం చోడవరం మండలం గాంధీ గ్రామంలో నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొని గడపగడపలో ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని వాటి పరిష్కారా నికి చర్యలు చేపట్టాలని అధికారులు కోరారు. అలాగే ప్రభుత్వం నిర్వహిస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్ర మాలను ప్రజలకు వివరిస్తూ ఇంకా ఈ గ్రామంలో అర్హులైన వారు ఎవరైనా ఉంటే వారికి కూడా సంక్షేమ కార్యక్రమాలు అందుబాటులోకి తెస్తామని, గ్రామ అవసరాలు దృష్టిలో పెట్టుకుని అత్యవసర కార్యక్రమాలు చేపట్టేందుకు నిధులు మంజూరు చేస్తున్నట్టు చెప్పారు. మరోపక్క అభివృద్ధిని చూసి ఓర్వలేని ప్రతిపక్షాలు ప్రభుత్వంపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నాయని వాటిని తిప్పికొట్టాలని పిలుపుని చ్చారు. ఇప్పటివరకు ఏ ప్రభుత్వం అందించనంతగా సంక్షేమ కార్యక్ర మాలు అమలు చేస్తున్న ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని, ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని చెబుతూ అలాంటి వ్యక్తికి భవి ష్యత్తులో మరింత సహకారం అందిస్తే రానున్న రోజుల్లో మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు అందుబాటు లోకి వస్తాయని పిలుపునిచ్చారు. పార్టీ నాయకులు కార్యకర్తలు అధికారులు పాల్గొన్నారు.

# టి.నగరపాలెంకు ఉత్తమ పంచాయితీ అవార్డు



భీమునిపట్నం, ఏప్రిల్ 24, ప్రభాతవార్త

మంచి పాలనతో పంచాయితీ విభాగంలో భీమునిపట్నం మండలం, టి.నగరపాలెం గ్రామ పంచాయితీ రాష్ట్ర స్థాయిలో రెండవ ఉత్తమ పంచాయితీగా, పంచాయితీ విత్ గుడ్ గవర్నెన్స్ లో విశాఖపట్నం జిల్లాలో మొదటి స్థానంకి ఎంపిక కావడం జరిగింది. విజయవాడలో జరిగిన పంచాయితీ రాజ్ దినోత్సవం సందర్భంగా ఈ అవార్డ్‌ని పంచాయితీ రాజ్ కమిషనర్ సూర్య కుమారి, అసిస్టెంట్ కమిషనర్ సుధాకర్ చేతులు మీదుగా ఉత్తమ పంచాయితీ సర్పంచ్ పొట్నూరు ఛాయగౌతమి చంద్ర శేఖర్‌ని ఘనంగా సన్మానించి, అవార్డును ప్రదానం చేశారు. అవార్డు అందుకున్న సర్పంచ్ ఛాయగౌతమి మాట్లాడుతూ మన గ్రామాన్ని ఉత్తమ పంచాయితీగా ఎంపిక చేసిన పంచాయితీ రాజ్ విభాగానికి ధన్యవాదాలు తెలిపారు. ఈ అవార్డు గ్రామంలో పండుగ వాతావరణం నెలకొల్పింది. ఈ అవార్డ్ పట్లగ్రామస్తులు, నాయకులు, పెద్దలు, యువత అందరూ హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మన గ్రామం తరుపున మండల బీసీ సెల్ అధ్యక్షులు పొట్నూరు చంద్రశేఖర్, పంచాయితీ కార్యదర్శి శంకర్ జగన్నాధం పాల్గొన్నారు.


# ఎం.వి.ఐ ఆధ్వర్యంలో నర్సీపట్నంలో వాహనాల తనిఖీలు

నర్సీపట్నం, ఏప్రిల్ 24, ప్రభాతవార్త

నర్సీపట్నం శారద నగర్ బైపాస్ రోడ్లో రవాణా శాఖ అధికారి వెంకట్రావు ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం వాహనాలు తనిఖీలు చేపట్టారు. నిబంధనలకు వ్యతిరేకంగా వాహనాలు నడుపుతున్న వాహనదారులపై కేసులు నమోదు చేసి, బొలెరో వాహనాన్ని సీజ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనదారులు కచ్చితంగా నిబంధనలు పాటించాలని లేని పక్షంలో తగిన చర్యలు ఉంటాయని పేర్కొన్నారు. నిరంతర తనిఖీలు చేస్తున్నామని తెలిపారు.

# వినాయకుని ఆలయ నిర్మాణానికి విరాళం

నక్కపల్లి, ఏప్రిల్ 24, ప్రభాతవార్త



మండలంలోని నక్కపల్లి పట్టణం, వీవర్స్ కాలనీ (జాతీయ రహదారిని) ఆనుకుని ఉన్న చోట ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న బాలవినాయకుని ఆలయ నిర్మాణానికి పెద్ద ఎత్తున దాతలు ముందుకు వస్తున్నారు. ఈ మేరకు మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ, వార్డు సభ్యులు, పద్మశాలిల సంఘం నాయకులు గొడుగుల బంగారాజుల ఆధ్వర్యంలో ఉపమాక శివారు సారిపల్లివానిపాలెం గ్రామానికి చెందిన యలమంచిలి చందు రూ.20వేలు నిర్మాణానికి సోమవారం అందజేశారు. ఆలయ నిర్మాణానికి పూర్తిస్థాయిలో సహకారం అందిస్తున్న రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ సహోదరులకు, యలమంచిలి చందులను ఆలయ నిర్మాణ కమిటి అభినందించారు. ఈ కార్యక్రమంలో మామిడి వరహాల బాబు, మహేష్, బద్రి, త్రిమూర్తులు, రాజబాబు, వెంకటరమణ, కృష్ణ, గంగబాబు ఉన్నారు.

# ఘనంగా మాజీ మేయర్ స్వ.డి.వి సుబ్బారావు జయంతి వేడుకలు



పద్మనాభం, ఏప్రిల్ 24, ప్రభాతవార్త

విశాఖపట్నం జిల్లా పద్మనాభం మండలం పాండ్రంగి పంచాయితీ కురపల్లి గ్రామంలో ఉన్న ప్రాథమిక పాఠశాలలో సోమవారం రూపాకుల విశాలాక్షి చారిటబుల్ ట్రస్ట్, శ్రీ గాయత్రి వెల్ఫేర్ కల్చరల్ యూత్ అకాడమీ ప్రకృతి చికిత్సాలయం మహారాణిపేట సంయుక్త ఆధ్వర్యంలో అఖిల భారత బార్ కౌన్సిల్ మాజీ చైర్మన్, విశాఖ నగర మాజీ మేయర్ స్వ.డివి సుబ్బారావు జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పాఠశాలకు గ్రీన్ బోర్డు, విద్యార్థులకు నోటు పుస్తకాలు, పలకలు, పెన్సిల్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రముఖ న్యాయవాది, సామాజిక సేవకురాలు, దుర్వాసుల శర్వాణి ముందుగా డివి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె ప్రసంగిస్తూ విశాఖ ఆణిముత్యం డివి అని అన్నారు. డివి వుడా చైర్మన్‌గా, విశాఖ నగర మేయర్‌గా విశాఖ అభివృద్ధికి ఎనలేని కృషి చేశారని కొనియాడారు. పీఎం పాలెం క్రికెట్ స్టేడియం నిర్మాణం, పాత నగరంలోని క్రికెట్ స్టేడియం నిర్మాణం చేపట్టి అంతర్జాతీయ క్రికెట్ మ్యాచులు విశాఖలో నిర్వహించారని ప్రపంచ పటంలో విశాఖకు గుర్తింపు తెచ్చారని, వుడా పార్కు, గురజాడ, కళాక్షేత్రం, కైలాసగిరి అభివృద్ధి, బీచ్‌లో డబల్ రోడ్డు నిర్మాణం నగరమంతా అన్ని వార్డులలో కమ్యూనిటీ హాల్స్ నిర్మాణం, సులభ కాంప్లెక్స్ నిర్మాణం, గ్రీన్ అండ్ క్లీన్ కార్యక్రమం చేపట్టి నగరమంతా మొక్కలు నాటి నగరవాసులకు ఆహ్లాదం కల్పించారని అన్నారు. న్యాయవాదిగా అనేక ప్రభుత్వ రంగ సంస్థలకు న్యాయ సలహాలు ఇచ్చారని అన్నారు. విశాఖకు క్రికెట్లో టెస్ట్ మ్యాచ్లు నిర్వహించారని బహుముఖ ప్రజ్ఞావంతుడని నిరంతర కష్టజీవి అని నిస్వార్థ సేవపరుడని అనేక సంస్థలకు న్యాయ సలహాదారుగా సేవలందించారని తెలిపారు. పాత నగరంలోని, మురికివాడలైన చిలకపేట, కొబ్బరితోట, నివాసులకు, ఆరిలోవలో నివాస స్థలాలు ఇచ్చి వారిని ఆదుకున్నారని విశాఖ నగర అభివృద్ధికి అనేక కార్యక్రమాలు నిర్వహించారన్నారు. జాతీయ అంతర్జాతీయ సదస్సులను విశాఖలో చేపట్టారన్నారు. ఈ కార్యక్రమంలో రూపాకుల విశాలాక్షి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ రవికుమార్, ధాత్రి ఫౌండేషన్ అధినేత విశాలాక్షి, అవితా రాయల్, మౌనిక శర్మ, అనురాధ, స్వేచ్ఛ ప్రియా ఫౌండేషన్, కుమారి గ్రేస్ అధినేత వికాస్ విల్లింగ్ చారిటీస్, మరియు ఉత్తరాంధ్ర కళాకారుల సంఘ కార్యదర్శి ఉప్పాడ అప్పారావు, పాలూరి కృష్ణారావు, మహంతి అప్పల రమణ, హంస మహేష్, పీవీ ప్రసాద్ పట్నాయక్, పల్లా భరత్ కుమార్, కాజా సత్యనారాయణ, కే రాము, బర్ల కనక, గౌరీ, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అందరికీ అందరికీ పండ్లు పంపిణీ చేశారు.

# అటవీ భూముల్ని అదానికి అప్పగిస్తే ఖబడ్దార్

## గిరిజన హక్కుల్ని హరిస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు -బోయ వాల్మీకిపై ఏకపక్ష, నిర్ణయం తీర్మానం సరికాదు : సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు

పాడేరు, ఏప్రిల్ 23,ప్రభాతవార్త



కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజనుల హక్కులను ఉనికిని హరిస్తున్నాయని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు ధ్వజమెత్తారు. సిపిఎం, సిపిఐ ఆధ్వర్యంలో సోమవారం పాడేరులో జరిగిన ప్రచార భేరి బహిరంగ సభలో ఆయన మాట్లాడు తూ మోడీ జగన్‌లు కలిసి అటవీ భూములను పదాన్ని చేతిలో పెట్టడానికి సిద్ధమయ్యారని అల్లూరి జిల్లాలోని ఐదు ప్రాంతాల్లో హైడ్రో పవర్ ప్రాజెక్టుల పేరుతో ఐదు వేల ఎకరాలు అదానీ గ్రీన్ ఎనర్జీ, షిరిడి సాయి ఎలక్ట్రికల్స్ వంటి కంపెనీలకు అప్పగించడానికి సిద్ధమయ్యారని ఆయన ఆరోపించారు. గ్రామసభల తీర్మానం లేకుండా అటవీ భూములను అప్పగించడానికి పూనుకున్నారని చెప్పారు. హైడ్రో ప్రాజెక్టుల వల్ల గిరిజనులకు ఒరిగేదేమీ లేదని సాగునీటికి తాగు నీటికి కొరత ఏర్పడుతుందని ఇరిగేషన్ ప్రాజెక్టులకు కూడా విఘాతం కలుగుతుందని ఆయన అన్నారు. అటవీ సంరక్షణ చట్టాలను నిర్వీర్యం చేసి అటవీ భూములను కాంట్రాక్టర్లకు మైనింగ్ ఏజెంట్లకు కట్టబెట్టే ప్రయత్నాన్ని వామపక్షాలు సమ్మతించవని గిరిజన సంఘాలు ఆదివాసీల పోరాటానికి మద్దతునిచ్చి పోరాడుతాయని పేర్కొన్నారు. గిరిజన హక్కులను కాలరాస్తూ, అడవి నుంచి పారద్రోలి గిరిజనుల ఉనికిని దెబ్బతీస్తూ గిరిజనుల భూములను అప్పజెప్పి మన్యాన్ని నాశనానికి పూనుకుంటే చూస్తూ ఊరుకోమని ఖబడ్దార్ అంటూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను హెచ్చరించారు. వెంటనే ఈ తీర్మానాలను ఉపసంహరించుకోవాలని ప్రభుత్వాలకు హితవు చెప్పారు. సిపిఎం మండల కార్యదర్శి ఎల్.సుందరరావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో అల్లూరి జిల్లా సిపిఎం ప్రధాన కార్యదర్శి పి అప్పలనరస, సిపిఐ జిల్లా కార్యదర్శి పొట్టిక సత్యనారాయణ, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కిల్లు సురేంద్ర, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బోనంగి చిన్నయ్య పడాల్, మండల కార్యదర్శి వర్గ సభ్యులు పాలికి లక్కు ,సిపిఐ నాయకులు రాధకృష్ణ, పోతురాజు, బిమలమ్మ తదితరులు ప్రసంగించారు. ఈ బహిరంగ సభలో సీపీఎం పార్టీ అల్లూరి సీతారామరాజు జిల్లా కార్యదర్శి పి.అప్పలనర్స, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు కె.సురేంద్ర, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బోనాంగి చిన్నయ్య పడాల్, జిల్లా నాయకులు హైమావతి, లక్కు, జి. మాడుగుల మండలం కార్యదర్శి సాగిన ధర్మన్న పడాల్ తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో 13 పంచాయితీలకు ఉత్తమ పురస్కారం

గొలుగొండ, ఏప్రిల్ 24, ప్రభాతవార్త



జాతీయ పంచాయితీ రాజ్ దినోత్సవం సందర్భంగా మండలంలో 13 పంచాయితీలను ఉత్తమ పంచాయితీగా ఎంపిక చేసి పురస్కారాలు అందజేశారు. 27 పంచాయితీల్లో 13 పంచాయితీలు వివిధ రంగాల్లో ఉత్తమంగా నిలిచాయని జెడ్‌పిటిసి ఎస్‌వి గిరిబాబు, ఎంపీపీ గజ్జలపు మణికుమారి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ ఫలాలు, ప్రజలకు అందిస్తున్న సేవలను బిట్ల ఉంచుకొని పంచాయితీలకు ఉత్తమ పురస్కారాలు ప్రసంశ పత్రాలను ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. ఈ స్ఫూర్తితో పంచాయితీలో అన్ని కూడా ఉత్తమ పంచాయితీగా గుర్తింపు పొందాలని అన్నారు. అలాగే పారిశుద్ధ్యం, ప్రజా ఆరోగ్యం మరింత మెరుగుపడే విధంగా సర్పంచులు కృషి చేయాలన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలు పంచాయితీలు అందిపుచ్చుకోవాలని ఈ సందర్భంగా అన్నారు. చీడిగుమ్మల గ్రామ పంచాయితీకి జిల్లా స్థాయిలో ప్రథమ బహుమతి రాగ, పాత కృష్ణదేవిపేట, కొంగ సింగి, నాగాపురం లింగం దొరపాలెం, లింగంపేట, గొలుగొండ, జోగంపేట, పప్పుశెట్టుపాలెం, గుండుపాల, కెమెర, రావణ పల్లి, పుత్తడికాయంపేట పంచాయితీలకు ఉత్తమ పురస్కారం దక్కాయి. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ జక్కు నాగమణి, ఎంపీడీవో ఎస్ డేవిడ్ రాజు, ఈవోపీఆర్డీ రఘురాం, 27 పంచాయితీల సర్పంచులు, కార్యదర్శులు పాల్గొన్నారు.

# బొలెరొ ట్రాలీ వాహనం ఢీకొని మహిళ మృతి

మోతుగూడెం/ చింతూరు, ఏప్రిల్ 24, ప్రభాతవార్త



చింతూరు మండల పరిధిలో ఉన్న బొడ్డుగూడెం గ్రామం వద్ద సోమవారం మధ్యాహ్నం బొలెరో ట్రాలీ వాహనం ఢీకొని కిచ్చా రాములమ్మ(50) మహిళకు తీవ్రగాయాలయ్యాయి. డా. ప్రసన్న ప్రథమ చికిత్స అందించి మెరుగైన వైద్యం కోసం హుటాహుటిన భద్రాచలం ఏరియా ఆసుపత్రికి అంబులెన్స్‌లో తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఆమెమృతి చెందింది. గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి.

# 26 నుండి పోలవరం ముంపు ప్రయారిటీ గ్రామాల్లో స్ట్రక్చర్ వాల్యూషన్ సర్వే ప్రారంభం



కూనవరం, ఏప్రిల్ 24, ప్రభాతవార్త

కూనవరం మండలంలోని పోలవరం ముంపు ప్రయారిటీ గ్రామాలలో 26వ తేదీ నుండి స్ట్రక్చర్ వాల్యూషన్ సర్వే నిర్వహించడం జరుగుతుందని స్థానిక తహశీల్దార్ అనసూయ తెలిపారు. పోలవరం ముంపు ప్రయారిటీ గ్రామాలైన కూనవరం, టేకుల బోరు, కొండ్రాజుపేట, శబరి కొత్తగూడెం, పంద్రాజూపల్లి, పెదార్కూర్, టేకు బాక గ్రామాలలో సర్వే బృందాలు తిరిగి సర్వే నిర్వహించెదరని అన్నారు. నివాస గృహాలు, ఇతర కట్టడాలు, చెట్లను సర్వే బృందాల వారు సర్వేను నిర్వహిస్తారని ఆమె అన్నారు. సర్వే బృందాల యందు పంచాయితీ కార్యదర్శి, గ్రామ రెవెన్యూ అధికారులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్, విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్, విలేజ్ హార్టికల్చర్ అసిస్టెంట్, ఫారెస్ట్ బీట్ అధికారులు, ఆర్ అండ్ బి మరియు హౌసింగ్ అధికారులు పాల్గొంటారని ఆమె అన్నారు. సర్వే బృందాలకు సర్వే సమయంలో ఇంటి యజమానులు అందుబాటులో ఉండి సంబంధిత రికార్డులు ఇంటి పన్ను రసీదులు, ఆధార్ కార్డు, రేషన్ కార్డు, ఇతర డాక్యుమెంట్లు దాఖలు చేసి సర్వే రికార్డుల యందు నమోదు చేసుకోవాలని ఆమె తెలిపారు. పి ఎన్ (పేపర్ నోటిఫికేషన్) నందు ఆమోదించబడిన కట్టడాలకు మాత్రమే వర్తించునని ఆమె అన్నారు.

# గునుపూడితో మెడికల్ క్యాంపు... ఉచితంగా మందులు పంపిణీ



నక్కపల్లి, ఏప్రిల్ 24, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పల్లెల్లో నిర్వహిస్తున్న ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమంలో భాగంగా మండలంలోని వేంపాడు, డిఎల్ పురం, నెల్లిపూడి, గునుపూడి గ్రామాల్లో 104 సేవలను సోమవారం డా.సుకన్య ఆధ్వర్యంలో వివిధ వైద్య పరీక్షలు నిర్వహించారు. డా.సుకన్య వైద్య పరీక్షల అనంతరం సర్పంచ్ అయినంపూడి చిన పేర్రాజు (బాబు) చేతుల మీదుగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం గ్రామీణ ప్రాంతపు ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందని, ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి రుణపడి ఉంటామని చిన పేర్రాజు (బాబు) అన్నారు. ఈ మెడికల్ క్యాంపులో గొడిచెర్ల వైద్యులు కిషోర్ కుమార్ పలు సూచనలు చేశారు. అయినంపూడి సురేష్‌రాజు, శ్రీనురాజు, కార్యదర్శి నర్సింగరావు, ఎఎన్ఎం ఆశా కార్యకర్తలు ఉన్నారు.



## సీతం కళాశాలలో డిజిటల్ డిటాక్స్‌పై కార్యశాల



మాధవధార, ఏప్రిల్ 24, ప్రభాతవార్త

స్థానిక గాజులరేగ పరిధిలో గల సీతం ఇంజనీరింగ్ కళాశాలలో డిజిటల్ డిటాక్స్‌పై కార్యశాల నిర్వహించారు. ఈ కార్యశాలకు ముఖ్య అతిథిలుగా బ్రహ్మకుమారీలు రాజయోగిని బి.కె.హేమలత, బి.కె మంజూష పాల్గొన్నారు. సాంకేతికత మన జీవితంలో చాలా ముఖ్యమైన భాగమని, చదువుల నుంచి ఉద్యోగాల వరకు, వినోదం నుంచి విశ్రాంతి వరకు డిజిటల్ తెరలను అవసరం కన్నా ఎక్కువ ఉపయోగిస్తున్నామన్నారు. మన దేహం, మనసు ఆరోగ్యంగా ఉండాలంటే వీటికి కొంత దూరంగా ఉండడం అవసరమని, సాంకేతికతకు మన ఆరోగ్యానికి దగ్గర సంబంధం ఉందని, మన దృష్టి, నిద్ర, మెదడు అభివృద్ధి, తెలివితేటలను ప్రతికూలంగా ప్రభావితం చేస్తుందని ఎక్కువగా స్క్రీన్ చూడడం మనల్ని ఒంటరిని చేస్తుందని, సాంఘిక ప్రసార మాధ్యమం మనలో అహం భావాన్ని పెంచుతుందని వివరించారు. దానిని ఎలా తగ్గించుకోవాలో విద్యార్థులకు సూచించారు. జి-20, వై-20 ప్రాముఖ్యతను వివరిచారు. అలాగే రోజువారి అలవాట్లలో భాగంగా ధ్యానం, యోగా, క్రీడలు ద్వారా మెదడు చురుకుగా పనిచేస్తుందని తద్వారా పని ఒత్తిడిని అధిమించవచ్చునని పేర్కొన్నారు. వివిధ రకాల మెదడు ఉత్తేజపరిచే కార్యక్రమాలలో విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డా.మజ్జి శశిభూషణ రావు, కళాశాల ప్రిన్సిపాల్ డా.డి.వి.రామమూర్తి, వివిధ విభాగాధిపతులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్లకు కౌన్సిలింగ్



మాధవధార, ఏప్రిల్ 24, ప్రభాతవార్త

కంచరపాలెం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆటో డ్రైవర్లకు అవగాహన కల్పించే కార్యక్రమంలో భాగంగా కంచరపాలెం మెట్టు, జ్ఞానాపురం, తాటిచెట్లపాలెం, మర్రిపాలెం, ఎన్ఏడి బ్రిడ్జి ఏరియాలలో కంచరపాలెం ట్రాఫిక్ సిఐ మళ్ల అప్పారావు ఆధ్వర్యంలో ట్రాఫిక్ ఎస్ఐలు పాపారావు, వాసుదేవరావు, ఉల హోంలు ఆటో డ్రైవర్లకు కౌన్సిలింగ్ చేసే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆటో డ్రైవర్లు పరిమితికి నుంచి ప్రయాణీకులను ఎక్కించరాదని, డ్రైవర్ పక్కన సీట్లో ప్రయాణీకులు కూర్చోవడానికి అనుమతించరాదని, ఆటో డ్రైవర్లు విధిగా యూనిఫారం ధరించి ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని తెలిపారు.

## పిడుగు పాటుకు గుర్రై మరణించిన కుటుంబానికి ఆర్థిక సహాయం



చింతపల్లి, ఏప్రిల్24, ప్రభాతవార్త

మండలంలోని బెన్నవరం పంచాయితీ పోతురాజు గుమ్మల గ్రామానికి చెందిన వంతల చెంబు నాయిడు శనివారం పశువుల కాయడానికి వెళ్లి పిడుగు పాటుకు గుర్రై మరణించిన విషయం పాఠకులకు తెలిసిందే. సోమవారం ఎమ్ఎల్ఏ భాగ్యలక్ష్మి ఆదేశాలు మేరకు ఆ కుటుంబాన్ని జెడ్పీటీసీ పోతురాజు బాలయ్య సందర్శించి నిత్యావసర వస్తువులు, రూ.5వేల నగదు అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పరంగా బాధిత కుటుంబానికి రావాల్సిన రాయితీలు గురించి, కలక్టర్, పిఒతో చర్చించి త్వరగా రాయితీలు వచ్చే లాగున కృషి చేస్తామని తెలిపారు. అదే విధంగా లోతుగెడ్డ పంచాయితీ లింగాలగుడి గ్రామంలో కిముడు జానకమ్మ ఇంటి పై కప్పు పూర్తిగా గాలివానకు ఎగిరి పోవడంతో ఆమెకు నిత్యావసర వస్తువులు అందించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు దురియా హెమంత్ కుమార్ లోతుగెడ్డ సర్పంచ్ చింతర్ల సునీల్, లోవరాజు, సచివాలయ కన్వీనర్ బొజ్జన్నదొర గృహసారథులు పాల్గొన్నారు.

## రంగురాళ్ల తవ్వకాలపై సమగ్ర విచారణ జరపాలి: టిడిపి డిమాండ్



గొలుగొండ, ఏప్రిల్ 24, ప్రభాతవార్త

సాలిక మల్లవరం రంగురాళ్ల క్వారీలో శుక్రవారం అర్ధరాత్రి జరిగిన తవ్వకాలపై సమగ్ర విచారణ జరిపి దోషులపై చర్యలు తీసుకోవాలని టిడిపి డిమాండ్ చేసింది. ఈ మేరకు రంగురాళ్ల క్వారీని సందర్శించిన మండల టిడిపి పార్టీ అధ్యక్షులు అడిగర్ల అప్పల నాయుడు, మాజీ జెడ్పిటిసి చిటికెల తారక వేణుగోపాల్ మాట్లాడుతూ వైసీపీ నాయకులే తవ్వకాలకు పాల్పడ్డారని ఆరోపించారు. మండల వైస్ ఎంపీపీగా ఉన్న జక్కు నాగమణి భర్త జక్కు అప్పలస్వామి నాయుడు తవ్వకాలు సాగించారని అన్నారు. వారి కాల్ డేటాను పరిశీలిస్తే పూర్తి వివరాలు వెల్లడవుతాయని అన్నారు. నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ అండదండలతో గొలుగొండ, నాతవరం మండల నాయకులు తవ్వకానికి పాల్పడ్డారని దీనిపై సమగ్ర విచారణ చేసే వరకు తమ పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. గతంలో తవ్వకాలు జరిగినప్పుడు ఎమ్మెల్యే పట్టుబడిన లారీకి పదివేల రూపాయల ఫైన్‌తో సరి పెట్టారని మట్టిని మాత్రం రికవరీ చేయకపోవడంపై ఆంతర్యమేమిటో తెలపాలన్నారు. అప్పటి సూత్రధారులు నేడు పాత్రధారులని వీటన్నిటికీ ఎమ్మెల్యే అని ఆరోపించారు. అటవీశాఖ అధికారులు రోజుకో ప్రకటనలు చేస్తూ తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారని, తవ్వకాలు జరగ లేదంటూ ముందు రోజు ప్రకటన చూసి, మరల తవ్వకాలు జరిగాయి కానీ మట్టితో మట్టి తరలింపు జరగలేదని మరో ప్రకటన చేయడం కల్పిస్తుందన్నారు. సంబంధిత అధికారులు వైసిపి నాయకులు ప్రధాన సూత్రధారిగా వీరు చెప్పుకొచ్చారు. పార్టీలు ఏవైనా సమగ్ర విచారణ చేసి ఇటువంటి వారి పైన తగు చర్యలు తీసుకోవాలని వీరు డిమాండ్ చేశారు. అలాగే మట్టి తరలింపు ఎక్కడ జరిగింది, సంబంధిత జెసిబి, వాహనాల వివరాలు బయట పెట్టాలని ఇప్పటికే తవ్వకాలపై పార్టీ ఫిర్యాదు చేసిందని తెలిపారు.

## సచివాలయ భవనాన్ని ప్రారంభించిన ఉపముఖ్యమంత్రి



మాడుగుల, ఏప్రిల్ 24, ప్రభాతవార్త

మాడుగుల మండలం సాగరం పంచాయితీలో రూ.40 లక్షలతో నిర్మించిన సచివాలయ భవనాన్ని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ అభివృద్ధికి పంచాయితీరాజ్ పటిష్టానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందని చెప్పారు. ప్రతి ప్రభుత్వ కార్యాలయానికి పక్క భవన్ ఉండాలని తద్వారా పాలన బద్దంగా పాలన జరగాలని ముఖ్యమంత్రి ఆశిస్తున్నారని దానిలో భాగంగానే కార్యాలయాలకు పక్కా భవనాలు నిర్మించి ఉద్యోగులకు వసతి కరువు లేకుండా చూస్తున్నారని చెప్పారు. ఈ సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజలకు ఆరోగ్యకరమైన సేవలందుతున్నాయని ప్రజలు కూడా హర్షం వ్యక్తం చేస్తున్నారని చెబుతూ ఈ వ్యవస్థ మరింత పటిష్టవంతంగా పనిచేయాలంటే సచివాలయ ఉద్యోగులు మరింత అంకితభావంతో పనిచేయాలని కోరారు. ఎంపీపీ బి.రామధర్మజ, మండల కన్వీనర్ బి.శ్రీనివాసరావు, స్థానిక సర్పంచ్ ఎంపీటీసీ ఇతర ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఘనంగా పంచాయితీరాజ్ దినోత్సవ వేడుకలు



మాడుగుల, ఏప్రిల్ 24, ప్రభాతవార్త

పంచాయితీరాజ్ వ్యవస్థ గ్రామాలకు పట్టుకొమ్మ లాంటిదని ఈ వ్యవస్థ ద్వారా గ్రామీణ అభివృద్ధి ముందుకు సాగుతుందని రాష్ట్ర పంచాయితీరాజ్ శాఖ మంత్రి బూడి ముత్యాల నాయుడు అన్నారు. పంచాయితీ రాజ్ దినోత్సవం పురస్కరించుకొని సోమవారం మధ్యాహ్నం మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆయన మహాత్మా గాంధీ అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం ఇప్పుడు సహకారం అవుతుందని ముఖ్యమంత్రి జన్మోహన్ రెడ్డి సమాజంలో గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి బాటలో ముందుకు సాగుతున్నాయని చెప్పారు. ప్రజల చెంతకే పాలన వచ్చిందని గ్రామీణ వ్యవస్థకు జవసత్వాలు వచ్చాయని ఆయన అన్నారు. ఈ సందర్భంగా రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ పూజ బాపూజీ మహాత్మా గాంధీ కలగన్న పంచాయితీరాజ్ గ్రామీణ అభివృద్ధి సహకారిస్తుందని చెప్పారు. వివిధ విభాగాల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన ఐదు గ్రామపంచాయితీలకు మంత్రి ముత్యాల నాయుడు అవార్డులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రామధర్మజ, మాడుగుల సర్పంచ్ ఎడ్ల కళావతి, ఉప సర్పంచ్ శ్రీనివాసరావు, ఏం కోటపాడు సర్పంచ్ గొల్లపల్లి సంజీవరావు, వివిధ గ్రామాల సర్పంచులు కర్రి రాము అల్లంగి సంజీవరావు, పార్టీ కన్వీనర్ బి.శ్రీనివాసరావు, ఎంపీటీసీలు పార్టీ సభ్యులు, ఓ.ఎస్.డి.ఓ పోలినాయుడు, ఎండిఓ మీనా కుమారి తదితరులు పాల్గొన్నారు.

## జీకేవీధిలో జాతీయ పంచాయితీరాజ్ దినోత్సవం

### ఉత్తమ పంచాయితీలకు ప్రశంస పత్రాలు అందజేత



గూడెంకొత్తవీధి, ఏప్రిల్ 24, ప్రభాతవార్త

మండలంలో ప్రజా పరిషత్ కార్యాలయంలో జాతీయ పంచాయితీరాజ్ దినోత్సవ వేడుకలు ఎంపీపీ బోయిన కుమారి, ఎంపీడీవో ఉమామహేశ్వరరావు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ జాతీయ పంచాయితీ రాజ్ 2010 ఏప్రిల్ 24 నుంచి నిర్వహించడం జరుగుతుందని, కొన్ని లక్షల మంది ప్రజాప్రతినిధులతో నిర్వహించబడుతున్న పంచాయితీరాజ్ ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య వ్యవస్థ అన్నారు. ప్రతి పంచాయితీలో గ్రామాలు అభివృద్ధి చెందడానికి పంచాయితీరాజ్ వ్యవస్థ ఎంతగానో దోహదపడుతుందని అన్నారు. మండలంలో పలు అంశాలను గుర్తించి ఉత్తమ పంచాయితీ సర్పంచులకు ప్రశంస పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీలు సప్పగద్ద ఆనంద్, లోత దేముడు, అన్ని పంచాయితీల సర్పంచులు, ఎంపీటీసీలు పీపీపీఆర్ పాపారావు తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న మా భవిష్యత్తు కార్యక్రమానికి విశేష స్పందన

### 15 రోజుల్లో కోటి కుటుంబాలు కలయిక -ఈనెల 29 వరకు కార్యక్రమం పొడిగింపు : రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు



మాడుగుల, ఏప్రిల్ 24, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై ప్రజల అభిప్రాయాలు తెలుసుకొని భవిష్యత్తు కార్యాచరణ రూపొందించేందుకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ 15 రోజులుగా నిర్వహిస్తున్న జగనన్న మా భవిష్యత్తు.. జగన్ అన్న మా నమ్మకం కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తుందని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు చెప్పారు. సోమవారం మాడుగుల మండల పరిషత్ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా 15000 సచివాలయ పరిధిలో సుమారు 7 లక్షల మంది పార్టీ సైనికులు కోటి కుటుంబాలను కలవడం ద్వారా ప్రభుత్వం నిర్వహిస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేరవేస్తూ వారి అభిప్రాయాలు తీసుకుంటున్నారని చెప్పారు. ప్రతి మహిళ ప్రతి వ్యక్తి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పరిపాలనపై హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలియజేస్తున్నారని మరల ఇదే ప్రభుత్వం కావాలని జగనన్న ముఖ్యమంత్రి అవ్వాలని పదేపదే కోరుతున్నారని చెప్పారు. అంతేకాకుండా స్వయంగా వారే ముఖ్యమంత్రి మిస్డ్ కాల్ ఇచ్చి జగనన్న సందేశాన్ని వింటున్నారని చెప్పారు. గతంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా ఈ ముఖ్యమంత్రి అన్ని వర్గాలను ఆదుకుంటున్నారని ముఖ్యంగా మహిళలకు ఎంతో చేదోడు వాదోడుగా ఉంటూ వారి ఆర్థిక పరిస్థితులను మెరుగుపరుస్తూ అవసరమైన వస్తు సామాగ్రి అమర్చుకున్నందుకు అవకాశం కల్పించారని చెప్పారు. ఎటువంటి వివక్ష లేకుండా పాలన సాగుతుందని, ఈవే పథకాలు భవిష్యత్తులో కూడా కొనసాగించాలని కోరుతున్నారు అన్నారు. అలాగే వృద్ధులకు వితంతువులకు అందిస్తున్న పెన్షన్ విధానం గ్రామీణ ప్రాంతంలో పరపతి విధానాన్ని పెంచిందని పలువురు అభిప్రాయపడ్డారన్నారు. చిన్న చిన్న బజారు దుకాణాల వద్ద తమకు పరపతి లభించిందని పలువురు వృద్ధులు అభిప్రాయపడ్డారన్నారు. అలాగే ప్రభుత్వ పథకాలైన చేయూత అక్క చెల్లెమ్మలకు చేదోడుగా నిలిచిందని చెప్పారు. ఎందరో నిరుపేద విద్యార్థులకు ఉచిత విద్య అందించే విధంగా ఆర్థిక సహకారం అందిస్తూ వారందరు భవిష్యత్తుకు పునాది వేసిన ఘనత జగనన్నకి దక్కిందని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా 79 లక్షల మిస్డ్ కాల్స్ ఈ కార్యక్రమంలో రావాల్సి ఉందని, మాడుగుల నియోజవర్గంలో 25000 మిస్డ్ కాల్స్ ఇవ్వాల్సి ఉండగా ఇప్పటివరకు 23,500 మిస్డ్ కాల్స్ ఇవ్వడం జరిగిందని శతశాతం పూర్తి చేసేందుకు పార్టీ సైనికులు కృషి చేస్తున్నారని డిప్యూటీ సీఎం చెప్పారు. గతంలో ఏ సంక్షేమ పథకం పొందాలన్నా ఎంతోకొంత సమర్పించుకోవాల్సి వచ్చిందని కానీ నేటి ప్రభుత్వంలో పైసా ఖర్చు లేకుండా సొంత ఖాతాల్లోకి సంక్షేమ పథకాలు జమవడం గతంలో ఎన్నడూ చూడలేదని అనేక చోట్ల లబ్ధిదారులు చెబుతూ ఆనందం వ్యక్తం చేశారని అన్నారు. ఇవే కాకుండా విద్య వైద్య అభివృద్ధికి రహదారులు రవాణా సౌకర్యాలు మెరుగుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ప్రజాసంఖ్యమే లక్ష్యంగా తన ఊపిరిగా చేసుకొని ముందుకు సాగుతున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి ప్రతి ఒక్కరు అండగా నిలిచి రానున్న రోజుల్లో కూడా మరింత సహకారం అందించగలరని ఆశాభావాన్ని మంత్రి ముత్యాల నాయుడు వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో గ్రామ సర్పంచ్ ఎడ్ల కళావతి, ఉప సర్పంచ్ ఎస్.శ్రీనివాసరావు, సహకార సంఘ అధ్యక్షుడు పి.వెంకట్రావు, విశాఖ డైరీ డైరెక్టర్ ఎస్.సూర్య నారాయణ, ఎంపీటీసీ కే.మహేశ్వరి పలువురు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా సత్యసాయి ఆరాధన దినోత్సవ వేడుకలు



మాడుగుల, ఏప్రిల్ 24, ప్రభాతవార్త

భగవాన్ శ్రీ సత్యసాయి బాబా వారి ఆరాధన దినోత్సవ వేడుకలు సోమవారం మాడుగుల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాడుగుల మోదమాంబ కాలనీలో గల శ్రీ సత్యసాయి సేవా కేంద్రంలో సాయి సేవ సమితి ఆధ్వర్యంలో ఉదయం సుప్రభాతం నగర సంకీర్తన నిర్వహించారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు చేపట్టారు. తదుపరి మాడుగుల బస్సు స్టాండ్‌లో చలివేంద్రం ఏర్పాటుచేసి బాటసారులకు గ్రామ ప్రజలకు చల్లని మజ్జిగ, పులిహోర, చక్కెర పొంగలి స్వామి పేరున పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సమితి కన్వీనర్ కె.శ్రీనివాసరావు మాస్టర్, పుట్టా బలరాం, కె.రాజుకొండ, పుట్టారాధిక, ఉగ్గిన వెంకటలక్ష్మి, పర్సెమి వెంకటలక్ష్మి, కే ధనలక్ష్మి, కే కుమారి, కే రాజు, సుందరమ్మ, రత్నం తదితరులు పాల్గొన్నారు.

## జగనన్నే మా భవిష్యత్ దేశ చరిత్రలోనే ఓ రికార్డు

### మా నమ్మకం నువ్వే జగన్ అంటూ జగనిన్నాదం : ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ



చోడవరం, ఏప్రిల్ 24, ప్రభాతవార్త

దేశంలో ఎక్కడా లేని విధంగా మెగా పీపుల్స్ సర్వే చేపడుతున్న పార్టీ వైఎస్ఆర్ సిపి అవినీతి లేకుండా పారదర్శకంగా, జవాబుదారీ తనంతో పరిపాలన సాగిస్తుందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి చోడవరం శాసనసభ్యులు జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షులు కరణం ధర్మశ్రీ చెప్పారు. మంగళవారం ఆయన పార్టీ కార్యా లయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అన్ని వర్గాల నుంచి వైఎస్ జగన్ ప్రభుత్వానికి స్వచ్ఛందంగా మద్దతు లభిస్తుందని చెప్పారు. జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం దేశ చరిత్రలోనే ఒక రికార్డు అని అన్నారు. వైఎస్ఆర్ సిపి అధినేత వైఎస్ జగన్ అధికారం చేపట్టిన తరు వాత ఇంతవరకు తొంభై ఎనిమిది శాతానికి పైగా నెరవేర్చడం గొప్ప విషయమన్నారు. మ్యానిఫెస్టోను సీఎం జగన్ భగవద్గీత, ఖురాన్, బైబిల్‌లా భావిస్తున్నారన్నారు. మెగా పీపుల్స్ సర్వే ఈనెల 7వ తేదీ ప్రారంభమై దిగ్విజయంగా కొనసాగుతోందన్నారు. జగనన్నకు మద్దతుగా మిస్డ్ కాల్స్ ఇచ్చారంటే జగ నన్నను ప్రజలు ఎంతగా ఆదరిస్తున్నారో అర్థమవుతోందన్నారు. ప్రజల నుంచి వస్తున్న అపూర్వస్పందన తో పార్టీ శ్రేణులు మరింత ఉత్సాహంతో పనిచేసి మా నమ్మకం నువ్వే జగన్ నినాదాన్ని ప్రజల్లోకి తీసు కెళ్లనున్నాయన్నారు. 175 స్థానాలను పొందే లక్ష్యంతో పార్టీ క్యాడర్ పనిచేస్తోందన్నారు. వివిధ సంక్షేమ పథకాల ద్వారా రూ.2.50 లక్షల కోట్ల నిధులను ప్రజల ఖాతాలలో నేరుగా జమ చేసిన ఘనత సీఎం జగన్‌కే దక్కిందని అధ్యక్షులు ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ అన్నారు. టిడిపిలో జరిగిన మేలును, జగన్ ప్రభుత్వంలో జరిగిన మేలును గడప గడపనందు వివరించడం జరుగుతోందన్నారు. కేవలం వారం రోజుల్లో 7 లక్షల మంది సైనికులు కోటి కుటుంబాలకు చేరువకావడం జరిగిందన్నారు. ఈ ప్రభుత్వం లో జరిగిన మేలును ఇంటింటా వివరించడం జరుగుతొందన్నారు. కులం, మతం, ప్రాంతం, వర్గం లేకుండా అర్హతే ఆధారంగా సంక్షేమ పథకాలను అందించిన గొప్పదనం జగన్‌కే దక్కుతుందన్నారు. జగన్ పాలనలో అర్హులందరికీ పక్కా గృహాలు మంజూరు చేయడం జరుగుతోందన్నారు. వేలాదిగా కొత్త ఊర్లు నిర్మించబడుతున్నాయన్నారు. 2014 పాలనా కాలంలో టిడిపి చేసిన అభివృద్ధి పైన, జగన్ పాలనలో జరిగిన అభివృద్ధి పనులపైన సెల్ఫీలు దిగుదామన్నారు. అనవసరంగా ముఖ్యమంత్రి జగన్‌పై ప్రతిపక్షాలు బురద జల్లుతున్నాయనీ మండిపడ్డారు. ప్రజల గుండెల్లో నిలుస్తున్న యాకైక పార్టీ వైఎస్ఆర్ సిపి అని చెప్పారు. ప్రజల గుండెల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ నిలుస్తోందని అన్నారు. డ్వాక్రా ఋణమాఫీ చేస్తామని చెప్పి అక్క చెల్లెమ్మలకు ఇచ్చిన మాటను చంద్రబాబు నిలబెట్టుకోలేదన్నారు. రూ.27 వేల కోట్ల డ్వాక్రా రుణాలను 4 విడతల్లో మాఫీ చేస్తామని చెప్పి ఇప్పటికి మూడు విడతలను మాఫీగా నిధులను సీఎం జగన్ అందించారన్నారు. ఆరోగ్యశ్రీని బలోపేతం చేయడం జరిగిందన్నారు. తెలుగుదేశం పార్టీ హయాంలో ఫ్యాక్షన్‌ను ప్రోత్సహించారన్నారు. జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమాన్ని జిల్లాలోని వైఎస్ఆర్ సిపి ఎంఎల్ఏ లు, ప్రజా ప్రతినిధులు, పార్టీ శ్రేణులు సమిష్టి కృషితో విజయవంతం చేస్తామన్నారు. జాతీయ స్థాయిలో సీఎం జగన్ సంక్షేమ రథసారధిగా గుర్తింపు పొందారన్నారు.

**మళ్లీ సీఎం జగన్ కావడం తథ్యం**

రానున్న ఎన్నికల్లో సీఎంగా మళ్లీ జగన్ కావడం తథ్యమని కుట్రలు, కుతంత్రాలకు మూలస్థానం టిడిపి అన్నారు. జగన్ ప్రభుత్వానికి అన్ని వర్గాల ప్రజల నుంచి సంపూర్ణ మద్దతు లభిస్తోందని ఎమ్మెల్యే చెప్పారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమానికి విశేష ఆదరణ ఎమ్మెల్యే కన్నబాబు

### -ఎమ్మెల్యేను అలా అనడం తప్పే పత్రికా ముఖంగా క్షమాపణ కోరుకున్న కన్నబాబు



యలమంచిలి, ఏప్రిల్ 24, ప్రభాతవార్త

ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమానికి విశేష ఆదరణ లభిస్తుందని ఎమ్మెల్యే యువి రమణ మూర్తి రాజు(కన్నబాబు) అన్నారు. సోమవారం యలమంచిలిలోనే ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మున్సిపల్ చైర్‌పర్సన్ రమాకుమారి, డిసిసిబి మాజీ చైర్మన్ సుకుమార వర్మ తదితర నేతలతో కలిసి ఎమ్మెల్యే విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కన్నబాబు మాట్లాడుతూ ప్రభుత్వం పార్టీలకతీతంగా సంక్షేమ ఫలాలను అందిస్తుందని అన్నారు. అర్హత ఉన్న ప్రతి లబ్ధిదారుడికి ప్రభుత్వం నుంచి అభివృద్ధి సంక్షేమ పథకాలను రాజకీయాలకు అతీతంగా అమలు చేస్తున్న ఘనత ముఖ్యమంత్రికే దక్కుతుందన్నారు. నువ్వే మా నమ్మకం జగన్ కార్యక్రమం ప్రజల్లో ఎంతో ఉత్సాహాన్ని ఇచ్చిందని ప్రతి ఇంటికి వెళుతూ సంక్షేమ ఫలాల గురించి మాట్లాడుతుంటే ప్రజల్లో ఉత్సాహం కనబడుతుందని అన్నారు. నువ్వే మా నమ్మకం జగన్ కార్యక్రమంలో ప్రతి ఇంటికి వెళుతూ ఇష్టం ఉన్నవారు ఇంటికే స్టిక్కర్లు అంటించడం జరుగుతుందని ఇలా చూసుకుంటే 95% వరకు ప్రజలు అభిమానం చూపిస్తున్నారని అన్నారు. ఇటీవల రాంబిల్లిలో జరిగిన కార్యక్రమంలో ఓ గ్రామానికి చెందిన కొందరు తనను రెచ్చగొట్టే విధంగా మాట్లాడటంతో మాజీ ఎమ్మెల్యే (పంచకర్ల రమేష్ బాబు)ను అలా అనడం తప్పేనని ఎమ్మెల్యే యువి రమణమూర్తి రాజు పత్రికా ముఖంగా క్షమాపణ కోరుతున్నట్లు మాట్లాడారు. తొందరలో అలా మాట్లాడడం తప్పయ్యిందని తెలిపారు. విలేకరుల సమావేశంలో డిసిసిబి మాజీ చైర్మన్ సుకుమార్ వర్మ యలమంచిలి మున్సిపల్ చైర్ పర్సన్ రమాకుమారి ఎంపీపీ బోదెపు గోవిందు, మున్సిపల్ వైస్‌చైర్మన్ బెజవాడ నాగేశ్వరరావు, వైసీపీ నేతలు పాల్గొన్నారు.

## పంచాయితీరాజ్ వ్యవస్థకు జవసత్వాలు ఇచ్చింది వైసిపి

### ఉత్తమ పంచాయితీలకు మరింత బాధ్యత పెరిగింది: ప్రభుత్వ విప్ ధర్మశ్రీ



చోడవరం, ఏప్రిల్ 24, ప్రభాతవార్త

గతంలో ఏ ప్రభుత్వం ఏ పాలకులు ఇవ్వని విధంగా రాష్ట్రంలో పంచాయితీ వ్యవస్థకు ఊపిరి పోసి జవసత్వాలు అందించిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి దక్కిందని రాష్ట్ర ప్రభుత్వ విప్ చోడవరం శాసనసభ్యులు కరణం ధర్మశ్రీ చెప్పారు. పంచాయితీరాజ్ దినోత్సవం పురస్కరించుకొని సోమవారం చోడవరం మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. గ్రామ స్వరాజ్య స్థాపనకు పూజ బాపూజీ మహాత్మా గాంధీ కన్న కలల సహకారం చేసేందుకు, రాజ్యాంగ నిర్మాత బాబు అంబేద్కర్ ఆశయాల నెరవేర్చేందుకు ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారని చెప్పారు. ఆ దిశగానే ప్రజల వద్దకే నేరుగా పాలను తీసుకువచ్చి సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసి, వాలంటరీ విధానం ద్వారా గడప దాటకుండానే ప్రజల సమస్యలు పరిష్కరించడం అనేది దేశ చరిత్రలో ప్రథమమన్నరు. ఈరోజు గ్రామీణ ప్రాంతంలో అన్ని రంగాలు అభివృద్ధి బాటల పయనిస్తున్నాయని, రహదారులు రవాణా సౌకర్యాలు మెరుగుపరచడం కాలువల నిర్మాణం విద్యా వైద్యం అందుబాటులోకి రావడం వంటి ఎన్నో కార్యక్రమాలు ముందుకు సాగుతున్నాయని ఆయన అన్నారు. ఈ సందర్భంగా వివిధ కేటగిరిలో ఉత్తమ ఫలితాలు పొంది అవార్డులకు ఎంపికైన గ్రామపంచాయితీలకు ధర్మశ్రీ చేతుల మీదుగా అవార్డులు అందజేసి సంబంధిత సర్పంచ్లను సత్కరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఏడవకు సత్యారావు, ఎంపీపీ గాడు కాసులమ్మ ఉపాధ్యక్షుడు బైన ఈశ్వరరావు, మాజీ జెడ్పిటిసి బి.సూర్యనారాయణ, నాగులపల్లి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## జీకేవీధి, చింతపల్లి మండలాల్లో జనసేన నాయకుల సమావేశం

### పార్టీని బాలోపేతం చెయ్యడానికి జన సైనికులు సిద్ధం కావాలి: నియోజకవర్గ నాయకులు కిల్లో రాజన్



గూడెంకొత్తవీధి, ఏప్రిల్ 24 ప్రభాతవార్త

జీకేవీధి చింతపల్లి మండలల్లో జనసేన పార్టీ బలోపేతానికి జన సైనికులు సిద్ధం కావాలని అరకు పార్లమెంట్ ఇన్‌చార్జ్ వంపూరి గంగులయ్య ఆదేశాల మేరకు పాడేరు నియోజకవర్గ లీగల్ అడ్వైజర్ కిల్లో రాజన్ ఆధ్వర్యంలో రెండు మండలాల్లో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నికలు సమీపిస్తున్న వేళ జనసైనికులు అందరూ ఏకమై పార్టీ బలోపేతానికి తమవంతు కృషి చేయాలని అన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న అరాచక పాలనకు స్వస్తి పలుకుటకు సైనికులందరూ కదిలి రావాలని కోరారు. రాబోయే ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా పని చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జీకేవీధి మండల నాయకులు కోయం బాలరాజు, అరడ కోటేశ్వరరావు, కూడా మధు కుమార్, వనపల ఈశ్వరరావు సిద్ధు, చింతపల్లి మండల నాయకులు వంతల బుజ్జిబాబు, రాజబాబు, రోహిత్ శామ్యూల్ పాల్గొన్నారు.

## త్రాగునీటిని ట్యాంకర్ల ద్వారా ప్రజలకు అందించిన దారకొండ సర్పంచ్ నడిగట్లరాజు

### రహదారి నిర్మాణంలో పైప్‌లైన్ తెగిపోవడంతో ప్రజల ఇక్కట్లను గుర్తించిన సర్పంచ్



గూడెంకొత్తవీధి, ఏప్రిల్ 24, ప్రభాతవార్త

మండలంలో దారకొండ పంచాయితీ కేంద్రంలో త్రాగునీటి కోసం ప్రజలు పడుతున్న అవస్థలను గుర్తించిన స్థానిక సర్పంచ్ నడిగట్ల రాజు ట్యాంకర్‌తో త్రాగునీటిని అందించి మానవత్వం చాటుకున్నారు. పంచాయితీ కేంద్రంలో రహదారి నిర్మాణం జరుగుతున్న సమయంలో పైప్ లైన్ తెగిపోవడంతో గత రెండు రోజులుగా త్రాగునీటి లేక గ్రామస్తులు ఇబ్బందులు పడ్డారు. సమస్య తెలుసుకున్న సర్పంచ్ రాజు పరిష్కారానికి చొరవ చూపుతామని అన్నారు. తాత్కాలికంగా త్రాగునీటి అందించుటకు ట్యాంకర్లను ఏర్పాటు చేశారు.

## భీమునిపట్నం కాపునాడు నూతన కార్యవర్గ ఎన్నిక



భీమునిపట్నం, ఏప్రిల్ 24, ప్రభాతవార్త

భీమునిపట్నం సరస్వతి సమాజంవద్ద భీమునిప ట్నం కాపునాడు నూతన కార్యవర్గ ఎన్నిక, పి.బాల మాస్టారు ఆధ్వర్యంలో కాపునాడు సంక్షేమ సం ఘం సభ్యులు సమావేశం జరిగినది. ఈ సమా వేశంలో సభ్యులందరు నూతన కార్యవర్గం అధ్యక్షు లుగా చెల్లూరు గౌరీ నాయుడు, ప్రధాన కార్యదర్శిగా ప్రగడ సత్యన్నారాయణ (చంటి), కోశాధికారిగా నాగిరెడ్డి వెంకట స్వామిలను, 12 మంది సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకోవటం జరిగినది. ఈ సంద ర్భంగా నూతన అధ్యక్షులు చెల్లూరు గౌరీ నాయుడు మాట్లాడుతూ కాపునాడు ఐక్యతకు కృషి చేస్తానని అలాగే మన సంఘం తరుపున పలు సేవ కార్యక్రమాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భీమిలి కాపునాడు కుటుంబ సభ్యులు అందరూ పాల్గొన్నారు.

## 3వ వార్డులో సమస్యలు పరిష్కరించండి

### -జోనల్ కమీషనర్‌కి టిడిపి రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు వినతి



భీమునిపట్నం, ఏప్రిల్ 24, ప్రభాతవార్త

భీమిలి జోన్ 3వ వార్డులో ఉన్న పలు సమస్యలను పరిష్కరించాలని, జోనల్ అధికారులకు ఎన్నిసార్లు మొంపెట్టుకున్నా కార్యరూపం దాల్చడం లేదని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, పెందుర్తి నియోజకవర్గం పరిశీలకులు గంటా నూకరాజు అన్నారు. సోమవారం గ్రీవెన్స్ సందర్భంగా భీమిలి జోనల్ కమీషనర్ బొద్దేపల్లి రాముకి భీమిలి జోన్ 3వ వార్డు తెలుగుదేశం పార్టీ నాయకులు పలు సమస్యలపై వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు కమీషనర్ దృష్టికి పలు సమస్యలను పరిష్కరించాలని కోరారు. తోటవీధి కళ్యాణమండపం 2005వ సంవత్సరంలో స్థానికుల సౌకర్యార్థం కార్యక్రమాలు నిర్వహణ కోసం ఏర్పాటు చేయడమైనది. నాటినుండి తోటవీధి గ్రామంలో ఎటువంటి శుభ కార్యక్రమాలు అయినా ఇక్కడే నిర్వహించేవారు. కానీ వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత సచివాలయం వ్యవస్థను అమలులోకి తేవడం, తోటవీధి కళ్యాణ మండపాన్ని సచివాలయంకి ఇవ్వడం జరిగింది. అప్పటినుండి స్థానికులు ఎన్నో ఇబ్బందులకు గురవుతున్నారు. సచివాలయంను ప్రైవేటు భవనంలోకి మార్చి కళ్యాణ మండపాన్ని స్థానికులకు ఫంక్షన్స్ చేసుకోవడం కోసం అప్పగించవలసినదిగా కోరడమైనది. అదేవిధంగా బీచ్ రోడ్డులో ఉన్న జలగెడ్డ స్మశాన వాటికలో మౌలిక సదుపాయాలు అయినటువంటి మంచినీరు, షెడ్లు లేవు. అదేవిధంగా దహన కార్యక్రమాలు చేయుటకు ప్లాట్ ఫారాలు లేవు వాటిని ఏర్పాటు చేయాలని కోరారు. నేరళ్లవలస కోలనీలో కొత్తగా సామాజిక భవనం ఏర్పాటు చేయాలని కోరారు. ఒల్లివీధి, బర్మాకోలనీ భావులు శిదిలావస్తకు చేరి ఉన్నాయి. వాటిపై ఐరన్ గ్రిల్స్ వేయాలని కోరారు. ఎగువపేట చెరువు పూర్తిగా పాడై దుర్గంధం వెదజల్లుతుంది. దీని కారణంగా ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. దీనిని పరిశీలించి పరిష్కరించవలసినదిగా కోరారు. నేరళ్లవలస కోలనీ, కొంకివీధి, బర్మా కోలనీ, అప్పికొండ వీధి, గొల్లలపాలెం ఏరియాలో రోడ్లు, కాలువలు లేక స్థానికులు ఇబ్బందులకు గురవుతున్నారు. దయచేసి పైన సూచించినటువంటి పలు సమస్యలను పరిష్కరించాలని గంటా నూకరాజు వినతిపత్రంలో కోరారు. తెలుగుదేశం పార్టీ నాయకులు సంకురుభుక్త జోగారావు, కొక్కిరి అప్పన్న, అర్ధపాకల గురునాధరావు, వాడమొదలు సత్యారావు, జలగడుగుల మురళి, గండిబోయిన పోలిరాజు, కంచెర్ల కామేష్, కుప్పిల గురుమూర్తి, కందుల సుందర్ రావు, వాడమొదలు రమేష్, అల్లిపిల్లి సతీష్, వియ్యపు పోతురాజు, పిల్లా తాతారావు, వాసుపల్లి వంశీ, సత్తరవు చిన్నారావు, వాడమొదలు రాంబాబు, లక్ష్మణరావు, తాతారావు, వాడమొదలు తవుడయ్య పాల్గొన్నారు.

## ఘనంగా పంచాయితీరాజ్ దినోత్సవం




పద్మనాభం, ఏప్రిల్ 24, ప్రభాతవార్త

విశాఖపట్నం జిల్లా పద్మనాభం మండలం ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం పంచాయితీ దినోత్సవం సందర్భంగా ఎంపీడీవో ఎం విజయ్ కుమార్ ఆధ్వర్యంలో పంచాయితీరాజ్ దినోత్సవం జరిగింది. పద్మనాభ ఎంపీపీ కె.రాంబాబు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఏప్రిల్ 24న పంచాయితీరాజ్ దినోత్సవం జరుపుకోవడం జరుగు తుందని పంచాయితీరాజ్ ఆవశ్యకతను గురించి చెప్పారు. పద్మనాభం ఎంపీడీవో విజయ్ కుమార్ విస్తర ణాధికారి ఎం.ఉషారాణి అన్ని గ్రామాల పంచాయితీ కార్యదర్శులు ఎంపీడీవో సిబ్బంది పాల్గొన్నారు.

## స్పందన కార్యక్రమంలో 14 ఆర్జీలు



భీమునిపట్నం, ఏప్రిల్ 24, ప్రభాతవార్త

జోన్-1, జీవీఎంసీ జోనల్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమానికి 14 అర్జీలు వచ్చినట్లు జోనల్ కమీషనర్ బి.రాము తెలిపారు. ఇందులో పట్టణ ప్రణాళిక విభాగం- 03, ఇంజనీరింగ్ విభాగానికి-09, యూసీడీ విభాగానికి-01, రెవెన్యూ విభాగం-01 వచ్చినట్లు తెలిపారు. తదుపరి చర్యలకు సంబంధిత శాఖాధిపతులకు పంపడం జరిగిందని కమీషనర్ తెలిపారు.

# మిల్లర్లు లక్ష్యం మేరకు బియ్యం అందించాలి




**పార్వతీపురం, ఏప్రిల్ 25, ప్రభాతవార్త :** మిల్లర్లు ఎఫ్‌సిఐ, సిఎస్‌సికి అందించ వలసిన ధాన్యం ఆడిన బియ్యం సకాలంలో అందించాలని జిల్లా కలెక్టరు నిశాంత్ కుమార్ తెలిపారు. మంగళవారం కలెక్టరు కార్యాలయ సమావేశ మందిరంలో సివిల్ సప్లయి అధికారులు, మిల్లర్లతో నిర్వహించిన సమావేశంలో బియ్యం రవాణాపై సమీక్ష నిర్వహించారు. సమావేశంలో జిల్లా కలెక్టరు మాట్లాడుతూ లక్ష్యం మేరకు సకాలంలో బియ్యం రవాణా పూర్తి చేయాలని తెలిపారు. బియ్యం రవాణాకు కావలసిన వాహనాలు అందించాలని, లోడింగు, అన్ లోడింగుకు హమాలీలను సమకూర్చుకోవాలని అధికారులకు తెలిపారు. అంటిపేట, సింగన్నపాలెం, బలిజపేట, బూర్జ వద్ద గల గొడౌన్లకు బియ్యం సప్లయి చేయుటకు రోజువారీ లక్ష్యాలను నిర్దేశించుకొని సరఫరా పూర్తి చేయాలని తెలిపారు. పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజరు ఎం.డి.నాయక్ మాట్లాడుతూ మిల్లులకు 2.13 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం అందించగా మిల్లర్లు 1.43లక్షల మెట్రిక్ టన్నులు ధాన్యం బియ్యం అందించాల్సి ఉండగా ఇంతవరకు 1.13 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం బియ్యం అందించడం జరిగిందని, ఇంకా 29.30 వేల మెట్రికటన్నుల బియ్యం రావలసి ఉన్నదని తెలిపారు. కార్యక్రమంలో పౌర సరఫరాల అధికారి కె.వి.ఎల్.ఎన్.మూర్తి, ఎఫ్.సి.ఐ.రీజనల్ మనేజరు ప్రఫుల్ల కుమార్, క్వాలిటీ కంట్రోల్ మేనేజరు ప్రశాంత్ బెహ్రా, మిల్లర్ల అసోసియేషన్ ప్రెసిడెంట్ రమేష్, మిల్లర్లు హాజరయ్యారు.

# బిజెపీని సాగనంపుదాం.. దేశాన్ని కాపాడుకుందాం..



**శృంగవరపుకోట, ఏప్రిల్ 25 ప్రభాతవార్త :** బిజేపీని సాగనంపుదాం దేశాన్ని కాపాడుకుందామంటూ మంగళవారం మండలంలోని కిల్తంపాలెం, మూలబొడ్డవర పంచాయతీల్లోని పలు గ్రామాల్లో సిపిఐ, సిపిఐఎం ఆధ్వర్యంలో పాదయాత్రలు నిర్వహిస్తూ ఇంటింట ప్రచారభేరి, కరపత్రాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మద్దికృష్ణ, సిపిఎం నాయకులు మద్దిల రమణలు మాట్లాడుతూ దేశంలో బిజెపి ప్రభుత్వం బ్రిటిష్ పాలన సాగిస్తుందని ఆరోపించారు. గడచిన తొమ్మిదేళ్ల బిజేపి ప్రభుత్వ పాలనలో అన్ని వర్గాల ప్రజలపై అన్ని విధాలుగా మొయలేనంత భారం మొపిందన్నారు. కేవలం కార్పొరేట్ సంస్థలకే బీజేపీ ప్రభుత్వం కాపు కాస్తుందని తెలిపారు. అటు కేంద్రంతో పాటు ఇటు రాష్ట్ర ప్రభుత్వం కూడా రాష్ట్రంలో అవినీతి, అక్రమ పరిపాలన సాగిస్తున్నారని ఆరోపించారు. పోలవరం ప్రాజెక్టు పేరుతో రాష్ట్ర ప్రభుత్వం వేలాది కోట్లరూపాయలను దోచుకుంటుందని విశాఖ ఉక్కును కేంద్ర ప్రభుత్వం ప్రైవేటీకరణ చేస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం అడ్డుకోకుండా కనీసం నోరుమెదపడం లేదని అటు బిజేపి ఇటు వైసీపీ పార్టీలు ఒక్కటేనని ఆరోపించారు. కార్యక్రమంలో సిపిఐ, సిపిఎం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ట

# మలేరియా వ్యాధిని అరికట్టాలి



**దత్తిరాజేరు, ఏప్రిల్ 25 ప్రభాతవార్త :** ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా కె.కొత్తవలస ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు డాక్టర్ వి.సంతోష్ రూప,వైద్య సిబ్బంది కలిపి ర్యాలీ నిర్వహించి కె.కొత్తవలస ఎంయుపి స్కూల్లో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా హెల్త్ ఎడ్యుకేటర్ డి.వి.గిరిబాబు మాట్లాడుతూ పరిశుభ్రతపై ప్రతి ఒక్కరూ శ్రద్ధ వహించి దోమలు వ్యాప్తి అరికట్టి మలేరియా వ్యాప్తిని పూర్తిగా రూపుమాపుదామని నినాదాలు చేశారు. మండలంలో జీరో మలేరియా కేసులను గుర్తించి సమయం కోసం ఆచరణ అమలు, ఆవిష్కరణ గురించి తెలియజేయడం జరిగిందన్నారు. నివారణ చర్యలు తీసుకోవాలని ప్రతి శుక్ర వారం ఫ్రైడే డ్రైడే పాటించాలని మలేరియా లక్షణాలు చలి వణుకుతూ, జ్వరము, తలనొప్పి, వికారం, వాంతులు కలిగినట్లయితే వెంటనే దగ్గర ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రక్తపరీక్షలు ద్వారా నిర్ధారణ చేసుకోవాలని ఉచితంగా మందులు పొందవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ యూనిట్ ఆఫీసర్ పి.శ్రీనివాసరావు, స్కూల్ ఉపాధ్యాయులు శ్రీనివాసరావు ఆరోగ్య పర్యవేక్షకులు కేజే సెల్‌రాజ్ పాల్గొన్నారు.

# చింతపండు పిక్కతీత కార్మికుల కూలిరేట్లు పెంచాలి



**సాలూరు, ఏప్రిల్ 25 ప్రభాతవార్త :** సాలూరు పట్టణంలో గడచిన 27 రోజులగా సమ్మె చేస్తున్న చింతపండు పిక్క తీత కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు ఎన్.వై.నాయుడు ఆధ్వర్యంలో పిక్కతీత కార్మికులు ఎమ్మార్వో కార్యాలయం వద్ద నిరసన చేపట్టారు.మంగళవారం ఉదయం చేపట్టిన నిరసన కార్యక్రమంలో నాయుడు మాట్లాడుతూ పట్టణంలో సుమారు 350 మంది చింత పండు పిక్కితీత కార్మిక మహిళలు ఉపాధి పొందుతున్నారన్నారు. చింతపండు వర్తకులు ప్రతి మూడేళ్లకు కొత్త రేటుతో వర్కర్ల కూలిని పెంచుతామని అగ్రిమెంట్ చేసుకునే విధానం ఉందన్నారు. పాత అగ్రిమెంట్ 2023 మార్చిలో ముగిసిందని అందువలన పాత రేటు కేజీకి 19 కాకుండా కొత్త రేటు 24 రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. చింతపండు వర్తకులు దీనిపై వెంటనే స్పందించే విధంగా ఎమ్మార్వో ఈ సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. శ్యామల, నారాయణమ్మ, పార్వతమ్మ తదితరులు పాల్గొన్నారు.

# సత్యం కైలాసం మాస్టారులకు నివాళులు



**కురుపాం, ఏప్రిల్ 25 ప్రభాతవార్త :** శ్రీకాకుళ గిరిజన రైతాంగ సాయుధ పోరాట నాయకులు,అమరులు వెంపటాపు సత్యం, ఆదిభట్ల కైలాసం మాస్టారు ధన్య జీవులని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జి.ఈశ్వరయ్య అన్నారు. కురుపాం మండలం గుమ్మ గ్రామంలో వెంపటాపు సత్యం, ఆదిభట్ల కైలాసం విగ్రహాలను సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సీనియర్ నాయకులు పి.కామేశ్వరరావు తో కలిసి నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ మన్యంలో ఆర్థిక దోపిడీ గురవుతున్న గిరిజనులను చైతన్య పరచి పాలేరు వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాటం నడిపిన మహానేతలన్నారు, అటవీ హక్కులన్నీ గిరిజనులకే చెందాలని, 1967లో మొండెంఖల్లో సభ జరిపి గిరిజన రైతాంగ పోరాటానికి అదరగొట్టారన్నారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి కూరంగి మన్మధరావు, జిల్లా సహాయ కార్యదర్శి తోటజీవన్న, జిల్లా కార్యవర్గ సభ్యులు గరుగుబిల్లి సూరయ్య జిల్లా సమితి సభ్యులు పువ్వుల ప్రసాద్, వాసు తదితరులు పాల్గొన్నారు.

### ఎంవీజీఆర్ ఎన్.ఎస్.ఎస్.యూనిట్ ఆధ్వర్యంలో

# వెంకన్నపేటలో ప్రత్యేక శిబిరం ఏర్పాటు



**విజయనగరం, ఏప్రిల్25 (ప్రభాత వార్త) :** ఎం.వి.జీ.ఆర్. ఎన్.ఎస్.ఎస్. యూనిట్ వెంకన్నపేట గ్రామంలో ఏడు రోజుల ఎన్.ఎస్.ఎస్.ప్రత్యేక శిబిరాన్ని నిర్వహిస్తోంది. ఈ శిబిరంలో మిల్లెట్ ఫుడ్స్, దాని సాగు, ఫిట్‌నెస్, ఆరోగ్యం, యోగా, ఆధునిక వ్యవసాయ పద్ధతులు, నీటి ద్వారా సంక్రమించే వ్యాధుల వ్యాప్తి, అరికట్టడం, గ్రామ స్థాయిలో స్వచ్ఛ భారత్ అమలు, గ్రామీణ స్థాయిలో జి20 సమ్మిట్ ఏకీకరణ, ఈఎడ్యుకేషన్, ఈమెడికేషన్ వంటి డిజిటల్ టెక్నాలజీల వినియోగంపై అవగాహన కల్పిస్తున్నారు. ఈ శిబిరంలో భాగంగా మంగళవారం ఎం.వి.జీ.ఆర్. ఎన్.ఎస్.ఎస్.వాలంటీర్లందరూ గ్రామంలోని వీధుల్లో స్వచ్ఛభారత్ నిర్వహించారు. వీధుల్లో చెత్తను తొలగించారు. డ్రైనేజీ ప్రాంతాల్లో దోమల వృద్ధిని, నీటి ద్వారా వ్యాపించే వ్యాధులను అరికట్టడానికి బ్లీచింగ్ పౌడర్‌ను చల్లారు. ఎం.వి.జీ.ఆర్, డీన్ ఎస్ మోహన్ కుమార్, ఎన్.ఎస్.ఎస్ పీఓ ఎన్.షణ్ముఖ రావు, వెంకన్నపేట ప్రభుత్వ ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసరావులు పాల్గొన్నారు. విద్యార్థులు మెరుగైన ఆరోగ్యకరమైన జీవితాన్ని సాధించడానికి రోజువారీ జీవితంలో యోగా, ధ్యానం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. పిల్లలందరి చేత యోగాసాధన చేయించారు.

# భోజన కార్మికుల సమస్యల పరిష్కారానికి చర్యలు

### – ఉపసభాపతి కోలగట్ల వీరభద్రస్వామి



**విజయనగరం, ఏప్రిల్ 25 ప్రభాతవార్త :** మధ్యాహ్న భోజనం పథక కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఏపీ శాసనసభ ఉపసభాపతి, నియోజక వర్గ శాసనసభ్యులు కోలగట్ల వీరభద్ర స్వామి అన్నారు. విజయనగరం జిల్లా మధ్యాహ్న భోజన పథకం నిర్వాహకుల సంఘం (ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో నిర్వాహకులు కోలగట్లను మంగళవారం ఆయన నివాసం వద్ద కలిశారు. తమ విజ్ఞప్తికి స్పందించి, ఇస్కాన్ సంస్థ నుంచి వంటలు చేసే బాధ్యతను తిరిగి నిర్వాహకులకే అప్పగించినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, సత్కారం చేశారు. అనంతరం పలు పెండింగ్ సమస్యలను ఆయన దృష్టికి తీసుకొస్తూ, వినతిపత్రం అందించారు. ప్రస్తుతం గ్యాస్ ధరలు విపరీతంగా పెరిగినందువల్ల, రాయితీపై సిలిండర్లు అందించాలని కోరారు. పెరిగిన నిత్యావసరాల ధరలకు అనుగుణంగా మెస్ ఛార్జీలు అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. 9, 10 తరగతుల పిల్లల హాజరు బట్టి గౌరవ వేతనం చెల్లించాలని కోరారు. వంట పాత్రలు, షెడ్లు తదితర సమస్యలను వివరించారు. దీనిపై కోలగట్ల సానుకూలంగా స్పందించారు. గతంతో పోల్చుకుంటే ప్రస్తుత ప్రభుత్వ హయాంలో భోజన కార్మికుల సమస్యలు చాలావరకు పరిష్కారం అయ్యాయని, గౌరవ వేతనం కూడా పెంచామని తెలిపారు. మిగిలిన సమస్యల విషయంలోనూ నిర్వాహకులకు న్యాయం జరిగేలా ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి తగు చర్యలు తీసుకుంటారని తెలిపారు. కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు ఎం. మురళీధర్‌రావు, కోశాధికారి పెంకి లక్ష్మి, ప్రధాన కార్యదర్శి స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

# జగన్ తుగ్లక్ పాలనపై ప్రజలు విసిగిపోయారు

### – మాజీ ఎమ్మెల్యే కోళ్ల



**లక్కవరపుకోట, ఏప్రిల్ 25 ప్రభాతవార్త :** రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వ అధినేత సీఎం జగన్ చేస్తున్న అవినీతి అరాచక తుగ్లక్ పాలనతో ప్రజలు విసిగి వేసారి పోయారని ఎస్.కోట టీడీపీ పార్టీ మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి అన్నారు. మంగళవారం ఆమె అధ్యక్షతన జరిగిన ఎల్.కోటలోని టీడీపీ కార్యాలయంలో శృంగవరపుకోట నియోజకవర్గ క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్‌చార్జీలు, మండల, గ్రామ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులతో ఇంటిగ్రేటెడ్ శిక్షణ నిర్వహించారు. సమావేశానికి ఇంటిగ్రేటెడ్ శిక్షణ ట్రైనర్స్‌గా విశాఖ పార్లమెంటరీ ఐటీడీపీ అధ్యక్షులు, ఐటీపీడీ ట్రైనర్ కోట నరేష్, ప్రధాన కార్యదర్శి పాశర్ల తరుణ్, రియల్ టైం స్టేటజి పార్లమెంట్ కోఆర్డినేటర్లు, ఆర్టీఎస్ ట్రైనర్ మహమ్మద్ గౌస్, టెక్నికల్ కోఆర్డినేటర్ గొల్లు వినీత్‌లు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా కోళ్ల లలిత కుమారి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ నాయకులు నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకుంటూ పార్టీ రూపొందించిన యాప్‌లను వినియోగిస్తూ, సోషల్ మీడియాలో దూసుకు వెళ్లాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. టిడిపి అధినేత చంద్రబాబు, లోకేష్‌లు నూతన టెక్నాలజీని పార్టీ సేవలను వినియోగిస్తూ పార్టీ శ్రేణులకు అందరికీ అందుబాటులోకి తీసుకొచ్చారని, ఆ టెక్నాలజీని ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోవాలని కోరారు. జగన్ మోహన్ రెడ్డి చేసిన పాపాలే జగన్ రెడ్డిని జైలుకి పంపుతాయిని, రాష్ట్రం అభివృద్ధి పదంలో ప్రయాణించాలంటే సైకో పాలన పోయి తెలుగుదేశం పాలన రావాలని ప్రజలు కోరుకుంటున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి కోళ్ల బాలాజీ అప్పలరాంప్రసాద్, శృంగవరపుకోట నియోజక వర్గంలోని ఐదు మండలాల పరిధిలో ఉన్న క్లస్టర్ కోఆర్డినేటర్లు, యూనిట్ ఇన్‌ఛార్జ్‌లు, బూత్ ఇన్‌ఛార్జ్‌లు, మండల, గ్రామ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు తాగునీటి కోసం బోరు ఏర్పాటు



**బాడంగి, ఏప్రిల్ 25 ప్రభాతవార్త :** నాలుగు గ్రామాలు రైతులకు ఉపయోగపడే విదంగా త్రాగునీటి బోరును ఏర్పాటు చేయడం జరుగుతుందని టీడీపీ నాయకులు తెలిపారు. తెంటు వలస, పెద్ద పల్లి, గజరాయుని వలస, లక్ష్మీపురం గ్రామాల మధ్యలో గల పంట పొలాల్లో రైతులకు తాగునీటి సౌకర్యం కోసం ఎందుదొరవాణి చెరువు దగ్గర పెద్దపల్లి వెళ్లే దారిలో ఈ బోరును ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. బొబ్బిలి నియోజకవర్గం టీడీపీ ఇన్‌ఛార్జి బేబీనాయన ఆర్థిక సహకారంతో గజరాయునివలస ఎంపీటీసీ పాలవలస రాష్ట్ర టీడీపీ ఎస్.సి సెల్ జనరల్ సెక్రటరీ ఆధ్వర్యంలో ఈ తాగునీటి బోరు తీయడం జరుగుతుందని తెలిపారు.

# దోమలను నివారిద్దాం.. వ్యాధులను తరిమికొడదాం



**కొత్తవలస, ఏప్రిల్ 25 ప్రభాతవార్త :** ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వియ్యం పేటలో వైద్యాధికారి డాక్టర్ ఇ.గోపాలకృష్ణ ఆధ్వర్యంలో పిహెచ్‌సి సిబ్బంది, ఎంఎల్ హెచ్‌పిలు, ఎ.ఎస్.ఎమ్స్, ఆశవర్కర్స్‌తో మలేరియా అవగాహన ర్యాలీ నిర్వహించినట్లు ఎం.పి.హెచ్.ఒ ఓ.గోవిందరాజులు తెలిపారు. టైమ్ టూ డెలవరీ జీరో మలేరియా ఇన్వెస్ట్, ఇన్నోవెట్, ఇంప్లిమెంటు 2023 థీమ్‌తో ర్యాలీ నిర్వహించారు. దోమలు నివారిద్దాం- అంటువ్యాధులను తరిమికొడదాం అనే నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ దోమలు వల్ల వచ్చే వ్యాధులు, పరిసరాల పరిశుభ్రత, నీటి నిల్వలు, దోమతెరలు వాడకం స్ప్రేయింగ్‌లపై ప్రజలుకి అవగాహన కల్పించాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో పిహెచ్‌ఎస్ జగదాంబ ఈఒ తిరుపతిరావు, హెచ్.వి పద్మావతి, పార్మసిస్ట్ ఆశాజ్యోతి, హెల్త్ అసిస్టెంట్ సత్యారావు, ల్యాబ్ టెక్నీషియన్ సంతోష్, ఎంఎల్‌హెచ్‌పిలు, ఎ.ఎస్.ఎమ్స ఆశవర్కర్స్ పాల్గొన్నారు.

# మానవ సేవే.. మాధవ సేవ..

### – స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఏజీఎం శ్రీనివాసరావు



**విజయనగరం, ఏప్రిల్ 25 ప్రభాతవార్త :** ఆకలితో ఉన్న పేదలను ఆదుకోవడం మాధవ సేవతో సమాన మని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఏజీఎం జె.శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం ఎన్.సి.ఎస్ ఎదురుగా ఉన్న ఫుడ్ బ్యాంక్ వద్దకు చేరుకుని పేదలకు ఆహారాన్ని పంపిణీ చేశారు. ఫుడ్ బ్యాంక్ నిర్వహిస్తున్న శ్రీ గౌరి సేవా సంఘం ప్రతినిధులను అభినందించారు. ఈ సందర్భంగా ఏజీఎం శ్రీనివాసరావు మాట్లాడుతూ నగరంలో పేదలకు ఉచితంగా ఆహారాన్ని అందించాలన్న ఆలోచన చేయడమే కాకుండా ఆచరణ సాధ్యం చేసి చూపిస్తున్న కోలగట్ల వీరభద్రస్వామికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఐదు ఫుడ్ బ్యాంకులు ద్వారా రోజుకు 800 మంది వరకు పేదలకు ఆహారాన్ని అందించడం గొప్ప విషయమన్నారు. గౌరీ సేవా సంఘం ప్రధాన కార్యదర్శి కనిశెట్టి సుధాకర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు అన్నదాన కార్యక్రమంలో భాగస్వామ్యం కావాలని కోరారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు కాండ్రేగుల శేఖర్, గవర కార్పొరేషన్ డైరెక్టర్ ఆడారి రుక్మిణి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ క్షేత్రంలో రామానుజాచార్యులకు విశేష పూజలు



**విజయనగరం, ఏప్రిల్ 25 ప్రభాతవార్త :** ప్రముఖ భారతీయతత్వ దర్శన కేంద్రం శ్రీ క్షేత్రంలో కొలువై ఉన్న అష్టలక్ష్మి సమేత ఐశ్వర్య వెంకటేశ్వరస్వామి దేవాలయంలో రామానుజాచార్యుల తిరునక్షత్రాన్ని పురస్కరించుకుని స్వామి వారికి విశేష పంచామృత తిరుమంజనం గావించారు. వేదమంత్రాల నడుమ దేవాలయం అర్చకులు చామర్తి శ్రీనివాస రమేష్ ఆచార్యులు,చామర్తి రమేష్ ఆచార్యులు సంయుక్తంగా రామానుజాచార్యులకు ప్రత్యేక పూజలు చేశారు. ఉత్సవంలో దేవాలయం ధర్మకర్తలు దుర్గా బాలాజీ ఉమాదేవి దంపతులు భక్తులు పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం
విజయనగరం
25 Glorious years
వార్త
బుధవారం, 26 ఏప్రిల్ 2023

# ప్రజల జీవన ప్రమాణాలు పెంచడమే ధ్యేయం

### – రాష్ట్ర విద్యా శాఖామంత్రి బొత్స సత్యనారాయణ



**గుర్ల, ఏప్రిల్25 (ప్రభాత వార్త) :** ప్రజల జీవన ప్రమాణాలను పెంచడమే లక్ష్యంగా ప్రభుత్వం సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోందని, రాష్ట్ర విద్యా శాఖామంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు. ఈ నాలుగేళ్లలో సుమారు రెండు లక్షల కోట్ల రూపాయలను నేరుగా ప్రజలకు అందించడం జరిగిందన్నారు. అందువల్లే రాష్ట్ర ప్రజలు కరోనా సమయంలో కూడా ఇబ్బందులు పడకుండా ధైర్యంగా నిలబడ్డారని చెప్పారు. ఇది మన ముఖ్యమంత్రి పాలనాదక్షతకు నిదర్శనమని పేర్కొన్నారు. గుర్ల మండలం జమ్ము గ్రామంలో నిర్మించిన గ్రామ సచివాలయం, వెల్నెస్ సెంటర్లను మంగళవారం సాయంత్రం మంత్రి బొత్స ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో బొత్స మాట్లాడుతూ ప్రజల డబ్బు ప్రజల సంక్షేమం కోసమే ఖర్చు చేస్తుంటే, ప్రతిపక్షాలు తట్టుకోలేక, లేనిపోని తప్పుడు విమర్శలు చేస్తున్నాయన్నారు. ప్రజలకు ఇచ్చిన మాట తప్పని ముఖ్యమంత్రి, అన్ని హామీలను నెరవేర్చారని చెప్పారు. చదువు ద్వారానే అభివృద్ధి సాధ్యమని గుర్తించి, విద్యకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారని చెప్పారు. అవినీతి, మధ్యవర్తులు లేకుండా, అర్హత ఉన్న వారందరికీ నేరుగా సంక్షేమ పథకాలను అందిస్తుండడం తమ ప్రభుత్వ ఘనతగా పేర్కొన్నారు. గ్రామానికి సిసి రోడ్లను, పిఎసీఎస్ భవనాన్ని మంజూరు చేశారు. ఇంటింటికీ కుళాయిలు బిగించాలని ఆదేశించారు. ఎంపి బెల్లాన చంద్ర శేఖర్ మాట్లాడుతూ ప్రభుత్వానికి అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళు అని పేర్కొన్నారు. మహిళా సంఘాలకు రుణ మాఫీ చేస్తానని హామీ ఇచ్చి చంద్రబాబు మోసం చేస్తే, రూ.28 వేల కోట్ల రుణాన్ని మాఫీ చేసి, మహిళలను ఆదుకున్న ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన రెడ్డికి దక్కిందన్నారు. కలెక్టర్ నాగలక్ష్మి మాట్లాడుతూ అధికారులు ప్రజలకు మరింత దగ్గరగా ఉండి సేవలు అందించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం సచివాలయ వ్యవస్థను ప్రవేశ పెట్టిందన్నారు. విద్య, వైద్యం, సంక్షేమం ప్రభుత్వ ప్రాధాన్యత అంశాలని పేర్కొన్నారు. పేదరికం వల్ల ఏ ఒక్కరూ విద్యకు దూరం కాకూదన్నది ప్రభుత్వ ఉద్దేశమని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి పొట్నూరు ప్రమీల, జెడ్పీటీసీ శీర అప్పలనాయుడు, సర్పంచులు జి.నర్సింహమూర్తి, కె.వరలక్ష్మి, డిప్యూటీ సిఈఓ కె.రాజ్‌కుమార్, ఆర్డీవో అప్పారావు, ఆర్.డబ్ల్యు.ఎస్. ఎస్ఈ ఉమాశంకర్, డిఎల్‌డివో లక్ష్మణరావు, సిడిపివో ఆరుద్ర, తహశీల్దార్ సూర్య, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# గోభ్యాం పంచాయతీలో అక్రమాలు



**దత్తిరాజేరు, ఏప్రిల్ 25 ప్రభాతవార్త :** ప్రత్యేక అధికారుల పాలనలో పంచాయతీ నిధులులో పలు అక్రమాలు చోటు చేసుకున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. పారిశుధ్యంపై పంచాయతీ కార్యదర్శి డబ్బులు డ్రా చేసారని ఎంపిటిసి కృష్ణ విలేకరుల తెలిపారు. పంచాయతీ ఎన్నికల్లో వార్డు మెంబర్లవి సర్పంచ్ నామినేషన్ వేసిన డిపాజిట్ డబ్బులు ఇంతవరకు ఎందుకు ఇవ్వలేదని ఎంపీడీవోని నిలదీశారు. జగన్మోహన్ రెడ్డి ఆశయాలకు వ్యతిరేకంగా ప్రభుత్వ అధికారులు పనిచేస్తున్నారని పైసలు ఇవ్వందే ఫైలు కదలడం లేదని ఎంపిటిసి అని చూడకుండా నా ఫైల్ రూ.20వేలు లంచం తీసుకున్న అధికారులు మన మండలంలోని ఉన్నారని సామాన్య వ్యక్తులకు పనులు ఎలాజరుగుతాయని ఆక్రోశం వ్యక్తం చేశారు. గోభ్యాం పంచాయతీకి సంబంధించి చేసిన పనులుకు డ్రాచేసిన డబ్బులు తెలియజేయాలని అధికారులును అడిగారు.

# మలేరియాపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**పాచిపెంట, ఏప్రిల్ 26 ప్రభాతవార్త :** మలేరియా వ్యాధిపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండే విధంగా సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పించాలని వైద్యాధికారి రవిచంద్ర తెలిపారు. మండల కేంద్రమైన, పాచిపెంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో వ్యాధిపై పలు సూచన సలహాలు ఇంటింటికి వెళ్లి సిబ్బంది అందించారు. ప్రపంచ మలేరియా దినోత్సవం లో భాగంగా మంగళవారం వైద్య సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ తమ ఇంటి పరిసర ప్రాంతాలలో పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఇంటి ముందు చిన్న చిన్న గుంటలో నీరు నిలవకుండా చూడాలని అదేవిధంగా నిద్ర సమయంలో దోమతెరలు ఏర్పాటు చేసుకోవాలని ఆయన సూచించారు. సచివాలయం పరిధిలో ఆశ్రమ పాఠశాల విద్యార్థులకు మలేరియా వ్యాధిపై అవగాహన కల్పించారు. అందరూ సమన్వయంతో మలేరియా నివారణ 2030 సంవత్సరం నాటికి మలేరియా వ్యాధి అంతమొందించాలని వైద్యాధికారి అన్నారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది మరియు అంగన్వాడి కార్యకర్తలు ఆశలు పాల్గొన్నారు.

## యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

### అసెట్ రికవరీ బ్రాంచి

డోర్ నెం. 26-15-150, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్, చెంగలరావుపేట, విశాఖపట్నం - 530001, ఫోన్ : 0891-2537792/82, మొబైల్ : 9324517291, ఇ-మెయిల్ : ubin0817295@unionbankofindia.bank

### స్థిర/చరాస్థి అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

**సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 8 (6) / 6(2) నిబంధనలతో చదువబడే సెక్యూరిటైజేషన్ & రీ కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు 2002 క్రింద స్థిరాస్థి/ చరాస్థి అమ్మకం కొరకు ఇ-వేలం ప్రకటన.**

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (పూర్వం ఆంధ్రాబ్యాంక్)కు తనఖాపెట్టిన / ఛార్జ్ చేసిన, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (పూర్వం ఆంధ్రాబ్యాంక్) అధీకృత అధికారిచే భౌతికంగ స్వాధీనం చేసుకున్న దిగువ తెలిపిన స్థిరాస్థులు **ఋణగ్రహీత: (1) మెసర్స్ శ్రీ అయ్యప్ప ఎంటర్ ప్రైజెస్,** ప్రొప్రయిటర్ శ్రీ ద్వారంపూడి సాయిష్ రెడ్డి, కుకేవర్ మానుఫ్యాక్చరింగ్, ఎస్ నెం. 90/1, 93/1, రాంపురం, పెందుర్తి, విశాఖపట్నం. **(2) శ్రీమతి లక్ష్మీ భాయి ద్వారంపూడి,** భర్త లేటు సత్యనారాయణ రెడ్డి, ఫ్లాట్ నెం. 102, గ్రౌండ్ ఫ్లోర్, శ్రీ సాయి అపార్ట్‌మెంట్, వాయుపుత్ర లేఅవుట్, బక్కన్నపాలెం, మధురవాడ, విశాఖపట్నం నుండి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (పూర్వం ఆంధ్రాబ్యాంక్)కు **తేది.31-03-2023 నాటికి** చెల్లించ వలసిన బకాయి **రూ॥ 1,51,82,755.49 పై॥ (అక్షరములా ఒక కోటి యాభై ఒక్క లక్షల ఎనభై రెండు వేల ఏడు వందల యాభై ఐదు రూపాయల నలభై తొమ్మిది పైసలు మాత్రమే)** దానిపై తదుపరి వడ్డీ మరియు ఛార్జీలు, వ్యయాలతో రాబట్టుకొనుటకు **"ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలాగే"** మరియు **"అక్కడ ఏమున్నదో అదే"** పద్ధతిలో **తేది.11.05.2023** న ఆన్‌లైన్ ద్వారా విక్రయించబడుతుందని ముఖ్యంగా ఋణగ్రహీత (లు) మరియు హామీదారు (లు)కు మరియు సాధారణ ప్రజానికానికి ఇందుమూలంగా నోటీసు జారీచేయడమైనది.

**సెక్యూర్డ్ ఆస్థుల రిజర్వు ధర మరియు బయానా దిగువ వివరించబడినవి.**

| స్థిర / చరాస్థి వివరములు | రిజర్వుధర / ధరావత్తు / బిడ్ పెంపుదల |
|---|---|
| **ఆస్థి నెం. 1 :** విజయనగరం జిల్లా, నెల్లిమర్ల మండలం, జరజపుపేట, తాజ్‌బాబ్‌నగర్ లేఅవుట్, ఎస్ నెం. 94/34పి, 94/36పి, 94/37పి, ప్లాట్ నెం. 533, 543, 535, 536, 538, 539, 540, 541, 546, 547, 548, రావిచెట్టు వీధి, వార్డు నెం. 1, బ్లాక్ నెం. 1 కలిగిన 1222.21 చ॥గ॥ల విస్తీర్ణం గల భూమి. | **రిజర్వుధర : రూ॥ 33,00,000/-** (అక్షరములా ముప్పై మూడు లక్షలు మాత్రమే) **ధరావత్తు : రూ॥ 3,30,000/-** (అక్షరములా మూడు లక్షల ముప్పై వేలు మాత్రమే) **బిడ్ పెంపుదల : 40,000/-** (అక్షరములా నలభై వేలు మాత్రమే) |
| **ఆస్థి నెం. 2 :** విజయనగరం జిల్లా, నెల్లిమర్ల మండలం, జరజపుపేట, తాజ్‌బాబ్‌నగర్ లేఅవుట్, ఎస్ నెం. 94/34పి, 94/38పి, 94/39పి, ప్లాట్ నెం. 543, 544, 545, 553, 554, 555, 559, 560, 572, రావిచెట్టు వీధి, వార్డు నెం. 1, బ్లాక్ నెం. 1 కలిగిన 1111.11 చ॥గ॥ల విస్తీర్ణం గల భూమి. | **రిజర్వుధర : రూ॥ 30,00,000/-** (అక్షరములా ముప్పై లక్షలు మాత్రమే) **ధరావత్తు : రూ॥ 3,00,000/-** (అక్షరములా మూడు లక్షలు మాత్రమే) **బిడ్ పెంపుదల : 40,000/-** (అక్షరములా నలభై వేలు మాత్రమే) |

బ్యాంకుకు తెలిసినంతవరకు ఆస్థిపై ఎటువంటి తాకట్టు ఋణభారాలు లేవు.
1) ఆన్‌లైన్ ఇ-వేలం వెబ్‌పోర్టల్ / వెబ్‌సైట్ : **www.mstcecommerce.com**
2) రిజిస్ట్రేషన్ మరియు లాగిన్ మరియు బిడ్డింగ్ రూల్స్ కొరకు మరియు అమ్మకం నియమ నిబంధనల కొరకు **https://www.mstcecommerce.com/auctionhome/ibapi/index.jsp** క్లిక్ చేయండి.
3) ఇ-వేలం అమ్మకం నియమ నిబంధనలు బ్యాంకు వారి వెబ్‌సైట్ : **www.unionbankofindia.co.in** లో లభిస్తాయి.

**సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) రూల్ 9(1) రూల్ 6(2) క్రింద చట్టబద్ద 15 రోజుల అమ్మకం ప్రకటన**
పైన తెలిపిన తేదీన ఇ-వేలం అమ్మకం నిర్వహించడం గురించి సదరు లోన్ యొక్క ఋణగ్రహీత /లు మరియు హామీదారు/లకు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) /రూల్ 9(1)/ రూల్ 6(2) క్రింద ప్రకటనగా కూడా ఇది పరిశీలించబడును.

**తేది.24-04-2023**
**ప్రదేశం : విశాఖపట్నం**

**అధీకృత అధికారి & చీఫ్ మేనేజర్**
**యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అసెట్ రికవరీ బ్రాంచి**

# విద్యా విధానంలో మార్పులు తేవాలి

## ఎంఈఓ పై ఎంపీపీ ఆగ్రహం



**దత్తిరాజేరు, ఏప్రిల్ 25 ప్రభాతవార్త :** మండలంలో విద్యా విధానంలో కొన్ని తప్పులు జరుగుతున్నాయని, వాటిని సరి చేసే బాధ్యత ఎంఈఓదేనన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి అధ్యక్ష తన సర్వసభ్య సమావేశం మంగళవారం నిర్వహించారు. ముందుగా వివిధ శాఖాధికారులతో చదివి వినిపించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పాదయాత్రలో ఇచ్చిన మాటను తూచా తప్పకుండా నెరవేర్చారని పెండింగ్ ఉన్న 4500 ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేశారని వాటికోసం సమావేశంలో ఎంఈఓ మాట్లాడకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. 1998 డీఎస్సీలో అర్హత సాధించిన ఉపాధ్యాయులకు జగన్మోహన్‌రెడ్డి ఈరోజు వాళ్ళకి ఉద్యోగాలు ఇవ్వడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. మన మండలంలో పదిమందికీ ఉపాధ్యాయులు పోస్టులు వచ్చాయని వాటికోసం కనీసం ఎంఈఓ చెప్పకపోవడం మండలంలో ప్రజా ప్రతినిధులు ఉన్నారని కూడా ఎంఈఓకి గుర్తు లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉపాధి పనులను రెండు పూటలు చేయించాలని ఏపీకి తెలిపారు. పని ప్రదేశానికి వైద్యులు కూడా వెళ్లాలని రెండు పిహెచ్‌సి వైద్యులకు తెలియజేశారు. పనిని ఉదయం 6 గంటల నుండి 10 గంటల వరకు సాయంకాలం నాలుగు నుండి 6 గంటల వరకు ఉపాధి పని చేయించాలన్నారు వేసవికాలంలో ఇరిగేషన్ పనులు చేయించాలని ఇరిగేషన్ జెయికి తెలియజేశారు. 73 అంగన్వాడి కేంద్రాల్లో గర్భిణీ బాలింతలకు ప్రభుత్వం ఇస్తున్న సరుకులను సకాలంలో అందించాలని సూపర్‌వైజర్ తెలియజేశారు. రైతులకు విత్తనాలు సరిపడే విధంగా ముందస్తు చర్యలు తీసుకోవాలని యంత్ర పరికరాలను ఉండిపోయిన గ్రూపులకు అందించాలని వ్యవసాయ అధికారికి తెలిపారు. గ్రీన్ అంబాసిడర్ వేతనాలను పంచాయతీ నిధులలో ఇవ్వాలని ఎంపీడీవోఓ ఇవోపీఆర్డి సర్పంచులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి రౌతు రాజేశ్వరి వైస్ ఎంపీపీలు. బమ్మిడి అప్పలనాయుడు, మిత్తి రెడ్డి రమేష్ నాయుడు, పిఎసిఎస్ చైర్మన్ శ్రీనివాసరావు, జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు మంత్రి అప్పలనాయుడు ఎంపీడీవో సుబ్రహ్మణ్యం ఈవోపీఆర్డి వాణిశ్రీ పాల్గొన్నారు.

# ఏనుగుల దాడిలో 12 ఎకరాల్లో పంట నష్టం



**వీరఘట్టం, ఏప్రిల్ 25 ప్రభాతవార్త :** వీరఘట్టం మండలంలో ఇటీవల జరి గిన ఏనుగుల దాడిలో 12.08 ఎకరాల్లో పంట నష్టం వాటిల్లినట్లు తహశీల్దార్ చందక సత్యన్నారాయణ మంగళవారం విలేకర్లకు తెలిపారు. 3.46 ఎకరాల్లో చెరుకు పంట, 6.92 ఎకరాల్లో మొక్కజొన్న, 1.20 ఎకరాల్లో అరటి పంట, 50 సెంట్లు విస్తీర్ణంలో మిరప పంట ఏనుగుల దాడిలో ధ్వంసమైనట్లు ఆయన తెలిపారు. సర్వే చేసి ఫారెస్ట్ అధికారులు తనకు నివేదికను అందజేశారన్నారు. ఈ నివేదిక ప్రకారం వ్యవసాయ అధికారులతో పంట నష్టం విలువను అంచనా వేసి ఉన్నతాధికారులకు, ప్రభుత్వానికి నివేదికను అందజేయనున్నట్లు తహశీల్దార్ సత్యన్నారాయణ తెలిపారు.

# మలేరియా నివారణకు ప్రజల సహకారం అవసరం



**పార్వతీపురం, ఏప్రిల్ 25 ప్రభాతవార్త :** పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకొని దోమలను అరికట్టి మలేరియా వ్యాధిని నివా రించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డా.బి.జగన్నాథరావు పిలుపునిచ్చారు. ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా మంగళవారం మున్సిపల్ కార్యాలయ వద్దనుండి నిర్వహించిన ర్యాలీని ఆయన ప్రారంభించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా నూతనంగా ఏర్పడిన తరువాత గత సంవత్సరం విస్తృతంగా నిర్వహించిన మలేరియా నిర్ధారణ పరీక్షల ఫలితంగా మలేరియా కేసులు పూర్తివివరాలు తెలిసాయని, వాటిని అరికట్టుటకు పటిష్ట చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. దోమతెరలు పంపిణీ, స్ప్రేయింగు, నిర్ధారణ పరీక్షలు నిర్వహణ చేపట్టడం జరుగుతుందన్నారు. మలేరియా దోమకాటువల్ల ఏర్పడుతుందని కాబట్టి ఇంటిలోన, ఇంటి పరిసరాలలలో నీరు నిలువఉండకుండా చూడాలని తెలిపారు. ఎవరికైనా జ్వరం వస్తే వెంటనే నిర్ధారణ పరీక్షలు చేయించుకొని, చికిత్స తీసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరు దోమతెరలను వాడాలని, దోమల నివారణ పద్ధతులను ఆచరించాలని తెలిపారు. మే నెల 15వ తేదీనుండి స్ప్రేయింగు కార్యక్రమం మొదలవుతుందని, స్ప్రేయింగ్‌పై ప్రజలు అపోహలు వీడి కార్యక్రమం విజయవంతం చేయాలని కోరారు. మున్సిపల్ కమీషనరు జె.రామ అప్పలనాయుడు మాట్లాడుతూ మలేరియా లేని జిల్లా సాధించాలని తెలిపారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ సహకారంతో అనేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని మలేరియా లేని జిల్లాగా చేయుటకు ప్రతి ఒక్కరు సహకరించాలని తెలిపారు. సచివాలయం, ఆరోగ్య, మునిసిపల్ సిబ్బంది ప్రతి ఇంటికి వెళ్లి దీనిపై అవగాహల కల్పించాలని సూచించారు. ఇంటి లోపల కుండీలు, ఫ్రిజ్‌లలో నీరు నిలువ ఉండకుండా చూడాలని, వాటర్ ట్యాంకు, సెప్టింక్ ట్యాంకులకు మూతలు, మెస్‌లు కట్టుకోవాలని తెలిపారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంలో పారిశుధ్య సిబ్బందికి ప్రజలు సహకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంటు డా.డి.బాస్కరరావు, జిల్లా ఇమ్యునైజేషను అధికారి టి. జగన్ మోహన్‌రావు, డా.నవీన్ కుమార్, డా.వినోద్‌కుమార్, సహాయ మలేరియా అధికారి డి. సూర్యనారాయణ, శానటరీ ఇనస్పెక్టరు సిహెచ్. మురళి, జి.వి.ఆర్.ఎస్.కిషోర్, వైద్య ఆరోగ్య సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ చైర్మన్‌గా అచ్చిబాబు



**శృంగవరపుకోట, ఏప్రిల్ 25 ప్రభాతవార్త :** జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ చైర్మన్‌గా ఎస్.కోట మండలానికి చెందిన చీమల అచ్చిబాబును నియమించినట్లు డిసీసీ అధ్యక్షులు సరగడ రమేష్ కుమార్ తెలిపారు. ఈమేరకు విజయవాడలోని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏపీ పీసీసీ అధ్యక్షులు రుద్రరాజు చేతుల మీదుగా అచ్చిబాబుకు నియామక పత్రాన్ని అందజేశారని ఆయన తెలిపారు. ఇకపై జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి మరింత కృషి చేయాలని అచ్చిబాబుకు పీసీసీ అధ్యక్షులు రుద్రరాజు సూచించారని డిసీసీ అధ్యక్షులు రమేష్ కుమార్ తెలిపారు.

# అభివృద్ధికి నోచుకోలేని కొండంపేట రహదారి!



**రాజాం, ఏప్రిల్ 25 ప్రభాతవార్త :** రాజాం ప్రధాన రహదారికి అనుకుని ఉన్న, ఈ రహదారి కొండంపేట నుండి బుచ్చంపేట వరకు సుమారుగా మూడు కిలోమీటర్లు మేరకు అప్పట్లో గత ప్రభుత్వం గ్రావెల్లో కూడిన రహదారిని ఏర్పాటు చేయడం జరిగింది. అప్పటినుండి ఇప్పటి వరకు ఈ రహదారికి మోక్షం కలగలేదంటూ గ్రామస్తులు ఆవేదన చెందుతున్నారు. ఈ రహదారి వెంబడి ద్విచక్ర వాహనాలు, ఆటో రిక్షాలు, పాఠశాల విద్యార్థులు, నిత్యం ప్రయాణాలు చేస్తుంటారు. ఈ రహదారికి ఆనుకుని కొన్ని దేవాలయాలు కూడా నిర్మించబడి ఉన్నాయి. ఈ రహదారిని బాగు చేస్తే జి.ఎం.ఆర్ సంస్థలకు, హాస్పిటల్స్‌కు, పాఠశాలలకు, తక్కువ సమయంలో చేరుకోవచ్చుని, ట్రాఫిక్ సమస్య కూడా తక్కువగా ఉంటుందని స్థానికులు చెబుతున్నారు. ఈ రహదారి పై అధికారులు, ప్రభుత్వాలు, దృష్టిసారించి ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన పథకం కింద అభివృద్ధి చేయవలసిందిగా స్థానికులు కోరుతున్నారు.

# సారికలో మలేరియా వ్యాధిపై అవగాహన ర్యాలీ



**విజయనగరం రూరల్, ఏప్రిల్ 25 ప్రభాతవార్త :** ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా మంగళవారం సారిక గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఫ్యామిలీ ఫిజియషిన్ డే సందర్భంగా ప్రజలందరికీ మలేరియా వ్యాధిపై అవగాహన కల్పించి, నివారణ చర్యలు, ముందస్తు జాగ్రత్తలపై ర్యాలీ చేపట్టారు. రాకోడు పిహెచ్‌సి వైద్యాధికారి జగదీష్, సిహెచ్‌ఓ మాణిక్యం, ఎంపిహెచ్ఇఓ రాజు, పిహెచ్‌ఎన్ రాముడమ్మ, సూపర వైజర్లు శ్రీరామమూర్తి, శ్రీనివాసరావు, జయ, కళావతి, సత్యవతి, హెల్త్ అసిస్టెంట్‌ల చిన్నారావు, కృష్ణ, శ్రీనివాసరావు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# పరిశుభ్రతతోనే మలేరియాకు ముగింపు



**సంతకవిటి, ఏప్రిల్ 25 (ప్రభాత వార్త) :** పరిశుభ్రతతోనే మలేయారియాకు ముగింపు పరిసరాల పరిశుభ్రతతో దోమల నివారణ ఒక్కటే మలేరియా వ్యాధి నిర్మూలనకు సరైన మార్గమని డాక్టర్ నాగేంద్ర ప్రసాద్ అన్నారు. ప్రపంచ మలేరియా దినోత్సవ సందర్భంగా స్థానిక పిహెచ్‌సి పరిధిలో మంగళవారం ఆశా కార్యకర్తలు ఎఎన్‌ఎం ఇతర వైద్య సిబ్బంది భారీ ర్యాలీ నిర్వహించి మలేరియావ్యాధిపై అవగాహన కల్పించారు. మండల కేంద్రంలో పురవీధులలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిసరాలు పరిశుభ్రత వల్లే దోమల నివారణ జరుగుతుందని గ్రామాలను నివారణ జరిగితే మలేరియా టైఫాయిడ్ వంటి వ్యాధులు రాకుండా ఉంటాయన్నారు. ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రతతో పాటు ఆరోగ్యకరమైనటువంటి ఆహార పదార్థాలు తీసుకోవాలని వేడివేడి పదార్థాలను వండుకుని ఎప్పటికప్పుడు తినాలని చల్లని పదార్థాలు తీసుకోవద్దని సూచించారు. దోమల నివారణకు ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని హితవు పలికారు.

# జనసైనికులపై దాడి చేసిన వారిని అరెస్టు చేయాలి



**గరివిడి, ఏప్రిల్ 25 ప్రభాతవార్త :** జన సైనికులపై దాడికి పాల్పడిన వైకాపా రౌడీలను అరెస్టు చేయడంలో పోలీసులు జాప్యం చేయడం దారుణమని జనసేన చీపురుపల్లి నియోజకవర్గ నాయకుడు తుమ్మగుంట సూరినాయుడు ఆరోపించారు. మూడురోజులైనా వైకాపా రౌడీ మూకలను పోలీసులు కొమ్ముకాయడంపై ఆయన ధ్వజమెత్తారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ బెవరపేటకు చెందిన 12 మంది జనసేన పార్టీయులను వైకాపా నేతుల దాడికి పాల్పడి అరెస్టు చేయకపోవడాన్ని నిరసిస్తూ పెద్దఎత్తున ఆందోళన చేపట్టనున్నట్లు తుమ్మగుంట హెచ్చరించారు. పోలీసులు వైకాపా సానుభూతి పరులుగా వ్యవహరించడం హేయమైన చర్యగా ఆయన పేర్కొన్నారు. అవసరమైతే న్యాయపోరాటం చేస్తామన్నారు.

# ఘనంగా గ్రామ దేవతల పండగలు



**బొబ్బిలి, ఏప్రిల్ 25 ప్రభాతవార్త :** బొబ్బిలి మండలంలో అమ్మవారు పండుగలకు జనం తండోపండాలుగా విచ్చేసారు. మల్లంపేటలో కొత్తపోలమ్మ పండుగకు జనం తండోప తండాలుగా వచ్చి అమ్మవారి చీరలు, కుంకమ పూజలు చేసి తమ మొక్కులను తీర్చుకున్నారు. పూజారి అలుమూరి సూరిబాబు భక్తులు తన ఆశీస్సులు ఇస్తూ ముందుకు సాగారు. మేళతాళలతో గ్రామ పెద్దలు, యువకులు పెద్దఎత్తున ఊరేగించారు. అమ్మవారి ఘటాలతో స్త్రీలు పెద్దఎత్తున హాజరయ్యారు. కోమటిపల్లి గ్రామంలో పరదేశమ్మ అమ్మవారి పండుగకు ప్రజలు పోటెత్తారు. 14 సంవత్సరాలు కావడంతో అమ్మవారి మొక్కులు ఉన్నవారు పెద్దఎత్తున చేరుకొని మెక్కులు చెల్లించికున్నారు. పూజారి బిడ్డిక తౌవుడు రధారోహునుడై ప్రజలు చల్లగా ఉండాలని దీవించారు. గ్రామ పెద్దలు ఎక్కడ ఏవిధమైన ఆవాంచనీయ చర్యలు జరగకుండా బొబ్బిలి పోలీసు శాఖ పక్కా బందోబస్తు ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే శంబంగి వెంకటచినప్పలనాయుడు, శంబంగి వేణుగోపాలనాయుడు, మున్సిపల్ చైర్మన్‌సావు వెంకటమురళీకృష్ణారావు, బొబ్బిలి రాజా ఆర్‌విఎస్‌కెకె రంగారావు, తదితరనాయకులు వచ్చి అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. కౌన్సిలర్ తెంటు పార్వతి, సిఐ నాగేశ్వరరావు, ఎస్సై మురళీ, జ్ఞానప్రసాద్‌ల ఆధ్వర్యంలో గట్టి బందోబస్తుతో పండగలు చక్కగా సాగిపోయాయి.

# 29న జనసేన నాయకులు నాదేండ్ల రాక

**గరివిడి, ఏప్రిల్ 25 ప్రభాతవార్త :** ఈ నెల 29న చీపురుపల్లి నియోజకవర్గంలో జనసేన రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ పర్యటిస్తారని జనసేన చీపురుపల్లి నియోజకవర్గ నేత తుమ్మంట సూరినాయుడు తెలిపార. బెవరపేట బాదితుల్ని పరామర్శించి, వైకాపా దౌర్జన్యాలపై ప్రతిఘటిస్తారని చెప్పారు.

# త్రాగునీటి సమస్యలపై కంట్రోల్ రూం ఏర్పాటు

**సీతంపేట, ఏప్రిల్ 25 ప్రభాతవార్త :** గిరిజన గ్రామాల్లో త్రాగునీటి సమస్యలపై ఆర్‌డబ్ల్యుఎస్ సబ్ డివిజన్ కార్యాలయంలో కంట్రోల్ రూం ఏర్పాటు చేశామని ఐటీడీఏ పిఓ కల్పనకుమారి తెలిపారు. గిరిజన ప్రాంతాల్లో త్రాగునీటి సమస్యలు ఉన్నా కంట్రోల్ రూం ఫోన్ నెంబర్ 8639963063కి కాల్ చేయవచ్చని తెలిపారు.

# కుక్కిడిలో అమ్మవారి చల్లదన కార్యక్రమం



**గుమ్మలక్ష్మీపురం ఏప్రిల్ 25 ప్రభాతవార్త :** మండలంలోని కుక్కిడి గ్రామ దేవత అయిన ముత్యాలమ్మ అమ్మవారికి మంగళ వారం గ్రామ ప్రజలు ఘనంగా చల్లదన కార్యక్రమం నిర్వహించారు. ఈ సంద ర్భంగా గిరిజన మహిళలు తమ ఇంటి నుండి మూర్రాటను తీసుకువెళ్లి అమ్మ వారికి చల్లదన కార్యక్రమాన్ని నిర్వహించారు. అలాగే అమ్మవారికి పసుపు కుంకుమ నూతన వస్త్రాలు గాజులు పండ్లు పూలతో భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు.

# కురుపాంలో మలేరియాపై అవగాహన ర్యాలీ



**కురుపాం, ఏప్రిల్ 25 ప్రభాతవార్త :** ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా కురుపాంలో ప్రజా ప్రతి నిధులు, వైద్య సిబ్బంది, సచివాలయం సిబ్బంది, విద్యార్థులు భారీ ర్యాలీ నిర్వహించారు. మంగళవారం రావాడ రామభద్రపురం పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ చీకటి శంకరరావు, మలేరియా సబ్ యూనిట్ అధికారి ఎస్ నారాయణరావు ఆధ్వర్యంలో స్థానిక సచివాలయం నుండి బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం బస్‌స్టాండ్ వద్ద మానవహారంగా ఏర్పడి మలేరియా పై ప్రజలకు అవగాహనపరిచారు. కార్యక్రమంలో సర్పంచ్ జి.సుజాత, ఉపసర్పంచ్ షేక్ ఆదిల్, ఎంపీటీసీలు బంగారు నాయుడు, టి.వి.స్వామి యూజులు, హైస్కూల్ హెచ్‌ఎం టి.శంకర్రావు, పంచాయతీ ఈవో కె.చంద్రశేఖర రావు, సూపర్‌వైజర్లు కె.రాధాకృష్ణ, ఆదినారాయణ, వైద్య సిబ్బంది, వాలంటీర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అంజనీ పుత్ర చిరంజీవి వాకర్స్ క్లబ్ సేవలు వెలకట్టలేనివి

## – దివాకర్స్ ఇంటర్నేషనల్ అధ్యక్షుడు డాక్టర్ ఎస్పీ రవీంద్ర



**విజయనగరంటౌన్, ఏప్రిల్25 (ప్రభాత వార్త) :** అంజనీ పుత్ర చిరంజీవి వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో 42వ డివిజన్ పరిధిలో అయ్యన్నపేట జంక్షన్ వద్దనున్న ఎస్సీ, బీసీ కాలనీలో నిర్వహిస్తున్న మజ్జిగ చలివేంద్రాన్ని వాకర్స్ ఇంటర్నేషనల్ అధ్యక్షుడు ఎస్పీ రవీంద్ర మంగళవారం ఉదయం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంజనీ పుత్ర చిరంజీవి వాకర్స్ క్లబ్ సేవలు అభినందనీయమని, తెలుగు సినిమాకు పెద్ద దిక్కైన మెగాస్టార్ చిరంజీవి స్ఫూర్తితో పెట్టిన ఈ వాకర్స్ క్లబ్ సేవలు వెలకట్టలేనివని, అనతి కాలంలోనే అత్యధిక సేవా కార్యక్రమాలు చేపడుతూ పలు సేవా సంఘాలకు ఆదర్శంగా ఉందనడంలో అతిశయోక్తి కాదని క్లబ్ సేవలను కొనియాడారు. పలువురు పాదచారులకు మజ్జిగను ఆయన పంచిపెట్టారు. అనంతరం క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షుడు, జనసేన నాయకులు త్యాడ రామకృష్ణారావు(బాలు), డాక్టర్ ఎస్పీ రవీంద్రను, క్లబ్ పెద్దలను సత్కరించారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్-102 గవర్నర్ కర్రోతు సత్యం, మాజీ గవర్నర్లు జి.కృష్ణం రాజు, కె.ఎర్నాయుడు, శ్రీ సాయి కృష్ణా వాకర్స్ క్లబ్ అధ్యక్షుడు చెల్లూరి శ్రీనివాసరావు (సి.హెచ్.రమణ), బాలాజీ వాకర్స్ క్లబ్ అధ్యక్షుడు రామరాజు, క్లబ్ గౌరవ అధ్యక్షులు డాక్టర్ ఎ.ఎస్.ప్రకాశరావు మాస్టారు, క్లబ్ గౌరవ సలహాదారులు ఎ.తిరుపతిరావు, వాకర్స్ క్లబ్ పెద్దలు ఆర్.సి.హెచ్.అప్పలనాయుడు, తాడ్డి ఆదినారాయణ, పత్రి సాయి, యోగా గురువు చక్రధర్ పట్నాయక్, కోట్ల సత్యనారాయణ, నలమారాజు తదితరులు పాల్గొన్నారు.

# నాన్న గారి పేరు నిలబెడతా

## – ఎంఎల్‌సి డాక్టర్ సురేష్‌బాబు



**నెల్లిమర్ల, ఏప్రిల్ 25 (ప్రభాత వార్త) :** ప్రజలకు మరింత సేవలు అందించి తన తండ్రి, మాజీ మంత్రి స్వర్గీయ పెనుమత్స సాంబశివరాజు పేరు నిలబెడతానని ఎంఎల్‌సి డాక్టర్ పివివి సూర్య నారాయణరాజు (సురేష్‌బాబు) అన్నారు. ఎంఎల్‌ఎల కోటా ఎంఎల్‌సిగా రెండో సారి విజయం సాధించిన తర్వాత తొలిసారిగా స్వగ్రామం నెల్లిమర్ల మండలం మొయిద విజయరాంపురానికి మంగళవారం చేరుకున్న ఆయన ఇక్కడి విలేకర్లతో మాట్లాడారు. ఆరు దశాబ్దాల పాటు రాజకీయ రంగంలో రాణించిన తన తండ్రి స్వర్గీయ సాంబశివరాజు మంత్రిగా ఎంఎల్‌ఏగా పనిచేసి ఈ ప్రాంత అభివృద్ధికి ఎన్నో సేవలు అందించారని ఆయన గుర్తు చేశారు. తన తండ్రి ఛరిష్మాతో తనకు సిఎం జగన్మోహనరెడ్డి రెండో సారి ఎంఎల్‌సిగా అవకాశం కల్పించారని, జగన్‌ను తాను జీవితంలో మరిచిపోలేనని అన్నారు. తన తండ్రి బాటలోనే తాను కూడా ప్రజలకు సేవలు చేసి ప్రజల మనిషిగా పేరు తెచ్చుకుంటానని, అదే సమయంలో వైసిపి పార్టీ అభివృద్ధి కంకణం కట్టుకుని కృషి చేస్తానని అన్నారు. సంక్షేమ పథకాల ఆద్యుడు జగన్మోహనరెడ్డి అని అన్నారు. నవ రత్నాల ద్వారా లక్షలాది కుటుంబాలకు సంక్షేమం అందిస్తున్న సిఎం ఆయన అన్నారు. ఇక నుంచి తాను ప్రజలకు అందుబాటులోఉండి వారి బాగోగుల్లో పాలుపంచుకుంటానని, ఏ సమస్యపై తన వద్దకు వచ్చినా వాటి పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు.

**సురేష్‌బాబుకు ఘన స్వాగతం :**

ఎంఎల్‌సిగా రెండో సారి బాధ్యతలు స్వీకరించి తొలిసారి నెల్లిమర్ల మండలం మొయిద చేరుకున్న డాక్టర్ సురేష్‌బాబుకు పార్టీ నాయకులు, అభిమానులు పెద్ద ఎత్తున ఘన స్వాగతం పలికారు. విజయనగరం నుంచి నెల్లిమర్ల చేరుకున్న సురేష్‌బాబుకు నెల్లిమర్ల మండలంతో పాటు నియోజక వర్గంలోని పలు ప్రాంతాలకు చెందిన నాయకులు పెద్ద ఎత్తున ఫ్లైఓవర్ వంతెన వద్దకు చేరుకుని స్వాగతం పలికారు. సుమారు 6 కిలోమీటర్ల దూరం పూలు చల్లుకుంటూ గజమాలలు వేస్తూ కేరింతలు కొట్టారు. కార్ల కాన్వాయ్‌తో పాటు బైక్ ర్యాలీ భారీ స్థాయిలో జరిగింది. మొయిద చేరుకోగానే తొలుత తన తండ్రి సాంబశివరాజు సమాధి వద్దకు వెళ్లి అంజలి ఘటించారు. అనంతరం ఇంటికి చేరుకన్నారు. ఈ కార్యక్రమంలో నాఫెడ్ డైరెక్టర్ కెవి సూర్యనారాయణరాజు (పులిరాజు), ఎంపీపీ అంబళ్ల సుధారాణి, డిసిసిబి చైర్మన్ చనమల్లు వెంకటరమణ, జెడ్‌పిటిసి గదల సన్యాసి నాయుడు, వైస్ ఎంపీపీ సారికి వైకంఠంనాయుడు, రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ డైరెక్టర్ రేగాన శ్రీనివాసరావు, ఆర్‌అండ్‌బి కార్పొరేషన్ డైరెక్టర్ నౌపడ శ్రీనివాసరావు, పార్టీ నాయకులు కోట్ల పైడి నాయుడు, పీరుబండి జైహింద్‌కుమార్, మన్యపురి మోహనరావు, నల్లి శ్రీను, పతివాడ అప్పారావు, గుర్ల వైస్ ఎంపీపీ తోట తిరుపతిరావు, అట్టాడ కృష్ణ, కర్రోతు రమణ, వాళ్లె అప్పలనాయుడు, బెల్లాన రామారావు, రేవల్ల శ్రీనివాసరావు, రెడ్డి సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

# పరిసరాల పరిశుభ్రతతోనే మలేరియా నివారణ



**వీరఘట్టం, ఏప్రిల్ 25 ప్రభాతవార్త :** పరిసరాల పరిశుభ్రతతోనే మలేరియా నివారణ సాధ్యమని ఇందుకు అందరూ పాటించాలని వీరఘట్టం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు డాక్టర్ జి.ప్రదీప్, డాక్టర్ ఉమామహేశ్వరిలు అన్నారు. ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా మంగళవారం పిహెచ్‌సి నుంచి ర్యాలీని ఆయన ప్రారంభించిన సందర్భంగా మాట్లాడారు. ఎవరికైనా జ్వరం వస్తే వెంటనే నిర్ధారణ పరీక్షలు చేయించుకుని చికిత్స తీసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరు దోమతెరలను వాడాలని, దోమల నివారణ పద్ధతులను ఆచరించాలని తెలిపారు. మే నెల 15వ తేదీ నుంచి స్ప్రేయింగ్ కార్యక్రమం మొదలవు తుందని, స్ప్రేయింగ్‌లపై ప్రజలు అపోహలు వీడి కార్యక్రమం విజయవంతం చేయాలని కోరారు. మున్సిపల్ కమిషనర్ జె.రామ అప్పలనాయుడు మాట్లాడుతూ మలేరియా లేని జిల్లా సాధించాలని తెలిపారు. ఇంటి లోపల కుండీలు, ఫ్రిజ్‌లలో నీరు నిల్వ ఉండకుండా చూడాలని, వాటర్‌ట్యాంక్, సెప్టిక్ ట్యాంక్‌లకు మూతలు, మెస్‌లు కట్టుకోవాలని తెలిపారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంలో పారిశుధ్య సిబ్బందికి ప్రజలు సహకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్.వి. ఓ.శాంతకుమారి, ఎంఎల్‌హెచ్‌పిలు కావ్య, భాగ్యరాధ, అన్నృష, ఎ.ఎన్.ఎంలు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# దిశలేని దుస్థితిలో రామతీర్థసాగర్ నిర్మాణం



**నెల్లిమర్ల, ఏప్రిల్ 25 :** తారక రామతీర్థ సాగర్ రిజర్వాయర్ నిర్మాణం దశ,దిశ లేని దుస్థితిలో ఉందని టిడిపి జిల్లా అధికార ప్రతినిధి గేదెల రాజారావు విమర్శించారు. రిజర్వాయర్ నిర్మాణాన్ని ఆయన మంగళవారం పరిశీలించి సెల్ఫీ చాలెంజ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏళ్లు గడుస్తున్నా వైసిపి ప్రభుత్వం ఈ రిజర్వాయర్ నిర్మాణంపై కన్నెత్తి కూడా చూడలేదని అన్నారు. గత తెలుగుదేశం ప్రభుత్వ సమయంలో జరిగిన పనుల స్థాయిలోనే ఇంకా మిగిలిపోయాయని అన్నారు. రైతు సంక్షేమ ప్రభుత్వం తమది అని వైసిపి నాయకులు చెప్పుకోవడం సిగ్గు చేటని ఆయన విమర్శించారు.

# మరుపల్లిలో ప్రపంచ మలేరియా దినోత్సవ ర్యాలీ



**గజపతినగరం, ఏప్రిల్ 25 ప్రభాతవార్త :** మండలంలోని మరుపల్లి గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ సాయి కృష్ణారెడ్డి, డాక్టర్ అనూజ్ ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది మంగళవారం ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా ర్యాలీ చేపట్టారు. గ్రామంలోని ప్రధాన వీధుల్లో ర్యాలీ చేపట్టి పలు నినాదాలు చేశారు. ఈ సందర్భంగా మలేరియా లక్షణాలను వివరిస్తూ, ప్రజలకు అవగాహన కల్పించారు. మలేరియా బారిన పడితే తీసుకోవలసిన వైద్యము, పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ పలు జాగ్రత్తలు సూచించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ రమణ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ఉత్తమ సర్పంచ్‌కు ఘనంగా సన్మానం



**గరుగుబిల్లి ఏప్రిల్ 25 ప్రభాతవార్త :** మండల పరిధిలోని ఆయా గ్రామ పంచాయతీలకు సంబంధించి జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా ఎంపికైన ఉత్తమ సర్పంచులకు మండలపరిషత్ అభివృద్ధి కార్యాలయంలో అధికారులు ఘనంగా సన్మానించారు. ఈ మేరకు ఉత్తమ సర్పంచ్‌లుగా ఎంపికైన రావుపల్లి సర్పంచ్ బొంతాడ మహేశ్వరరావు, (మహేష్) కొత్తూరు సర్పంచ్ ద్వారపురెడ్డి రజిని, దళాయివలస సర్పంచ్ గులిపల్లి నారాయణమ్మ, నాగూరు సర్పంచ్ కేతిరెడ్డి శిరీషతోపాటు ఉత్తమ ఎంపీటీసీగా ఎంపికైన నేరడబిల్లి లక్ష్మిలను శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ద్వారపురెడ్డి ధనంజయరావు ఇన్‌చార్జ్ ఎంపీడీవో లెంక.గోపాలరావు, ఎన్.అర్జునరావు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కేతిరెడ్డి కురిమినాయుడు, గులిపల్లి శ్రీనివాస నాయుడు, కేతిరెడ్డి అచ్యుతరావు, నేరేడుబిల్లి జనార్ధనరావు, ముదిలి.గౌరునాయుడు పాల్గొన్నారు.

# నేడు ఎమ్మెల్యే బొత్స జన్మదిన వేడుకలు



**గజపతినగరం, ఏప్రిల్ 25 (ప్రభాత వార్త) :** స్థానిక శాసనసభ్యులు బొత్స అప్పల నరసయ్య 60వ జన్మ దినోత్సవ వేడుకలు భారీగా చేపట్టేందుకు ఆ పార్టీ నాయకులు సన్నాహాలు చేస్తున్నారు. ఇందులో భాగంగానే మంగళవారం జడ్పిటిసి గార తౌడు, ఎంపీపీ బెల్లాన జ్ఞాన దీపిక, వైకాపా నాయకులు బెల్లాన త్రినాధరావు, మండల సురేష్ ఏర్పాట్లును పరిశీలించారు. పార్టీ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేస్తున్న వేడుకలలో నియోజవర్గ పరిధిలోని ఐదు మండలాల పార్టీ నాయకులు, కార్యకర్తలు, గృహ సారథులు, జేసిఎస్ కన్వీనర్లు, వివిధ శాఖల అధికారులు సుమారు పదివేల మంది పాల్గొన్న అవకాశం ఉన్నట్లు అంచనా వేస్తున్నారు. అందుకు తగ్గట్టు ఏర్పాట్లను చేస్తున్నారు. ఎమ్మెల్యే జన్మదిన వేడుకలను పురస్కరించుకొని గజపతినగరం జాతీయ రహదారిపై ఇరువైపులా భారీ హోర్డింగులు, ఫ్లెక్సీలు తోపాటు 35 అడుగుల ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య కటౌట్ ప్రధాన ఆకర్షణగా నిలిచింది. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ ఏడాది జన్మదిన వేడుకలు భారీ ఎత్తులో నిర్వహించడం చర్చనీయాంశమైంది.

# డయల్ యువర్ మేయర్‌కు 20

## - స్పందనకు 83 ఆర్జీలు

విశాఖపట్నం, ఏప్రిల్ 24, ప్రభాతవార్త



డయల్ యువర్ మేయర్‌కు 20, స్పందనకు 83 ఆర్జీలు వచ్చాయని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు. సోమవారం ఆమె జీవీఎంసీ ప్రధాన కార్యాలయం సమావేశ మందిరంలో డయల్ యువర్ మేయర్ స్పందన కార్యక్రమాలలో మొదట పాల్గొనగా తదుపరి ఆదనపు కమిషనర్ వై శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారి మాట్లాడుతూ డయల్ యువర్ కార్యక్రమం 20 ఆర్జీలు వచ్చాయని వాటిలో విభాగాల వారిగా ఇంజినీరింగ్‌కు 5, అదనపు కమిషనర్ (పబ్లిక్ హెల్త్) డాక్టర్ వి సన్యాసిరావుకు 2, టౌన్ ప్లానింగ్ కు 6, డిసి (రెవెన్యూ) కు 2, సిఎంఒహెచ్‌కు 3, యుసిడికు 2 వచ్చాయి. అలాగే స్పందనలో మొత్తం 83ఫిర్యాదులు వచ్చాయని వాటిలో రెండవ జోన్‌కు 5, మూడవ జోన్‌కు 15, నాల్గవ జోన్‌కు 10, ఐదవ జోన్‌కు 11, ఆరవ జోన్‌కు 15, ఏడవ జోన్‌కు 1, ఎనిమిదివ జోన్‌కు 13, జివిఎంసీ ప్రధాన కార్యాలయానికి 13 ఫిర్యాదులు వచ్చాయన్నారు. వీటిలో పరిపాలన అక్కౌంట్స్ కు 5, రెవెన్యుకు 13, ప్రజారోగ్యానికి 5, టౌన్ ప్లానింగ్‌కు 37, ఇంజనీరింగ్‌కు 16, యుసిడికి 7 ఫిర్యాదులు వచ్చాయి. వీటిని నిర్ణీత సమయంలో పరిష్కరించాలని తెలిపారు. ఆర్జీలపై అలసత్వం వహించిన అధికారిపై చర్యలు తీసుకునేందుకు ఉపేక్షించేది లేదని స్పందన కార్యక్రమం కొంతమంది అధికారులు రానుందున వారి నుంచి వివరణ తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. గత రెండు వారాలు నిర్వహించిన డయల్ యువర్ మేయర్ స్పందనకు వచ్చిన ఆర్జీలు పరిష్కరించినట్లు నా వద్ద రిపోర్ట్ వుందని దీని ఆధారంగా ఆయా ఆర్జీదారునితో నేరుగా మాట్లాడడం జరగుతుందని పరిష్కరించని ఆర్జీలు పరిష్కరించని ఆర్జీలు పరిష్కరించినట్లు చూపితే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ డాక్టర్ వి సన్యాసిరావు, ప్రధాన ఇంజినీరు రవికృష్ణరాజు ఎగ్జమినర్ అఫ్ అకౌంట్స్ సి వాసుదేవ రెడ్డి, చీఫ్ సిటీ ప్లానర్ వి సునీత, డి సి (రెవెన్యూ) ఫణిరాం, సెక్రటరీ పి నల్లనయ్య, ఎఫ్ఎ అండ్ ఎ ఓ మల్లికాంబ, డిపిఓ చంద్రిక, డిఇఒ శ్రీనివాసరావు, రీజనల్ ఫైర్ ఆఫీసర్ సిహెచ్ కృపావాసం, పి ఓ (యుసిడి) సూర్యకళ, డిసిపిలు, ఎసిపిలు, పర్యవేక్షక ఇంజీనీర్లు యుసిడి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# జిల్లా ఎస్పీ కెవి మురళీకృష్ణ బాధ్యతల స్వీకరణ

## -జిల్లా ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసిన గ్రామ వార్డు మహిళ సమరక్షణ కార్యదర్శులు

అనకాపల్లి, ఏప్రిల్ 24, ప్రభాతవార్త



సోమవారం జిల్లా ఎస్పీ మహిళా పోలీసులతో మాట్లాడుతూ పోలీసు శాఖకు ప్రజజలకు అనుసంధానంగా ఉంటూ క్షేత్రస్థాయిలో ప్రజలతో మమేకమవడం ద్వారా ముదుస్తు సమాచారం సులభంగా పొందవచ్చన్నారు. నేరనివారణతో పాటు శాంతి భద్రతల పరిరక్షణకు ఆటంకం కలగకుండా చేయవచ్చని తెలిపారు. గ్రామలలో ఎటువంటి ఆసాంఘిక కార్యక్రమాల సమాచారం ఉన్న ముందస్తుగా స్థానిక ఎస్ హెచ్ ఓ కి తెలపాలన్నారు. బాల్యవివాహాలను అరికట్టే విధంగా చర్యలు చేపట్టాలని సైబర్ క్రైమ్స్ తదితర మోసాల పట్ల రొడ్డు భద్రత నియామలు దొంగతనాల నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలను గ్రామస్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు.

# పారిశుద్ధ్యం పనులు త్వరితగతిన పూర్తి చేయండి

## జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ



విశాఖపట్నం, ఏప్రిల్ 24, ప్రభాతవార్త

పారిశుద్ధ్య పనులను త్వరతగతిన పూర్తి చేయాలని జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ ప్రజా ఆరోగ్యపు అధికారులను ఆదేశించారు. సోమవారం ఆయన ఆదివారం జరిగిన సింహాచలం సింహాద్రి అప్పన్న చందనోత్సవం అనంతరం పారిశుద్ధ్యం పనులను అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ సింహాచలం కొండపైన, దిగువభాగాన పారిశుద్ధ్య పనులు వేగవంతం చేసి వ్యర్థాలను వెనువెంటనే తొలగించి డంపింగ్ యార్డుకు తరలించాలని అధికారులను ఆదేశించార. సింహాచలం కొండపైన దిగువన పాత గోసాల నుంచి అడివివరం వరకు వ్యర్థాలు ఉన్నాయని రెండు పూటల పారిశుద్ధ్య కార్మికులను ఉపయోగించి శుభ్రం చేయించాలన్నార. చెత్త తరలించే వాహనాలు అదనపు ట్రిప్పులతో చెత్తను తరలించాలని ఆదేశించారు వ్యర్థాలను తరలించేటప్పుడు ఆ వాహనాలకు తప్పని సరిగా సెట్ ఉపయోగించాలని సూచించారు. ఈ పర్యటనలో అదనపు కమిషనర్ డాక్టర్ వి సన్యాసిరావు, జోనల్ కమిషనర్ మల్లయ్య నాయుడు కార్య నిర్వాహక ఇంజనీర్ సంతోషి అసిస్టెంట్ సీటి ప్లానర్ శాస్త్రి, శానిటరీ సూపర్వేజర్, శానిటరీ ఇన్స్పెక్టర్ సచివాలయ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాభివృద్దే దేశాభివృద్ధి

## -ఉత్తమ పంచాయతీలకు జిల్లా స్థాయి అవార్డులు అందజేత

## -జిల్లా కలెక్టర్ రవిపట్టన్ శెట్టి

అనకాపల్లి, ప్రభాతవార్త



దేశంలో గ్రామాలన్నీ అభివృద్ధి చెందినట్లయితే దేశం అభివృద్ధి చెందుతుందని జిల్లా కలెక్టర్ రవిపట్టన్‌శెట్టి తెలిపారు. పంచాయితీ రాజ్ దినోత్సవం పురష్కరించుకొని సోమవారం కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో నిర్వహించిన సమావేశ మందిరంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. గ్రామా అన్ని రంగాలలో అభివృద్ధిచెందే విధంగా సర్పంచ్‌లు కృషి చేయాలన్నారు. గ్రామస్థాయిలో అన్ని సౌకర్యాలు కల్పించాలని ప్రభుత్వ పథకాలను అర్హులందరూ ఉపయోగించుకోకునేలా అవగాహన కల్పించాలన్నారు మహాత్మస్వరాజ్యాన్ని సాకారం చేస్తూ దేశాన్ని అభివృద్ధి పథంలో తీసుకువెళ్లాలన్నారు. ఈ క్రమంలో ఎదురయ్యే సమస్యలను సవాళ్లుగా తీసుకోవాలన్నారు. అన్ని పారామీటర్లలో ఉన్నత స్థాయిలో నిలిచే విధంగా కృషి చేయాలన్నారు. ముఖ్యంగా పారిశుద్ధ్యం పరిశుభ్రత ఆరోగ్యం విద్యా, ఉపాధి, వ్యవసాయ రంగాలలో సుస్థిర అభివృద్ధి సాధించాలన్నారు. జిల్లా పంచాయితీ అధికారి ఆర్ శిరిష రాణి మాట్లాడుతూ 2010ఏప్రిల్ 24 న తొలసారిగా అప్పటి ప్రధానమంత్రి మన్మోహన్‌సింగ్ జాతీయ పంచాయితీరాజ్ దినోత్సవాన్ని ప్రారంభించారని తెలిపారు. రాష్ట్ర స్థాయి జిల్లా స్థాయి మండల స్థాయిలలో వివిధ కేటగిరీలలో బహుమతులు అందజేస్తున్నట్లు తెలిపారు. పేదరికం లేని మెరుగైన జీవనోపాధి గల పంచాయితీ ఆరోగ్యకరమైన పంచాయితి, పిల్లల స్నేహపూర్వకంగా పంచాయితీ తగినంత నీటి సరఫరా పంచాయితీ పరిశుభ్రత పచ్చదనం,సామాజిక సురక్షిత పంచాయితీ సుపరిపాలన పంచాయితీ వంటి కేటగిరిలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన గ్రామ పంచాయితీలకు ప్రథమ ద్వితీయ తృతీయ అవార్డుల ప్రధానం చేయడం జరిగింది. అనకాపల్లి జిల్లా 2 అవార్డులు దక్కించుకోవడం జరిగింది. అవి దేవరపల్లి మండలం తారువా గ్రామపంచాయితీ కేటగిరిలలో ప్రథమ స్థానం పొందగా అనకాపల్లి మండలం మార్టూరు గ్రామపంచాయితీ వుమెన్ ఫ్రెండ్‌లీ పంచాయితీ కేటగిరిలలో తృతీయ స్థానం పొందడం జరిగింది. రాష్ట్ర స్థాయిలో నిర్వహించబడుచున్న జాతీయ పంచాయితీ రాజ్ దినోత్సవంవేడుకలలో మార్టూరు సర్పంచులు పంచాయితీ కార్యదర్శులు అవార్డులు స్వీకరించారు. అనకాపల్లి జిల్లా వారికి జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఆయా సర్పంచులకు పంచాయితీ కార్యదర్శులకు ధ్రువపత్రాలు ప్రధానం చేశారు. మొదటి కేటగిరిలో చీడిగుమ్మల ప్రథమ, ఎస్ నరసాపురం, తృతీయ స్థానం కొత్తూరు, తృతీయ మూడవ కేటగిరిలో దాలివలసన ప్రథమ, కింతలి వల్లాపురం, ద్వితీయ ములకలాపల్లి తృతీయ నాలుగవ కేటగిరిలో దీక్షితులు అగ్రహారం ప్రథమ ఎస్ కొత్తూరు ద్వితీయ బుచ్చంపేట తృతీయ ఐదవ విభాగంలో చూచుకోండ తృతీయ అరవ విభాగంలో వేల్యూరు ద్వితీయ కె కోటపాడు తృతీయ ఏడవ విభాగంలో గోపాలపురం ప్రథమ, పి కొత్తపల్లి ద్వితీయ తొమ్మిదవ విభాగంలో మల్లవరం ప్రథమ మార్టూరు తృతీయ పంచాయితీలుగా ఎంపికయ్యారు. ఈకార్యక్రమంలో జిఎస్ వి ఎస్ ప్రత్యేక అధికారి మంజుల వాణి, డిఎల్‌డివో ఉదయంశ్రీ, డివిజనల్ పంచాయితీ అధికారి కుమార్, వివిధ గ్రామాల సర్పంచులు, పంచాయితీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

**PUBLIC NOTICE**

This is to inform you all that we management "Minerva School", located at Door Number 14-164, Lakshminagar, Chinnamushidiwada, Pendurthi - 530051. bearing UDISE Code: 28132401010 (Primary) & 28132401013 (High School), decided to close all our academic activities from 30th April 2023.

By... Management
Minerva School , Chinnamushidiwada

# పాఠశాలల విద్యార్థులకు ధరిత్రి దినోత్సవ పోటీలు

రుషికొండ, ఏప్రిల్ 24, ప్రభాతవార్త



ఈనెల 22న ప్రపంచ ధరిత్రి దినోత్సవం (వరల్డ్ ఎర్త్ డే)ని పురస్కరించుకొని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ సైన్స్ ఆధ్వర్యంలో గత వారం రోజులుగా నగరంలోని పాఠశాలల విద్యార్థులకు వివిధ పోటీలను నిర్వహించినట్లు పోటీల కార్యదర్శి డాక్టర్ కె సురేష్‌కుమార్ తెలిపారు. వివిధ పాఠశాలల నుంచి పెద్దఎత్తున విద్యార్థులు గ్రాయింగ్, ఎస్సే రైటింగ్, డిబేట్స్ పోటీలలో పాల్గొన్నారని ఆయన పేర్కొన్నారు. పోటీలలో విజేతలైన వారికి ప్రథమ, ద్వితీయ బహుమతలు శుక్రవారం గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ పర్యావరణశాస్త్ర విభాగంలో జరిగిన కార్యక్రమంలో సైన్స్ కోర్సుల డీన్ ప్రొఫెసర్ కె ఎస్ కృష్ణ అందజేశారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎన్ శ్రీనివాస్, గీతం ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎ శ్రీనివాస్, తదితరులు పాల్గొని ప్రసంగించారు. ఇందులో గీతం వివిధ విభాగాధిపతులు ఫ్యాకల్టీ సభ్యులు, శ్రీసత్యసాయి విద్యాలయం సెయింట్ జేమ్స్ పాఠశాల ప్రెసిడెన్సియల్ పాఠశాల మరియు పొల్లాక్ స్కూల్ విద్యార్థులు ఉత్సహంగా పాల్గొన్నారు.

# ఉమాచంద్ర మౌళీశ్వరునికి అభిషేకం



జగదాంబ, ఏప్రిల్ 24,ప్రభాతవార్త

నగరంలోని టూటౌన్ పోలీస్‌స్టేషన్ ఎదురుగా గల దేవదాయ ధర్మాదాయశాఖ శ్రీఉమా చంద్రమౌళీశ్వర స్వామి వారి ఆలయంలో ఆలయ ఇఒ జి.రమాభాయి సారథ్యంలో ఆలయ అర్చకులు గోపాజోష్యుల భార్గవశర్మ శైవాగమ సాంప్రదాయ రీతిలో ఉమాచంద్రమౌళీశ్వర స్వామివారికి అభిషేకములు, అర్చనలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు.భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో బులసు సాయికృష్ణశర్మ, ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం.వి.రాజశేఖర్,ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# 90 శాతానికి పైగా హామీలు నెరవేర్చాం

## - మళ్ళీ వైసిపి ప్రభుత్వాన్ని ఆదరించండి

## : గడప గడపకు మనప్రభుత్వంలో మంత్రి అమర్నాథ్



అనకాపల్లి, ఏప్రిల్ 24,ప్రభాతవార్త

ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వ విధానాలు అట్టడుగు వర్గాల ప్రజలను అన్ని విధాల ఆదుకుంటున్నాయని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ చెప్పారు. గడప గడపకు మనప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆయన వల్లూరు, గొర్లెవానిపాలెం గ్రామాలలోపాల్గొన్నారు. ప్రభుత్వం మంజూరుచేసిన వివిధ పథకాలను లబ్ధిదారులకు అందచేయడంతోపాటు, అవి అందుకున్న తీరును కూడా ఆయన తెల్సుకున్నారు. గ్రామాలో ఏచిన్న సమస్యకూడా లేకుండా చూడాలన్న సంకల్పంతో ఆయన ముందకు సాగారు. ఈ సందర్భంగా వీధి దీపాలు, కొత్తవిద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయాలని మంత్రి అమర్నాథ్‌ను కోరగా వెంటనే ఆ శాఖ అధికారులను పిలిపించి ఆ పనులు పూర్తిచేయాలని ఆదేశించారు. ఒకరిద్దిరు ఇళ్ళ స్థలాలు, పింఛన్లు కావాలని కోరగా జూన్ నెలలో మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. గొర్లవానిపాలెం శ్మశానవాటికలో విద్యుత్ సదుపాయం కల్పించాలని స్థానికులు మంత్రి అమర్నాధ్‌ను కోరగా 16 విద్యుత్ స్థంభాలను కొత్తగా ఏర్పాటుచేసి సోమవారం నుంచి లైట్లు వెలిగేలా చర్యలు తీసుకోవడం గమనార్హం. సత్వరచర్యలు తీసుకున్న అధికారులను మంత్రి అభినందించారు. ఎన్ని సమస్యలు ఎదురైనా సంక్షేమ పథకాల అమలు విషయంలో వెనుకడుగు వేయకుండా సిఎం జగన్‌రెడ్డి మొక్కవోని దీక్షతో ముందుకు సాగుతున్నారన్నారు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను 90 శాతానికి ఐగా అమలుచేసి జగన్మోహన్‌రెడ్డి రికార్డు సృష్టించారన్నారు. ఎవరెన్ని విమర్శలు చేసినా కుట్రలు పన్నినా జగన్మోహనరెడ్డి పేద, బడుగు, బలహీనవర్గాల పక్షాన నిలిచే ఉంటారన్నారు. రానున్న ఎన్నికల్లో కూడా జగన్మోహనరెడ్డి నాయకత్వాన్ని ప్రజలు బలపరచాలని విజ్ఞప్తి చేశారు.

**తహసీల్దార్ వారి కార్యాలయం,**
**గాజువాక**

ఎస్.ఎల్.నెం.30/2023/జెఎ/యుఎల్‌సి/తేది.20.02.2023

**పత్రికా ప్రకటన**

గాజువాక మండలం, తుంగలం గ్రామ కాపురస్తులు శ్రీ వి. వెంకట రామ కుమార్ రావు, తండ్రి : ఆదినారాయణ(లేటు) గారు క్రింద పట్టికలో తెలిపిన భూమికి (NOC) నిరభ్యంతర ధృవీకరణ పత్రము మంజూరు చేయవలసినదిగా కోరియున్నారు.

| గ్రామము పేరు | ప్లాట్ నెం. | సర్వే నెం. | విస్తీర్ణం |
|---|---|---|---|
| తుంగలం | 129-బి/130-ఎ | 71/2బి2 | 200 చదరపు గజములు |

పైన తెలిపిన భూమికి 'నిరభ్యంతర ధృవీకరణ పత్రము' మంజూరు చేయుటకు ఎవరికైన ఎటువంటి అభ్యంతరములు ఉన్నచో ఈ ప్రకటన అందిన 15 దినములలోగా శ్రీ తహసీల్దార్, గాజువాక వారికి లిఖితపూర్వకముగా తెలియజేయవలసినదిగా కోరడమైనది.

తహసీల్దార్, గాజువాక

**తహసీల్దార్ వారి కార్యాలయం,**
**గాజువాక**

ఎస్.ఎల్.నెం.31/2023/జెఎ/యుఎల్‌సి/తేది.20.02.2023

**పత్రికా ప్రకటన**

గాజువాక మండలం, తుంగలం గ్రామ కాపురస్తులు శ్రీ కె. రామకృష్ణారావు, తండ్రి : రాములు గారు క్రింద పట్టికలో తెలిపిన భూమికి (NOC) నిరభ్యంతర ధృవీకరణ పత్రము మంజూరు చేయవలసినదిగా కోరియున్నారు.

| గ్రామము పేరు | ప్లాట్ నెం. | సర్వే నెం. | విస్తీర్ణం |
|---|---|---|---|
| తుంగలం | 131-బి | 71/2బి2 | 200 చదరపు గజములు |

పైన తెలిపిన భూమికి 'నిరభ్యంతర ధృవీకరణ పత్రము' మంజూరు చేయుటకు ఎవరికైన ఎటువంటి అభ్యంతరములు ఉన్నచో ఈ ప్రకటన అందిన 15 దినములలోగా శ్రీ తహసీల్దార్, గాజువాక వారికి లిఖితపూర్వకముగా తెలియజేయవలసినదిగా కోరడమైనది.

తహసీల్దార్, గాజువాక

# అగనంపూడి ఇండోర్ విద్యుత్ సబ్‌స్టేషన్‌లో అదనపు ట్రాన్స్‌ఫార్మర్ ప్రారంభించిన

## ఇపిడిసిఎల్ విశాఖ సర్కిల్ సూపరింటెండెంట్ ఇంజనీర్ ఎల్.మహేంద్రనాధ్

అనకాపల్లి, ఏప్రిల్ 24,ప్రభాతవార్త



అగనంపూడి ఇండోర్ స్టేడియం విద్యుత్ సబ్‌స్టేషన్5 ఎంవిఎ నుండి 10 ఎంవిఎ సామర్థ్యం గల ట్రాన్స్ ఫార్మర్‌ను ఎపి ఇపిడిసిఎల్ ఎస్పీ ఈఎల్ మహేంద్రనాధ్ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంతంలో అపార్టెమెంట్‌లు శరవేగంతో పెరిగి రపస్తుతంఉన్న 5ఎంవిఎ విద్యుత్ సరిపోక లోఓల్టేజి విద్యుత్ కతలు పెరగడంతో ఎడిసిచైర్మన్ బలిరెడ్డి సత్యనారాయణ, పరిశ్రమల శాఖమంత్రి గుడివాడ అమర్‌నాధ్‌కి చెప్పగా ఆయన మాకు లెటర్ రాయడంజరిగిందని రెస్కో ఇన్‌చార్జి ఈ కె.రాజశేఖర్‌కి చెప్పగా యుద్ధప్రాతిపదికన ఎస్టిమేషన్‌వేసి మాకుపంపడం జరిగిందని సుమారు 70 లక్షల రూపాయలు వ్యయంతో 10 ఎంవిఎ సామర్థ్యం గల ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేసామని తెలిపారు. సాధ్యమైనంత వరకు ఈ వేసవిలో అధిక వినియోగం కారణంగా వచ్చే అంతరాయాలను అధిగమించేలా చర్యలు తీసుకుం టున్నామన్నారు. కోట్లాది రూపాయలతో దెబ్బతిన్న విద్యుత్ పరికరాలను మార్చివేసి వాటి స్థానంలో రెట్టింపు సామర్థ్యం కల్గిన ట్రాన్స్‌ఫార్మర్‌లు ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ఎడిసి చైర్మన్ బలిరెడ్డి సత్యనారాయణ మాట్లాడుతూ మంత్రి గుడివాడ అమర్నాధ్ చొరవతో అగనంపూడి విద్యుత్ వినియోగదారులకు మహర్థశ కలిగిందని అగనంపూడి పునరావాస కాలనీ 20 గ్రామాలు 30 వేల జనాభా ఉన్నారని ఈ ప్రాంతంలో బ్యాంక్‌లు నెట్కో ప్రభుత్వ ఆసుపత్రి నూతనగృహా నిర్మాణం జరుగుతున్నందున ఈ ప్రాంతంలో విద్యుత్ సమస్య లేకుండా ఏర్పాటు చేసినట్టు తెలిపారు. అగనంపూడి ఆర్ఇసిఎస్ ఎడి ఈ దాసరి శివశం కర్‌ప్రసాద్ సభాధ్యక్షన జరిగిన ఈ కార్యక్రమంలో రిస్కో ఇంచార్జి అనకాపల్లి డిఇ ఆపరేషన్ కె.రాజశేఖర్, డిఇఎం అండ్‌పిఎంశ్రీనివాసరావు డిఇ ట్రాన్స్‌ఫార్మర్స్ ఈ రాజకుమార్ ఎపి ఇపిడిసిఎల ఎడిఇలు పి.వేణుగోపాల్ ఏ పార్థసారథి స్థానిక అఖిలపక్ష నాయకులు పిల్లరవిప్రసాద్, బుజ్జి శ్రీనివాసరావు, తమ్మిని చైతన్య పిల్ల సురేష్, ఎపిఇపిడిసిఎల్ ఆర్ఇసిఎస్ సిబ్బంది పాల్గొన్నారు

**తహసీల్దార్ వారి కార్యాలయం,**
**గాజువాక**

ఎస్.ఎల్.నెం.29/2023/జెఎ/యుఎల్‌సి/తేది.20.02.2023

**పత్రికా ప్రకటన**

గాజువాక మండలం, తుంగలం గ్రామ కాపురస్తులు శ్రీ బి. రవి, తండ్రి : సూర్యనారాయణ గారు క్రింద పట్టికలో తెలిపిన భూమికి (NOC) నిరభ్యంతర ధృవీకరణ పత్రము మంజూరు చేయవలసినదిగా కోరియున్నారు.

| గ్రామము పేరు | ప్లాట్ నెం. | సర్వే నెం. | విస్తీర్ణం |
|---|---|---|---|
| తుంగలం | 129ఎ | 71/2బి2 | 200 చదరపు గజములు |

పైన తెలిపిన భూమికి 'నిరభ్యంతర ధృవీకరణ పత్రము' మంజూరు చేయుటకు ఎవరికైన ఎటువంటి అభ్యంతరములు ఉన్నచో ఈ ప్రకటన అందిన 15 దినములలోగా శ్రీ తహసీల్దార్, గాజువాక వారికి లిఖితపూర్వకముగా తెలియజేయవలసినదిగా కోరడమైనది.

తహసీల్దార్, గాజువాక

**తహసీల్దార్ వారి కార్యాలయం,**
**గాజువాక**

ఎస్.ఎల్.నెం.32/2023/జెఎ/యుఎల్‌సి/తేది.20.02.2023

**పత్రికా ప్రకటన**

గాజువాక మండలం, తుంగలం గ్రామ కాపురస్తులు శ్రీమతి ఎన్.లక్ష్మి, భర్త : తిరుపతిరావు గారు క్రింద పట్టికలో తెలిపిన భూమికి (NOC) నిరభ్యంతర ధృవీకరణ పత్రము మంజూరు చేయవలసినదిగా కోరియున్నారు.

| గ్రామము పేరు | ప్లాట్ నెం. | సర్వే నెం. | విస్తీర్ణం |
|---|---|---|---|
| తుంగలం | 130/బి-131ఎ | 71/2బి2 | 200 చదరపు గజములు |

పైన తెలిపిన భూమికి 'నిరభ్యంతర ధృవీకరణ పత్రము' మంజూరు చేయుటకు ఎవరికైన ఎటువంటి అభ్యంతరములు ఉన్నచో ఈ ప్రకటన అందిన 15 దినములలోగా శ్రీ తహసీల్దార్, గాజువాక వారికి లిఖితపూర్వకముగా తెలియజేయవలసినదిగా కోరడమైనది.

తహసీల్దార్, గాజువాక

# స్పందన అర్జీలు వేగంగా పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ రవిపట్టన్ శెట్టి

అనకాపల్లి, ఏప్రిల్ 24, ప్రభాతవార్త



స్పందనలో వచ్చిన దరఖాస్తులను ఫిర్యాదులను నిర్ణీత గడువులోగా తప్పక పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రవిపట్టన్ శెట్టి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో ఆయన ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దరఖాస్తుకు ఆయన మాట్లాడుతూ జవాబు ఇచ్చే క్రమంలో స్పష్టంగా ఉండాలన్నారు. ఎస్ఎలఎ సమయం దాటకుండా జవాబులు పంపించాలన్నారు. కలెక్టర్‌తో పాటు ఎం జాహ్నవి,జిల్లా రెవెన్యూ అధికారి పి వెంకటరమణ దరఖాస్తులు ఫిర్యాదులు స్వీకరించారు.సోమవారం స్పందన కార్యక్రమానికి 197ఆర్జీలు వచ్చాయి. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు అందరూ పాల్గొన్నారు.

# భవిష్యత్‌లో మరింత అభివృద్ధిని సాధించాలి

జగదాంబ, ఏప్రిల్ 24,ప్రభాతవార్త

55వ వార్డు తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గంట్యాడ వీరుబాబు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మహిళా అధికార ప్రతినిధి డా.ఈతలపాక సుజాత పాల్గొని కేక్ కట్‌చేసి అందరికి పంచిపెట్టారు. గంట్యాడ వీరుబాబు భవిష్యత్‌లో మరింత అభివృద్ధిని సాధించాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వార్డులోని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



**తహసీల్దార్ వారి కార్యాలయం,**
**గాజువాక**

ఎస్.ఎల్.నెం.28/2023/జెఎ/యుఎల్‌సి/తేది.20.02.2023

**పత్రికా ప్రకటన**

గాజువాక మండలం, తుంగలం గ్రామ కాపురస్తులు శ్రీమతి బి.అనిత కుమారి, భర్త: బి.డి. ప్రసాదరావు గారు క్రింద పట్టికలో తెలిపిన భూమికి (NOC) నిరభ్యంతర ధృవీకరణ పత్రము మంజూరు చేయవలసినదిగా కోరియున్నారు.

| గ్రామము పేరు | ప్లాట్ నెం. | సర్వే నెం. | విస్తీర్ణం |
|---|---|---|---|
| తుంగలం | 128 | 71/2బి2 | 267 చదరపు గజములు |

పైన తెలిపిన భూమికి 'నిరభ్యంతర ధృవీకరణ పత్రము' మంజూరు చేయుటకు ఎవరికైన ఎటువంటి అభ్యంతరములు ఉన్నచో ఈ ప్రకటన అందిన 15 దినములలోగా శ్రీ తహసీల్దార్, గాజువాక వారికి లిఖితపూర్వకముగా తెలియజేయవలసినదిగా కోరడమైనది.

తహసీల్దార్, గాజువాక

## జీకేవీధి పరిసర ప్రాంతాల్లో సినిమా షూటింగ్ సందడి

### దాదాపు 30 రోజుల షెడ్యూల్ ఉందన్న పరుచూరి ఆర్ట్స్ ప్రొడక్షన్ చిత్ర యూనిట్



గూడెంకొత్తవీధి, ఏప్రిల్ 24, ప్రభాతవార్త

మండల పరిసర ప్రాంతాల్లో సినిమా షూటింగ్ సందడి చేస్తోంది. మన్యంలోని అందాలను తెరకెక్కించేందుకు పరుచూరి ఆర్ట్స్ ప్రొడక్షన్ చిత్ర యూనిట్ దాదాపు 30 రోజులు షూటింగ్ నిర్వహిస్తున్నట్టు తెలిపింది. హీరో మనోజ్ చంద్ర, గెస్ట్ హీరో సీనియర్ కమెడియన్ నటుడు సత్య రాజేష్, ప్రేమ సాగర్, హాలీవుడ్ కెమెరామెన్, డైరెక్టర్, నిర్మాత విజయ ప్రవీణ ఆధ్వర్యంలో సినిమా షూటింగ్ జరుగుతుందని తెలిపారు. ఈ షూటింగ్‌ను తిలకించేందుకు చుట్టుపక్కల అభిమానులు భారీగా తరలివస్తున్నారు.

## మా వినతిపత్రాన్ని రాష్ట్రపతికి, భారత ప్రభుత్వ రిజిస్ట్రార్ జనరల్, ఎస్టీ జాతీయ కమిషన్‌లకు పంపండి

### అల్లూరి జిల్లా కలెక్టర్‌కు పాడేరు మాజీ ఎమ్మెల్యే లకే రాజారావు వినతి

పాడేరు, ఏప్రిల్ 23,ప్రభాతవార్త



బోయ వాల్మీకులను, బెంతు ఒరియలను, ఏకపక్షంగా రాజ్యాంగానికి విరుద్ధంగా షెడ్యూల్డ్ ట్రైబ్స్‌గా గుర్తించాలని ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో చేసిన తీర్మానం తిరస్కరించాలని అల్లూరి జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్‌కు వినతిపత్రం అందజేసినట్లు పాడేరు మాజీ ఎమ్మెల్యే లకే రాజారావు పేర్కొన్నారు. భారత జిల్లా కలెక్టర్‌కు అందజేసిన వినతిపత్రాన్ని రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకి, న్యూ ఢిల్లీ భారత ప్రభుత్వ రిజిస్ట్రార్ జనరల్, న్యూఢిల్లీ ఎస్టీ జాతీయ కమిషన్‌లకు జిల్లా కలెక్టర్ ద్వారా పంపించాలని కోరామని బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర శాఖ సీనియర్ నాయకులు, పాడేరు మాజీ ఎమ్మెల్యే లకే రాజరావు కోరినట్టు తెలిపారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో కార్యక్రమంలో బహుజన సమాజ్ పార్టీ అల్లూరి జిల్లా వైస్ ప్రెసిడెంట్ కోడా అజయ్ కుమార్, జిల్లా ఇంఛార్జి వంతినిభ మాధవరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి సొరంగం దేముళ్ళ నాయుడు, అరకు అసెంబ్లీ ప్రెసిడెంట్ నాయుడు మన్మధరావు, అరకు అసెంబ్లీ వైస్ ప్రెసిడెంట్ వి.వెంకటేశ్వర్లు, కోశాధికారి కొర్రా రాజబాబు, కన్వీనర్ కోర్రా బలరాం తదితరులు పాల్గొన్నారు.

## హామీలు నెరవేర్చాం...ఆదర్శంగా నిలిచాం

### జగనన్నే మా భవిష్యత్తు - మా నమ్మకం నువ్వే జగన్, గడపగడపకు మన ప్రభుత్వంలో పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్ళి భాగ్యలక్ష్మి





పాడేరు, ఏప్రిల్ 23,ప్రభాతవార్త

జగనన్న పాలనలో సంక్షేమ విప్లవం కొనసాగుతుందని పాడేరు శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి అన్నారు. అల్లూరి సీతా రామరాజు జిల్లా పాడేరు నియోజకవర్గం పాడేరు-1 సచివాలయం పరిధిలోని బక్క పనుకు, గడ్డి కాలనీ గ్రామాలలో జగనన్నే మా భవిష్యత్తు - మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని పాడేరు శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి నిర్వహించారు. గడపగడపకు తిరుగుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం చేసినటువంటి మేలులను వివరించారు. ప్రభుత్వ పాలనపై పీపుల్స్ సర్వే నిర్వహించారు. ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ఈ కార్యక్రమం ద్వారా స్వయంగా తెలుసుకోగలు గుతున్నారు. గృహ యజమానుల అనుమతి మేరకు ఆయా ఇళ్లకు జగనన్న మా భవిష్యత్తు మా నమ్మకం నువ్వే జగన్ స్టిక్కర్లు అంటిస్తున్నారు. అనంతరం భాగ్యలక్ష్మి మాట్లాడుతూ గ్రామాల్లో ప్రతి గడపకు వెళ్లి సమస్యలపై ఆరా తీయడంతో పాటు ప్రభుత్వం నుంచి అందుతున్న సంక్షేమం పథకాలను అందుతున్న తీరును అడిగి తెలుసుకుంటున్నట్లు తెలిపారు. సంక్షేమ పథకాలు అందుతున్నాయా? లేదా? అని ప్రజలను అడిగి తెలుసుకుంటున్నామన్నారు? మరింత మెరుగైన పాలన అందించేందుకు ప్రజా సమ స్యలు తెలుసుకుని వాటిని సత్వర పరిష్కారానికి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం చేపట్టామని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల పొందుతున్న లబ్ధిదారులను ప్రభుత్వంపై అభిప్రాయం తెలుసుకు నేందుకు శ్రేణులు మా నమ్మకం నువ్వే జగన్ నిర్వహిస్తున్నాయని పేర్కొన్నారు. మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో దేశంలోని ఆదర్శంగా జగన్ నిలిచారన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల ప్రెసిడెంట్ సీదరి రాంబాబు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూతంగి సూరిబాబు, అగ్రి కల్చరల్ అడ్వైజర్ చైర్మన్ సరస్వతి, కెసిఎస్ ఇన్‌చార్జ్ కోటేశ్వరరావు, పిఎస్ఎస్ చైర్మన్ వెంకటేశ్వర్లు, ఎంపీటీసీలు చిట్టెమ్మ, పాత్రుడు, రాజేశ్వరి, ఏఎంసీ మెంబర్ లకే సత్యవతి,సర్పంచ్ లకే పార్వతమ్మ, సచివాలయం కన్వీనర్ కొట్టగుల్లి నాగేంద్ర, రాజారావు, వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు మంగ్లన్న దొర, బొంజుబాబు, శివరాత్రి నాగేశ్వరరావు, రామారావు, సింహాచలం, కిముడు కొండమ్మ, సోషల్ మీడియా ఇన్‌చార్జి అల్లాడ నగేష్ పాల్గొన్నారు.

## కిండంగిలో జాతీయ పంచాయితీరాజ్ దినోత్సవం

పాడేరు, ఏప్రిల్ 23,ప్రభాతవార్త



జాతీయ పంచాయితీరాజ్ దినోత్సవం సందర్భంగా అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు మండలం కిండంగి గ్రామపంచాయితీ సర్పంచ్ కూడా శ్రీలక్ష్మి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా రాష్ట్ర పంచాయితీరాజ్ ఛాంబర్ ఉపాధ్యక్షులు బొర్రా నాగరాజు హాజరై పంచాయితీ నిధులు విధులు గురించి వివరించారు. ఉప సర్పంచ్ కవరరాజు వార్డు సభ్యులు గుజ్జల జ్ఞానవతి సోనాలి నాగార్జున విశ్వనాథం భూపాల్ రాజేష్ విజయలక్ష్మి పాల్గొన్నారు.

## వాకపల్లి బాధితులకు కోర్టు తీర్పు అమలు చేసి న్యాయం చేయాలి

### సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు డిమాండ్

పాడేరు, ఏప్రిల్ 23, ప్రభాతవార్త



వాకపల్లి గ్రామ ఆదివాసీ మహిళలకు జరిగిన అన్యాయం పై ఎస్సీ, ఎస్టీ ప్రత్యేక కోర్టు తీర్పును అమలు చేయాలని సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. పాడేరు బహిరంగ సభలో పాల్గొన్న అనంతరం జి.మాడుగుల మండలం, వాకపల్లి గ్రామంలో సి.పి.ఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాస రావు సందర్శించారు. బాధిత కుటుంబాలకు భరోసా కల్పించారు. అనంతరం మాట్లాడుతూ కోర్టు తీర్పు ఇచ్చి నేటికీ 20 రోజులైనా నేటికీ ప్రభుత్వ అధికారులు బాధిత కుటుంబాలను పరామర్శించి, బరోసా కల్పించకుండా, నిర్లక్ష్యం వ్యవహరిస్తున్నారు. దిశ చట్టం అమలులోకి వచ్చిన 21 రోజుల్లో మహిళకు న్యాయం చేస్తామని చెప్పే ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం కోర్టు తీర్పు అమలుకు సంబంధించిన చర్యలు తీసుకోవడం లేదని అన్నారు. కోర్టు తీర్పు ప్రకారం విచారణ అధికార్లపై చర్యలు తీసుకోవడంపై రాష్ట్ర ప్రభుత్వం స్పష్టం చేయాలని అన్నారు. బాధిత కుటుంబాలకులతో సమగ్ర విచారణ నిర్వహించకుండా, సాక్ష్యాలు తారుమారు చేసిన వివేక నంద రెడ్డి, ఆనందరావును అరెస్టు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ అల్లూరి సీతారామరాజు జిల్లా కార్యదర్శి పి.అప్పలనర్స, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు కె.సురేంద్ర, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బోనంగి చిన్నయ్య పడాల్, జిల్లా నాయకులు హైమావతి, లక్కు, జి.మాడుగుల మండలం కార్యదర్శి సాగిన భద్రయ్య పడాల్ పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ఏసీడీఎస్ స్వచ్ఛంద సంస్థ వితరణ

కూనవరం, ఏప్రిల్ 24, ప్రభాతవార్త



కూనవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ఎసిడిఎస్ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు ఏ గాంధీబాబు బెడ్స్, పరుపులు, శానిటైజర్లను అందజేశారు. సోమవారం రోజున ఆయన పిహెచ్‌సిని సందర్శించారు. రోగుల సౌకర్యార్థం నాలుగు బెడ్స్ తో పాటు శానిటైజర్లను కూడా అందజేశారు. పిహెచ్‌సీ ప్రాంగణ సమయంలో విద్యుత్తు సంబంధించిన వైరింగ్ పనులను కూడా ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎసిడిఎస్ వ్యవస్థాపకులు ఏ గాంధీ బాబుతో పాటు పిహెచ్‌సి వైద్యులు డా.రాజేష్, డా.సునీల్, సూపర్‌వైజర్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## ఆస్పత్రుల్లో పూర్తిస్థాయి వైద్య సిబ్బందిని నియమించాలి

### ప్రజారోగ్యంకై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని పిఓను కోరిన మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్

పాడేరు, ఏప్రిల్ 23,ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు ఐటీ డీఏ నూతన ప్రాజెక్ట్ అధికారి వి.అభిషేక్‌ను తెలుగుదేశం పార్టీ అరకు నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి కిడారి మాట్లాడు తూ గిరిజన ప్రాంతంలో ఆసుపత్రులలో పూర్తిస్థాయిలో వైద్య సిబ్బంది నియమించాలని ఏకదామిక్ సీజన్ కావడం వల్ల గిరిజన ప్రాంతంలో మలేరియా, టైఫాయిడ్, జ్వరాలు ప్రాబల్యం ఉండేందుకు చర్యలు తీసుకోవాలని గ్రామాలలో స్ప్రేయింగ్ నిర్వహించాలని ఇంజరి పంచాయతీ మట్టెపుట్టు వంటి గ్రామాలలో మెడికల్ క్యాంపు నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని మంచంగిపుట్టు హాస్పిటల్‌లో పూర్తి స్థాయి సిబ్బంది లేక రోగులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని ఏజెన్సీ ప్రాంతంలో ప్రజారోగ్య దృష్ట్యా గ్రామాలలో ప్రజలకు వైద్యం అందుబాటులోకి రావాలంటే పూర్తి స్థాయిలో వైద్య సిబ్బంది నియమించాలని ఐటీడీఏ పిఓను మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ కోరారు. ఈ కార్యక్రమంలో బాకూరు సర్పంచ్ బాబూరావు వెంకటరమణ రాజు, దారేల సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి, త్రినాథ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## అరకువేలిలో జరిగే బహిరంగ సభను విజయవంతం చేయండి



అరకులోయ, ఏప్రిల్ 24, ప్రభాతవార్త

అరకులోయలో నేడు జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలని సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కిల్లో సురేంద్ర, పి.బాలదేవ్, వి.ఉమామహేశ్వరరావు, రామారావు కోరారు. దీనిలో భాగంగా మండలంలోని చిన లబుడు, పద్మాపురం పంచాయితీ పరిధిలో ఉపాధి హామీ కూలీల వద్దకు వెళ్లి ప్రచారం నిర్వహిస్తూ, గిరిజన హక్కుల కోసం చట్టాలు అమలుపై జరిగే బహిరంగ సభలో ప్రజలందరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. జీవో నెం.3 చట్టబద్ధం కల్పించి నూటికి నూరు శాతం ఉద్యోగాలు గిరిజనులకు ఇవ్వాలని, బోయ వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేరుస్తూ రాష్ట్ర ప్రభుత్వం చేసిన అసెంబ్లీ తీర్మానం రద్దు చేయాలని, గిరిజన ఎమ్మెల్యేలు గిరిజనులకు తీవ్రమైన అన్యాయం చేసి గిరిజనుల మనుగడకు నష్టం వాటిల్లే విధంగా తీర్మానాన్ని బలపరచడం అత్యంత దుర్మార్గమని, గిరిజన ఎమ్మెల్యేలు తమ పదవులకు రాజీనామా చేసి గిరిజనుల పక్షాన ఉంటారా లేదా గిరిజన ద్రోహులుగా మిగిలిపోతారా తేల్చుకోవాలని ఈ సందర్భంగా వారు అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసేందుకు బడ్జెట్లో కోత విధించిందని కూలీలకు 200 రోజులు పని రోజుకు 600 కూలి ఇవ్వాలని పని పరికరాలు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధి కూలీలు శ్రీను, నర్సింగు, రామారావు, ప్రసాద్ పాల్గొన్నారు.

## స్పందన ఫిర్యాదుల పట్ల అలసత్వం వద్దు : నర్సీపట్నం ఆర్డీవో జయరాం

నర్సీపట్నం, ఏప్రిల్ 24, ప్రభాతవార్త



స్పందన ఫిర్యాదుల పట్ల అలసత్వం ప్రదర్శించవద్దని నర్సీపట్నం ఆర్డీవో హెచ్‌వి.జయరాం అన్నారు. సోమవారం ఆర్డీవో కార్యాలయం వద్ద స్పందన కార్యక్రమం నిర్వహించి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ స్పందనలో వచ్చే దరఖాస్తులను వాస్తవాలు గ్రహించి క్షుణ్ణంగా తనిఖీ చేయాలని అధికారులను ఆదేశించారు. అవసరమైతే క్షేత్ర స్థాయి పరిశీలన చేపట్టి సమస్య పరిష్కారానికి సహచర సిబ్బందితో కలిసి పనిచేస్తామన్నారు.

## జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని ఆర్డీవోకు వినతి

నర్సీపట్నం, ఏప్రిల్ 24, ప్రభాతవార్త



మెగా డిఎస్సీ ద్వారా ఉద్యోగాలు కల్పించాలని, జాబ్ క్యాలెం డర్ విడుదల చేయాలంటూ నర్సీపట్నం బిజెపి యువ మోర్చ ఆధ్వర్యంలో సోమవారం నర్సీపట్నం ఆర్డీవో హెచ్.వి. జయరాంకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు అడిగర్ల సతీష్ మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ ఉద్యోగాల మాటే మర్చిపోయారని విమర్శించారు. ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేయక పోతే ఆందోళన చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో పృథ్వీ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి 8వ సీనియర్ వుషూ పోటీల్లో కృష్ణవేణికి గోల్డ్‌మెడల్

నర్సీపట్నం, ఏప్రిల్ 24, ప్రభాతవార్త



ఈ నెల 22 నుండి 23వ తేదీ వరకు గుంటూరులో జరిగిన రాష్ట్ర స్థాయి వుషూ టోర్నమెంట్లో కొలుకుల కృష్ణవేణి బంగారు పతకం సాధించి నేషనల్‌కి సెలెక్ట్ అయ్యింది. ఉమ్మడి జిల్లా విశాఖ జిల్లా వూషూ అసోసియేషన్ జిల్లా కోచ్ నేషనల్ రిఫరీ వెంకట్ ఆధ్వర్యంలో తీసుకెళ్లినట్లు నింజాస్ స్పోర్ట్స్ అకాడమీ వూషూ కోచ్ వై.శేఖర్ తెలిపారు. రాష్ట్రస్థాయి క్రీడాకారులను నింజాస్ అకాడమీ చైర్మన్ వెలగా నారాయణరావు, సెక్రటరీ వెలగా జగన్నాథ్, డైరెక్టర్స్ పారుపల్లి శ్రీనివాస్, సుతాపల్లి బ్రదర్స్ శ్రీకాంత్, శ్రావణ్, ప్రముఖ సైకాలజిస్ట్ పి.శ్రీసుమ, డైరెక్టర్స్ బోలేం శివ, అడిగర్ల సతీష్, శాప్ కోచ్ అబ్బు అభినందించారు.

## చిక్కాలకు జన్మదినోత్సవ శుభాకాంక్షలు



పాయకరావుపేట, ఏప్రిల్ 24, ప్రభాతవార్త

మండలంలోని పెంటకోట మాజీ సర్పంచ్ కుమారుడు టీడీపీ నియోజకవర్గపు యూత్ నాయకులు చిక్కాల శ్రీను పుట్టినరోజు సందర్భంగా టీడీపీ శ్రేణులు శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి లాలం కాశీనాయుడు సమక్షంలో పార్టీ నాయకులు, మాజీ ఉపమాక దేవస్థానం చైర్మన్ కొప్పిశెట్టి బుజ్జి, నాయకులు మీగడ సత్యనారాయణమూర్తి, వరహాలు, గుర్రం రామకృష్ణ, పద్దు, అల్లు మోహన్‌లతో పాటు పలువురు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రత్యేక సేవా శిబిరం

పీఎం పాలెం, ఏప్రిల్ 24, ప్రభాతవార్త




స్థానిక రుషికొండలో ఉన్న గాయత్రీ విద్యాపరిషత్ డిగ్రీ, పీజ కళాశాల (అటనామస్), ఎన్ఎస్ఎస్ యూనిట్ సోమవారం ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంపు (ప్రత్యేక సేవా శిబిరం) ఎండాడ గ్రామంలో అంబేద్కర్ కాలనీలో ప్రారంభోత్సవం జరిగింది. ఈ ప్రారంభోత్సవానికి కళాశాల ప్రిన్సిపల్ ప్రొ.ఎస్.రజని, ముఖ్య అతిథిగా విచ్చేసి, ఈ ప్రత్యేక శిబిరాన్ని ప్రారంభిం చారు. ప్రిన్సిపల్ రజని తన ప్రసంగంలో విద్యార్థులు ఏ విధంగా నడుచుకోవాలని, సామాజిక స్పృహ, సామాజిక దృష్టి, ఇంకా ఎన్నో సామాజిక విలువలను తెలియజెప్పారు. డైరెక్టర్ డా.రమణమూర్తి, విద్యా ర్థులు అందరూ సమయపాలన పాటించాలని తెలిపారు. ఈ శిబిరానికి డా.కె.వి.ఎస్.ఎస్.శర్మ హెడ్ ఆఫ్ద డిపార్ట్‌మెంట్ బేసిక్ సైన్సెస్ సామాజిక సమస్యలపై దృష్టి సారించామన్నారు. ఈ క్యాంప్‌లో సుమారు అరవై మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ ప్రత్యేక సేవా శిబిరాన్ని డా.లక్ష్మీనారాయణ ఎన్ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ వారి ఆధ్వర్యంలో జరుగుతుంది.

## పారిశుద్ధ కార్మికుల సమస్యలపై పద్మనాభ ఎంపీడీవోకు వినతిపత్రం

పద్మనాభం, ఏప్రిల్ 24, ప్రభాతవార్త



విశాఖపట్నం జిల్లా పద్మనాభ మండలంలో ప్రతి పంచాయతీలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులు సోమవారం తమ సమస్యలపై పద్మనాభ ఎంపీడీవోకు వినతిపత్రం ఇచ్చారు. అనంతరం పారిశుధ్య కార్మికులు మాట్లాడుతూ గ్రామపంచాయితీలో పారిశుద్ధ్య కార్మికులుగా స్వచ్ఛభారత్ సేవకులుగా కాంట్రాక్ట్ కార్మికులుగా పంచాయతీలకు ఎన్నో సేవలు చేస్తున్న పారిశుద్ధ కార్మికులకు కనీస వేతనం ఇవ్వడం లేదని అది కూడా ప్రతి నెల ఇవ్వడం లేదని వారు తమ ఫిర్యాదు ఫిర్యాదులో పేర్కొన్నామని తెలిపారు. పంచాయతీకి వస్తున్న ఆదాయాన్ని బట్టి మా జీతాలు ఉన్నాయని కొన్ని పంచాయతీల్లో ఆరువేలు ఇస్తున్నారని మరికొన్ని పంచాయతీలో రూ.4వేలు మాత్రమే ఇస్తున్నారని అది కూడా ప్రతి నెల సక్రమంగా ఇవ్వడం లేదని వారు ఆరోపించారు ఫైనాన్స్ కమిషన్ నుండి ఈనెల కొరకు నిధులు రానన్నట్టు సమాచారం తెలియడం ద్వారా తమకు మాకు రావలసిన జీతాలు తాలూకు బకాయిలు ఒకేసారి ఇప్పించేటట్టు చర్యలు తీసుకుంటారని విన్నవించుకున్నారు కృష్ణాపురం పంచాయతీలో సుమారు 8 నెలల నుంచి జీవితం ఇవ్వలేదని మద్ది పంచాయతీలో కేవలం రూ.4వేలు జీతం ఇస్తున్నారని అది కూడా సంవత్సరం నుంచి ఇంకా ఇవ్వలేదని అలాగే పెంటకొవ్వాడ గంధవరం విలాస్ ఖాన్ పాలెం పద్మనాభం పంచాయతీలో నెలకొద్ది జీతాలు ఇవ్వలేదని వారు ఆరోపించారు మేము ఎన్నో ఏళ్లుగా పంచాయతీలు పారిశుధ్య కార్మికులుగా సేవలు అందిస్తున్న మాకు ఎటువంటి గుర్తింపు కార్డులు లేవని కనీసం మా అనారోగ్య సమస్యలు వచ్చిన వాటికి ఈఎస్ఐ సదుపాయం లేదని మాకు పిఎఫ్ లాంటివి కట్టు కావడం లేదని 3 ఫిబ్రవరి 2023న రాష్ట్ర వ్యాప్తంగా పంచాయతీ పారిశుద్ధ కార్మికులు ధర్నా చేయగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మాత్యులు, ప్రతి జిల్లాలో ఉన్న కలెక్టర్లు దీనిపై వివరణ కోరగా ప్రతి జిల్లా డిపిఓలు కూడా నివేదిక ఇవ్వడం జరిగిందని కానీ మాకు ఇప్పటి వరకు ఎటువంటి మా డిమాండ్లు నెరవేరలేదని వారు అన్నారు కొన్ని పంచాయితీల్లో పంచాయతీ కార్యదర్శులు వాళ్లకి ఇష్టమైతే ఉంచడం ఇబ్బంది అనిపిస్తే తీసివేయడం లాంటివి జరుగుతున్నాయని మాకు ఉద్యోగ రక్షణ కల్పించాలని వారి డిమాండ్లలో పేర్కొన్నారు మాకు ప్రతిరోజు మేము చేసే పనిలో మాకు రక్షణగా మాస్కులు గ్లౌజులు సేఫ్టీ షూలు అవసరమైనవి ఏర్పాటు చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమానికి మండలంలో ఉన్న పారిశుద్ధ కార్మికులు పాల్గొన్నారు.

## వేసవిలో.. ఇల్లు.. దుకాణాలు భద్రత వహించాలి

### కృష్ణదేవిపేట ఎస్ఐ ఉపేంద్ర



గొలుగొండ, ఏప్రిల్ 24, ప్రభాతవార్త

వేసవి కాలం కావడంతో ప్రతి ఒక్కరు తమ ఇల్లు.. వ్యాపార సముదాయాలు పట్ల తగిన జాగ్రత్త వహించాలని కృష్ణదేవిపేట ఎస్ఐ ఉపేంద్ర సూచించారు. స్టేషన్ పరిధిలో ఏఎల్ పురం, కృష్ణదేవిపేటలో ఆటోపై విస్తృత ప్రచారం చేశారు. వేసవి కావడంతో ప్రతి ఒక్కరు తమ ఇళ్ల మేడమీద, ఇంటి ఎదుట రాత్రి సమయంలో నిద్రిస్తున్నాడని అన్నారు. ఇదే అదునుగా దొంగతనాలు జరిగాయి అవకాశం ఉందని తస్మాత్ జాగ్రత్త తీసుకోవాలని సూచించారు. అలాగే దుకాణాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. కొత్త వ్యక్తులు ఎవరైనా సంచరించిన అనుమానం కలిగిన వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలన్నారు. అలాగే రాత్రి వేళల్లో అనుమానిత వ్యక్తులు చరిస్తే వెంటనే సిబ్బందికి, స్టేషన్ కానీ తెలపాలి అన్నాడు. ఈ సందర్భంగా ఆటోలో హెచ్చరికలను తెలియజేస్తూ ప్రచారం చేశారు.

## ఉత్తమ పంచాయితీలకు అవార్డులు... సర్పంచ్‌లకు కలెక్టర్ అభినందనలు

నక్కపల్లి, ఏప్రిల్ 24, ప్రభాతవార్త



మండలంలోని ఎన్.నర్సాపురం పెదతీనార్ల పంచాయితీలు గ్రామ పరిపాలన విషయంలో సర్పంచ్‌లు పల్లా నాగరత్నం, మైలపల్లి శ్రీనివాసరావులను జిల్లా కలెక్టర్ అభినందిస్తూ ప్రశంశాపత్రాలతో ఇరువురిని జిల్లా తరుపున సత్కరించారు. జిల్లా పంచాయితీ కార్యాలయంలో సోమవారం జరిగిన జాతీయ పంచాయితీరాజ్ దినోత్సవం సందర్భంగా ఈ రెండు పంచాయితీలు అవార్డులకు ఎంపికయ్యారు. జిల్లా పంచాయితీ అధికారి శిరీషారాణి ఆధ్వర్యంలో డిఎల్‌పివో మూర్తి పర్యవేక్షణలో ఇవో ఆర్టీ వెంకటనారాయణ, ఎండివో దెందుకూరి సీతారామరాజు సారథ్యంలో ఈ అవార్డులను ఆ పంచాయితీల్లో ఎన్.నర్సాపురం గ్రామ పంచాయితీ జిల్లాలో పేదరికంలేని గ్రామంగా గుర్తించడంతో వీరికి అవార్డును సర్పంచ్ పల్లా నాగరత్నంకి అందజేయగా, పెదతీనార్లలో మంచి పరిపాలన అందించడం పట్ల వారికి జిల్లా స్థాయిలో మూడవ స్థానం దక్కింది. సర్పంచ్‌లతో పాటు కార్యదర్శులు సత్యనారాయణ, బాబూరావులను కలెక్టర్, డిపివో, జిల్లా కో-ఆర్డినేటర్ నాగమణిలు అభినందించారు. ఈ అవార్డు అందుకున్న సమయంలో ఎన్.నర్సాపురం సర్పంచ్ నాగరత్నం, భర్త చిన్నబ్బాయిలను కలెక్టర్ ప్రశంసించారు.

## టీడీపీ కార్యకర్త మృతి



నక్కపల్లి, ఏప్రిల్ 24, ప్రభాతవార్త

నక్కపల్లి పట్టణానికి చెందిన టీడీపీ సీనియర్ కార్యకర్త కొల్నాటి రామకృష్ణ మృతి పట్ల మండల పార్టీ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ మృతదేహంపై జెండా కప్పి ఘనంగా నివాళ్లు అర్పించారు. రామకృష్ణ మృతి పట్ల సంతాపం తెలియజేస్తూ కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం చెప్పారు. టీడీపీ ఎప్పుడు కుటుంబానికి అండగా ఉంటుందని వెంకటేష్ చెప్పారు. వెంకటేష్‌తో పాటు పార్టీ నాయకులు మీగడ సత్యనారాయణమూర్తి, కొప్పిశెట్టి వీరబాబు, అద్దూరి లోవరాజు, అల్లాడ రాము, అల్లాడ తాతారావు, సన్యాసిరావు, కర్రి వెంకట సత్యనారాయణ, నాగిరెడ్డి వెంకటరమణ, స్వీట్ స్టాల్ (డేంజర్) కుమారుడు ముద్దా నాగేశ్వరరావు, పట్టణానికి చెందిన అల్లాడ రమణబాబులతో పాటు బద్ధి నానాజీ, పలువురు కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## మన జగనన్న మళ్లీ సీఎం కావాలి... మద్దతివ్వండి

### వేంపాడు, గొడిచెర్లలో మా నమ్మకం నువ్వే జగన్



నక్కపల్లి, ఏప్రిల్ 24, ప్రభాతవార్త

మండలంలోని వేంపాడు, గొడిచెర్ల గ్రామాల్లో అందరూ ఆశీర్వదించండి మళ్లీ మన జగనన్న సీఎంగా చూద్దామంటూ ఇంటింటికి సచివాలయాలకు కన్వీనర్లు, గృహసారధులుగా ఎంపికైన వారు విస్తృతంగా ప్రచారాలు ఎమ్మెల్యే గొల్లబాబూరావు, రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ, డిసిఎంఎస్ మాజీ అధ్యక్షులు అయినంపూడి మణిరాజు పార్టీ అధ్యక్షులు పొడగట్ల పాపారావు, వైకాపా నాయకులు, శీరం నర్సింహమూర్తిల ఆధ్వర్యంలో మానమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. వేంపాడులో వైకాపా నాయకులు అయినంపూడి సురేష్‌రాజు, మొల్లి శ్రీను, ఏడిద సూర్యనారాయణ, పాము నాగేష్, దువ్వాడ నానాజీ, ఈశ్వరరావు, మతాలగురయ్య, పటాలు, కండేపల్లి నాగేష్, వార్డు వాలంటీర్లు ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ పథకాలు వివరిస్తూ పెద్ద ఎత్తున స్టిక్కర్లు అంటించి మొబైల్ ద్వారా మద్దతు తెలియజేస్తున్నారు. ఇదిలా ఉండగా గొడిచెర్లలో నల్లల రామకృష్ణ మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. గెడ్డం విజయ, నూకరత్నం, గెడ్డమూరి రమణలు పాల్గొన్నారు.

## లోకేష్ యాప్‌పై డ్వాక్రా సంఘాలకు శిక్షణ

### అన్ని లావాదేవీలు ఈ యాప్‌లో జరగాలి

నక్కపల్లి, ఏప్రిల్ 24, ప్రభాతవార్త



మొబైల్ బుక్ కీపింగ్ స్థానంలో స్వయం సహాయక సంఘాలకు గతంలో జరిగే ఆర్థిక లావాదేవీలు ఇక మీదట ఒకే గొడుగు క్రిందికి రావాలనే ఉద్దేశ్యంతో నూతనంగా లోకేష్ యాప్‌ను తీసుకురావడం జరిగిందని, దీన్ని పూర్తి స్థాయిలో ఉపయోగించుకోవాలని ఐబి ఎపిఎం చంద్రకళ ఏరియా కో-ఆర్డినేటర్ సత్యనారాయణలు సూచించారు. ఈ లోకేష్ యాప్ ఏ విధంగా ఉపయోగించుకోవాలనేది వైఎస్సార్ క్రాంతి పథకం ఆధ్వర్యంలో సోమవారం నక్కపల్లి ఎపిఎం కార్యాలయంలో ఉషాదేవి ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ శిక్షణా కార్యక్రమానికి 12 మండలాల నుంచి వివోఎలు హాజరయ్యారు. భవిష్యత్తులో పారదర్శిక కోసం జాతీయ గ్రామీణ జీవనోపాదుల పథకం (ఎన్ఆర్ఎల్ఎం) ద్వారా లావాదేవీలు ఒకే చోటకు చేర్చాలని సూచించారు. డ్వాక్రా మహిళలు తీసుకునే రుణాలన్నీ రికవరీ ఋణాలు వివరాలు, లావాదేవీలు, లోన్ పద్ధతులు, సభ్యుల కుటుంబ వివరాలు, ఆదాయ మార్గాలు, బాగా వెనుకబడిన వారి వివరాలు, నమోదుతో పాటు యాప్ ఉపయోగాలను వివరించారు. ఈ శిక్షణ మూడు రోజులపాటు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పి.రాజు తదితరులు ఉన్నారు.

## మండలానికి పేరు తీసుకొచ్చేందుకు భాగస్వాములుకండి :ఎంపీపీ ఏనుగుపల్లి



నక్కపల్లి, ఏప్రిల్ 24, ప్రభాతవార్త

నక్కపల్లి మండలానికి పరిపాలన విభాగంలో సర్పంచ్‌లు, ఎంపీటీసీలు భాగస్వామ్యంతో ఉత్తమమైన పేరు తీసుకురావాలని ఎంపీపీ ఏనుగుపల్లి రత్నం పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించే కార్యక్రమంలో భాగంగా సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎండివో దెందుకూరి సీతారామరాజు, ఇవో ఆర్టీ వెంకట నారాయణల ఆధ్వర్యంలో జాతీయ పంచాయితీరాజ్ దినోత్సవం నిర్వహించారు. ఈ మేరకు ఆమె మాట్లాడుతూ గ్రామీణ వ్యవస్థకు మూలస్తంభం పంచాయితీరాజ్ వ్యవస్థేనని, ఆ వ్యవస్థకు పెద్ద ప్రాముఖ్యత ఉందన్నారు. ఈ వ్యవస్థకు మన జిల్లాలో ఉపముఖ్యమంత్రి ఆశాఖకు మంత్రిగా ఉండడం గర్వకారణమని అన్నారు. మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా కలసికట్టుగా పనిచేద్దామని, అన్ని పంచాయితీలను అన్ని రంగాల్లో బలోపేతం చేద్దామని అన్నారు. జిల్లాలోనే నక్కపల్లి మండలానికి మంచి పేరు ఉందని, ఆ పేరును నిలబెట్టుకునేటట్టు పనిచేద్దామని అన్నారు. అనంతరం ఎండివో, ఇవోఆర్టీలు పలువురు సర్పంచ్‌లను ఘనంగా ప్రశంసాపత్రాలు ఇచ్చి సత్కరించారు. ఐటి విభాగపు జిల్లా కన్వీనర్ పోతంశెట్టి రాజేష్ సర్పంచ్ ఏనుగుపల్లి రత్నం, కార్యదర్శులు పివిపి రాజశేఖర్, మజ్జి శ్రీను, నర్సింగరావు, నర్సింహరాజు, సాయిలక్ష్మి, నర్సింగరాజులతో పాటు బాబూరావు పలువురు సర్పంచ్‌లు ఉన్నారు.

## టీడీపి ప్రభుత్వ హయాంలో భీమిలి నియోజకవర్గానికి ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ (ఐఐఎం)ను తీసుకొచ్చాం

### వైసిపి ప్రభుత్వం వాళ్లు ఒక్కటైనా తెచ్చారా -సెల్ఫీ ఛాలెంజ్‌తో భీమిలి నియోజకవర్గం టిడిపి ఇన్‌చార్జి కోరాడ

భీమునిపట్నం, ఏప్రిల్ 24, ప్రభాతవార్త




భీమిలి నియోజకవర్గం పరిధి ఆనందపురం మండలం గంభీరంలో నిర్మించిన అత్యున్నత విద్యా ప్రమాణాలు గల (ఐఐఎం) ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ లాంటి విద్యాసంస్థలను తీసుకొచ్చిన ఘనత తెలుగుదేశం పార్టీకి మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి దక్కుతుందని, ఇలాంటి విద్యాసంస్థలను వైసీపీ ప్రభుత్వం వచ్చిన ఈ నాలుగేళ్లలో ఒకటైన తీసుకు రాగలిగారా! ఉన్న విద్యాసంస్థలకు పేర్లు మార్చడం రంగులు మార్చడం తప్ప కొత్తగా ఒకటైన కట్టారా అని భీమిలి నియోజకవర్గ వైఎస్ఆర్‌సిపి ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావుని సెల్ఫీ ఛాలెంజ్‌తో భీమిలి నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ కోరాడ రాజబాబు ప్రశ్నించారు.



జాతీయ పంచాయితీరాజ్ దినోత్సవం సందర్భంగా ఉత్తమ పాలనలో భాగంగా నక్కపల్లి సర్పంచ్ నేతల జయరత్నకుమారిని ఎండివో దెందుకూరి సీతారామరాజు, ఇవో ఆర్టీ వెంకటనారాయణ, కార్యదర్శి పివిపి రాజశేఖర్‌ల ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించి ప్రశంశాపత్రాన్ని అందిస్తున్న ఎంపీపీ ఏనుగుపల్లి రత్నం, మండలపరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ, అదనపు ఉపాధ్యక్షులు వెలగా ఈశ్వరరావులు ఉన్న దృశ్యం. (నక్కపల్లి, ప్రభాతవార్త)

# జైలుకు షర్మిల



**హైదరాబాద్, ఏప్రిల్ 24,ప్రభాతవార్త:** పోలీసులపై దాడి కేసులో వైఎస్సార్‌టిపి అధ్యక్షురాలు వైఎస్ షర్మిలకు నాంపల్లి కోర్టు 14 రోజుల రిమాండ్ విధించింది. దీంతో పోలీసులు ఆమెను చంచల్‌గూడ జైలుకు తరలించారు. మే 8 వరకు ఆమె రిమాండ్‌లో ఉండనున్నారు. షర్మిలకు బెయిల్ ఇవ్వాలని కోరుతూ దాఖలైన పిటీషన్‌పై విచారణ మంగళవారం నాటికి వాయిదా పడింది. దీనిపై కౌంటర్ దాఖలు చేయాలని పోలీసులను ఆదేశించింది. విధి నిర్వాహణలో ఉన్న పోలీసులపై చేయిచేసుకున్నారనే ఆరోపణలతో వైఎస్సార్‌టిపి అధ్యక్షురాలు వైఎస్ షర్మిలను పోలీసులు అరెస్టు చేసి జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఎస్ఐ రవీంద్ర ఇచ్చిన ఫిర్యాదుతో షర్మిలపై 4 సెక్షన్ల కింద పోలీసులు కేసులు నమోదు చేశారు. ఐపిసి 332, 353, 509, 427 సెక్షన్ల కింద షర్మిలపై కేసులు నమోదుచేశారు. అనంతరం గాంధీ ఆస్పత్రిలో వైద్య పరీక్షలు నిర్వహించి షర్మిలను నాంపల్లి కోర్టులో హాజరుపరిచారు. పోలీసుల తరఫున న్యాయవాది వాదనలు వినిపిస్తూ..శాంతిభద్రతల పరిరక్షణ కోసం పోలీసులు 24 గంటలూ పనిచేస్తారని..అలాంటి వారిపై చేయి చేసుకోవడం వల్ల సమాజానికి తప్పుడు సందేశం వెళ్తుందని అన్నారు. షర్మిల తన కారు డ్రైవర్‌ను వేగంగా పోనివ్వాలని చెప్పారని, ఈ క్రమంలో ఓ పోలీసు కానిస్టేబుల్‌కు కాలికి గాయాలయ్యాయని కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. మరో మహిళా కానిస్టేబుల్‌తోపాటు ఎస్సైపైనా షర్మిల చేయి చేసుకున్నారని కోర్టుకు వివరించారు. షర్మిల తరపు న్యాయవాది కూడా వాదనలు వినిపించారు. ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా షర్మిలను అడ్డుకున్నారని అన్నారు. హైకోర్టు ఆదేశాలు జారీ చేసినప్పటికీ షర్మిలను పోలీసులు బయటికి అనుమతించడంలేదని, పోలీసులు ఇష్టారీతిన వ్యవహరిస్తున్నారని కోర్టుకు తెలిపారు. ఓ ఎస్సై తనను చేతితో తాకే ప్రయత్నం చేశారని షర్మిల కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. చాలా మంది పోలీసులు తనను అడ్డుకొని చేయి విరిచే ప్రయత్నం చేశారు.నన్ను కొట్టారు. ఈ క్రమంలో నేను వాళ్లను తోసేశాను అని కోర్టుకు తెలిపారు. ఇరుపక్షాల వాదనలు విన్న న్యాయస్థానం షర్మిలకు 14 రోజుల జ్యుడిషియల్ రిమాండ్‌ను విధించింది.

కాగా, సోమవారం సిట్ అధికారులకు మెమొరాండం ఇచ్చేందుకు లోటస్‌పాండ్‌లోని పార్టీ కార్యాలయం నుంచి షర్మిల బయలుదేరుతుండగా పోలీసులు అడ్డుకున్నారు. బయటకు వెళ్లేందుకు అనుమతి లేదని చెప్పగా వారిని లెక్క చేయకుండా కారులో వెళ్లిపోతున్నారు.దీంతో పోలీసులు కారుకు అడ్డుగా నిలపడంతో షర్మిల కాలినడకన బయలుదేరగా మహిళా పోలీసులు అడ్డుకున్నారు. దీంతో పోలీసుల తీరుకు నిరసనగా షర్మిల రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. తాను ఎలాంటి ధర్నాకు, నిరసనకు వెళ్లడం లేదని, మొమోరండం ఇచ్చి వస్తానని పోలీసులకు చెప్పినా వినిపించుకోలేదని మండిపడ్డారు. ఒకపార్టీ అధ్యక్షురాలి పట్ల పోలీసుల తీరు సరిగ్గా లేదని షర్మిల ఆగ్రహం వ్యక్తం చేశారు. తనను అడ్డుకునేందుకు పురుష కానిస్టేబుళ్లు ముందుకు రావడంతో మహిళా కానిస్టేబుళ్లు లేరా అంటూ అసహనం వ్యక్తం చేశారు. నడుచుకుంటూ వెళ్తున్న ఆమెను

## పోలీసులపై దాడికేసులో 14 రోజుల రిమాండ్

**రాత్రి పొద్దుపోయేవరకు నాంపల్లి కోర్టులో విచారణ, బెయిలు పిటిషన్‌పై విచారణ నేడు**

**సిట్‌ను కలిసేందుకు బయల్దేరిన షర్మిలను ఇంటివద్దే అడ్డుకున్న పోలీసులు**

**పని లేకపోతే గాడిదలు కాస్కోండన్న షర్మిల..అదే చేస్తున్నామంటూ పోలీసుల కౌంటర్**

**రోడ్డుపైనే బైఠాయింపు ..అడ్డుకున్న ఎస్ఐపై చేయి చేసుకున్న షర్మిల**

**అరెస్ట్ ..ఉద్రిక్తత..పరామర్శకు వచ్చిన తల్లి విజయమ్మ**

మహిళా పోలీసులు అడ్డుకోవడంతో వారిని తోసేసే ప్రయత్నం చేశారు. అంతేకాక కారులోకి ఎక్కేందుకు ప్రయత్నిస్తుండగా ఎసై రవీందర్‌తోపాటు అక్కడే ఉన్న కానిస్టేబుల్‌పై చేయి చేసుకున్నారు. ఆపై ఆమె అక్కడే నిరసనకు దిగింది. ఈ సందర్భంగానే 'పోలీసులకు ఏం పనిలేదా..పని లేకపోతే వెళ్లి గాడిదలు కాసుకోండి'.. అని కౌంటర్ చేశారు. దీనికి బదులుగా పోలీసులు 'మేము అదే పనే చేస్తున్నాం'అని సమాధానం ఇచ్చారు. కాసేపటి తరువాత షర్మిలను పోలీసులు అరెస్టు చేశారు.విధి నిర్వాహణలో ఉన్న పోలీసులపై చేయిచేసుకున్నారనే ఆరోపణలపై అరెస్టు చేసి జూబ్లీహిల్స్ పోలీసులకు తరలించారు.దీంతో విషయం తెలిసిన వైఎస్ విజయమ్మ..కూతురు షర్మిలను పరామర్శించేందుకు జూబ్లీహిల్స్ పోలీస్‌స్టేషన్ వచ్చారు. విజయమ్మను పోలీసులు అడ్డుకోవడంతో విజయమ్మ అసహనం వ్యక్తం చేశారు. పోలీసులతో వాగ్వాదానికి దిగారు. ఈ క్రమంలో ఓ మహిళా కానిస్టేబుల్‌పై విజయమ్మ చేయి చేసుకున్నారు. ఈ వ్యవహారంపై కేసు నమోదు విషయంలో పోలీసులు ఎలాంటి స్పష్టత ఇవ్వలేదు. అరెస్టయిన షర్మిలను ఆమె భర్త బ్రదర్ అనిల్‌కుమార్ పోలీస్ స్టేషన్‌లో పరామర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. విజయమ్మను అనుమతించకుండా అడ్డుకున్న పోలీసులు బ్రదర్ అనిల్‌ను మాత్రం షర్మిలను కలిసేందుకు అనుమతించారు.

**నేను కొట్టలేదు: విజయమ్మ**

పోలీసులపై కోపం ..కొట్టాలనే ఉద్దేశం తమకు లేదని వైఎస్ విజయమ్మ స్పష్టం చేశారు."పోలీసులు మీద మీద పడుతుంటే ఆవేశం రాదా..నేను కొట్టాలనుకుంటే కొట్టగలను..నేను కొట్టలేదు" అని అన్నారు. నియంత, అసమర్థ పాలనను ప్రశ్నిస్తున్నారు..ప్రశ్నించే గొంతును నొక్కేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ తప్పులను ప్రశ్నించినందుకు కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. తమ పార్టీ తరఫున ఏ కార్యక్రమం నిర్వహిస్తున్నా పోలీసులు షర్మిలను అడ్డుకుంటున్నారని ఇది పద్ధతికాదంటూ అసహనం వ్యక్తం చేశారు. ఈరోజు కూడా ఆమెను అడ్డుకున్నందుకు షర్మిల ఆవేశంలో ఇలా చేసి ఉండవచ్చునని పేర్కొన్నారు. షర్మిలను కలుసుకునేందుకు పోలీసు స్టేషన్ వద్దకు వెళ్లిన తనపై కూడా పోలీసులు దురుసుగా ప్రవర్తించారని ఆమె ఆరోపించారు.

**సెల్ఫ్ డిఫెన్స్ నా బాధ్యత : షర్మిల**

సిట్ కార్యాలయానికి తాను ఒక్కదాన్నే వెళ్లాలని అనుకున్నానని వైఎస్సార్‌టిపి అధినేత్రి వైఎస్ షర్మిల వెల్లడించారు. "టిఎస్‌పిఎస్‌సి దర్యాప్తు అధికారికి వినతిపత్రం ఇవ్వడం తన బాధ్యతగా భావించి సిట్ ఆఫీసుకు బయలు దేరాను. అందుకు ఎవరి అనుమతి అక్కర్లేదు. నేను ధర్నాకు పోలేదు ముట్టడికి పిలుపు ఇవ్వలేదు. నన్ను బయటి పోనివ్వకుండా పోలీసులు ఎందుకు అడ్డుకుంటారు ? నేను ఏమైనా నేరస్తురాలినా? హంతకురాలినా? నాకు వ్యక్తిగత స్వేచ్ఛలేదా? నా ఇంటి చుట్టూ వందలాది మంది పోలీసులతో పహారా ఎందుకు? పోలీసులు నాపై దురుసు ప్రవర్తనకు దిగారు. నా దారిన నేను వెళ్తుంటే అడ్డుపడ్డారు. నన్ను అడ్డుకొనే ప్రయత్నం చేశారు. నా మీద పడితే నేను భరించాలా? నా రక్షణ కోసం సెల్ఫ్ డిఫెన్స్ చేసుకోవడం నా బాధ్యత..ఒక మహిళను పురుష పోలీసులు ఎలా అడ్డుకుంటారు?"అని ప్రశ్నించారు.

**ముగ్గురిపై కేసు నమోదు ..**

షర్మిల వెళ్తుండగా ఎస్ఐతోపాటు పలువురు కానిస్టేబుళ్లు కారు ముందుకు నిల్చొని అడ్డుకున్నారు. ఈ సందర్భంలో కానిస్టేబుల్ కాలికి గాయమైంది. అలాగే పోలీసు అధికారిపై చేయిచేసుకోవడంతో పోలీసులు ముగ్గురిపై కేసు నమోదు చేశారు. ఏ1గా వైఎస్ షర్మిల, ఏ2గా కారు డ్రైవర్ బాలు, ఏ3గా మరో డ్రైవర్ జాకబ్‌లపై కేసు నమోదు చేశారు. షర్మిల కారు డ్రైవర్ బాలును అరెస్ట్ చేయగా మరో డ్రైవర్ జాకబ్ పారారీలో ఉన్నట్లు తెలిపారు.

## మత విద్వేషాలను రెచ్చగొడుతోన్న అమిత్‌షా

**ముస్లిం రిజర్వేషన్‌ను రద్దు చేస్తామనడం దారుణం**

**సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు**

**హైదరాబాద్, ఏప్రిల్ 24, ప్రభాతవార్త:** కేంద్ర హోం మంత్రి అమిత్‌షా ముఠా నాయకుడిలా వ్యవహరిస్తున్నారు.. తప్ప కేంద్ర మంత్రిగా వ్యవ హరించడం లేదని సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు విమ ర్శించారు. ముస్లిం లకు ఇస్తున్న రిజర్వేషన్లను రద్దు చేస్తామని మత విద్వే షాలను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నా రని మండి పడ్డారు. హైదరా బాద్‌లోని సీపీఐ రాష్ట్ర కార్యాలయమైన ము గ్ధూమ్ భవన్‌లో సీపీఐ జాతీయ కార్యదర్శి అజీజ్ పాషా, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పశ్యపద్మతో కలిసి సోమవారం మీడియాతో మాట్లాడారు. కేంద్ర మంత్రి అమిత్ షా ముస్లిం రిజర్వేషన్లను రద్దు చేస్తామని మాట్లాడటం అంటే మత విద్వేషాలను రెచ్చగొట్టడమే అన్నారు. ముస్లింలకు ఇస్తున్న రిజర్వేషన్లను రద్దు చేసి వాటిని కొత్త హిందువులకు పెంచుతామని చెప్పారని గుర్తు చేశారు. హిందువులకు రిజర్వేషన్లను పెంచాలని బీజేపీ భావిస్తే రాజ్యాంగ సవరణ చేయాలని.. వారు అధికారంలో ఉన్నారు కాబట్టి హిందువులపై ప్రేమ ఉంటే.. రాజ్యాంగ సవరణ చేయాలని సాంబశివరావు డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ముస్లింలకు మతం ఆధారంగా కాకుండా అందులోని పేద కులాల్లో ఉనన వారికే సామాజిక, ఆర్థిక వెలుసుబాటుతనం ఆధారంగా రిజర్వేషన్లను కల్పించారనే విషయాన్ని అమిత్ షా పక్కదోవ పట్టిస్తున్నారని మండిపడ్డారు. బండి సంజయ్ వ్యవహారం, ముస్లిం రిజర్వేషన్ రద్దు చేస్తామని చెప్పేందుకే అమిత్ షా తెలంగాఖు వచ్చిపోయినట్టు ఉందని కూనంనేని విమర్శించారు. హిందువుల్లో పేదలపై ప్రేమ ఉంటే రిజర్వేషన్‌పై ఉన్న 50 శాతం పరిమితిని ఎందుకు పెంచడం లేదని ప్రశ్నించారు. ఎస్‌టీ రిజర్వేషన్స్‌ను 6 శాతం నుంచి 10 శాతానికి పెంచుతూ తెలంగాణ శాసనసభ పంపిన తీర్మానాన్ని ఏళ్ల తరబడి కేంద్ర ప్రభుత్వం ఎందుకు నాన్చుతోందని కూనంనేని సాంబశివరావు ప్రశ్నించారు. త్వరలో తెలంగాణలో ఎన్నికలు రానున్న నేపథ్యంలో హిందూ, ముస్లిం పేరుతో ఓట్లలో చీలిక తీసుకువచ్చే విధంగా అమిత్ షా మాట్లాడారని ఆయన విమర్శించారు. శివాజీ సైన్యంలో ఎంత మంది ముస్లింలు ఉన్నారో బీజేపీ నేతలు తెలుసుకోవాలన్నారు. ఎంఐఎంతో కేసీఆర్ కంటే బీజేపీకి ఎక్కువ సంబంధం ఉందని కూనంనేని సాంబశివరావు చెప్పారు. ఏ రాష్ట్రంలో ఎన్నికలు జరిగినా బీజేపీ, ఎంఐఎం పరస్పర అవగాహనతో పోటీ చేస్తాయన్నారు. రాజకీయ ప్రయోజనాల కోసం ఎంఐఎంను కూడా వాడుకుంటుందని విమర్శించారు. అందరిపైనా కేసులు నమోదవు తున్నప్పటికీ తన స్నేహపార్టీలైన ఎంఐఎంపైన కేసులు ఉండవని కూనంనేని తెలిపారు. విద్యుత్ శాఖలో సమ్మె చేస్తున్న ఆర్టిజన్ల సమస్యను పరిష్కరించాలన్నారు. రూ. లక్ష రుణాలను రైతుల్లో కొందరికే మాఫీ చేశారని మరికొందరికీ రూ. 50వేల వరకు చేశారని గుర్తు చేశారు. వెంటనే రూ. లక్ష రుణాలను పూర్తి చేయాలని.. పోడుభూముల సమస్యను తక్షణమే పరిష్కరించాలని కూనంనేని సాంబశివరావు డిమాండ్ చేశారు.

## విద్యుత్ సమ్మెలో పాల్గొంటే కఠినచర్యలు

**ఆర్టిజన్లను హెచ్చరించిన ట్రాన్స్‌కో, జెన్‌కో సిఎండి ప్రభాకర్‌రావు**

**హైదరాబాద్, ఏప్రిల్ 24, ప్రభాతవార్త:** తెలంగాణ విద్యుత్ సంస్థల్లో పనిచేస్తున్న ఆర్టిజన్లు నిబంధనలకు విరుద్ధంగా పాల్గొంటే వారిపై కఠిన చర్యలు తీసుకో వడం తప్పదని ట్రాన్స్‌కో, జెన్‌కో సిఎండి డి ప్రభాకర్‌రావు హెచ్చరించారు. విద్యుత్ సంస్థల్లో సమ్మె చేయడంపై నిషేధం అమల్లో ఉందని స్పష్టం చేశారు. ఈ మేరకు సోమవారం ఒక ప్రకటనలో ఈ నెల 15వ తేదీన విద్యుత్ సంస్థల్లో పనిచేస్తున్న అన్ని తరగతుల ఉద్యోగ, కార్మిక సంఘాలతో వేతన సవరణ ఒప్పందం చేసుకోవడం జరిగిందన్నారు. ఈ క్రమంలో విద్యుత్ సంస్థల్లో పనిచేసే ఆర్టిజన్లకు కూడా కార్మిక సంఘాల అభ్యర్థనల మేరకు సహేతకమైన వేతన సవరణ ఇవ్వడం జరిగిందని వెల్లడించారు. అయినప్పటికీ కొందరు ఆర్టిజన్లు, పలు కార్మిక సంఘాలు ఆమోదం తెలిపిన వేతన సవరణ సరిపోదన్న సాకుతో ఈ నెల 25వ తేదీ నుండి సమ్మెకు పిలుపు ఇచ్చినట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. అయితే విద్యుత్ సంస్థల్లో అత్యవసర సర్వీసుల చట్టం, ఎస్మా అమల్లో ఉన్నందున కొందరు ఆర్టిజన్లు ఇచ్చిన సమ్మె పిలుపు పూర్తిగా చట్ట విరుద్ధమని స్పష్టం చేశారు. అంతేకాకుండా ఆర్టిజన్ల సర్వీసు నిబంధన 34 (20) ప్రకారం ఈ సమ్మె వ్యవహారాన్ని దుష్ప్రవర్తన కింద పరిగణించబడుతుందని తేల్చిచెప్పారు. చాలీచాలని జీతాలతో కాంట్రాక్టర్ల ద్వారా విద్యుత్ సంస్థల్లో పొరుగు సేవలు అందించే కార్మికులుగా ఉన్న వేలాది మందిని ఆర్టిజన్లుగా గుర్తించి వారికి పే స్కేలు అమలు చేస్తున్నామని తెలిపారు. నింధనలు ఉల్లంఘించి సమ్మెలో పాల్గొంటే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అదేవిధంగా దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ (టిఎస్ ఎస్పీడీసీఎల్) సిఎండి జి రఘుమారెడ్డి మాట్లాడుతూ విద్యుత్ సమ్మెలో ఆర్టిజన్లు ఎవరూ పాల్గొనవద్దని విజ్ఞప్తి చేశారు.

## జెసి ప్రభాకర్‌రెడ్డి గృహ నిర్బంధం

≫ ఆయన ఇంటిలోకి తరలించాల్సిందిగా ఆదేశించారు. దీంతో సీఐ రామకృష్ణ, ఎస్సై ధరణిబాబులు ప్రత్యేక పోలీసులతో జేసీ ప్రభాకర్‌రెడ్డిని తరలించే ప్రయత్నం చేశారు. అయినా పట్టువదలని పోలీసులు ఆయన్ను ఎత్తుకెళ్లి స్వగృహంలో గృహనిర్బంధం చేశారు. పెద్దపప్పూరు తెదేపా నాయకులను, పట్టణంలోని తెదేపా నాయకులను పోలీసులు ముందస్తు అరెస్టులు చేయడంతో జేసీ తరలింపును అడ్డుకునే వారే కరవయ్యారు. ఈ సందర్భంగా డీఎస్పీ చైతన్య మీడియాతో మాట్లాడుతూ అక్రమ ఇసుక తరలింపును అడ్డుకోమని హైకోర్టు ఉత్తర్వులున్న మాట వాస్తవమే అయినప్పటికీ ఇలా చట్టాన్ని ఎవరికి ఇష్టమొచ్చినట్లు వారు చేతుల్లోకి తీసుకోమని ఏ కోర్టు చెప్పలేదని వ్యాఖ్యానించారు. తాము అక్రమ ఇసుక రవాణాపై ఎలాంటి కఠిన చర్యలు తీసుకుంటున్నామో తాడిపత్రి సబ్ డివిజన్‌లో నమోదైన కేసులే నిదర్శమని ఆయన అన్నారు. చట్టాన్ని చేతుల్లోకి తీసుకొని శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా హెచ్చరికలు జారీ చేస్తే కఠిన చర్యలు తప్పవని డీఎస్పీ హెచ్చరించారు.

75లో నేనొక్కడినే గెలిచా..! -జేసీ ప్రభాకర్‌రెడ్డి

రాష్ట్రంలోని 75 మున్సిపాలిటీల్లో నేనొక్కడినే గెలిచాను. నా విధులు నన్ను నిర్వర్తించనీయండి. మీరంతా చదువుకొని విధుల్లోకి వచ్చారు. అది దేవుడిచ్చిన వరం మీకు. ఈ పురపాలకాన్ని రక్షించండి. శాంతి భద్రతల పేరుతో పోలీసులు ఇలా వ్యవహరించడం సరికాదు. మున్సిపాలిటీ కార్యాలయంలోకి వెళ్లకుండా గృహనిర్బంధం చేయడం సమంజసం కాదు. మున్సిపాలిటీల ప్రస్తుతమున్న వాహనాలన్నీ నేనిచ్చినవే. నేను వేతనం కూడా తీసుకోకుండా పనిచేస్తున్నాను. రాష్ట్రపతి నుంచి అవార్డు అందుకున్నాను. 14 టైర్లు ఎత్తుకెళ్లి పోతే ప్రశ్నిస్తే లా అండ్ ఆర్డర్ అంటారా..? పోలీసులు ఎందుకు అక్రమాలు ఆపడం లేదు.

## వైఎస్సార్సీ బీమా సాయం రాకుండా చేశారంటూ మృతదేహంతో మండల పరిషత్ కార్యాలయం ముట్టడి!

**- న్యాయం చేయాలంటే కుటుంబ సభ్యులు, బంధువులు, ఆటోడ్రైవర్ల డిమాండ్ - సచివాలయాలు, వాలంటీర్లు ఉండీ మాకు అన్యాయం చేశారని ఆగ్రహం**

**ఉరవకొండ, ఏప్రిల్ 24 ప్రభాతవార్త** సచివాలయ అధికారులు, వాలంటీర్ నిర్లక్ష్యం కారణంగా మృతునికి వైఎస్సార్ బీమా సాయం దక్కకుండా పోయిందని కుటుంబ పెద్దదిక్కును కోల్పోయిన రెక్కాడితేగాని డొక్కాడని పేద కుటుంబం ఇక ఎలా బతకాలని న్యాయం చేయాలంటూ ఆదివారం కొట్టాలపల్లి గ్రామంవద్ద జరిగిన రోడ్డు ప్రమాదంతో మృతి చెందిన ఆటో డ్రైవర్ బోయ తిమ్మప్ప మృతదేహంతో అతని కుటుంబ సభ్యులు, బంధువులు, తోటి ఆటో డ్రైవర్లు సోమవారం ఉదయం మండల పరిషత్ కార్యాలయాన్ని ముట్టడించారు. ప్రభుత్వాసుపత్రిలో మృతదేహానికి పోస్టుమార్టం అనంతరం వైకుంఠ రథంలో మృతదేహాన్ని మండల పరిషత్ కార్యాలయంవద్దకు తీసుకొచ్చి ఆందోళన నిర్వహించారు. కేవలం పట్టణంలోని 5వ సచివాలయం అధికారులు, వాలంటీర్ నిర్లక్ష్యం కారణంగా వైఎస్సార్ బీమా మ్యాపింగ్ జరుగక నేడు మృతుని కుటుంబం ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోందని బీమా సాయం వర్తింప జేయాలని డిమాండ్ చేస్తూ అక్కడే బైఠాయించారు. పలువురు మండల కార్యాలయంలోకి దూసుకెళ్లి ఎంపీడీఓ బయటకు రావాలని పట్టుబట్టారు. అయినా ఎలాంటి స్పందన లేకపోవడంతో మృతదేహాన్ని కార్యాయం ముందు ప్రధాన రోడ్డుకు అడ్డంగా పెట్టి ఆందోళనకు పూనుకోగా సీఐ వి.హరినాథ్ సిబ్బందితో అక్కడికి చేరుకొని వారిని అడ్డుకున్నారు. దీంతో మృతదేహాన్ని మండల పరిషత్ కార్యాలయానికి తీసుకొచ్చి ఆందోళన కొనసాగించారు. ఈ సందర భంగా పలువురు మాట్లాడుతూ మృతుడు బోయ తిమ్మప్పకు ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారని వారు చిన్నవారని ప్రధాన పోషకుడు రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా కుటుంబానికి ఎలాంటి ఆసరా లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈక్రమంలోనే ఎంపీడీఓ పి.చంద్రమౌళి స్థానిక ప్రజాప్రతినిధులు ఆందోళనకారులతో చర్చించడానికి బయటకు రాగా కార్యాలయంవద్ద వారిని చుట్టుముట్టి న్యాయం చేసేంతవరకు కదిలేదిలేదని భీష్మించారు. దీంతో వైసీపీ యువనేత వై.ప్రణయ్‌రెడ్డి ద్వారా 10వేల రూపాయలను మండల వైస్ ఎంపీపీ యం.నరసింహులు, ఉప సర్పంచ్ జి.వన్నప్ప, మరో 10వేల రూపాయలను రేణిమాకులపల్లి సర్పంచ్ బోయ రామాంజినేయులు, వ్యాసాపురం వైసీపీ నాయకులు బోయ ఉలిగప్పలు అంత్యక్రియల నిమిత్తం ఆర్థిక సాయం మృతుని కుటుంబీకులకు ఎంపీడీఓ ద్వారా అందజేశారు. ఉన్నతాధికారులతో మాట్లాడి తప్పక మృతునికి కుటుంబానికి సాయం అందేలా చూస్తామని భరోసా ఇవ్వడంతో ఆందోళన విరమించి మృతదేహాన్ని అంత్యక్రియల నిమిత్తం తరలించారు. ఇదిలా వుండగా వైఎస్సార్ బీమా మ్యాపింగ్ గత 2022 జూన్‌లో నెలరోజులపాటు కొనసాగిందని ఆ సమయంలో రాజకీయ కారణాలతో సదరు క్లస్టర్ వాలంటీర్ మేకల శివను తొలగించిన క్రమంలో మ్యాపింగ్ పూర్తికాలేదని అధికారుల ద్వారా తెలిసింది.

## బహుజన భరోసా సభకు తరలిరండి

**● బిఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్.ఎస్.ప్రవీణ్‌కుమార్**

**హైదరాబాద్ (నాంపల్లి), ఏప్రిల్ 24, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత గత 9 ఏళ్లుగా రాష్ట్ర ప్రజలు ఎన్నో సమస్యలతో సతమతమవుతూ చితికిపోతున్నారని, ముఖ్యంగా రైతులు, విద్యార్థులు, ఉద్యోగులు, మహిళలుసహా రాష్ట్ర ప్రజలందరికీ భరోసానివ్వడానికి మే 7న సరూర్‌నగర్ స్టేడియంలో పెద్దయెత్తున బిఎస్పీ నిర్వహించనున్న తెలంగాణ భరోసా సభకు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల నుండి వేలాదిగా ప్రజలు తరలిరావాలని రాష్ట్ర బిఎస్పీ అధ్యక్షుడు ఆర్.ఎస్.ప్రవీణ్‌కుమార్ సోమవారం లకిడీకాపూల్‌లోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పిలుపునిచ్చారు. ఈ సభకు ముఖ్యఅతిథిగా బిఎస్పీ జాతీయ అధ్యక్షురాలు, ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్య మంత్రి మాయావతి హాజరవుతారని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ప్రవీణ్‌కుమార్ తెలంగాణ భరోసా సభకు సంబంధించిన కరపత్రం, వాల్‌పోస్టర్‌లను విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్ర హోంమంత్రి అమిత్‌షా రిజర్వేషన్లపై అవగాహన లేకుండా మైనార్టీల రిజ ర్వేషన్లు రద్దు చేయాలనడం సబబుకాదని, ఆ ప్రకటనను బిఎస్పీ ఖండిస్తున్నదని, కేంద్రమంత్రి అమిత్‌షా తన వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. తెలంగాణలోని 23వేల ఆర్టిజన్ విద్యుత్ ఉద్యోగులపై రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర బల ప్రయోగం చేయిస్తూ 3రోజులుగా పోలీసులచేత అరెస్టులు చేయిస్తూ భయాందోళనలకు గురిచేస్తున్న దని ఆవేదన వ్యక్తం చేశారు. ఒప్పంద కార్మికులను ఆర్టిజన్ కార్మికులుగా మార్చి వదిలేశారని వారికి కనీస వేతనం, ఉద్యోగ భద్రత లేకుండా పోయిందని, వారు అనేక పనులు చేస్తున్నా బానిసలుగా చూస్తుండడం బాధాకరమన్నారు. ఆర్టిజన్ కార్మికులు తమ సమస్యల పరిష్కారం కోసం చేసే సమ్మెకు పూర్తి మద్దతు ఉంటుందని భరోసానిచ్చారు.

## మొరాయించిన ఆర్టీసీ బస్సు

ముంచంగిపుట్టు, ఏప్రిల్ 24, ప్రభాతవార్త

మధురవాడ నుంచి జోలాపుట్టు వెళ్లే నైట్ హాల్ట్ ఆర్టీసీ బస్సు ఆదివారం రాత్రి మొరాయించి ముంచంగిపుట్టు మండల కేంద్రంలో నిలిచి పోయింది. దీంతో బస్సులో ప్రయాణించే 30 మంది ప్రయాణీకులు అవస్థలకు గురయ్యారు. మధురవాడ ఆర్టీసీ డిపోకు బయలుదేరుతుంది. ఈ నైట్ హాల్ట్ బస్సును నమ్ముకొని ముఖ్యంగా ముంచంగిపుట్టు, పెదబయలు మండలాల ప్రయాణీకులను ప్రయా ణాలు చేస్తూ ఉంటారు. ఆదివారం ఈ ఆర్టీసీ బస్సు జోలాపుట్టు వెళ్తుండగా, సాంకేతిక సమస్య నెల కొనడంతో ఆర్టీసీ డ్రైవర్ బస్సును మండల కేంద్రంలో నిలిపి వేశాడు. దీంతో పలు గ్రామాలకు చెందిన ప్రయాణీకులు రాత్రి పూట పడిగాపులు పడి, చుట్టాలు, బంధువుల ఇంటికి వెళ్లాల్సి వచ్చింది. సరైన కండిషన్‌లో లేని బస్సు గిరిజన ప్రాంతంలో నడపడం వల్ల పలుమార్లు మార్గం మధ్యలోనే నిలిచిపోతూ ఉండడంతో అవస్థలు పడుతున్నామని, జోలాపుట్టు నైట్ హాల్ట్ బస్సు ఈ వారం వ్యవధిలో నాలుగుసార్లు మార్గ మధ్యలో నిలిచిపోయిందని, మధురవాడ ఆర్టీసీ అధికారులు పూర్తిగా కండిషన్‌లో ఉండే బస్సును జోలాపుట్టు నైట్ హాల్ట్ బస్సుగా నడపాలని ప్రయాణీకులు కోరుతున్నారు. బస్సు మరమ్మత్తులతో రాత్రి నుంచి ఉదయం వరకు బస్సు డ్రైవర్ కండక్టర్ ఇబ్బందులు పడుతూ నిరీక్షించాల్సిన పరిస్థితి నెలకొంది. సోమవారం ఉదయం మధురవాడ నుంచి టెక్నికల్ వచ్చి మరమ్మత్తులు చేయడంతో బస్సు మధురవాడ బయలుదేరింది.

## శిల్పారామంలో జానపద నృత్యప్రదర్శన



పీఎం పాలెం, ఏప్రిల్ 24, ప్రభాతవార్త

శిల్పారామం, విశాఖపట్నం నందు వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా ఆదివారం సాయంత్రం శ్రీ సిద్ధేంద్ర యోగి నాట్యాలయం, విశాఖపట్నం వారిచే శాస్త్రీయ, జాన పద నృత్యాలు ప్రదర్శించారని పరిపాలన అధికారి, టి.విశ్వనాథ్‌రెడ్డి తెలిపారు.

## నేడు పెద్దిపాలెం తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం

ఆనందపురం, ఏప్రిల్ 24 ప్రభాతవార్త

ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జోన్-3 పోలాకి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు కొత్త ఎలక్ట్రికల్ విద్యుత్ లైన్లు పనులు మంగళవారం నిర్వహించబడుతుందని అందువల్ల అనందపురం మండలంలో పెద్దిపాలెం, బీపీ కల్లాలు, చందక, గొట్టిపల్లి, కుసులవాడ, ఈ పంచాయితీలకు, అన్ని గృహ వాణిజ్య పారిశ్రామిక వినియోగదారులకు ఉదయం 9గం.ల నుండి మధ్యాహ్నం 1గంట వరకు విద్యుత్ అంతరాయం కలుగుతుందని, ప్రజలందరూ సహకరించవలసిందిగా ఆనందపురం ఏఈ సురేష్ కుమార్ తెలిపారు.

## పర్యాటక పనులు వేగవంతంగా పూర్తి చేయండి : ఐటిడిఎ పిఓ వి.అభిషేక్



పాడేరు ఏప్రిల్ 24, ప్రభాతవార్త

పద్మాపురం ట్రీ హౌస్‌లు, హెచ్‌ఎన్‌టిసి ఫారమ్ హౌస్ కాటేజీలు, చాపగెడ్డగార్డెన్ పనులు వేగంగా పూర్తి చేయాలని ఐటిడిఎ పి.వో. వి.అభిషేక్ అదేశించారు. సోమవారం ఐటిడిఎ కార్యాలయం నుండి సంబందిత అధికారులుతో జూమ్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన వివిధ సూచనలను చేశారు. మే1వ తేదీ నాటికి సాధ్య మైనన్ని పనులు పూర్తి చేసి పర్యాటకులకు అన్నీ సౌకార్యాలతో అందుబాటులోకి తేవాలని ఆదేశాలు జారీ చేశారు.

## గిరిజన రైతులకు డి-పట్టాలు పంపిణీకి తగిన చర్యలు చేపట్టండి

**10 మంది ఎంపిడి ఓలకు షోకాజ్ నోటీసులు జారీ : జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశం**



పాడేరు, ఏప్రిల్ 24,ప్రభాతవార్త

గిరిజన రైతులకు డి.ఫారం పట్టాలు పంపిణీ చేయ డానికి తగిన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారు. సోమవారం ఉదయం కలెక్టర్ కార్యాలయం నుండి 22 మండలాల రెవెన్యూ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. భూముల రీ సర్వే, పివిటిజి ఓటర్ల నమోదు, గిరిజన సమస్యల పరిష్కారంపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రీ సర్వే ప్రక్రియ సకాలంలో పూర్తి చేయాలని స్పష్టం చేసారు. 250 గ్రామాలలో ఇంకా వెక్టరైజేషన్ చేయవలసి ఉందన్నారు. అడ్డతీగల, రంపచోడవరం, మారేడిమిల్లి, పాడేరు, పెదబయలు, ముంచంగిపుట్టు, అరకువ్యాలీ మండలాల్లో వెక్టరై జేషన్ పనులు వేగం పెంచాలన్నారు. మ్యూటేషన్లు చేయడంలో జాప్యం చేయకూడదని అన్నారు. పివి టిజి ఓటర్ల నమోదు పక్కాగా నిర్వహించాలని సూచించారు. ఫారం 6,ఫారం 7 సేకరణ వేగంగా పూర్తి చేయాలని చెప్పారు. మే 15వ తేదీలోగా బిఎల్ఓలతో సమావేశాలు నిర్వహించాలని తహశీల్దారులకు సూచించారు. బి.ఎల్.ఓలకు పోలింగ్ కేంద్రాలపై పూర్తి అవగాహన ఉండాలని అన్నారు. బిఎస్ఎన్ఎల్, జియో సెల్‌టవర్ల నిర్మాణా లకు అవసరమైన భూములను త్వరితగతిన సేకరించాలని ఆదేశించారు.

**ఉపాధి హామీలో ప్రత్యామ్నాయ పంటలకు ప్రణాళికలు**

గంజాయి సాగు నిర్మూలనలో భాగంగా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో ప్రత్యామ్నాయ పంటలు వేయడానికి ప్రణాళికలు తయారు చేయాలని అధికారులకు సూచించారు. గిరిజన రైతులు మంచి దిగుబడులు సాధించి విధంగా లాభదాయకమైన పంటలను వేయడానికి ప్రోత్సహించాలన్నారు. జాబ్ కార్డుదారులందరికి ఉపాధి పనులు కల్పించాలని ఆదేశించారు. జిల్లాలో ప్రతి నెలా జాబ్ కార్డుదారులకు 30లక్షల పని దినాలు కల్పించాలని లక్ష్యాలను నిర్దేశిస్తూ ఎంపిడిఓలు సచివాలయాలను తనిఖీ చేయాలని సూచించారు. ప్రభుత్వ నుండి జీతాలు తీసుకుంటూ సక్రమంగా పనిచేయకపోతే సచివాలయం సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

**10 మంది ఎంపిడిఓలకు షోకాజ్ నోటీసులు జారీ**

ఉపాధి పనులు సక్రమంగా చేయని వి.ఆర్ పురం, మారేడిమిల్లి, రంపచోడవరం, కూనవరం, వై.రామవరం, గంగవరం, పాడేరు, ముంచంగిపుట్టు, డుంబ్రిగుడ, జి.మాడుగుల, దేవీపట్నం ఎంపిడి ఓలకు షోకాజ్ నోటీసులు జారీ చేస్తామన్నారు. సక్రమంగా విధులు నిర్వహించని సచివాలయం వెల్ఫేర్ అసిస్టెంట్ల ఎస్ఆర్‌లు కలెక్టరేట్‌కు పంపించాలని ఎంపిడిఓలను ఆదేశించారు. ఈ సమావేశాలలో జాయింట్ కలెక్టర్ జె.శివ శ్రీనివాసు, పాడేరు ఐటిడిఏ పిఓ, వి.అభిషేక్, రంపచోడవరం పిఓ, సూరజ్ గనోరే, అసిస్టెంట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాత్సవ, డి.ఆర్.ఓ.పి. అంబేద్కర్, సర్వే సహాయ సంచాలకులు వై.మోహనరావు, డ్వామా పిడి రమేష్ రామన్, డి.ఎల్.పి.ఓ, పి.ఎస్.కుమార్ జిల్లా వ్యవసాయాధికారి ఎస్.బి.ఎస్. నంద్, జిల్లా ఉద్యాన వన అధికారి రమేష్ కుమార్ రావు, 22 మండలాల తహశీల్దారులు, ఎంపిడి ఓలు, రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కొట్లాట కేసుపై డి.ఎస్.పి విచారణ



నక్కపల్లి, ఏప్రిల్ 24, ప్రభాతవార్త

ఇరు వర్గాలు ఒకదారి విషయమై జరిగిన కొట్లాటపై నమోదైన కేసు మేరకు నర్సీపట్నం డిఎస్పి ప్రవీణ్ కుమార్ సోమవారం విచారణ నిర్వహించారు. ఎస్సై ప్రసాదు స్థానిక విలేకరులకు కేసు విషయమై వివరాలు తెలిపారు. 22న ఎస్.రాయవరం మండలం లింగరాజు పాలెంలో ఇంటి దారి విషయమై బి.ప్రభావతి, అన్నదేవరపు వీరన్నల మధ్య చోటు చేసుకున్న గొడవపై ఎస్సీ ఎస్టీ మరో కేసు నమోదు చేశామని తెలిపారు. ఇదిలా ఉండగా ఈ కేసుల విషయమే నర్సీపట్నం డిఎస్పి ప్రవీణ్ కుమార్ ఇరువర్గాలతో మాట్లాడారు. పూర్తిస్థాయిలో సంఘటనపై విచారణ చేశారు. ముందుగా ఇరువర్గాల మధ్య భవిష్యత్తులో ఎటువంటి తగాదాలకు లోనవకుండా తహశీల్దార్ ఎదుట ఇరువర్గాలను ప్రవేశపెట్టడం జరిగిందని, ఆ మేరకు బైండోవర్ చేశామని ఎస్సై తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో ఇరువురికి తీవ్ర గాయాలు



నక్కపల్లి, ఏప్రిల్ 24, ప్రభాతవార్త

నక్కపల్లి జాతీయ రహదారిపై ఆదివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇరువురి యువకులు తీవ్రంగా గాయపడ్డారు. అడ్డు రోడ్డు నుంచి కాలినడకన నక్కపల్లి వైపు వస్తున్న ఒక యువ కుడ్ని వెనుక నుంచి వస్తున్న బైక్ నడుపుతున్న వ్యక్తి ఢీకొట్టడంతో ఈ ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ఇరువురు గాయపడ్డారు. గాయపడి వ్యక్తులు ఎవరు ఏమిటనేది వివరాలు తెలియదు. కాలినడక నడిచి వెళ్తున్న యువకుడును మాత్రం నక్కపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించగా పరిస్థితి విషమించడంతో అనకాపల్లి ఆసుపత్రికి తర లించారు. బైక్‌పై వెళుతున్న వ్యక్తిని ఎక్కడికి తీసుకెళ్లారు. అనేది తెలియాల్సి ఉంది. నక్కపల్లి పోలీసులు కేసు నమోదు చేయాల్సి ఉంది.


## గంజాయి అక్రమ రవాణా కేసులో పట్టుబడ్డ వారు అరెస్ట్

పద్మనాభం, ఏప్రిల్ 24, ప్రభాతవార్త

పద్మనాభ మండలం పద్మనాభం పోలీస్ స్టేషన్ వర్గాలు ఇచ్చిన సమాచారం మేరకు ఏప్రిల్ 9వ తేదీ 2023న రాత్రి జరిగిన యాక్సిడెంట్‌లో బయటపడ్డ గంజాయి కేసులో విశాఖపట్నం పట్టణ ప్రాంతానికి చెందిన గుంప వీర్రాజు(24), అల్లూరి సీతారామరాజు జిల్లా డుంబ్రిగూడ మండలం కొయ్యమామిడి గ్రామానికి చెందిన మర్రి బుజ్జిబాబు (40) అను ఇద్దరు ముద్దాయిలను సోమవారం అరెస్టు చేయడం జరిగినది. వీరిద్దరిని కోర్టులో ప్రవేశపెట్టగా 15 రోజులు రిమాండ్ ఇచ్చారని పద్మనాభం సిఐ సన్యాసినాయుడు తెలిపారు.

## ప్రమాదానికి గురైన కానిస్టేబుల్‌ను పరామర్శించిన సీపీ త్రివిక్రమ వర్మ

**తక్షణ అవసరాల నిమిత్తం కొంత నగదు అందజేత**



(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

సింహాచలం, తొలిపావంచా వద్ద చందనోత్సవం విధులు నిర్వహిస్తూ ప్రమాదానికి గురై చికిత్స పొందుతున్న కానిస్టేబుల్ జి.జగదీష్‌ను విశాఖ నగర పోలీస్ కమిషనర్ త్రివిక్రమ వర్మ సోమవారం పరామర్శించారు. కానిస్టేబుల్ జగదీష్ ఆర్టీసీ బస్ దిగుతూ ప్రమాదవశాత్తు కుడికాలు బస్సు వెనుక చక్రం క్రిందకు వెళ్ళిపోయి ప్రమాదానికి గురయ్యారు. తీవ్రంగా గాయపడిన ఆయనను చికిత్స నిమిత్తం ఆరిలోవ, అపోలో ఆసుపత్రిలో చేర్పించారు. సీపీ త్రివిక్రమ వర్మ, డి.సి.పి-1 విద్యాసాగర్ నాయుడుతో కలిసి ఆసుపత్రికి వెళ్లి కానిస్టేబుల్ యోగక్షేమాలు తెలుసు కున్నారు. వైద్యులు చికిత్స అందిస్తున్న విధానం, రికవరీకి పట్టే సమయం కోసం ఆరా తీశారు. కానిస్టేబుల్ కుటుంబ సభ్యులను, పిల్లలను కలిసి ధైర్యం చెప్పారు. తక్షణ అవసరాల నిమిత్తం కొంత నగదును కుటుంబ సభ్యులకు అందజేశారు.

# ముంబైలో 'మ్యూజిక్ స్కూల్' ట్రైలర్

మ్యూజిక్ ఆఫ్ మ్యూజికల్ జర్నీగా ఫన్ డ్రామా, ఎంటర్‌టైన్‌మెంట్ అంశాలతో ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని అందించే చిత్రంగా మ్యూజిక్ స్కూల్ రూపొందుతోంది. ముంబైలో విజయ్ దేవరకొండ చేతులమీదుగా ట్రైలర్‌ను విడుదల చేశారు.. దర్శక,నిర్మాత పాపారావు బియ్యాల, శ్రియాశరణ్, శర్మన్ జోషి, గ్రేసీ స్వీమి, ఓజు బారువా ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.ట్రైలర్‌ను విజయ్ దేవరకొండ డిజిటల్‌గా ఆవిష్కరించారు. ట్రైలర్ చూసిన ప్రతి ఒక్కరూ అద్భుతంగా ఉందని ప్రశంసించారు. ఇళయరాజా సంగీతం అందించారు.. ఆసక్తికలిగించేడ్రామా, నవ్వించే సన్నివేశాలు,, వినోదాన్ని పంచే దృశ్యాలతో ట్రైలర్ ఆకట్టుకుంటోంది.. ఈచిత్రంలో శ్రియాశరణ్,శర్మోన్ జోషి,



సంగీత, నృత్య టీచర్లుగా నటించారు.. గ్రేసీ గోస్వామి ఓజు బారువాతో పాటు మరికొంతమందికి ది సౌండ్ ఆఫ్ మ్యూజిక్ పూరుతో ఓ మ్యూజికల్ ప్లేని ఏర్పాటు చేస్తారు. సమాజం, టీచర్లు, తల్లిదండ్రులు పిల్లలపై పెంచుతున్న ఒత్తిడి నుంచి కాస్త రిలీఫ్ ఇవ్వటం కోసం మ్యూజిక్, డాన్స్ టీచర్లు చేసిన ప్రయత్నం మెప్పిస్తోంది.. శ్రియాశరణ్, ప్రకాష్‌రాజ్ కీలకపాత్రల్లో నటించారు.. ఈచిత్రాన్ని యామిని ఫిల్మ్స్ నిర్మిస్తోంది.. హిందీ, తెలుగులో తెరకెక్కించారు. తమిళంలోకి అనువదించారు.. మే12న పివిఆర్ ద్వారా హిందీలో విడుదల చేస్తున్నారు. తెలుగులో దిల్‌రాజుఈచిత్రాన్ని విడుదలచేస్తున్నారు.

**అఖిల్ అక్కినేని, సురేందర్‌రెడ్డి కాంబినేషన్‌లో రాబోతున్నయాక్షన్ ఎంటర్‌టైనర్ ఏజెంట్.. ఏప్రిల్ 28న ప్రపంచ వ్యాప్తంగా విడుదలకానుంది.. ఏకే ఎంటర్‌టైన్‌మెంట్స్ సురేందర్2 సినిమా పతాకాలపై సుంకర రామబ్రహ్మం నిర్మించారు.. ఇప్పటికే విడుదలైన ప్రమోషనల్‌కు మంచి స్పందన వచ్చింది.. ఈచిత్రంలో కీలకపాత్రలో నటించిన బాలీవుడ్ స్టార్ డినో మోరియా మీడియాతో మాట్లాడారు.. ఆయన మాటల్లోనే..**

ఇందులోనే నేను రా ఏజెంట్ పాత్ర పోషించాను.. అయితే వ్యవస్థలోతనకు జరిగిన ద్రోహం కారణంగా వ్యవస్థకు ఎదురుతిరిగి, వ్యవస్థపై పగ తీర్చుకునే పాత్ర ఇది.. తను ప్రత్యేక శిక్షణ తీసుకున్న పవర్ ఫుల్ ఏజెంట్.. కానీ తనకు జరిగిన ద్రోహం కారణగా ఈవిల్‌గా మారిపోతాడు.. తనలో చాలా మా ్యడ్‌నెస్ ఉంటుంది.. సురేందర్‌రెడ్డి గారు ఈ పాత్రను చాలా అద్భుతంగా డిజైన్ చేశారు. నా పాత్రలో చాలా ఎమోషన్ డ్రామా ఉంటుంది. ఈ కథ విన్నపుడే చాలా బాగా నచ్చింది.. తెలుగులోకి ఇదేబెస్ట్ స్క్రిప్టు అని నిర్ణయించుకున్నాను. కథ చాలా ఆసక్తికరంగా ఉంటుంది.ఇది ముగ్గురు ఏజెంట్స్ కథ. ఇందులో నేను విలన్‌గా మారటానికి కూడ ఒక కారణం ఉంది.. కథలో చాలా ప్రాధాన్యత ఉన్న పాత్ర.. మమ్ముట్టి గారితోపని చేయటం చాలా గొప్పగా అన్పించింది.. ఆయన్ని సెట్స్‌లో అలా చూస్తూ ఉంటాను. ఇందులో ఆయనకు ఎదురుతిరిగే పాత్ర చేశాను.. అది పెద్ద సవాల్‌గా అన్పించింది.. నా బెస్ట్ ఇవ్వటానికి



## ఏజెంట్ లార్జ్ యాక్షన్ మూవీ

ప్రయత్నిం చాను..ఆయన అప్పటికీ ఇప్పటికీ ఏం మార లేదు.. ఆయన్ని మొదటి సారి బండాఫెస్ట్‌లో కలిసినపుడు దుల్కర్ కంటే యంగ్‌గా కన్పించారు.. ఇదే విషయం ఆయనకు చెబితే నవ్వేశారు. నా వరకూ ఆయన నా టీజర్ నేను.. ఆయన స్టూడెంట్‌ని. ఈచిత్రంలోగాడ్ పాత్ర కోసం కొన్ని మ్యాడ్ క్యారెక్టర్స్‌ను చూశాను.. హాలీవుడ్ సినిమాలు చూశాను.. అలాగే విక్రమ్ లో రోలెక్స్ పాత్రను పరిశీలించాను..నా పాత్రలో కూడ మ్యాడ్‌నెస్ ఉంటుంది. నేను ఎంత హోమ్‌వర్క్‌చేసినా సురేందర్‌రెడ్డిగారు ఇంకాఎక్కువ కావాలి అని అడిగేవారు.. ఇందులో ప్రతిదీ లౌడ్ లార్జ్ ఎక్స యిటింగ్‌గా ఉంటుంది..అఖిల్ గురించి చెప్పాలంటే రామ్‌చరణ్ నా ఫ్రెండ్... ఆయన ద్వారా అఖిల్‌ను ఒకసారికలిశాను.. ఇప్పటికీ ఆయన చాలా లిటిల్ బాయ్‌గా కన్పించారు. కానీ ఏజెంట్ సెట్‌లోఅఖిల్‌ని చూసి ఆశ్చర్యపోయా... చాలా అద్భుతంగా కన్పించాడు..చాలా హార్డ్‌వర్క్‌చేశాడు.. తనలుక్ మొత్తం మార్చేశాడు. తన డిడికేషన్‌కి హ్యాటా ్స ఫ్. కాగా ఈచిత్రం షూటింగ్‌లో ఉన్నపుడే నాకు బిగ్గెస్ట్ కాంప్లిమెంట్ మమ్ముట్టి గారి నుంచి వచ్చింది. డైరెక్టర్ కట్ చెప్పిన తర్వాత మమ్ముట్టి గారు నన్నుచూసి ఫెంటాస్టిక్ చాలా అదు ్భతంగా చేశావు. అన్నారు.. ఆ మాటలను ఎవరైనా రికార్డుచేసిఉంటే బావుండేదనిపించింది.. ఇదిలైఫ్‌టైమ్ మెమరీ.



న్యూ ఫొటోషూట్: రాయ్‌లక్ష్మి

**మాచో స్టార్ గోపీచంద్, డైరెక్టర్ శ్రీవాస్ కలయికలో వస్తున్న హ్యాట్రిక్ మూవీ రామబాణం.. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై టీజీ విశ్వప్రసాద్ భారీస్థాయిలోనిర్మిస్తునానరు.. వివేక్ కూచిభొట్ల సహనిర్మాత.. గోపీచంద్ సరసన డింపుల్ హయతి నటిస్తోంది.. మే 5న ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతున్ననేపథ్యంలోహీరోయిన్ డింపుల్ హయతితో ఇంటర్వ్యూ విశేషాలు.**



## అందరినీ అలరించే 'రామబాణం'

**రామబాణం.. ప్రాజెక్టులోకిఎలా వచ్చారు?**

కిలాడీ సినిమాచేస్తున్నపుడే ఈచిత్రానికి సైన్ చేశాను.. కిలాడీలోచాలా గ్లామరస్‌గా కన్పించాను. ఈసినిమా చూసిన తర్వాత దర్శకుడు శ్రీవాస్‌గారు ఎందుకో భైరవిలా అన్పించటం లేదనే సంకోచం వ్యక్తం చేశారు.. రెండుసార్లు స్క్రీన్ టెస్టు చేసినతర్వాత ఇందులో భైరవి పాత్రకు సరిపోతాననే నమ్మకం కుదిరిన తర్వాతే ఎంపిక చేశారు.

**మీ నిజ జీవితానికి, ఈ పాత్రకు డిఫరెన్స్ ఏంటి?**

ఇందులో అర్బన్ అమ్మాయిగా కన్పిస్తా.. నా పాత్ర పేరు భైరవి.. తను వ్లాగర్. నిజజీవితంలో అయితే నేను సోషల్‌మీడియాకి దూరంగా ఉంటాను.. కాబట్టి ఈ పాత్ర నాకు కొత్తగానే అన్పించింది.. రీల్స్, వ్లాగ్స్ చేయటంలో ఫన్ జనరేట్ అయ్యింది. ఇందులో చాలా మంది సీనియర్ ఆరిస్టులు ఉన్నారు. వారందరితో కలిసి వ్లాగ్ చేయాలి.. ఇది చాలా ఎంటర్‌టైనింగ్‌గా ఉంటుంది.. రామబాణం అందరినీ అలరించే ఎంటర్‌టైనర్.

**గోపీచంద్‌తో పనిచేయటం ఎలా అన్పించింది?**

గోపీచందగారు చాలా తక్కువగా మాట్లాడతారు.. పొద్దున్న హాయ్ అంటే సాయంత్రం బాయ్..దట్సా ల్..నేనుకూడ తక్కువగానేమాట్లాడతాను.. ఆయన చాలా ఫోకస్డ్‌గా ఉంటారు. సీన్ సరిగ్గా రాకపోతే ఆయన కళ్లలోకే అర్థమైపోతుంది.. చాలా కంపోజ్డ్‌గా మాట్లాడతారు.. గోపీచంద్‌గారు జెంటిల్‌మెన్. చాలా సపోర్ట్‌చేశారు..ఆయనతో పనిచేయటం గ్రేట్ ఎక్స్‌పీరియన్స్.

**క్లాసికల్ డాన్స్ నేర్చుకున్నారా?**

ప్రత్యేకంగా అరంగేట్రం అంటూఏమీ చేయలేదు.. ఆడుతూ పాడుతూ నేర్చుకున్నాను.. గిన్నిస్ వరల్డ్ రికార్డు కూడ ఫ్లోలోనే వచ్చింది. కూచిపూడిలోకొన్ని ప్రోగ్రామ్స్ చేసేవాళ్లం.. ఒకపుడు ప్రతి ఏడాది వేలాది మంది డ్యాన్స రలతో సిలికానాంధ్ర ప్రోగ్రాం నిర్వహించేది.. అందులో నాకు గిన్నిస్ వరల్డ్ రికార్డు వచ్చింది..

**అర్బన్ గర్ల్ పాత్ర చేస్తున్నారు కదా.. ఎలాంటి పాత్రలు చేయాలని ఉంది?**


ఒక నటిగా అన్ని రకాల పాత్రలు చేయాలని ఉంటుంది.. నటిగా గద్దలకొండ గణేష్ సాంగ్, ఇందులో ఐఫోన్ సాంగ్ ఒకటే.. నటిగా సరిగ్గా చేశానోలేదో చూసుకుంటాను.. అన్ని రకాల పాత్రలు చేయాలని ఉంది.

**పరిశ్రమలో తెలుగు అమ్మాయిని ట్రీట్ చేసే విధానం ఎలా ఉంది?**

రెండో సినిమాగా రామబాణం చేస్తున్నాను.. పరిస్థితులు మారాయి.. సినిమా మారింది.. శ్రీలీల తెలుగు అమ్మాయి.. మరోనలుగురు తెలుగమ్మాయిలు హీరోయిన్లుగా వచ్చినపుడు సెలబ్రేట్ చేసుకోవచ్చు.. ఏదేమైనా ఇపుడు పరిస్థితిలో మార్పు వచ్చింది..

**కొత్తగా చేయబోతున్న ప్రాజెక్టులు?**

తెలుగు, తమిళ్‌లో రెండు పెద్ద సినిమాలు చేస్తున్నాను. త్వరలోనే అనౌన్స్ చేస్తారు.



# 'మంగళవారం'లో పాయల్ రాజ్‌పుత్

అజయ్ భూపతి దర్శకత్వం వహిస్తున్న సినిమా మంగళవారం.. తెలుగు, కన్నడ, తమిళ, మలయాళ భాషల్లో రూపొందుతున్న చిత్రమిది. ముద్ర మీడియా వర్క్స్ బ్యానర్‌పై స్వాతి గునుపాటి, సురేష్ వర్మ ఎం., ఎ క్రియేటివ్ వర్క్స్ బ్యానర్‌పై అజయ్ భూపతి సంయుక్తంగా నిర్మిస్తునానరు.. పాయల్ రాజ్‌పుత్ ప్రధానపాత్రలో నటిస్తున్నట్టు మంగళవారం తెలిపారు. ఈ సినిమా లో ఆమెఫస్ట్‌లుక్‌ను విడుదల చేశారు.. ఆర్‌ఎక్స్ 100 మూవీతో అజయ్‌భూపతి దర్శకుడిగా పరిచయం అయ్యారు. నాయికగా తెలుగులో పాయల్ రాజ్‌పుత్ తొలి చిత్రమిది.. తెలుగు తెరకు ఆమెను కథానాయికగా పరిచయం చేశారు. ఈసినిమా తర్వాత అజయ్‌భూపతి, పాయల్ కలయికలో వస్తున్న చిత్రమిది.. మంగళవారం సినిమాలో శైలజ పాత్రలో పాయల్ కన్పించనున్నారు. ఈలుక్ చూస్తే పాయల్ కళ్లల్లో కన్నీటి పొర కనబడుతోంది.. ఆమె వేలిపై సీతాకోక చిలుక ఉంది.జడలో మల్లెపూలున్నాయి. అయితే ఒంటి మీద నూలుపోగు కూడ లేదు.. వెనుక నుంచి ఫొటోతీశారు.. ఇదొక ఎమోషనల్ అండ్ బోల్డ్ లుక్ అని చెప్పొచ్చు.. దర్శకుడు మాట్లాడుతూ, గ్రామీణ నేపథ్యంలో 1990 దశకంలో సాగే కథతో తీస్తున్న చిత్రమన్నారు. మన నేటివిటీకి కూడిన డిఫరెంట్ యాక్షన్ థ్రిల్లర్ రా అండ్ రస్టిక్‌గా ఉంటుంది.. థియేటర్ల నుంచి బయటకు వచ్చిన తర్వాత కూడ ప్రేక్షకులకు గుర్తుఉండేలా పాయల్ క్యారెక్టరైజేషన్ ఉం టుంది. ఇప్పటి వరకు ఇండియాలో ఎవరూ ప్రయత్నించనటువంటి కొత్త జాన్ సినిమా అన్నారు. సినిమాలో 30 పాత్రలు ఉంటాయని, ప్రతి పాత్రకు కథలో ప్రాముఖ్యంఉంటుందన్నారు.. నిర్మాతలు స్వాతి గునుపాటి, సురేష్ వర్మ.ఎం తదితరులు మాట్లాడారు. వచ్చేనెటలో ఆఖరి షెడ్యూల్ ప్లాన్‌చేస్తున్నామన్నారు.. అజనీష్ లోక్‌నాథ్ సంగీతం అందిస్తున్నారని తెలిపారు.



# జిమ్‌లో స్టార్‌కపుల్ స్టెప్పులు

స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లి, ఆయన భార్య బాలీవుడ్ స్టార్ భామ అనుష్క శర్మ వీడియోలు, ఫొటోలు నిత్యం సోషల్ మీడియాలో వైరల్ అవ్వటం తెలిసిందే.. తాజాగా ఐపిఎల్ మ్యాచ్ సందర్భంగా క్యాచ్ అందుకుని స్టాండ్స్‌లో ఉన్న భార్య అనుష్కకి ఫ్లయింగ్ కిస్ ఇచ్చిన సంగతి తెలిసిందే.. కాగా అనుష్క శర్మ మరో వీడియోను షేర్‌చేసి అందరి దృష్టిని ఆకర్షించారు.. జిమ్‌లో వర్కవుట్ చేస్తున్న సమయంలో ఒక పంజాబీ పాటను ఎంపికచేసుకున్న కోహ్లి, అనుష్క శర్మ స్టెప్పులు వేశారు.. జిమ్‌లో వీరి డాన్స్‌కు ఫ్యాన్స్ ఫిదా అవుతున్నారు.. అను ష్క ఈ వీడియోను షేర్‌చేసిందో లేదో కొన్ని గంటల్లోనే లక్షల్లో లైక్స్ , షేర్స్ దక్కాయి.. వీరిద్దరూ స్టైలిష్ అండ్ క్రేజీ కపుల్ అన్నట్టుగా కన్పించటంతో పాటు ఆకట్టుకునేలా డ్యాన్స్ చేశారు.

# 'రాణిగారి గదిలో దెయ్యం' ట్రైలర్

రోషన్, సాక్షి, స్రవంతి పూజా డే కీలకపాత్రధారులుగా రూపొందుతున్న రాణిగారి గదిలోదెయ్యం.. అబిద్ దర్శకత్వంలో మౌంట్ ఎవరెస్ట్ పిక్చర్స్ పతాకంపై పివి సత్యనారాయణ నిర్మించారు. చిత్రీకరణ పూర్తిచేసుకున్న ఈచిత్రం త్వరలోప్రేక్షకుల ముందుకు రానుంది.. ఇటీవల హైదరాబాద్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో నిర్మాతల మండలి కార్యదర్శి ప్రసన్నకుమార్, ఆర్‌కెగౌడ్



ఈచిత్రం ట్రైలర్ విడుదల చేశారు.. సినిమా విజయవంతం కావాలని అభిలషించారు..ప్రసన్నకుమార్ మాట్లాడుతూ, హారర్ కంటెంట్ చిత్రాలకు ఎపుడూ ఆదరణ ఉంటుందన్నారు. ఈచిత్రం సక్సెస్ కావాలని అన్నారు. నిర్మాత సత్యనారాయణ మాట్లాడుతూ, మా బ్యానర్‌లోవస్తున ్నఐదో సినిమా అన్నారు. హారర్‌కాన్సెప్ట్‌తో వినోదాత్మకంగా సాగే చిత్రమన్నారు. త్వరలో విడుదల చేస్తామన్నారు.. దర్శకుడు మాట్లాడుతూ, నన్ను నమ్మి నిర్మాత అవకాశంఇచ్చారని, హారర్ కథతో చక్కని సినిమా తీశామన్నారు. షేర్ చక్కటి సంగీతం అందించారని అన్నారు.సిరాజ్ మాట్లాడుతూ, తెలుగు ఇండస్ట్రీలో దర్శకుడగా, సంగీత దర్శకుడిగా, డిస్ట్రిబ్యూటర్‌గా ఉన్నానని, నా మొదటిసినిమా నుంచిప్రసన్నకుమార్ సపోర్ట్‌చేస్తున్నారనితెలిపారు.

**సుప్రీమ్ హీరో సాయిధరమ్‌తేజ్ హీరోగా నటించిన మిస్టికల్ థ్రిల్లర్ విరూపాక్ష...సంయుక్తా మీనన్ హీరోయిన్‌గా నటించింది. కార్తీక్ దండు దర్శకత్వం వహించారు. ప్రముఖ నిర్మాణసంస్థ వెంకటేశ్వర సినీ చిత్ర, సుకుమార్ రైటింగ్స్ బ్యానర్‌పైబాపినీడు సమర్పణలో బివిఎస్‌ఎన్ ప్రసాద్ నిర్మించారు.. సుకుమార్ స్క్రీన్‌ప్లే అందించారు. ఏప్రిల్ 21న ప్రపంచ వ్యాప్తంగా విడుదలై బ్లాక్ బస్టర్ హిట్ అందుకుంది.. ఈసందర్భంగా దర్శకుడు కార్తీక్ దండు మీడియాతో మాట్లాడారు..**



**ఈ సినిమా థాట్ మైండ్‌లోకి ఎలా వచ్చింది?**

సినిమాలో దెయ్యం ఉండదు. అలా ఉన్నట్టు అన్పిస్తుంది.. నేను ఈ జోనర్‌కి చిన్నప్పటి నుంచి పెద్ద ప్యాన్.. ఈ జోనర్‌లోఈ మధ్య కాలంలో హారర్ కామెడీలు వస్తున్నాయే తప్ప, స్ట్రిక్ట్ హారర్ మూవీస్ రావటం లేదని అన్పించింది.. అందుకే తీద్దామనిపించి తీశా... 2016, 17లో ఓ పేపర్‌లో ఆర్టికల్ చదివా.. గుజరాత్‌లో ఓ మహిళ చేతబడి చేస్తుందన్న అనుమానంతో ఓ చెట్టుకు కట్టేసి రాళ్లతో కొట్టి చంపుతారు.. అపుడు నాకు అన్పించింది.. ఈ కథ రాద్దామని,, నిజంగా ఆమెకు చేతబడి వచ్చి ఉంటే వారందరూ చచ్చిపోయేవారేమో అన్పించింది.

**సుకుమార్ ఈసినిమా చూసి ఏమన్నారు?**

సుకుమార్‌గారు నిన్న నైట్ కాల్ చేశారు.. ఆయన చాలా హ్యాపీగా ఉన్నారు. చాలా ప్రౌడ్‌గా ఉన్నారు.

## చాలా పెద్ద సక్సెస్ వచ్చింది

**సాయిధరమ్‌తేజ్‌ని ఎంపిక చేసుకోవటానికి కారణం?**

సుకుమార్‌గారి దగ్గరకు వెళ్లటానికి ముందు చాలా చిన్న స్పాన్‌లో అనుకున్నాను.. కానీ ఆయన కథ విన్న తర్వాత సాయితేజ్, ప్రసాద్‌గారిని ఆయన డిసైడ్ చేశారు. అక్కడి నుంచి అందరం కలెక్టివ్ డిసిషన్ తీసుకున్నాం.. నాడ్రాఫ్ట్ అయ్యాక సుకుమార్‌గారి దగ్గరకు వెళ్లా, 6,7 వెర్షన్లు స్క్రీన్‌ప్లేకి చేశాం. కథ మారలేదు.. కానీ ట్రీట్‌మెంట్ మారుతూ ఉండేది.. అన్ని వెర్షన్లు రాసి బెస్ట్ చూజ్ కోరుకున్నాం..

**నందిని కేరెక్టర్ సంయుక్తమీనన్‌ని సెలక్ట్ చేసిందెవరు?**

సంయుక్తని నేనే సెలక్ట్ చేశా.. తెలుగుకి ఒకట్రెండు సినిమాల అనుభవం ఉన్న అమ్మాయి అయితే బావుంటుందని అనుకున్నాం..సంయుక్త ఈ క్యారెక్టర్‌ను బాగా చేస్తారని అనుకున్నాం.. రవిని మా ఏడీ సజెస్ట్ చేశాడు.. ఆడిషన్‌లోరవి చాలా బాగా చేశాడు.. వెంటనే ఓకే చేశాం..

**మీ కథలో సుకుమార్ చేసిన చేంజెస్ ఏంటి?**

క్లైమాక్స్లఓ ఆడియెన్స్ థ్రిల్ అయిన విషయాలు సుకుమార్‌గారుచేసిన మారు ్పలే. హారర్ అంటే దెయ్యాలే కాదు మనకు వెన్నులో చలి పుట్టించేంది హారరే.. ఆడియెన్స్‌కి కొత్తగాచూపించాలనే ఉద్ధేశ్యంతో ఈ సినిమాలో మర్డర్లు కొత్తగా డిజైన్ చేశాం.

**సాయి నుంచి యాక్టింగ్ రాబట్టుకోవటం ఎలా అన్పించింది?**

ముందు మూడు రోజులుషెడ్యూల్ వేసుకున్నాం.. అప్పుడు కాస్త వీక్‌గా ఉన్నారు. చాలా సన్నగా అయ్యారు. 3 రోజులు ఆయన చాలా ఇబ ్బంది పడ్డారు.. రషెస్ చూసుకున్నారు. సెకండ్ షెడ్యూల్‌కి ఇంకా 10 రోజులుంటుంది కదా.. అని స్పీచ్ థెరపీ, డ్యాన్స్ క్లాసులు అన్నీ చేసుకుని వచ్చారు. సెకండ్ షెడ్యూల్‌లోఅంటే. నాలుగోరోజు షూటింగ్‌కు చాలా నార్మల్‌గా వచ్చారు..

**ఇతర భాషల్లో ఏమైనా రిలీజ్ చేస్తున్నారా?**

కాంతార ఫార్మాట్‌ని ఫాలో అవుతాం.. ఇక్కడ మౌత్ టాక్‌స్ప్రెడ్ అయ్యాక,,, మిగిలిన భాషల్లో రిలీజ్ చేస్తాం.. రెండువారాల తర్వాత రిలీజ్ చేస్తే ఇంకా రీచ్ ఎక్కువగా ఉంటుంది.. తెలుగు వెర్షన్ షోస్ బెంగళూరులో ఇంకాపెరుగుతున్నాయి.

**నెక్ట్స్ సినిమా ఏంటి?**

నాకు 2,3 ఐడియాలున్నాయి. ఈ జర్నీలోనే సుకుమార్‌గారూ, నేనూ ఇంకో ఐడియా డిస్కస్ చేశాం.. ఆయనకు కూడ నచ్చింది.. నేను ఏ సినిమా చేసినా, నా స్ట్రెంగ్త్ హారర్, థ్రిల్లర్

**ఏ నిర్మాత అడ్వాన్సు ఇచ్చారు? ఎవరు కాల్ చేశారు?**

ఈసినిమాచూసి ఇండస్ట్రీలో దిల్‌రాజుగారి నుంచి చాలా మంది నిర్మాతలు చేశారు. నేనింకా ఎవరి దగ్గరా అడ్వాన్సులుతీసుకోలేదు.

శ్రీకాకుళం వార్త

25 Glorious years



# మెగా పీపుల్స్ సర్వే 95 శాతం పూర్తి

ఇచ్ఛాపురం, ఏప్రిల్ 25 ప్రభాతవార్త



నియోజకవర్గంలో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం మెగా పీపుల్స్ సర్వే 95 శాతం పూర్తయ్యిందని జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ పిరియా విజయ చెప్పారు. ఈ నెల 7న రాష్ట్రవ్యాప్తంగా 15వేల సచివాలయాల పరిధిలో 7లక్షల మంది పార్టీ సైనికులతో ప్రారంభించిన కార్యక్రమం నియోజకవర్గంలో 90256 కుటుంబాలను సందర్శించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో రెడ్డిక కార్పోరేషన్ ఛైర్మన్ దుక్క లోకేశ్వరరెడ్డి, ఎంపీపీ బోర పుష్ప, జెడ్పీటీసీ ఉప్పాడ నారాయణమ్మ, కంచిలి ఎంపీపీ పైల దేవదాసురెడ్డి, వైస్ ఎంపీపీ దువ్వు వివేకానందరెడ్డి, సర్పంచ్ దుక్క ధనలక్ష్మి, పిట్ట విశ్వనాథం, పిట్ట మామయ్య, నీలాపు జగదీష్, నీలాపు సారధి, ఇసురు తులసీరాం, చక్రవర్తి, మోహన్‌దాస్, నర్తు వరప్రసాద్, బొనమాళి, యాదవరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# జగనన్న భూహక్కు రీసర్వే శతశాతం పూర్తి చేయాలి

ఇచ్ఛాపురం, ఏప్రిల్ 25 ప్రభాతవార్త



మండలంలో జగనన్న భూ హక్కు రీసర్వే శతశాతం పూర్తి చేయాలని జాయింట్ కలెక్టర్ ఎం.నవీన్ కోరారు. ఆయన పూర్ణాటకం గ్రామంలో పర్యటించారు. ఇప్పటి వరకు 8 గ్రామాల్లో బొడ్డబడలో 681, బొడ్డఖాళిలో 973, పూర్ణాటకంలో 1309, అరకభద్రలో 190, శాసనాంలో 1252, టి.బరంపురంలో 1173, మునిభద్రలో 1976, కేదారిపురంలో 1563 సర్వేరాళ్లు పాతారని 86శాతం పూర్తయినట్లు తహశీల్దార్ గురుప్రసాద్ చెపా ్రరు. వెంటనే వేగవంతం చేయాలని భూరక్ష రాళ్లను హద్దులను పూర్తి చేయాలని సూచించారు. కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వానికి తెలుగుదేశం యువత సెల్ఫీ ఛాలెంజ్

ఇచ్ఛాపురం, ఏప్రిల్ 25 ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వానికి తెలుగుదేశం యువత నాయకులు సెల్ఫీ ఛాలెంజ్ విసిరారు. గాంధీపార్కు ఆవరణలో నాటి తెలుగుదేశం ప్రభుత్వం పేదవాడి ఆకలి తీర్చేందుకు అన్నా క్యాంటీన్ తెరిచిందని, నాణ్యమైన భోజనం 5 రూపాయలకే అందించాలనే ధ్యేయంతో చేపట్టిన అన్నా క్యాంటీన్‌లు మూత పడి నాలుగేళ్లు గడుస్తున్నా ఆకలి తీర్చే ఒక్క పథకం కూడా ప్రవేశపెట్టలేదని అన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ తెలుగుయువత అధ్యక్షులు కాళ్ల జయదేవ్ యాదవ్, ఐటిడిపి అధ్యక్షులు సాలిన జగదీష్ యాదవ్, 17వ వార్డు ఇన్‌చార్జ్ జన్నెల సంతోష్‌యాదవ్, ప్రొఫెషనల్‌వింగ్ సభ్యులు పైల నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# సింగుపురం పాఠశాలను సందర్శించిన ఎంఈఓ

మందస, ఏప్రిల్ 25 ప్రభాతవార్త



మండలంలో సింగుపురం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను మండల విద్యాశాఖ అధికారి మర్రిపాటి లక్ష్మణరావు ఆకస్మిక తనిఖీ చేశారు. పాఠశాలను విడిచి వెళ్లే విద్యార్థిని, విద్యార్థులకు తమ అమూల్యమైన సందేశాన్ని, సూచనలను అందించారు. విద్యార్థులతో ముచ్చటించారు. నాడునేడు పనులు శరవేగంగా జరుగుతున్నాయని, పాఠశాలలో 52 మంది విద్యార్థులకు బోధన విధానం బాగుందని మర్రిపాటి లక్ష్మణరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

# వెలుగులో అవినీతి : మండల సమావేశంలో ధ్వజమెత్తిన సభ్యులు

కంచిలి, ఏప్రిల్25 ప్రభాతవార్త

కంచిలి మండలంలో ఇందిరాకాంతి పథకంలో అవినీతి జోరుగా సాగుతుందని మెజార్టీ సభ్యులు పేర్కొన్నారు. మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ దేవదాసురెడ్డి అధ్యక్షతన జరిగిన మండల సమావేశంలో పలువురు ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ కంచిలి మండలంలో ఇందిరాకాంతి పథకం (వెలుగు)లో పని చేస్తున్న సిఎఫ్‌లు అవినీతికి పాల్పడుతున్నారని బహిరంగంగా విమర్శించారు. జాడుపూడి పంచాయతీ సర్పంచ్ పలికల ద్రాక్షాయణి, ఎంపీటీసీ పలికల జయ, బోగాబెణి సర్పంచ్ గనప సింహాచలంలు మండల సమావేశంలో మాట్లాడుతూ జాడుపూడి పంచాయతీలో గల ఇద్దరు సిఎఫ్‌లో ఒకరు డ్వాక్రా మహిళల నుంచి ఏ పథకం వచ్చినా చేయి తడపనిదే పని చేయడం లేదని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు బ్యాంకు లింకేజీల ద్వారా డబ్బులు అందిస్తున్నప్పటికి తమ పంచాయతీలో గల సిఎఫ్ ప్రతిదానికి 200, వంద చొప్పున ప్రతి సంఘ సభ్యుల నుంచి ఇవ్వాలని డిమాండ్ చేస్తుందని, ప్రభుత్వం అందిస్తున్న ప్రతి పథకానికి డబ్బులు ఇవ్వనిదే పని చేయడం లేదని చివరకు సర్పంచ్ ద్రాక్షాయణి వద్ద కూడా లంచం డిమాండ్ చేసిందని బహిరంగంగా పేర్కొన్నారు. అలాగే కంచిలి మండలంలో చాలా చోట్ల సిఎఫ్‌లు స్త్రీనిధి డబ్బులు వసూలు చేసి బ్యాంకులకు కట్టడం లేదని అన్నారు. తాము వసూలు చేస్తున్న లంచం డబ్బులను బ్యాంక్ అధికారులకు, వెలుగు ఉన్నతాధికారులకు తప్పకుండా ఇవ్వాలని లేకపోతే పనులు జరగవని ఆరోపించారు. దీనిపై ఎంపీపీ పైల దేవదాసు స్పందిస్తూ వెలుగులో జరుగుతున్న అవినీతిపై అనేక ఫిర్యాదులు అందాయని, దీనిమీద సమావేశం ఏర్పాటు చేసి అవినీతికి పాల్పడిన అధికారులపై చర్యలు తప్పవని అన్నారు. శ్రీరాంపురం ఎంపీటీసీ మాదిన విమల మాట్లాడుతూ కంచిలి మండలంలో ఎన్‌టిఆర్ సుజల పథకం పని చేయడం లేదని వెంటనే మరమ్మతులు చేయించి మంచినీటి కొరత తీర్చాలని కోరారు. ఎంపీపీ మాట్లాడుతూ సుజల పథకం పని చేయడం లేదని జిల్లా పరిషత్ సమావేశంలో కొంత మంది పేర్కొన్నారని, కొన్ని సాంకేతిక సమస్యల వల్ల సుజల స్రవంతి పథకాలు పని చేయని విషయాన్ని తెలిసిందని సుజల స్రవంతి పథకాలకు ట్యాంకర్ల ద్వారా నీరు పంపిణీ చేస్తామని తెలిపారు. అలాగే ఎంఎస్‌పల్లి, కంచిలి పిహెచ్‌సిలో నాడునేడు పనుల్లో భాగంగా చేపట్టిన పనులకు ఛైర్మన్‌గా తాను ఉన్నప్పటికి తనకు కనీసం తెలియకుండా పనులు ఎలా చేశారని కంచిలి, ఎంఎస్‌పల్లి వైద్యులను ప్రశ్నించారు. ఎంత నిధులు వచ్చాయో, ఏఏ పనులు చేసారో తమకు తెలియజేయాలని అన్నారు. కార్యక్రమంలో ఎంపిడిఓ శ్రీనివాస్‌రెడ్డి, ఆర్‌బికె అధ్యక్షులు లడ్డుకేశ్వరపాత్రో, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# తూడిలో జరుగుతున్న జాతీయ కుటుంబ సర్వే

వీరఘట్టం, ఏప్రిల్ 25 ప్రభాతవార్త

మండలంలోని తూడి గ్రామంలో కుటుంబ ఆరోగ్య సర్వే 6వ రౌండ్ గత నెల రోజుల నుంచి కుటుంబ ఆరోగ్య సర్వే జరుగుతుంది. ఇందులో భాగంగానే మంగళవారం నుంచి వీరఘట్టం మరియు తూడి గ్రామాల్లో జాతీయ ఆరోగ్య కుటుంబ సర్వే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగానే డాక్టర్ జి.ప్రదీప్‌కుమార్, డాక్టర్ కుమారి, పి.ఉమామహేశ్వరి పాల్గొన్నారు. ఈ సర్వేలో జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ శ్రీరామ్, భాస్కరరావు, శామ్యూల్ టీం పాల్గొని సర్వే నిర్వహించారు. ఈ సర్వేలో హెచ్‌ఎం శాంతికుమారి, ఎంఎల్‌హెచ్‌పి జి.కావ్య, భాగ్యరాధ, అనూష, ఎఎన్‌ఎంలు మరియు ఆశాలు పాల్గొన్నారు.

# ఒకపక్క మండుటెండ ఇంతలోనే భారీవర్షం... ఆగని గడపగడపకు మన ప్రభుత్వం

మందస, ఏప్రిల్ 25 ప్రభాతవార్త



మందస మండలం సాబకోట పంచాయతీలో మంగళవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మంత్రి సీదిరి అప్పలరాజు పాల్గొన్నారు. మండుటెండలో సాయంత్రం నాలుగు గంటల వరకు సాగిన కార్యక్రమం ఒకేసారి వాతావరణంలో అనూహ్యమైన మార్పులు కారణంగా భారీ వర్షంలో తడుస్తూ కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్లి ప్రతి గడపను తాకిన మంత్రి డాక్టర్ సీదిరి. సాబకోట పంచాయతీలో బావనుపురం, బుడంబో, చినరంగుమటియా, బుడంబోకాలనీ, బలియాసాయి, సాబకోట, నువాగం గ్రామాల్లో ప్రతి గడపగడపకు వెళ్లి వారి కష్ట సుఖాలు తెలుసుకున్న మంత్రి డాక్టర్ సీదిరి. ఈ పంచాయతీలో గడపగడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పార్టీలకు అతీతంగా, రాజకీయాలకు అతీతంగా అందరికీ మంచి చేయాలనే తలంపుతో అందించే సంక్షేమ పథకాలు ఇస్తున్నారో వాటిని పరిశీలించాలని ఈ రోజు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా మీ దగ్గరికి రావడం జరిగిందని, ఎవరైనా అర్హత ఉండి సంక్షేమపథకాలు రాకపోతే వారికి ఇప్పించే బాధ్యత నాదని హామీ ఇచ్చారు. కొన్ని సమస్యలకు అక్కడికక్కడే అధికారులతో మాట్లాడి పరిష్కారం చూపారు. ఈ కార్యక్రమంలో మంత్రి సీదిరితో పాటు ఎంపీపీ డొక్కరి దానయ్య, జెడ్పీటీసీ సవర చంద్రమ్మ బాలకృష్ణ, వైస్ ఎంపీపీ ప్రసాద్, సర్పంచ్ సంధ్యారాము సవర, ఉపసర్పంచ్ గౌరి ధర్మారావు, ఎంపీటీసీ కాంచన సవర, పంచాయతీ అధ్యక్షులు మద్దిల రామారావు, క్లస్టర్ ఇన్‌చార్జ్ బృందావన్, డొంబురు, సచివాలయం సిబ్బంది, ఎపిఎం, ఎమ్మార్వో, శక్తి కన్వీనర్లు, యూత్ కన్వీనర్లు, గృహసారధులు తదితరులు పాల్గొన్నారు.

# వినియోగంలోకి వచ్చేదెప్పుడో?

గార, ఏప్రిల్ 25 ప్రభాతవార్త



మండల కేంద్రంలో నూతనంగా అప్పటి తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో సుమారు కోటి రూపాయలతో నిర్మించిన తహశీల్దార్ కార్యాలయం ప్రారంభించి సుమారు ఆరు నెలలు కావస్తున్నా అది వినియోగంలోకి ఇప్పటికీ రాలేదు. ప్రస్తుత తహశీల్దార్ కార్యాలయం ఇరుకుగా ఉన్నా అందులోనే విధులు నిర్వహిస్తున్నారు. దీనిలో ప్రతిరోజు వచ్చే అర్జీదారులు నానా అవస్థలు పడుతున్నారు. ఇప్పటికైనా దీనిని వినియోగంలోకి తీసుకు రావాలని పలువురు కోరుతున్నారు.

# 27 నుంచి కూర్మనాథుని కళ్యాణ మహోత్సవాలు

గార, ఏప్రిల్ 25 ప్రభాతవార్త

ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీకూర్మంలోని కూర్మనాథుని కళ్యాణం ఈ నెల 27 నుంచి వచ్చే నెల 5వ తేదీ వరకు జరుగునని ఆలయ ఈఓ జి.గురునాథరావు తెలిపారు. మే 1వ తేదీన స్వామి వారి కళ్యాణం జరుగునని తెలిపారు. ఈ ఉత్సవాలకు సంబంధించిన ఏర్పాట్లును పూర్తి చేసినట్లు ఆయన తెలిపారు.

# శ్రీషిర్డీసాయిబాబా మందిరంలో ఏకాదశ వార్షికోత్సవం

టెక్కలి, ఏప్రిల్ 25 ప్రభాతవార్త

కె.కొత్తూరు శ్రీషిర్డీ సాయిబాబా మందిరం ఏకాదశ వార్షికోత్సవ వేడుకలలో బాబా దర్శనం చేసుకుని పాలాభిషేకం నిర్వహించిన కేంద్ర మాజీ మంత్రి డాక్టర్ కిల్లి కృపారాణి దంపతులు. ఈ కార్యక్రమంలో గుప్తా, రమేష్, ఆలయ ధర్మకర్త, కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

# మురికినీరు అడ్డుకట్ట తొలగింపు

సంతబొమ్మాళి, ఏప్రిల్ 25 ప్రభాతవార్త



మండల కేంద్రం సంతబొమ్మాళిలో మురికి కాలువకు అడ్డంగా వేసిన అడ్డుకట్టను పంచాయతీ సర్పంచ్ కళింగపట్నం లక్ష్మి చొరవతో ఎట్టకేలకు తొలగించారు. స్థానికంగా ఇటుక బట్టి నిర్వాహకులు ఇటుకలు తయారీకి మట్టిని సేకరించేందుకు మురికి కాలువకు అడ్డుగా గట్టు వేసిన విషయం తెల్సిందే. ఈ విషయాన్ని సోమవారం 'రోడ్డుపైకి మురికినీరు, చోద్యం చూస్తున్న పంచాయతీ సిబ్బంది' అనే శీర్షికతో వార్త దినపత్రికలో వెలువడిన కథనంపై సర్పంచ్ స్పందించారు. ఇటుకబట్టి నిర్వాహకులను పిలిపించి తక్షణమే తొలగించాలన్నారు. వెంటనే ఇటుక బట్టి నిర్వాహకులు జెసీబీ సహాయంతో మురికి కాలువలో అడ్డంగా వేసిన మట్టిని తొలగించి మురికి నీటి ప్రవాహం సక్రమంగా జరిగేలా చేశారు.

# విద్యార్థులు మంచి ఫలితాలు సాధించాలి

ఆమదాలవలస, ఏప్రిల్ 25 ప్రభాతవార్త



పాలిటెక్నికల్ ఎంట్రన్స్ పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు మంచి ఫలితాలు సాధించాలని ఆమదాలవలస పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ పి.శ్రీనివాసరావు విద్యార్థులకు సూచించారు. పాలిటెక్నికల్ ఎంట్రన్స్ పరీక్షకు హాజరయ్యే విద్యార్థులకు కళాశాలలో ఉచిత శిక్షణ అందిస్తున్నారు. ఈ సందర్భంగా మంగళవారం కళాశాలలో సిబ్బందితో కలిసి విద్యార్థులకు మెటీరియల్స్ ఉచితంగా అందజేశారు. దర్భంగా ఆయన మాట్లాడుతూ సాంకేతిక విద్య అనేది ప్రగతికి మెట్లు అన్నారు. బోధనలో అర్థం చేసుకుని జరగబోవు ఎంట్రన్స్ పరీక్ష బాగా రాసి ఉత్తమ ఫలితాలు పొందాలన్నారు. నేడు సాంకేతిక విద్యకు అధిక ప్రాధాన్యం ఉందని విద్యార్థుల ఆ దిశగా ప్రయాణించడం అభినందనీయమన్నారు. తమ కళాశాలలో మంచి బోధనా సిబ్బంది ఉన్నారని చెప్పారు. ఎంట్రన్‌స పరీక్షల్లో మంచి ర్యాంకు సాధించిన వారు తమకు నచ్చిన ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో చేరవచ్చునని అన్నారు. కార్యక్రమంలో ఇంజనీరింగ్ విభాగం హెడ్ అన్నెపు గోపి, ఇతర విభాగాల అధిపతులు ఉన్నారు.

# విజయవంతమైన బీపీ, షుగర్ అవగాహన సదస్సు

మందస, ఏప్రిల్ 25 ప్రభాతవార్త



మండల కేంద్రం మందసలో బీపీ మరియు షుగర్ ఉచిత పరీక్షలు మరియు అవగాహన సదస్సు విజయవంతంగా జరిగిందని మందస సబ్ రిజిస్ట్రార్ ఎం.ఉమామహేశ్వరరావు తెలిపారు. మంగళవారం తన తండ్రి మణిభూషణం 30వ వర్ధంతి సందర్భంగా శ్రీసాయి లైబ్రరీ ఆధ్వర్యంలో డాక్టర్ మోహన్‌బాబు సలహాలు సూచనలు మేరకు సుమారు వంద మంది రోగులకు ఉచిత బీపీ మరియు షుగర్‌పరీక్షలు నిర్వహించారు. డాక్టర్ మోహన్‌బాబు మాట్లాడుతూ బీపీ మరియు షుగర్ రోగులు తీసుకోవల్సి న జాగ్రత్తలను సూచించారు. సబ్ రిజిస్ట్రార్ ఉమామహేశ్వరరావు ఈ కార్యక్రమం తన తండ్రి వర్ధంతి సందర్భంగా చేయడం మందస వాసులు అభినందనలు తెలిపారు. అవగాహన సదస్సుకు వచ్చే రోగులకు మంచినీటి సౌకర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో మందస మండల కేంద్ర ప్రజలతో పాటు, చుట్టుప్రక్కల గ్రామాల ప్రజలు మరియు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# అప్‌షోర్ నిర్వాసితుల సమస్యలను పరిష్కరిస్తాం

పలాస, ఏప్రిల్ 25 ప్రభాతవార్త



మండలంలోని రేగుల పాడు అప్‌షోర్ రిజర్వా యర్ నిర్వాసితుల సమ స్యలను పరిష్కరిస్తామని రాహుల్‌రెడ్డి హామీ ఇచ్చారు. మంగళవారం పలాస మండలం రేగులపాడు, మెళియాపుట్టి మండలం చీపురుపల్లి ప్రాంతాలను ఆయన సందర్శించారు. ఈ నెల 23వ తేదీన సిపిఐ ఆధ్వర్యంలో నిర్వాసితులు అప్‌షోర్ పనులను అడ్డుకున్న విషయం పాఠకులకు విధితమే. అందులో భాగంగానే రాహుల్‌రెడ్డి చీపురుపల్లి గ్రామంలో సమావేశం నిర్వహిస్తామని రెవెన్యూ అధికారులు దండోరా వేయించారు. కానీ సబ్ కలెక్టర్ గ్రామ చివర వరకువచ్చి కొంత మంది రైతులతో మాట్లాడి అప్‌షోర్ విషయమై జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్లి వారం రోజుల్లో కలెక్టర్లతో సమావేశం నిర్వహించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. సబ్ కలెక్టర్ వచ్చిన విషయాన్ని తెలుసుకుని సిపిఐ జిల్లా నాయకులు చాపర వెంకటరమణ సబ్ కలెక్టర్‌తో మాట్లాడుతూ రైతుల సమస్యలను ఇలా కాలయాపన చేయడం తగదని రైతులు డిమాండ్లను పరిష్కారం చేసిన తర్వాతనే పూర్తిస్థాయిలో పనులు జరుపుకోవడానికి అవకాశం ఇస్తామని స్పష్టం చేశారు. ఈకార్యక్రమంలో పలాస, మెళియాపుట్టి తహశీల్దార్లు మధుసూదనరావు, టి.సరోజిని, సర్పంచ్ వై.ఈశ్వరరావు, రైతులు, నాయకులు చాపర సోమేశ్వరరావు, అంజలి లక్ష్మణరావు, జి.బుజ్జి, జోగారావు, బెనర్జీ, జి.సోమేష్ తదితరులు పాల్గొన్నారు.

# గాంధీనగర్ అమ్మవారి ఉత్సవాల్లో ఎమ్మెల్యే రెడ్డి శాంతి

పాతపట్నం, ఏప్రిల్ 25 ప్రభాతవార్త

పాతపట్నంలో రెల్లివీధి (గాంధీనగర్)లో జరుగుతున్న అమ్మవారు ఉత్సవాల్లో పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి పాల్గొన్నారు. ప్రజల ఆహ్వానం మేరకు ఆమె విచ్చేసి ఉత్సవాల్లో పాల్గొని ప్రసంగించారు. ముందుగా కాలనీవాసుల కమ్యూనిటీ హాలు పాడుబడిపోయిన సందర్భంగా ఎమ్మెల్యే ఆదేశాల మేరకు ఎంపీటీసీ సవిరిగాన ప్రదీప్ నిధులతో భవన మరమ్మతులు జరిపించారు. ఎంతో సుందరంగా తీర్చిదిద్దిన భవనాన్ని ఎమ్మెల్యే రెడ్డి శాంతి ప్రారంభించారు. మండల పార్టీ అధ్యక్షుడు సవిరిగాన ప్రదీప్, ఎఎంసిచైర్మన్ కొండాల అర్జునరావు, ఎజిపి గేదెల సూర్యం, వైసీపీ నాయకులు ఏనుగుతల సూర్యం, గోకవలస రాము, నీలమణి దుర్గ ఆలయ కమిటీ ఛైర్మన్ నూలు ఈశ్వరరావు, కమిటీ సభ్యులు పడ్డ నేతాజీ, సవిరిగాన కృష్ణారావు, టి.సుధాకర్, మజ్జి వరదరాజు, గాంధీనగర్ యువకులు రవి, మోహనరావు, సింహబలుడుతో పాటు యువకులు పాల్గొన్నారు.

# అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందాలి : స్పీకర్ తమ్మినేని సీతారాం

ఆమదాలవలస, ఏప్రిల్ 25 ప్రభాతవార్త



అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందాలని ఆంధ్రప్రదేశ్ శాసన సభాపతి తమ్మినేని సీతారాం అన్నారు. ఆమదాలవలస మండలం కొరపాం పంచాయతీ పరిధిలోని సీతన్నపేట, బుడితిపేట, సురపునాయుడుపేట, కొరపాం గ్రామాల్లో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా ప్రతి గడపకు వెళ్లి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా స్పీకర్ తమ్మినేని మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల పట్ల ప్రజల్లో మరింత అవగాహన చైతన్యం కల్పించే విధంగా చివరి లబ్ధిదారుడికి కూడా పథకం అందుతుందా లేదా తెలుసుకుని అందని వారిని గుర్తించి పథకం అందే విధంగా చూడాలని అధికారులకు ఆదేశించారు. ఇది ప్రజల ప్రభుత్వం జగనన్న ప్రభుత్వమని పార్టీలకతీతంగా పథకాలు అందించాలని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తమ్మినేని శ్రీరామ్మూర్తి, పిఎసిఎస్ అధ్యక్షులు గురుగుబెల్లి శ్రీనివాసరావు, వైస్ ఎంపీపీ సోమరాజు జగన్నాథం, మండల సచివాలయాల కోఆర్డినేటర్ బొడ్డేపల్లి నిరంజన్ మరియు సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు, అధికారులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

# వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

పాతపట్నం, ఏప్రిల్ 25 ప్రభాతవార్త

వ్యాధులు పట్ల ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని ప్రపంచం మలేరియా కార్యక్రమంలో బైదలాపురం పిహెచ్‌సి వైద్యులు డాక్టర్ ఐ.శ్రీధర్ అన్నారు. మంగళవారం ప్రపంచ మలేరియా దినోత్సవ కార్యక్రమం సందర్భంగా పిహెచ్‌సి వారి ఆధ్వర్యంలో ఆరోగ్య శిబిరం జరిగింది. ఈ శిబిరంలో రోగులకు వైద్య సేవలు అందించి మందులను పంపిణీ చేశారు. అనంతరం పిహెచ్‌సి ఉద్యోగులతో అవగాహన సదస్సు నిర్వహించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, దోమల నుంచి రక్షించుకునేందుకు దోమతెరలు ఉపయోగించాలని ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పిహెచ్‌సి వైద్య సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

# మేడే గోడపత్రిక ఆవిష్కరణ

కోటబొమ్మాళి, ఏప్రిల్ 25 ప్రభాతవార్త

టెక్కలి నియోజకవర్గం శాసనసభ్యుడు, తెలుగుదేశంపార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు తన క్యాంపు కార్యాలయం నిమ్మాడలో మంగళవారం టిఎన్‌టియుసి సభ్యులతో కలిసి మేడే గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు గుంటముక్కల రఘురాంకృష్ణంరాజు, ఉపాధ్యక్షులు బందారు అప్పారావు, శివాజీ, జనరల్ సెక్రటరీ జోన్1 ఇన్‌చార్జ్ గొంగంటి లెనిన్‌బాబు, ఆదిబాబు, ట్రెజరర్ ఆకుల సూర్యప్రకాష్, విశాఖపార్లమెంట్ అధ్యక్షులు నక్క లక్ష్మణరావు, టిఎన్‌టియుసి టెక్కలి నియోజకవర్గం అధ్యక్షులు జి.నర్సింగరావు, రాజాపు ధర్మారావు తదితరులు ఉన్నారు.

# అమ్మవార్లను దర్శించుకున్న బాబాయ్, అబ్బాయ్

కోటబొమ్మాళి, ఏప్రిల్ 25 ప్రభాతవార్త

తన స్వగ్రామం నిమ్మడలో వారాలు సందర్భంగా పాతపట్నం అమ్మవారిని అసిరితల్లి అమ్మవారిని, నీలమ్మతల్లి అమ్మవార్లను బాబాయ్ టెక్కలి శాసనసభ్యుడు అచ్చెన్నాయుడు, అబ్బాయి శ్రీకాకుళం పార్లమెంట్ సభ్యులు కింజరాపు రామ్మోహన్‌నాయుడులు మంగళవారం దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో తన కుటుంబ సభ్యులతో పాటు గ్రామస్తులు పాల్గొన్నవారిలో ఉన్నారు.

# గ్రామదేవత ఆలయానికి రహదారి సౌకర్యం

కోటబొమ్మాళి, ఏప్రిల్ 25 ప్రభాతవార్త

మండలంలోని చినసాన గ్రామంలో వేంచేసియున్న చింతపోలమ్మ గ్రామదేవత ఆలయానికి ఆ పంచాయతీ సర్పంచ్ ప్రతినిధి బోనెల ఎల్లయ్య ఆధ్వర్యంలో రహదారి నిర్మాణం జరుగుతుంది. సుమారు 400 మీటర్లు పొడవున్న ఈ రహదారి పనులు శరవేగంగా జరుగుతున్నాయి. పంచాయతీని ఎంతో మంది సర్పంచ్‌లు బాధ్యతలు వహించినప్పటికి ఇంత వరకు ఎవరూ ఆలయానికి రహదారి నిర్మాణం చేపట్టలేదు. ఎల్లయ్య హయాంలో నిర్మాణం జరగడం వల్ల ఆ గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# మండల సర్పంచ్, ఎంపీటీసీల ఆత్మీయ కలయికలో ఎమ్మెల్యే రెడ్డిశాంతి

కొత్తూరు, ఏప్రిల్ 25 ప్రభాతవార్త

కొత్తూరు మండలానికి చెందిన పలువురు సర్పంచ్‌లు, ఎంపీటీసీలు వైఎస్సార్ సీపీ ముఖ్య నేతలతోకలిసి పాతపట్నం నియోజకవర్గ శాసనసభ్యురాలు రెడ్డి శాంతి మంగళవారం స్థానిక మండల పరిషత్‌కార్యాలయంలో జరిగిన ఆత్మీయ కలయిక కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ మేరకు పలు అంశాలపై చర్చించారు. అనంతరం పలువురు గ్రామ సర్పంచ్‌లు,ఎంపీటీసీల పనితీరును అభినందిస్తూ వారందరినీ దుశ్శాలువతో సత్కరించి ప్రశంసాపత్రాలను అందజేశారు. అనంతరం సర్పంచ్ ఎంపీటీసీ వైఎస్సార్ నేతలతో కలిసి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే రెడ్డి శాంతితో సహా మండల వైకాపా అధ్యక్షులు సారిపల్లి ప్రసాదరావు, పిఎసిఎస్ అధ్యక్షులుచింతాడ సూర్యనారాయణ, మండల వైకాపా ఉపాధ్యక్షులు గండివలస ఆనందరావులతో సహా పారాపురం ఎంపీటీసీలతో సహా ఎంపిడిఓ ఎం.పావని తహశీల్దార్ పి.బాల, ఈఓపిఆర్‌డి కొరికాన కృష్ణారావు, సూపరింటెండెంట్ బి.చిన్నమ్ముడు తదితరులు పాల్గొన్నారు.

# రెచ్చిపోతున్న మట్టి మాఫియా!

## -వాల్టా చట్టం ఉల్లంఘన -అధికార పార్టీ నాయకుల అరాచకం

ఆమదాలవలస, ఏప్రిల్ 25 ప్రభాతవార్త

రోజురోజుకి మాఫియా ఆగడాలు విపరీతంగా మారాయి. వీరి ఆగడాలకు అధికారులు సైతం విస్తుపోతున్నారు. మట్టి మాఫియా ఆగడాలకు అవధులు లేవు. వీరి చర్యలకు గ్రామాల్లో వివక్ష సంతరించుకుంటున్నాయి. ఆమదాలవలసలో సుప్రీంకోర్టు ఆదేశాలను సైతం బేఖాతర్ చేస్తూ వాల్టా చట్టాన్ని ఉల్లంఘిస్తున్నారు. అధికార పార్టీ అండదండలు ఉండటంతో అధికారులు ఏమి చేయలేని నిస్సహాయ స్థితిలో వున్నారు. మట్టిని అమ్ముకోవడం, దాన్ని సొమ్ము చేసుకోవడం పరిపాటిగా మారింది. ఇదేమని ప్రశ్నించిన వారిపై దుర్భాషలాడుతూ కించపరుస్తున్నారు. అధికారులు కూడా వీరి దురుసుతనానికి బెదిరి తమకేమీ పట్టదు తప్పించుకునే మార్గాలు వెతుకుతున్నారు. ఆమదాలవలస పరిధిలోని చెరువు గర్భాలను పూర్తిగా తవ్వేస్తూ నూతులను తలపిస్తున్నాయి. లక్ష్మిడిపేట సచివాలయ పరిధిలోని ఎర్రయ్య చెరువులో జెసిబితో తవ్వకాలను చేపట్టి మట్టి, కంకరను విక్రయిస్తున్నారు. చర్యలు చేపట్టాల్సిన అధికారులు చోద్యం చూస్తున్నారు. ఇప్పటికే ఆ చెరువులో గతంలో ఆ గోతిలో పడి మూగజీవాలు మరణించిన సంగతి విధితమే. ఆ నీటిని స్థానికులు వినియోగించుకునేందుకు కూడా ఇబ్బందులు ఎదుర్కొన్నారు. అటువంటి చెరువులో మళ్లీ తవ్వకాలు చేయడంపై స్థానికులు ఆందోళన చెందుతున్నారు. చట్ట ఉల్లంఘనతో పరిస్థితులు విషతుల్యమవుతాయని స్థానికులు వాపోతున్నారు. నూతులను తలపించే విధంగా తవ్వకాలు చేస్తుండడంతో పర్యావరణం పాడవుతుందని పర్యావరణ సంరక్షకులు అంటున్నారు. చెరువులను, ఆక్రమణలు తవ్వకూడదన్న ఆదేశాలు ఉన్నప్పటికీ వాటిని లెక్క చేయలేదన్న విమర్శలు ఉన్నాయి. ఈ విషయమై సచివాలయ సిబ్బందితో పాటు టిపిఎస్, రెవెన్యూ అధికారులు వాహనాల నెంబర్లను రాసుకుని ఎవరికి వారుగా వెళ్లిపోయినట్లు తెలిసింది. ఇంతటి దారుణ స్థితి జరుగుతున్నప్పటికీ అధికారులలో స్పందన లేకపోవడంపై స్థానికులు పలు ఆరోపణలు చేస్తున్నారు. కాసుల కక్కుర్తిలోపడి చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారని తెలుస్తుంది. సహజ వనరులను సంరక్షించాల్సిన వారే వాటిని భక్షించే విధంగా వ్యవహరించడంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఏది ఏమైనప్పటికి జిల్లా ఉన్నతాధికారులు చర్యలు చేపట్టి సహజ సంపదను సంరక్షించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# గూనభద్ర ఆర్‌అండ్‌ఆర్ కాలనీ సర్పంచ్ సాధుబాబుకు సత్కారం

కొత్తూరు, ఏప్రిల్ 25 ప్రభాతవార్త

పంచాయతీరాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ గూనభద్ర ఆర్‌అండ్‌ఆర్ కాలనీ సుపరిపాలన కలిగిన గ్రామ పంచాయతీ విభాగంలో ఉత్తమ ప్రతిభను కనబర్చినందుకు రాష్ట్ర స్థాయి ఉత్తమ పంచాయతీ పురస్కారాన్ని స్థానిక ఎమ్మెల్యే రెడ్డి శాంతి చేతుల మీదుగా మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన సర్పంచ్‌లు, ఎంపీటీసీల వైఎస్సార్ నేతల ఆత్మీయ కలయికలో గూనభద్ర ఆర్‌అండ్‌ఆర్ కాలనీ సర్పంచ్ పెదకోట సాధుబాబుకు అందజేశారు. ఈ మేరకు ఎమ్మెల్యే రెడ్డి శాంతి సర్పంచ్ పెదకోట సాధుబాబును ప్రత్యేకంగా ఆమె అభినందిస్తూ దుశ్శాలువ కప్పి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట మండలానికి చెందిన పలువురు సర్పంచ్‌లు,ఎంపీటీసీలు మండలస్థాయి అధికారులు, వైకాపా నేతలు పాల్గొన్నారు.

# ప్రారంభమైన నీలమణి దుర్గ అమ్మవారి వార్షికోత్సవం

సారవకోట, ఏప్రిల్ 25 ప్రభాతవార్త

సారవకోట మండలం కురిడింగి గ్రామంలో కొలువైన శ్రీనీలమణి దుర్గ అమ్మవారి వార్షికోత్సవం మంగళవారం నుంచి ప్రారంభమైంది. కోమల రామారావు దంపతులు మరియు దాలినాయుడు దంపతులు మరియు గ్రామస్తులు ఆధ్వర్యంలో వార్షికోత్సవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ముందురోజు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. పలు గ్రామాలకు చెందిన భక్తులు హాజరై అన్నప్రసాదాన్ని స్వీకరించారు. భక్తిశ్రద్ధలతో కుంకుమపూజలను నిర్వహించారు. అలాగే మూడవ రోజు సాయంత్రం ముర్రాటలు పోసే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు.

# శ్రీలంకకు చుక్కలు చూపించిన ఐర్లాండ్



**కొలంబో:** శ్రీలంక క్రికెట్ టీమ్‌కు సొంతగడ్డపైనే పసికూన ఐర్లాండ్ చుక్కలుచూపించింది. గాలే వేదికగా సోమవారం ప్రారంభం అయిన రెండో టెస్టులో టాస్‌గెలిచి మొదట బ్యాటింగ్‌చేసిన ఐర్లాండ్ టీమ్ ఆటముగిసేసమయానికి నాలుగు వికెట్ల నష్టానికి 319 పరుగులతో నిలిచింది. ప్రస్తుతంక్రీజులో లోర్కన్ టక్కర్ 78 పరుగులుచేసి బ్యాటింగ్‌చేస్తున్నాడు. 102 బంతుల్లో పదిఫోర్లుకూడా సాధించాడు. కర్టీస్ క్యాంపర్ 64 బంతుల్లో 27 పరుగులుచేసాడు. ముగిసిన తొలిటెస్టులో మొదట బ్యాటింగ్‌చేసిన శ్రీలంక 591 పరుగులుచేయగా ఐర్లాండ్ టీమ్ రెండు ఇన్నింగ్స్‌లో 143,తోపాటు 168 పరుగులేచేసింది. వాస్తవానికి ఐర్లాండ్ ఓపెనర్లు జేమ్స్ మెక్‌కలమ్ పది, పీటర్‌మూర్ ఐదు పరుగులతో నిలిచారు. తక్కువ స్కోరుకే ఔట్ అయ్యారు. హారీ టెక్టార్ 18 కూడా నిరాశపరిచాడు. నెంబర్‌త్రీలో బ్యాటింగ్‌కు వచ్చిన కెప్టెన్ ఆండ్రూ బాల్‌బిరైన్ 163 బంతుల్లో 95 పరుగులుచేసి 14 ఫోర్లుకూడా బాదాడు. ఆతనికి పాల్ స్టిఇర్లింగ్ 74 పరుగులుచేసాడు. 133 బంతుల్లో ఆరు ఫోర్లు, మూడు సిక్స్‌లతో సపోర్టు అందించాడు. దాంతో ఈ జోడి నాలుగో వికెట్‌కి 143 పరుగుల భాగస్వామ్యం తెచ్చింది. కానీ టీమ్‌స్కోరు 232 వద్ద కెప్టెన్‌ఆండ్రూ ఔట్ అయిపోగా గాయం కారణంగా పాల్ స్టిర్లింగ్ రిటైర్డ్ హర్ట్‌గా మైదానం వీడాడు. క్రీజులో సెటిల్ అయిన బ్యాటర్లు మైదానం వీడినా శ్రీలంక బౌలర్లు పుంజుకోలేదు. టక్కర్, క్యాంపర్‌ని మాత్రం ఇబ్బందిపెట్టలేకపోయారు. ఈ ఇద్దరూ ఐదో వికెట్‌కి అజేయంగా 136 బంతుల్లో 87 పరుగులు రాబట్టారు. లాస్ట్ సెషన్ చివరి 60 బంతుల్లో ఈ జంట 55 పరుగులు రాబట్టింది. శ్రీలంక బౌలర్లలో ప్రభాత్ జయసూర్య రెండు,రమేష్ మెండిస్, అసిత ఫెర్నాండో చెరోవికెట్ తీసారు.



# ధోనీ మద్దతుతోనే చెలరేగిన రహానె

**కోల్‌కత్తా:** ఐపిఎల్ 2023 సీజన్‌లో అజింక్యరహానె మెరుపు ఇన్నింగ్స్‌తో ఆకట్టుకుంటున్నాడు. చెన్నై సూపర్‌కింగ్స్‌కి ఆడుతున్న అజింక్యరహానె కోల్‌కత్తా నైట్‌రైడర్స్‌పై కేవలం 29 బంతుల్లోనే ఆరుఫోర్లు, ఐదు సిక్స్‌ల సాయంతో అజేయంగా 71 పరుగులుచేసాడు. దాంతో టాస్ ఓడి మొదట బ్యాటింగ్‌చేసిన సిఎస్కే నాలుగు వికెట్ల నష్టానికి 235 పరుగులుచేసింది. ఛేదనలో కోల్‌కత్తా ఎనిమిది వికెట్ల నష్టానికి 186 పరుగులేచేసింది. రహానెకి ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్ అవార్డు దక్కింది. ఐపిఎల్ 2023సీజన్‌లో ఇప్పటికే ఐదు మ్యాచ్‌లు ఆడిన రహానె 199.04 స్ట్రైక్‌రేట్‌తో 209 పరుగులుచేసాడు. తాజా సీజన్‌లో ఆతని సగటు 52.25కాగా రెండు అర్థసెంచరీలుకూడా నమోదుచేసాడు. వాస్తవానికి అజింక్య రహానెని కొన్నేళ్లుగా టెస్టుప్లేయర్‌గానే చూస్తున్నారు. ఆతనికి వన్డే టి20ల్లో కూడా ఛాన్స్ ఇవ్వడంలేదు. టెస్టుల్లోకూడా గత ఏడాది ఆతడిని దూరంపెట్టారు. కానీ ఐపిఎల్ 2023సీజన్‌లో తనలోని హిట్టర్‌ను రహానె రుజువుచేసాడు. ధోనీ ఇచ్చిన స్వేచ్ఛ, సపోర్టుతోనే రహానె రెచ్చిపోయాడని ఫ్యాన్స్ చెపుతున్నాడు. ఇష్టమైన పొజిషన్‌లో బ్యాటింగ్‌కి పంపిస్తున్నాడు. వాస్తవానికి శివమ్‌దూబె నెంబర్‌త్రీలో బ్యాటింగ్ చేస్తాడు. కానీ రహానెకోసం ఆతడు తన స్థానం త్యాగంచేసాడు. ఇదే అంశం మ్యాచ్ తర్వాత ధోనీకూడా చెప్పాడు. రహానె సౌకర్యంగా ఆడే పొజిషన్‌లో బ్యాటింగ్‌కి పంపించడమే కాదు పూర్తి స్వేచ్ఛనిచ్చనట్లు తెలిపాడు. ఈ ఏడాది ఐపిఎల్ సీజన్‌లో ఇప్పటికే ఏడు మ్యాచ్‌లు ఆడిన చెన్నై సూపర్‌కింగ్స్ ఐదు మ్యాచ్‌ల్లో విజయం సాధించింది. దాంతో పాయింట్ల పట్టికలోనూ ఆ జట్టు పది పాయింట్లతోటాప్‌లో కొనసాగుతోంది.

# వరల్డ్ టెస్ట్ కోసం ఐపిఎల్ వీడనున్న ఆసీస్ క్రికెటర్లు



**న్యూఢిల్లీ:** ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్స్‌కు క్రికెట్ ఆస్ట్రేలియ మాస్టర్ ప్లాన్ అమలుచేస్తోంది. ఐసిసి టైటిల్ గెలవడమే లక్ష్యంగా ఉన్న ఆసీస్ బోర్డు తమ ఆటగాళ్లనుముందుగానే ఇంగ్లండ్ పంపించే ఏర్పాట్లుచేస్తోంది. లండన్‌లోని ఓవల్ వేదికగా జూన్ ఏడు నుంచి పదకొండు తేదీలమధ్య జరిగే డబ్ల్యుటిసి ఫైనల్‌లో భారత్ ఆసీస్‌జట్లు తలపడుతున్నాయి. ఇంగ్లండ్ పరిస్థితులు అలవాటయ్యేందుకు రెండువారాల ముందే ఆటగాళ్లను ఇంగ్లండ్ పంపించాలని ఆసీస్‌బోర్డు నిర్ణయించింది. ఫైనల్‌జట్టుకు ఎంపికైన ఆటగాళ్లందరూ మే 20 తర్వాత ఇంగ్లండ్ చేరుకోవాలని ఆదేశించింది. ఐపిఎల్ 2023 సీజన్ కాంట్రాక్టులున్నా వదిలేసి రావాలని స్పష్టంచేసింది. ఇప్పటికే మార్నస్ లబుషేన్‌తోపాటు మరికొందరు ఆసీస్‌ప్లేయర్లు ఇంగ్లండ్‌చేరుకుని కౌంటీక్రికెట్ ఆడుతున్నారు. తద్వారా అక్కడిపరిస్థితులను అలవాటుచేసుకునే ప్రయత్నంచేస్తున్నారు. ఆసీస్ క్రికెటర్లలో ఐపిఎల్‌లో ఉన్న డేవిడ్ వార్నర్, మిచెల్ మార్ష్, గ్లెన్ మ్యాక్స్‌వెల్ జోష్ హేజిల్‌వుడ్, కామెరూన గ్రీన్, టిమ్‌డేవిడ్‌లు ఉన్నారు. వీరిలో డబ్ల్యుటిసి ఫైనల్స్ టీమ్‌లో చోటు దక్కించుకున్న ఆటగాళ్లు కామెరూన గ్రీన్, జోష్ హ్యాజిల్‌వుడ్, డేవిడ్ వార్నర్, మిచెల్‌మార్ష్‌లు మాత్రమే. ఐపిఎల్ 2023 సీజన్ ఫస్టాఫ్ ముగిసినా ప్లే ఆఫ్స్‌చేరే జట్లపై క్లారిటీలేదు. ప్రస్తుతానికి టాప్ ఫోర్‌లో సిఎస్కే, రాజస్థాన్ రాయల్స్, లక్నోసూపర్ జెయింట్స్, గుజరాత్ టైటాన్స్‌లున్నాయి. ఈ నాలుగు జట్లలో ఆస్ట్రేలియా ఆటగాళ్లలేరు. ఒకవేళ ముంబయి, ఆర్సీబీ ప్లే ఆఫ్స్‌చేరితే ఆజట్టు కీలక ఆటగాళ్ల సేవలు కోల్పోవడం ఖాయం.

# అక్షర్‌కు షేన్ వాట్సన్ జేజేలు!



**న్యూఢిల్లీ:** ఢిల్లీకేపిటల్స్ ఆల్‌రౌండర్ అక్సర్‌పటేల్‌పై ఆ జట్టు అసిస్టెంట్ కోచ్ షేన్‌వాట్సన్ ప్రశంసలు కురిపించాడు. కొన్నాళ్లపాటు మనం అక్షర్‌ను మంచిబౌలర్‌గా మాత్రమే చూసామని, తర్వాత ఆతడు బ్యాటింగ్‌లోనూ అదరగొడుతూ మ్యాచ్ విన్నర్‌గా మారాడన్నాడు. ఈ సీజన్‌లో ఢిల్లీకేపిటల్స్ ఆడిన ఆరు మ్యాచ్‌ల్లో ఐదింటిలో ఓటమి పాలైనప్పటికీ అక్షర్‌పటేల్ 16, 36, 2, 54, 21, 19 స్కోర్లతో తన క్లాస్ ఆటను చూపించాడని వాట్సన్ వివరించాడు. అక్షర్‌పటేల్‌ను మనం కొన్ని సంవత్సరాలుమంచి నైపుణ్యం కలిగిన బౌలర్‌గాచూసామని, దాంతో ఆతడికి ఎక్కువ అవకాశాలివ్వలేదన్నాడు. కానీ ఇపుడు పటేల్ వరల్డ్‌క్లాస్ పవర్ హిట్టర్. ఇటీవల ఆసీస్‌పై గెస్టుసిరీస్‌లో చెలరేగాడని, ఇపుడు ఐపిఎల్‌లోకూడా రాణిస్తున్నట్లు తెలిపారు. ఆతడి నైపుణ్యానికి అంకితభావానికి నిదర్శనమని అక్షర్‌పటేల్ పార్ట్‌టైమ్ బౌలర్లను కాకుండా ప్రపంచంలోని అత్యుత్తమ బౌలర్లను ఛేజ్‌చేస్తున్నట్లు చెప్పాడు. ఇక ఇషాంత్‌శర్మపైమాట్లాడుతూ ఆటగాడిగా ప్రత్యర్థిజట్టులోఉండి ఇషాంత్‌శర్మ బౌలింగ్ ఆస్వాదించానన్నాడు. ఆతనితో కోచింగ్‌స్టాఫ్‌గా పనిచేయడం నమ్మశక్యంగా లేదని ఆతడు కచ్చితంగా మాజట్టులో కీలకపాత్రపోషిస్తాడని, ఇషాంత్‌శర్మలో ఇంకా చాలా టి20 క్రికెట్ మిగిలే ఉందని షేన్ పేర్కొన్నాడు.

# టోర్నీ విజేత ఎవరో తేల్చేసిన మైఖేల్‌వాన్

**ముంబయి:** ఐపిఎల్ 2023సీజన్‌లో ఇప్పటికే లీగ్‌దశ మ్యాచ్‌లు సగం పూర్తయ్యాయి. టోర్నీలో నిలకడగా రాణిస్తున్న జట్టు ఒక్కటీ లేదు. ప్రతి టీమ్ కనీసం ఆరేడు మ్యాచ్‌లు ఆడేయగా అన్ని జట్లు కనీసం రెండు మూడు మ్యాచ్‌ల్లో ఓడిపోయాయి. దాంతో ఇపుడు ప్లే ఆఫ్స్‌కి వెళ్లే నాలుగు జట్లపైనా క్లారిటీ రావడంలేదు. అయితే వచ్చే 28న ఫైనల్‌మ్యాచ్ జరుగుతుండగా అప్పుడే టోర్నీ విజేతపై అంచనాలు పెరిగాయి. ఇంగ్లండ్ మాజీ క్రికెటర్‌మైకేల్ వాన్ ఈ ఏడాది సిఎస్కే టోర్నీ విజేతగా నిలుస్తుందని చెప్పేసాడు. ఐపిఎల్ 2020లో కనీసం ప్లే ఆఫ్స్‌కి కూడా అర్హత సాధించలేకపోయిన చెన్నై సూపర్‌కింగ్స్‌టీమ్ ఆ తర్వాత అంటే ఐపిఎల్ 2021లో విజేతగా నిలిచింది. కానీ మళ్లీ ఐపిఎల్ 2022లో తడబడి లీగ్‌దశలోనే ఇంటిబాటపట్టింది. అయితే ఐపిఎల్ 2023సీజన్‌లోమాత్రం ఇప్పటికే ఏడు మ్యాచ్‌లు ఆడిన చెన్నై ఐదింట్లో గెలుపొంది పాయింట్ల పట్టికలో నంబర్‌వన్ స్థానంలో కొనసాగుతోంది. ఆ జట్టు చివరిగా ఆడిన మూడు మ్యాచ్‌ల్లోనూ వరుసగా ఆర్సీబీ సన్‌రైజర్స్, కోల్‌కత్తా నైట్‌రైడర్స్ జట్లను ఓడించింది. కెప్టెన్‌గా సిఎస్కేని ఇప్పటికే నాలుగుసార్లు విజేతగా నిలిపిన ధోనీ ఈ ఏడాది ఐపిఎల్‌కి కూడా గుడ్‌బై చెపుతాడన్న సంకేతాలిచ్చాడు. సుదీర్ఘ కెరీర్‌ని విజేత ట్రోఫీతో ముగించాలనిచూస్తున్నాడు. టీమ్‌కూడా అదేస్థాయిలో శ్రమిస్తోంది. ధోనీ తర్వాత బెన్‌స్టోక్స్ కెప్టెన్ అవుతాడని మైకేల్ వాన్ చెప్పాడు. ఆతని తర్వాత రేసులో రుతురాజ్‌గైక్వాడ్ ఉన్నాడని తెలిపాడు. ఈనెల 27న రాజస్థాన్ రాయల్స్‌తో తదుపరి మ్యాచ్ ఆడుతుంది. 17న రాజస్థాన్‌తోతలపడిన మ్యాచ్‌లో చెన్నై టీమ్ మూడుపరుగులు తేడాతో ఓడింది. దాంతో ప్రతీకారం తీర్చుకోవాలని చెన్నై పట్టుదలతో ఉంది.

# కోహ్లీ, అనుష్క జిమ్ డ్యాన్స్..



**ముంబయి:** టీమిండియా మాజీ కెప్టెన్ ఆర్సీబీ స్టార్‌క్రికెటర్ విరాట్‌కోహ్లీ ఐపిఎల్ 2023లో బిజీగా గడుపుతున్నాడు. ఈ మెగా ఈవెంట్‌లో ఆర్సీబీ స్టాండింగ్‌కెప్టెన్‌గా విరాట్ కొనసాగుతున్నాడు. రెగ్యులర్ కెప్టెన్ డుప్లెసిస్ గాయంతో బాధపడుతుండటంతో మరికొన్ని మ్యాచ్‌లకు కోహ్లీయే నాయకత్వం వహించే అవకాశం ఉంది. ఈసీజన్‌లో పంజాబ్, రాజస్థాన్‌తో మ్యాచ్‌ల్లో ఆర్సీబీ సారధిగా వ్యవహరించిన విరాట్ ఈ రెండు మ్యాచ్‌ల్లోనూ తమ జట్టుకు విజయాలను అందించాడు. వ్యక్తిగతప్రదర్శనలో కూడా విరాట్ దుమ్మురేపుతున్నాడు.కోల్‌కత్తా ఈడెన్ గార్డెన్స్ వేదికగా కెకెఆర్‌తో ఆర్సీబీ తలపడిన సంగతి తెలిసిందే. ఈ మ్యాచ్‌కు ముందు జిమ్‌లో విరాట్ తన సతీమణి అనుష్కశర్మతోకలిసి డ్యాన్స్‌చేసాడు. ఓ పంజాబీ పాటకు వీరిద్దరూ స్టెప్పులు వేసారు. అయితే కొన్ని సెకన్లకే కాలుపట్టేయడంతో కోహ్లీపక్కకుపోయాడు. దీనితో అనుష్క ఒక్కసారిగా గట్టిగా నవ్వింది. ఇందుకు సంబంధించిన విడియో ఇపుడు నెట్టింట వైరల్ అవుతోంది.

# రతన్ టాటాకు ఆస్ట్రేలియా అత్యున్నత పురస్కారం

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 24:** భారత ఖ్యాతిని అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లిన వారిలో రతన్ టాటా కూడా ఒకరని మనందరికీ తెలుసు. వ్యాపార సామ్రాజ్యంలో ఎంతపోటీ ఉన్నప్పటికీ శత్రువులు లేని ఏకైక నాయకుడు సర్ రతన్ టాటా. దేశాభివృద్ధి పరమావధిగా వ్యాపారాలను నిర్వహిస్తున్న సంస్థ టాటా గ్రూప్. ప్రఖ్యాతపారిశ్రామికవేత్త, టాటాసన్స్ చైర్మన్ ఎమెరిటస్ రతన్‌టాటాకు ఆస్ట్రేలియా అత్యున్నత పౌర పురస్కారం ఆర్డర్ ఆఫ్ ఆస్ట్రేలియా లభించింది. భారత్‌లోని ఆస్ట్రేలియన్ రాయబారి బారీ ఓ ఫారెల్ దీనికి సంబంధించిన వివరాలను ట్వీట్ ద్వారా వెల్లడించారు. వ్యాపార దిగ్గజం, దాతృత్వం ఉన్న నాయకుడని ప్రశంసించారు. టాటా సహకారం ఆస్ట్రేలియాలో గణనీయమైన ప్రభావాన్ని చూపిందని ఆయన తెలిపారు. ఆస్ట్రేలియా-భారత్ బంధంలో రతన్ టాటా సుదీర్ఘకాలంగా చూపుతున్ననిబద్ధతకు గుర్తింపుగా ఆర్డర్ ఆఫ్ ఆస్ట్రేలియా ప్రదానం చేయడం ఆనందంగాఉందని బారీ ఓ 'ఫారెల్ ట్వీట్టర్‌లో వెల్లడించారు. రెండుదేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలకు ముఖ్యంగా వాణిజ్యం, పెట్టుబడులు, దాతృత్వానికి అందించిన సేవలకు ఆర్డర్ ఆఫ్ ఆస్ట్రేలియా జనరల్ విభాగంలో గౌరవ అధికారిగా రతన్‌టాటా నియమితులయ్యారు. రతన్‌టాటాకు దేశంలోనే కాకుండా ప్రపంచవ్యాప్తంగాగొప్ప గుర్తింపు దక్కడంపై టాటా పవర్ సదరన్ ఒడిషా డిస్ట్రిబ్యూషన్ లిమిటెడ్‌ఎగ్జిక్యూటివ్ రాహుల్‌రంజన్ అభిప్రాయపడ్డారు. అనేక విజయవంతమైన వెంచర్ల వెనుక రతన్ టాటా చోదకశక్తిగా నిలిచారని పేర్కొన్నారు. భారత్ టైకూన్ రతన్ టాటా ఇలాంటి అరుదైన గౌరవాన్ని పొందడంపై నెటిజన్లు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



# ఎయిర్‌పోర్ట్స్‌లో అదానీకి నో జిఎస్‌టి!

**ముంబై, ఏప్రిల్ 24:** అదానీ టైం చాలా బాగున్నట్లుంది. ఇటీవల అన్ని ఆఫర్లు ఆయననే వరిస్తున్నాయి. ఎయిర్‌పోర్ట్స్ వ్యాపారంలో ఆయన చాలా పెద్ద భాగాన్ని కలిగి ఉన్న సంగతి విదితమే. ఈ క్రమంలో అదానీ సంస్థ జైపూర్ విమానాశ్రయాలన్ని ఆపరేట్ చేసే రైట్స్ పొందింది. ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా నుంచి కార్యకలాపాల నిర్వహణ అదానీకి బదలీ చేయడం వల్ల వస్తు సేవల పన్ను (జిఎస్‌టి) నుంచి మినహాయింపు ఉందని అథారిటీ ఫర్ అడ్వాన్స్ రూలింగ్ తెలిపింది. అదానీ జైపూర్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ లిమిటెడ్‌కు వ్యాపార బదలీని సరఫరా 'గోయింగ్ కన్సన్'గా పరిగణిస్తున్నారా, ఆస్తుల బదలీపై జిఎస్‌టి విధించబడుతుందా లేదా అనే విషయంపై క్లారిటీ పొందటానికి ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా ఎఆర్ రాజస్థాన్ బెంచ్‌ను ఆశ్రయించింది. చట్టప్రకారం వ్యాపారాన్ని మొత్తంగా లేదా దాని స్వతంత్ర భాగంగా బదలీ చేయడం జిఎస్టీ చట్టం కింద ఒక సేవగా పరిగణించబడుతుంది. ఇలాంటి సరఫరాలకు వస్తువులు, సేవల పన్ను నుంచి మినహాయింపు ఉంటుంది. ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా నుంచి అక్టోబరు 2021లో అదానీ గ్రూప్ జైపూర్ అంతర్జాతీయ విమానాశ్రయ కార్యకలాపాలు, నిర్వహణ, అభివృద్ధిని చేపట్టింది. ఈ విమానాశ్రయాన్ని ప్రస్తుతం 50యేళ్ల పాటు లీజుకు ఇచ్చింది. అయితే ఈ వివాదంపై 2021లో గుజరాత్ బెంచ్, ఉత్తరప్రదేశ్ బెంచ్ 2022లో ఇచ్చిన తీర్పులను రాజస్థాన్ బెంచ్ ఉటంకించింది.



# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు



**ముంబై, ఏప్రిల్ 24:** దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం లాభాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి మిశ్రమ సంకేతాలు ఉన్నప్పటికీ, రిలయన్స్ ఇండస్ట్రీస్‌తో పాటు పలు సంస్థలు గత వారాంతంలో ప్రకటించిన త్రైమాసిక ఫలితాలు సూచీల సెంటిమెంట్‌ను బలపర్చాయి. చివరికి సెన్సెక్స్ 401.04 పాయింట్లు పెరిగి 60,056.10 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 119.35 పాయింట్లు పెరిగి 17,743.40 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి రూ.81.91 వద్ద నిలిచింది. రంగాలవారీగా ఐటి, ఆర్థిక రంగ సూచీలు రాణించగా, ఫార్మా షేర్లు ఒత్తిడిని ఎదుర్కొన్నాయి. ఎన్ఎస్ఇలో హెచ్‌డిఎఫ్‌సి లైఫ్, టాటా కన్స్యూమర్ ప్రొడక్ట్స్, విప్రో, టైటాన్ కంపెనీ, ఐసిఐసిఐ బ్యాంకు వంటి షేర్లు లాభాల్లోముగిసాయి. సిప్లా, డాక్టర్ రెడ్డీస్, ఇండస్ ఇండ్ బ్యాంకు, దివిస్ ల్యాబ్స్, మారుతి సుజుకీ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి.

# గూగుల్‌ని దాటేస్తున్న ఫోన్‌పే!

**ముంబై, ఏప్రిల్ 24:** డిజిటల్ పేమెంట్స్ వ్యాపారంలో దిగ్గజ సంస్థగా దేశంలో ఫోన్ పే ఇప్పటికే గుర్తింపు తెచ్చుకుంది. అయితే త్వరగా లాభదాయకమైన కంపెనీగా మారేందుకు ప్రయత్నిస్తున్న కంపెనీ వేగంగా ఇతర వ్యాపార ఆలోచనలను రంగంలోకి దించుతోంది. ఈ క్రమంలో ఫిన్‌టెక్ దిగ్గజం ఫోన్ పే దేశంలోని ఆండ్రాయిడ్ వినియోగదారుల కోసం ప్రత్యేక అప్లికేషన్ స్టోర్‌ను ప్రారంభించే ప్రక్రియలో ఉంది. ఆసియాలో రెండవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ అయిన భారతదేశంలో మొబైల్ చెల్లింపుల పరిశ్రమను శాసిస్తున్న వాల్‌మార్ట్ మద్దతు గత సంస్థ ఫోన్‌పే నుంచి వస్తున్న కొత్త ఉత్పత్తి ఇది కావడం విశేషం. ప్రస్తుతం యాప్ స్టోర్ వ్యాపారంలో గూగుల్ కింగ్‌గా కొనసాగుతోంది. అయితే స్థానిక డెవలపర్లకు సహాయం చేస్తూ వినియోగదారులు మెచ్చే అధిక నాణ్యమైన సేవలను అందించడం లక్ష్యంగా అనేక భాషల్లో పరిష్కారాలు అందించే విధంగా దీనిని తీసుకొస్తున్నట్లు తెలిసింది. అయితే దీనిపై కంపెనీ ఇప్పటి వరకు ఎలాంటి ప్రకటన చేయలేదు. అయితే ఇటీవల కంపెనీ బెంగళూరు కేంద్రంగా పనిచేస్తున్న స్టార్టప్ ఇండస్‌ఒఎస్‌ను కొనుగోలు చేసిన తర్వాత యాప్ స్టోర్‌ల మార్కెట్లోకి ఫోన్ పే ప్రవేశించాలని చూస్తున్నట్లు కూడా తెలిసింది. స్మార్ట్‌ఫోన్ తయారీ సంస్థలతో భాగస్వామ్యాలను సృష్టించుకుని కస్టమర్లకు చేరువకావాలని చూస్తోంది. ఫోన్ పే కూడా భారతదేశంలో యాప్ స్టోర్‌ను ప్రారంభించే ప్రక్రియలో ఉన్నట్లు ధృవీకరించింది. ప్రస్తుతం యాప్ స్టోర్ మార్కెట్‌లో 97శాతం భారతీయ వినియోగదారులను గూగుల్ ఆదేశిస్తున్నట్లు ఫోన్ పే అధికారిక ప్రతినిధి టెక్ క్రంచ్‌కి తెలిపారు. ప్రస్తుతం తమకు 450 మిలియన్ల యూజర్లు ఉన్నారని తెలిపారు.





# 78% తగ్గిన కొత్త నియామకాలు..

**ముంబై,ఏప్రిల్ 24:** ఒక పక్క అమెరికాలోని టెక్ కంపెనీలు క్రమంగా ఉద్యోగుల కోతలను ప్రకటిస్తుంటే, భారతీయ ఐటికంపెనీల పరిస్థితి కూడా దీనికి భిన్నంగా ఉంది. కొత్తగా ఉద్యోగాలకోసం ప్రయత్నాలు చేస్తున్న యువతకు ఇది చాలా పెద్ద సమస్యగా మారుతోంది. వాస్తవ పరిస్థితులను గమనిస్తే, అంతర్జాతీయ ఆర్థిక మందగమనంతో దేశంలోని ఐటి సేవల కంపెనీలకు ఆర్డర్లు గతంలో కంటే తగ్గుతున్నాయి. ఈ ప్రభావం మార్జిన్లపైన, లాభదాయకతపై కూడా పడుతోంది. దీంతో కంపెనీలు తాత్కాలికంగా కొత్త నియామకాలను నిలిపివేయగా, వేల సంఖ్యలో ఉద్యోగులు బెంచ్‌పై కొనసాగుతున్నారు. టిసిఎస్,ఇన్ఫోసిస్,హెచ్‌సిఎల్ వంటి కంపెనీల ఫలితాలు ఇటీవల మారుతున్న పరిణామాలను ప్రతిబింబిస్తున్నాయి. ఇన్వెస్టర్లు, మార్కెట్లు వీటితో అస్సలు సంతృప్తిగా లేరు. నియామకాలను పరిశీలిస్తే, గత యేడాది టిసిఎస్ కేవలం 22,600 మందిని మాత్రమే కొత్తగా నియమించుకుంది. అయితే 2022 ఆర్థిక సంవత్సరంలో ఇది 1,03,000గా ఉన్నాయి. అంటే ఏకంగా 78శాతం నియామకాలను ఐటి దిగ్గజం తగ్గించింది. ఇలాంటి పరిస్థితులే మనకు ఇన్ఫోసిస్ విషయంలోనూ కనిపిస్తున్నాయి. 2023 ఆర్థిక సంవత్సరంలో కంపెనీ కేవలం 29,219 మందిని రిక్రూట్ చేసుకోగా, అంతకు ముందు యేడాది ఈ సంఖ్య 54,396గా ఉంది. అంటే నియామకాలు 46శాతం తగ్గాయి. ఇక హెచ్‌సిఎల్ టెక్నాలజీస్ కూడా నియామకాల్లో 57శాతం క్షీణతను నమోదుచేసింది. ఐటి రంగంలోని అంతర్గత వ్యక్తులు చెబుతున్నదాని ప్రకారం ఈ ఆర్థిక సంవత్సరం కూడా నియామకాలు స్తబ్ధుగానే కొనసాగనున్నట్లు తెలుస్తోంది.





# వాణిజ్యం

## కళ తగ్గిన బులియన్ మార్కెట్

**ముంబై, ఏప్రిల్ 24:** దేశంలో అక్షయ తృతీయ తర్వాత బంగారం ధరలతో వెండి పోటీకి సిద్ధమైంది. ఇన్వెస్టర్లు తమ పోర్ట్‌ఫోలియాలో వెండిని చేర్చుకుంటే మంచి లాభాలను గడించవచ్చని నిపుణులు అంచనా వేస్తున్నారు. అక్షయ తృతీయ తర్వాత బంగారం ధరలు క్రమంగా తగ్గుతూ వస్తున్నాయి. 10గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర ఆదివారంతో పోలిస్తే సోమవారం రూ.70 తగ్గింది. ఇదే క్రమంలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.80 మేర తగ్గింది. ఈ క్రమంలో వెండి ధర కిలోకు రూ.500 మేర తగ్గి కిలో వెండి ధర రూ.76,400లుగా మార్కెట్లో విక్రయించబడుతోంది. చెన్నైలో 22 క్యారెట్ల బంగారం ధర రూ.56,150గా ఉండగా, 24 క్యారెట్లు



రూ.61,250గా ఉంది. ముంబైలో 22 క్యారెట్లు రూ.55,650లుగా ఉండగా, 24 క్యారెట్లు రూ.60,710గా ఉంది. కోల్‌కతాలో 22 క్యారెట్లు 10 గ్రాములకు రూ.55,650గా ఉండగా, 24 క్యారెట్లు రూ.60,710గా ఉంది. కేరళలో 22 క్యారెట్లు రూ.55,650గా ఉండగా, 24 క్యారెట్లు రూ.60,710గా ఉంది. అహ్మదాబాద్‌లో 22 క్యారెట్లు రూ.55,700లుగా ఉండగా, 24 క్యారెట్లు రూ.60,760గా ఉంది. హైదరాబాద్‌లో 22 క్యారెట్లు 10 గ్రాములకు రూ.55,650గా ఉండగా, 24 క్యారెట్లు రూ.60,710గా ఉంది. విజయవాడ, విశాఖపట్నంలలో 22 క్యారెట్లు రూ.55,650గా ఉండగా, 24 క్యారెట్లు రూ.60,710గా ఉంది. ఒక పక్క బంగారానికి డిమాండ్ పెరుగుతోంది. దీనిని ఆసరాగా తీసుకుని స్మగ్లర్లు కూడా చెలరేగిపోతున్నారు. ఈ క్రమంలో 2022-23 మొదటి 11 నెలల్లో దాదాపు 4వేల కిలోల స్మగ్లింగ్ బంగారాన్ని అధికారులు పట్టుకున్నారు. ఇది నాలుగేళ్లలో అత్యధికం. స్మగ్లర్లకు సహకరిస్తున్నందున చెన్నై విమానాశ్రయంలో సిబ్బందిపై భారీగా కేసులు నమోదయ్యాయి.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.